UNIVERSAL LIBRARY
OU_206062
UNIVERSAL LIBRARY

OUP—731—28-4-81—10,000.

## OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T1492 Accession No. T4375

Author S94R సుబ్బారావు, టి. వి. సంపా.

Title [illegible] సం. 1952

This book should be returned on or before the date last marked below

# MADRAS GOVERNMENT ORIENTAL SERIES

Published under the authority
of the Government of Madras.

*General Editor :*
**T. CHANDRASEKHARAN**, M A, L. T.,
Curator, Government Oriental Manuscripts Library,
Madras.

No. LXXXIX

# రాగతాళచింతామణి

# RAGA TALA CINTAMANI

CRITICALLY EDITED WITH INTRODUCTION

BY

Sangitakalanidhi

**Sri T. V. SUBBA RAO,** *B A., B L.,*

Chairman, Board of Studies in Music

University of Madras

GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY, MADRAS

1952

**Price Rs. 6-4-0**

## INTRODUCTION

The Government of Madras took up for consideration the question of publication of the various manuscripts in different languages on subjects like Philosophy, Medicine, Science, etc, early in May, 1948. Important Manuscripts Libraries in the Madras Presidency were requested to send a list of unpublished manuscripts with them for favour of being considered by the Government for publication The Honorary Secretary of the Tanjore Maharaja Serfoji's Sarasvathi Mahal Library, Tanjore alone complied with this request This list as well as a similar list of unpublished manuscripts in the Government Oriental Manuscripts Library, Madras, were carefully examined and a tentative selection of manuscripts suitable for publication was made The Government in their Memorandum No 34913|48-10, Education, dated 4-4-1949, constituted an Expert Committee with the Curator of the Government Oriental Manuscripts Library, Madras, as the Secretary, for the final selection of manuscripts suitable for printing and for estimating the cost of publication

The following are the members of the Committee —

1 Sri T M Narayanaswami Pillai, M A, B L,
2. „ R P Sethu Pillai, B A, B L
3 „ C. M Ramachandra Chettiar, B A, B L
4 „ R Krishnamurthy, (Kalki)
5. Dr N Venkataramanayya, M A, Ph D
6 Sri M Ramanuja Rao Naidu, M A
7 „ V Prabhakara Sastri
8 „ N Venkata Rao, M A
9 „ H Sesha Ayyangar
10 „ Masti Venkatesa Ayyangar
11 „ M Mariappa Bhat M A, L T
12. Dr C Achyuta Menon, B A, Ph D
13. Dr C Kunhan Raja, M A D Phil
14. „ A. Sankaran, M A, Ph D, L T
15 Sri Polakam Rama Sastri
16 „ S K Ramanatha Sastri

17. Dr. M Abdul Haq, M.A , D Phil , (Oxon.)
18. Afzul-ul-Ulama Hakim Khader Ahmed.
19. Sri P. D Joshi.
20. „ S Gopalan, B.A , L T.
21. „ T Chandrasekharan, M.A., L.T.

With the exception of Sri Masti Venkatesa Ayyangar, and Dr. C. Kunhan Raja, the above members continued to be members of the Expert Committee for 1950-51 also to which the following gentlemen were added in Govt Memo 7229-E|50-3, Edn., D|—19—5—'50 and Govt. Memo No. 15875-E|50-4, Edn., D|—7—9—'50.

1. Dr A Chidambaranatha Chettiar, M A , Ph.D.
2. Sri S. Govindarajulu, B A., B L , LL B., Bar-at-law.
3. Capt G. Srinivasamoorthy, B A , B L , M B , and C.M.
4. Dr. Muhammad Hussain Nainar, M A., Ph D ,
5. Sri T. V. Subba Rao, B.A , B L ,
6. Principal, College of Indian Medicine, Madras.

The members of the Committee formed into Sub-Committees for the various languages, Sanskrit, Tamil, Telugu, Kannada, Malayam, Mahrathi and Islamic Languages. They met during the month of May, 1949, at Madras and at Tanjore to examine the manuscripts and make a selection The recommendations of the Committee were accepted by the Government and they decided to call these publications as the "MADRAS GOVERNMENT ORIENTAL SERIES," and appointed the Curator, Government Oriental Manuscripts Library, Madras, as the General Editor of the publications under this series.

The following manuscripts were taken up for publication during 1949-50.

"A" FROM THE GOVERNMENT ORIENTAL
MANUSCRIPTS LIBRARY, MADRAS.

## TAMIL

1. Kappal Sattiram
2. Anubhava Vaiddiya Murai
3. Attanakolahalam
4. Upadesa Kandam

5. Colan Purva Pattayam
6. Sivajnana Dipam

## TELUGU

1. Ausadha Yogamulu
2. Vaidya Nighantuvu
3. Dhanurvidya Vilasamu
4. Yoga Darsana Visalamu
5. Khadga Laksana Siromani

## SANSKRIT

1. Visanarayaniyam—(Tantrasarasangraha)
2. Bhargava Nadika
3. Harihara caturangam
4. Brahmasutravrtti—Mitaksara
5. Nyayasiddhanta Tattvamrtam

## MALAYALAM

1. Garbha Cikitsa
2. (a) Vastulaksanam

   (b) Silpavisayam
3. Mahasaram
4. Kanakkusaram
5. Kriyakramam
6. Kanakkusaram—(Balaprabodham)

## KANNADA

1. Lokopakaram
2. Rattamatam
3. Asvasastram
4. Vividha Vaidya Visayagalu
5. Sangitaratnakara
6. Supasastra

## ISLAMIC LANGUAGES

1. Jamil-Al-Ashya
2. Tibb-E-Faridi
3 Tahqiq-Al-Buhran
4. Safinat-Al-Najat

---

"B" FROM THE TANJORE MAHARAJA SERFOJI'S SARASVATHI MAHAL LIBRARY, TANJORE.

## TAMIL

1. Sarabendra Vaidya Murai (Diabetes)
2 Do. (Eyes
3 Do. (Anaemia)
4 Do. (Svacakasam)
5 Agastiyar
6 Konkanarsarakku Vaippu
7 Tiruccirrambalakkovaiyar with Padavurai
8 Talasamudram
9. Bharatanatyam
10 (a) Pandikeli Vilasa Natakam
   (b) Pururava Cakravarti Natakam
   (c) Madana Sundara Vilasa Natakam
11 Percy Macqueen's Collection of Folklore in the Madras University Library
12. Ramaiyan Ammanai

## TELUGU

1. Kamandakanitiśaramu
2. Taladasapranapradipida
3. Raghunatha Nayakabhyudayamu
4. Rajagopala Vilasamu
5 Ramayanamu by Katta Varadaraju

## MARATHI

1. Natyasastra Sangraha
2. (a) Book of Knowledge
   (b) Folk Songs
   (c) Dora Darun Veni Paddhati
   (d) Asavasa Catula Dumani
3 (a) Pratapasimhendra Vijaya Prabandha
   (b) Sarabhendra Tirthavali
   (c) Lavani
4 Devendra Kuravanji
5. Bhakta Vilasa
6 Sloka Baddha Ramayana

## SANSKRIT

1 Asvasastra with Tricolour illustrations
2 Rajamrganka
3 Anandakandam
4 Ayurvedamahodadhi
5. Gita Govinda Abhinaya
6 (a) Colacampu
   (b) Sahendra Vilasa
7 Dharmakutam—Sundara Kanda
8. Jatakasara
9 Visnutattvanirnaya Vyakhya
10. Sangita Darpana
11. Bijapallava

During 1950, only the Sub-committees for TAMIL, TELUGU and KANNADA met in the month of July 1950 at Madras

The following books were taken up for publication in the various languages during 1950-51

## TAMIL

1. Datcanayanar-Vaiddiya-Attavanai
2. Vaiddiyak Kalanciyam
3. Anubhava Vaiddiya Murai Vol. 3

## TELUGU

1. Saivacarasangrahamu
2. Anubhava Vaidyam
3. Abhinayadarpanamu

## SANSKRIT

1 Arogyacıntamanı
2. Tattvasara wıth Ratnasarıni
3 Sutrarthamrta Laharı
4 (a) Ratnadıpika
   (b) Ratnasastra

## MALAYALAM

1. Asvacıkıtsa
2. Phalasarasamuccaya

## KANNADA

1. Vaıdya Sara Sangraha

Durıng 1951-52, only the Sub-commıttees for TAMIL, TELUGU and MALAYALAM met ın the month of Aprıl 1951 The followıng books were taken up for publicatıon ın the varıous languages

## TAMIL

1 Saptarisınadı
2 Karnatakaraȷakkal Savıstara Carıtram
3 Bharata Siddantam
4 Pillaippinivakatam
5 Anubhava Vaıddıyam Vol 4
6 Mattuvakatam

## TELUGU

1. Brahmavidya Sudharnavamu
2. Ragatalacıntamanı

3. Vaidyacintamani
4. Kumararamuni Katha
5. Katamaraju Katha

## SANSKRIT

1. Devakeralam—Candrakala Nadi
2. Patanjala Yogasutra Bhasya Vivarana by Sri Sankaracharya

## MALAYALAM

1. Kilivandusamvadam
2. Advaita Vedantam
3. Barhaspatyasutra with Malayalam commentary
4. Karanapaddhati

## KANNADA

1. Sadgururahasyam

## ARABIC

1. Shawakil-Ul-Hur

It is hoped that the publication of most of the important manuscripts will be completed within the next four years

Some of the manuscripts taken up for publication are represented by single copies in the Library and consequently the mistakes that are found in them could not be corrected by comparing them with other copies The editors have, however, tried their best to suggest correct readings The wrong readings are given in round brackets and correct readings have been suggested in square brackets When different readings are found, they have been given in the footnotes except in the case of a few books in which the correct readings have been given in the footnote or incorporated in the text itself.

The Government of Madras have to be thanked for financing the entire scheme of publication although there is a drive for economy in all the departments. My thanks are due to the members of the Expert Committee who spared no pains in selecting the manuscripts

for publication. I have also to thank the various editors, who are experts in their own field, for readily consenting to edit the manuscripts and see them through the press The various Presses that have co-operated in printing the manuscripts in the best manner possible also deserve my thanks for the patience exhibited by them in carrying out the corrections made in the proofs

Three manuscripts of Ragatalacintamani, all on paper, described under D Nos 2564, 2565 and 2566 are preserved in the Government Oriental Manuscripts Library Madras The present edition is mainly based on the manuscript No 2564 *Raga* and *Tala,* which are the important topics dealt with in Natya Sastra are explained in this work in detail It is written in prose and poetry The author is Poluri Govinda Mantri who wrote this at the instance of Kottamuri Bussa Bhupati The work is dedicated to God Ramachandra

My thanks are due to Sri M Sarabheswara Sarma, Pandit of this Library, who prepared the errata and the table of contents

T. CHANDRASEKHARAN,

*General Editor,*

Madras Govt Oriental Series

Madras,

6—7—1952

# FOREWORD

Ragatalachintamani is a Telugu work on the essentials of Bharata Sastra Few writers have rendered this branch of knowledge in Telugu The author of this work considers it a rare achievement. Nritta, Gita and Vadya are the main elements of Bharata Sastra. As this work describes these elements it may justly be termed Andhra Bharata Sastra It is perhaps called Ragatalachintamani to emphasise the importance of raga and tala in dance It is also regarded as a work on Sangita as it also comprises the same three elements

The importance of Gita and its characteristics are dealt with in chapters two, three and four In these three chapters svara lakshana, grama-murchana lakshana and onduva shadava and sampurna tana lakshana are also described respectively The characteristics of nritta and vadya are dealt with in chapter five. The first chapter is prefatory in introducing the topic of Natya

Though this work is a scientific treatise, yet the author by his merit has raised it to the dignity of a notable prabandha His name is Poluri Govinda Kavi Son of Obanamatya he came of Aruvelasakha, Apasthambha sutra and Kandinysa gotra This work purports to have been written at the instance of Bussa Bhupala and is dedicated to Sri Rama

The author has written two more works, Parvatanarada charitra and Taladasapranapradipika The first is a kavya and the second, a lakshanagrantha Both the works are dedicated to Sadasiva Nripati. Perhaps the author wished to deal with tala as relevant to Bharata sastra and wrote Taladasapranapradipika at first and later, the present work intending to treat Bharata sastra with some elaboration There is no doubt that Ragatalachintamani is a later work as the style and dedication to Sri Rama would indicate

In the homage to earlier writers Panini is included as the author is himself a writer on sastra Not only are Pedanna and other poets praised but also his contemporary, Venganna, author of Krishna Vilasakavya is mentioned Usage of ra-la prasa and akhanda yati found in classic authors are not uncommon in his works It seems, therefore, that he belongs to a period later than the sixteenth century. He deserves the praise he gives himself in his earlier work, for works on lakshana in Telugu.with literary merit are but few The author by this work has made good the dificiency

**T. V. SUBBA RAO.**

# తొలిపలుకు

'రాగతాళచింతామణి' యను నీ గ్రంథము భరతశాస్త్రమున కాంధ్రీకరణము. భరతశాస్త్రమును చెనఁగించిన మహాకవు లిదివఱలో లేరని, ఇది యపూర్వమని యీతఁడే యీ గ్రంథమున వాక్రుచ్చినాఁడు. నృత్తగీత వాద్యములు మూఁడును భరతశాస్త్ర ప్రతిపాద్యములు. వానినే భరతశాస్త్రీను సారముగా విశదపఱచి యిదియును 'ఆంధ్రభరతశాస్త్ర' మనిపించుకొనినది. నృత్తమునకుఁ గల రాగతాళ ప్రాధాన్యము నెఱుకపఱచుటకే యీ కవి దీనికి 'రాగతాళచింతామణి' యనుపేరిడినాఁడు. 'సంగీతశాస్త్రప్రబంధ' మనునది దీనికిఁ గల మఱియొకపేరు. నృత్తగీత వాద్యములు మూఁడును సంగీత మనఁబడునవి. ఇందు గీతమునకుఁ గల ప్రాధాన్యమును గీత స్వరూప స్వభావాదులను ద్వితీయ తృతీయ చతుర్థాశ్వాసములు బాగుగా వివరించినవి. రెండవ యాశ్వాసము స్వరలక్షణమును, మూఁడవ యాశ్వాసము గ్రామ మూర్ఛనా లక్షణమును, నాల్గవ యాశ్వాస మౌడవషాడవ సంపూర్ణతాన రూపంబులైన త్రివిధ రాగభేదంబులను బ్రధానముగాఁ బ్రతిపాదించినవి. ఇఁక మిగిలిన నృత్త వాద్యస్వరూపములను బంచమాశ్వాస మెఱుకపఱచినది. ఈ గ్రంథమున నుపోద్ఘాతరూపమగు నాట్యావతరణమునుగుఱించి ప్రథమాశ్వాసము ప్రస్తావించినది. ఇట్లైదాశ్వాసములతో నీగ్రంథము ముగిసినది. 'రాగతాళచింతామణి' యను నీగ్రంథ నామమున కనుగుణముగాఁ దాళస్వరూపము పంచమాశ్వాసమునను, రాగస్వరూప మంతకు ముందటి యధ్యాయములలోను బ్రతిపాదింపఁబడినది. ఇది లక్షణగ్రంథమైనను గవి ప్రతిభా విశేషమున నొక మహాప్రబంధముగా వెలసినది. ఏతద్గ్రంథకర్త పోలూరి గోవింద సుకవీంద్రుఁడు. ఆర్వేల వంశీయుఁడు. ఆపస్తంబసూత్రుఁడు. కౌండిన్యసగోత్రుఁడు. ఓబయామాత్యుని పుత్త్రుఁడు. రామచంద్రాంబికా గర్భసంభూతుఁడు. శ్రీరామచంద్ర కరుణా కటాక్షవీక్షణాసంలబ్ధసారస్వతుఁడు.

ఈ గ్రంథమునీకవి, కట్టుమూరి బుస్సపాలునియాజ్ఞానుసారము ప్రతిపద్యము శ్రీరామ నామాంకితముఁగా రచించి తన యిష్టదైవమగు శ్రీ రామచంద్రునకుఁ గృతియొసగినాఁడు. ఇదిగాక, 'పర్వతనారద చరిత్ర' 'తాళదశ ప్రాణదీపిక'అను మఱి రెండు గ్రంథముల నీకవి వ్రాసియున్నాఁడు. ఇందు మొదటిది కావ్యము, రెండవది లక్షణగ్రంథము. ఈ రెండును నుదవినాయఁకనియన్నయగు సదాశివ

నృపతికంకితములు. 'తాళదశ ప్రాణదీపిక' భరత శాస్త్రమందలి తాళాధ్యాయమున కనువాదము. మొట్టమొదటఁ దాళాధ్యాయము మాత్ర మనువదింపఁగోరి యీతఁడీ గ్రంథము వ్రాసియుండును. తరువాతఁ గొంతకాలమునకు భరత శాస్త్రమంతయు నాంధ్రీకరింపఁ దలఁపుగొన్నవాఁడై యీ సంగీత శాస్త్ర ప్రబంధము నితఁడు రచించియుండును. తాళదశ ప్రాణదీపికకుఁ దరువాతి దీరచయిన యనుట కించలికవితా సారళ్యము, శ్రీరామభద్రు నికృతి నాయకత్వము నిదర్శనములు. కవులస్తుతించునప్పుడు శాస్త్రకర్తలగుటచేఁ గాఁబోలు! పాణిన్యాదుల సైత మీతఁడు స్తుతించినాఁడు ఆంధ్రకవుల నభిసుతించునప్పుడు పెద్దనాదులనే గాక తనకు సమకాలికుఁడు కృష్ణవిలాస కావ్యకర్త యగు వెంగనార్యునింగూడఁ బేర్కొనినాఁడు. ఆధునిక కవులలోఁ గానవచ్చురలల ప్రాసము, అఖండయతి, చేతురు మొదలగు కొన్ని ప్రయోగములు నీతని కవితలోఁగూడ నక్కడక్కడ దొరలియున్నవి. ఆయా కారణములఁబట్టి పరిశీలింపఁగా నీతఁడు పదునాఱవ శతాబ్దికిఁ దరువాతివాఁడనితోఁచుచున్నది. ఈతని కవిత, తాళదశప్రాణదీపికలో నీతఁడునుడివినట్లు "సుధామధురోద్యన్నవ మాధురీమహిమహారిగ భీరల సద్వాచోవి హారోన్నత"యనుటకు సంశయము లేదు. మృదుమధుర రచనలతోఁ ప్రబంధ పద్ధతిని జనానురంజకముగా ననువదింపఁబడిన శాస్త్రగ్రంథము లాంధ్ర భాషలోఁ జాలయరుదు. అట్టిలోపము నీ కవి యీ గ్రంథరచనమూలమునఁ జాలవఱకు దీర్చినాఁడు.

T. V. Subba Rao.

# విషయసూచిక


| విషయము | | పుట |
|---|---|---|
| అవతారిక | ... | 1 |
| షష్ఠ్యంతములు | ... | 6 |
| నాదావిష్కారము | ... | 7 |
| నాట్యవేదోత్పత్తి | ... | 8 |
| బ్రహ్మేంద్రసంవాదము | ... | 11 |
| బ్రహ్మ, భరతాదులు మూర్వరకు నాట్య వేదము నుపదేశించుట | ... | 12 |
| భారతి, సాత్వతి, ఆరభటి, కైశికి | .. | 13 |
| అప్సరసలు | ... | 14 |
| ఇంద్ర ధ్వజోత్సవము-కైశికీ నాట్య ప్రయోగము | ... | 16 |
| రంగమంటపము | ... | 20 |
| రంగమంటపారాధనము | ... | 28 |
| శివునివలన, భరతుఁడు నాట్య రహస్యముల నెఱుఁగుట | ... | 30 |
| శిష్యపరంపర | ... | 33 |
| **ద్వితీయాశ్వాసము** | | |
| సామ గాన మహిమ | ... | 36 |
| గాన ప్రశంస | ... | 37 |
| గాంధర్వము, గానము | ... | 39 |
| లక్ష్య లక్షణ వివేచనము | ... | 40 |
| త్రిస్థాన లక్షణము | .. | 44 |
| జన్మము శ్రుతిద్వావింశతి | ... | 46 |
| సప్తస్వర లక్షణము | .. | 47 |
| వికృతస్వర లక్షణము | ... | 55 |
| వాది సంవాద్యాదులు | .. | 62 |
| సప్తస్వర జాతులు | ... | 64 |
| **తృతీయాశ్వాసము** | | |
| గ్రామ లక్షణము | .. | 67 |
| చతుర్దశ మూర్ఛనలు వాని ప్రపంచనము | ... | 70 |
| షాడవ ఔడవ ప్రపంచనము | ... | 78 |
| కూటతాన లక్షణము దాని ప్రపంచనము | ... | 87 |
| స్వరప్రస్తార లక్షణము | ... | 99 |
| ఖండ మేరు చక్రోద్ధారము | ... | 108 |
| **చతుర్థాశ్వాసము** | | |
| రాగభేదములు | | |
| కిజ్జన్య రాగములు | ... | 121 |
| ఉత్తమ, మధ్యమాధమ, రాగము | | 135 |
| అంశగ్రహన్యాసాది లక్షణములు | ... | 138 |
| సంపూర్ణరాగ లక్షణములు కాల నిశ్చయము | ... | 139 |
| స్త్రీ, పుం, నపుంసక రాగములు | ... | 150 |
| వాగ్గేయకారక లక్షణము | ... | 152 |
| అష్టవిధ గాయకులు బృందత్రయ నిరూపణము | ... | 153 |
| స్వరరాగ దోషములు | ... | 156 |
| **పంచమాశ్వాసము** | | |
| తౌర్యత్రిక స్వరూపము, నృత్య లక్షణము | ... | 158 |
| నాట్య వృత్తములు | ... | 159 |
| శుద్ధాది సప్త నాట్యములు | ... | 161 |
| నట లక్షణము | ... | 162 |
| నాగవేత్రశిరో వేష్టనములు | ... | 164 |
| పాత్రల లక్షణములు | ... | 165 |
| మార్దలికాదులు | ... | 166 |
| వాద్య స్వరూపము, తత్ప్రపంచనము | ... | 167 |
| వీణామృదంగాది లక్షణము | ... | 169 |
| తాళమహిమ | ... | 173 |
| తాళ తత్త్వము, తత్ప్రపంచనము | ... | 176 |
| హస్తక్రియా ప్రమాణము | ... | 179 |
| పంచాంగ లక్షణము | ... | 180 |
| ఉపప్రాణములు | ... | 186 |
| ప్రస్తార ప్రపంచనము | ... | 189 |
| సప్త తాళములు, తత్ప్రయోక్తలు | ... | 200 |
| విప్రజాతి తాళములు | ... | 202 |
| క్షత్రియజాతి తాళములు | ... | 208 |
| వైశ్యజాతి తాళములు | ... | 216 |
| శూద్రజాతి తాళములు | ... | 220 |

# తప్పొప్పుల పట్టిక

| తప్పు | ఒప్పు | పుట | పంక్తి |
|---|---|---|---|
| విభ్రాజతేజోవ్యక్తి | విభ్రాజితేజోవ్యక్తి | 1 | 7 |
| సుంక | సంకు | 2 | 24 |
| రీతినెల్లజనులులీ | లీరీతినెల్లజనులు | 3 | 27 |
| పబంధ | ప్రబంధ | 5 | 25 |
| ఘనమతినజ | ఘనమతిజిత | 6 | 19 |
| ఊర్వ | ఊర్ధ్వ | 7 | 29 |
| ఊర్వగతింజని | ఊర్ధ్వగతింజని | 7 | 29 |
| నినుసుతుల్ | నీసుతుల్ | 11 | 26 |
| నీళ్లగండి | నీళ్లగిండి | 17 | 15 |
| ఒసంగి భారతీ | ఒసంగె, భారతి | „ | 21 |
| [1]మార్దళికానవద్యనాద | [1]మార్దళికానవద్యనాద | 18 | 20 |
| సన్నధి | సన్నిధి | 19 | 24 |
| మగుఁజతు | మగునలచతు | 21 | 7 |
| స్కంధుండు | స్కందుండు | 23 | 13 |
| పాధించి | సాధించి | 24 | 24 |
| నిధిశిష్య | నిజశిష్య | 28 | 25 |
| అశ్వనీ | అశ్వినీ | 28 | 9 |
| జయసోడక | జయషోడశ | 30 | 29 |
| లలితకు | లెలమిను | 31 | 2 |
| నైపుణ్యము | నిపుణత్వము | 31 | 22 |
| సొత్రము | స్తోత్రము | 32 | 27 |
| ఉపదెశము | ఉపదేశము | „ | 10 |
| తోన | తోడ | 34 | 2 |
| దుర్గాయు శక్తియు | దుర్గాశక్తియు | 34 | 10 |
| వినయ్య | వినవయ్య | 41 | 17 |

| తప్పు | ఒప్పు | పుట | పంక్తి |
|---|---|---|---|
| మెంచంగ | మెంచఁగ | 42 | 22 |
| భానస | భావన | 43 | 19 |
| అవాడక | ఆవాడుక | 43 | 25 |
| సర్వాధి | స్వారాధి | 44 | 15 |
| వెన్న | మిసిమి | 47 | 11 |
| నండు | నందు | 48 | 7 |
| క్షితిప్రీతి | క్షితియుఁబ్రీతి | 51 | 19 |
| దియగు వ్రజయు | దియగుచువ్రజయుఁ | 52 | 14 |
| మందకయు | మందకయును | 53 | 16 |
| రతికారౌద్రియరక్తి క్రోధయునువ | రతికరౌద్రయు రక్తిక్రోధవ | 53 | 18 |
| యునఁగ | యనఁగ | 53 | 20 |
| యుప్రీతి | యుఁబ్రీతి | ,, | 19 |
| బనతార | బనఁదార | 54 | 24 |
| పార్థివ | పార్థివ | 58 | 24 |
| స్వరమంశక | స్వరముదంశక | 62 | 12 |
| శాస్త్రజ్ఞులులైన | శాస్త్రజ్ఞులైన | 63 | 26 |
| వితీర్ణజిత | వితీర్ణిజిత | 66 | 5 |
| కమరినభేదంపు లక్షణావళి | నమరినభేదంబులక్షణాళి | 69 | 3 |
| గ్రాను | గ్రామ | ,, | 11 |
| ముఖ్యమొక | మంచొక | 71 | 25 |
| యనంగ | యనఁగ | 72 | 11 |
| యనంగకా | యనంగఁగా | ,, | 15 |
| గాగలిగి | గాఁగలిగి | 79 | 13 |
| బుధులు | యరయ | 80 | 7 |
| ముద్గు గుల్కుచు | ముద్దుగుల్కుచు | 88 | 24 |
| స్వరములిడివ | స్వరములిడిన | 90 | 15 |
| రానుభూ | రాముభూ | 91 | 13 |
| సపరిపూర్ణ | నపరిపూర్ణ | 94 | 25 |
| తానముల్లలిగె | తానముల్గలిగె | 97 | 7 |

| తప్పు | ఒప్పు | పుట | పంక్తి |
|---|---|---|---|
| సర్వాంతరాఖ్య | స్వరాంతరాఖ్య | ,, | 11 |
| బాగి | బాధి | 99 | 10 |
| స్వరాతంబులు | స్వరాంతంబులు | 102 | 11 |
| కైనంత | కైనంద | 102 | 24 |
| వాసి | వాని | ,, | 26 |
| బురుయించు | బుదయించు | ,, | 29 |
| మూడియిండ్ల | మూడిండ్ల | 105 | 22 |
| కోషాంక | కోష్ఠాంక | ,, | 29 |
| స్వమితో | స్వరమితో | 107 | 15 |
| మాత్రంచే | మాత్రచ్చే | ,, | 5 |
| నూర్ధ్వోథో | నూర్ద్వాథో | 107 | 21 |
| యూర్ధాథో | యూర్ధ్వాథో | ,, | 28 |
| లునూ | లును | 108 | 11 |
| ద్వ్యస్వర | ద్విస్వర | ,, | 12 |
| స_ప్త ప్వర | స_ప్తస్వర | 108 | 16 |
| నష్టోద్దిష | నష్టోద్దిట | ,, | 21 |
| ప్రధమ | ప్రథమ | ,, | ,, |
| తద్ జ్ఞులు | తజ్ జ్ఞులు | ,, | 22 |
| యంతతుత్థాన | యంతనుత్థాన | 109 | 16 |
| దాకింద | దాక్రింద | ,, | 19 |
| క్రంమంబు | క్రమంబు | 110 | 10 |
| నిఱవది | నిరువది | ,, | 3 |
| ప్రధమ | ప్రథమ | ,, | 29 |
| బుద్ధి నుంతులు | బుద్ధిమంతులు | 119 | 8 |
| లబ్దంబ | లబ్ధంబ | 112 | 15 |
| నిట్లు | ఇట్లు | ,, | 24 |
| కోష్టంకంబు | కోష్ఠాంకంబు | ,, | 31 |
| మగుచులబ్ధంబు | మగులంభనంబు (లంభనము=లబ్ధము) | 113 | 17 |
| కోష్టంకంబు | కోష్ఠాంకంబు | ,, | 23 |

| తప్పు | ఒప్పు | పుట | పం క్తి |
|---|---|---|---|
| లబ్దంబు | లబ్ధంబు | 114 | 2 |
| ప్వరంబును | స్వరంబును | ,, | 4 |
| నుదిష్ట | నుద్దిష్ట | ,, | 7 |
| అద్దిష్ట | యుద్దిష్ట | ,, | 14 |
| యింటఒక్క | యింటనొక్కటి | ,, | 13 |
| జతుస్వర | జతుస్స్వర | ,, | 17 |
| కింది | క్రింది | ,, | 20 |
| ,, | ,, | 115 | 25 |
| నున్న | సున్న | 115 | 5 |
| తానోద్దార | తానోద్ధార | ,, | 14 |
| వష్ట | నష్ట | 116 | 28 |
| మూఁవడ | మూఁవవ | ,, | 30 |
| పష్ట | షష్ఠ | 117 | 5 |
| మంబునద్రో | మంబునఁద్రో | ,, | 7 |
| న్నవలి | న్నవల | ,, | 11 |
| ఇడ్లు | ఇట్లు | ,, | 15 |
| విద్వద్యాయక | విద్వద్గాయక | ,, | 20 |
| నుక్రమంబు | నుగ్రమంబు | ,, | 24 |
| లిఖించి | లిఖించి | 118 | 27 |
| ,, | ,, | 119 | 9 |
| సష్టోదిష్ట | నష్టోద్దిష్ట | 120 | 6 |
| శ్రీఘమలామన | శ్రీకమలాసన | 121 | 2 |
| డెలుపంగ | డెలుపంగ | ,, | 8 |
| జెల్వొందు | జెల్వొందు | 122 | 2 |
| మేళఁబు | మేళంబు | 122 | 21 |
| నోప్పు | నొప్పు | ,, | 8 |
| మునుజ్యతపడ్డకమును | మునుజ్యోతపడ్జకమును | 123 | 5 |
| మునసిట్లు | మనసిట్లు | ,, | 6 |
| జౌలియన | జౌలియన | ,, | 17 |
| శుథ్థస్వరంబులునాల్గువికృ | శుద్ధస్వరంబులు నాల్గువికృత | 124 | 8 |

| తప్పు | ఒప్పు | పుట | పంక్తి |
|---|---|---|---|
| స్వరవిట్లు | రములిట్లు | ,, | 9 |
| యన | యనంగ | ,, | 17 |
| మముపంచశ్రు | మమునుబంచశ్రు | 125 | 4 |
| దైతవ | ధైవత | ,, | 5 |
| నవలచ్యుత | నవలఁజ్యుత | ,, | 5 |
| చ్యుతమధ్యను | చ్యుతమధ్యమ | 125 | 6 |
| నిత్యంబు | నిక్కంబు | ,, | 7 |
| నానినెల్ల | వానినెల్ల | ,, | 11 |
| మేనము | మేళము | ,, | 11 |
| నాని | వాని | 125 | 12 |
| సాంధార | సాధార | 126 | 4 |
| ములవచింతు | ము లవి వచింతు | ,, | 12 |
| | ... ... ... | ,, | 23 (బంతుల |
| | ... ... ... | | తరువాత) |
| సప్తస్వరంబులు | సప్తస్వరములు | 127 | 9 |
| ఋషబంబు | ఋషభంబు | 127 | 19 |
| శత్రులాలు | శ్రుతులాటు | 128 | 7 |
| వరనాగ | పరఁగనాఁగ | 129 | 3 |
| శుద్ద | శుద్ధ | ,, | 7 |
| నందుదుదయించు | నందుదయించు | ,, | 16 |
| లీజాడ | లీజాడఁగలిగి | ,, | 27 |
| సంభోధ | సంబోధ | 130 | 2 |
| లెపుడు | నెపుడు | ,, | 26 |
| మొప్పు | మొప్పుఁ | 131 | 5 |
| మొదలు | మొదలుగ | ,, | 11 |
| పుట్టెయొకనొన్ని | పుట్టినొక కొన్ని | 131 | 12 |
| పరిథవిల్లు | పరిఢవిల్లు | ,, | 23 |
| భూపాల వినుము | ధరాధినాథ | 132 | 13 |
| రుండు | రెండు | 133 | ,, |
| శార్జ | శార్ఙ్గ | ,, | 2,15 |

| తప్పు | ఒప్పు | పుట | పంక్తి |
|---|---|---|---|
| శుద్ధమమును | శుద్ధమధ్యంబును | ,, | 19 |
| మెళంబు | మేళంబు | ,, | 26 |
| ధైవతమునీక | ధైవతములునీక | 134 | 20 |
| సమ్మిలిము | సమ్మిలితము | ,, | 24 |
| దనరునట్టి | గలుగునట్టి | ,, | 25 |
| ముదను | ముగను | ,, | 26 |
| లలితాఖ్యా | లలితాఖ్య | 135 | ,, |
| సానుంత | సామంత | 134 | 11 |
| లెట్టిదనిన | లెట్టివనిన | 136 | 10 |
| లెనన్ని | లేవని | ,, | 23 |
| మెచక | మేచక | ,, | 24 |
| లనియు | లివియు | 137 | 19 |
| నజ్జజనులు | జనులునజ్ఞ | ,, | 25 |
| బత | జత | ,, | 29 |
| రాయానుగము | రాయానుగతులు | 138 | 4 |
| లెల్ల దెలి | లెల్లఁ దెలి | 138 | 9 |
| మద్యమ | మధ్యమ | ,, | 18 |
| న్వాసాది | న్యాసాది | ,, | 21 |
| న్యాసంబున | న్యాసమనఁగను | ,, | 27 |
| న్యాసాది | న్యాసమాది | ,, | 22 |
| లక్షంబు | లక్షణంబు | 139 | 10 |
| పూర్ణబు | పూర్ణంబు | ,, | 11 |
| పాగణి | ప్రాగణీ | ,, | 30 |
| నెనుక | వెనుక | 140 | 15 |
| యామున | యామమున | 141 | 4 |
| విధముల్ | విధముఁ | ,, | 8 |
| బుగా | బుగాఁ | ,, | 9 |
| దేశాక్షీ | దేశాక్షి | ,, | 19 |
| కెంద్ర | కేంద్ర | ,, | 24 |
| రాగము | రాగమున | 142 | 2 |

| తప్పు | ఒప్పు | పుట | పంక్తి |
|---|---|---|---|
| యవరూహం | యవరోహం | ,, | 4 |
| బాఱఁగా | వాడఁగా | ,, | 7 |
| మీార | మీాఱఁ | ,, | 12 |
| సాంశక్రము | సాంశము | ,, | 12 |
| మాఝ్ఝిత | మోఝ్ఝిత | ,, | 17 |
| నుఱియు | మఱియు | ,, | 23 |
| ధన్వమై | ధన్యమై | 143 | 5 |
| దైవతము | ధైవతము | ,, | 9 |
| వేడవ | వాడవ | ,, | 24 |
| గూడపది | గూడఁబది | ,, | 27 |
| మన | మని | 144 | 7 |
| మయిన | మమయి | ,, | 9 |
| పూర్ట | పూర్ణ | ,, | 17 |
| నెసఁగుగ | లెసఁగుఁగ | 145 | 6 |
| రాగిలం | రాగిలఁ | ,, | 17 |
| న్యాసాంశ | న్యాసకాంశ | ,, | 21 |
| మేరక | మేమఱక | 146 | 4 |
| మహింవతాడ | మహింతవతాడ | ,, | 7 |
| మేమరక | మేమఱక | ,, | 13 |
| రామవాడఁగు | వాఁడగు,రామ | ,, | 24 |
| గాసము | గానము | ,, | 3 |
| గేయనుగు | గేయమగు | ,, | 18 |
| న్యానము | న్యాసము | 147 | 22 |
| తొలఁగి | దొలఁగి | ,, | 27 |
| బులులెఱింగిం | బులెఱింగిం | 148 | 10 |
| వాడవకారంబు | వాడవాకారంబు | ,, | 13 |
| వింశతీ | వింశతి | ,, | 24 |
| పెనిఁక | పియిఁక | 149 | 8 |
| ణీయుము...ళీ | ణియును...ళి | ,, | 14 |
| మదళ్య | మధళ్య | ,, | 18 |

| తప్పు | ఒప్పు | పుట | పంక్తి |
|---|---|---|---|
| వలయు | వలయ | 150 | 5 |
| నెరుంగ | నెఱుంగ | ,, | 8 |
| పోసఁగి | పొసఁగి | ,, | 15 |
| బలాహారీ | బలాహారి | ,, | 22 |
| మగురు | ముగురు | 151 | 4 |
| దెక | జగదేక | ,, | 5 |
| నువిద | మహిళ | ,, | 7 |
| ముమ్మార్గు | కింతులుముమ్మార్గు | ,, | 9 |
| రాగభేవము | రాగభేదము | ,, | 13 |
| భేదంములు | భేదములు | ,, | 24 |
| భైవి | భైరవి | ,, | 27 |
| అనంద | ఆనంద | ,, | 27 |
| భేవము | భేదము | ,, | 13 |
| తంబులు | తంబులుగ | ,, | 4 |
| ఇల్లు | ఇట్లు | ,, | 5 |
| సర్వవిధ | స్వరవిధ | ,, | 12 |
| లెటేఁగి | లెటేఁగి | ,, | 17 |
| గావు | కావు | ,, | 20 |
| సర్వవిధంబులు | స్వరవిధంబులు | 152 | 12 |
| రములు | రమ్ములు | 157 | 29 |
| దృష్లి | దృష్టి | 153 | 2 |
| కుఁడను | కుండను | ,, | 25 |
| కాయక | గాయక | 154 | 2 |
| చతుయ | చతుష్టయము | 154 | 11 |
| తుష్కాలఁ | చతుష్కాలయుఁ | ,, | 13 |
| నట్టి | నట్టు | ,, | 18 |
| కొలాహా | కోలాహా | ,, | 12 |
| బోఁభక | బోంభక | 155 | 4 |
| ధుర్యసు | ధుర్యమాసు | ,, | 8 |
| మంద్రకమధ్య | మంద్రక | ,, | ,, |

| తప్పు | ఒప్పు | పుట | పంక్తి |
|---|---|---|---|
| మస్థాన సంభవ... | మధ్యమస్థాన సంభవ. | 155 | 9 |
| బోంబక | బోంభక | ,, | 12 |
| భోజక | బోంభక | ,, | 22 |
| సాన | స్థాన | ,, | 26 |
| కాకు | గాకు | 156 | 13 |
| గుంభయ | గుభయ | ,, | 20 |
| బవ్యక్త్యం | బవ్యక్తం | ,, | 26 |
| త్రీతంబు | ద్రీతంబు | ,, | 23 |
| నాయిత్త | నాయత్త | 157 | 11 |
| లఁక్రమ | లఁగ్రమ | ,, | 17 |
| నాడవ | వాడవ | ,, | 23 |
| తాళ | దాళ | 158 | 8 |
| గావున | కావున | ,, | 10 |
| యాంగాంగి | యంగాంగి | ,, | 11 |
| గించన | గించిన | ,, | 20 |
| ములగు | మగు | 159 | 5 |
| బరఁంగు | బరఁగు | ,, | 18 |
| నృపతిఁ | నృపతి | ,, | 20 |
| స్త్రీ సంగము | ప్రియసంగము | ,, | 23 |
| నందుపు | నందుఁబు | ,, | 25 |
| మజూపి | మఁజూపి | ,, | 27 |
| కుఁక్ర | కుఁగ్ర | 160 | 2 |
| బులను | బులును | ,, | 3 |
| హ్రాదశ్శ | హార్దశ్శ | ,, | 13 |
| గనఁ | నఁగఁ | ,, | 20 |
| బగుఁ | బగు | ,, | 22 |
| విభువా | విభావా | ,, | 31 |
| ధవిల్లు | ధవిల్లు | 161 | 2 |
| పంచాశీద్భావ | పంచాశద్భావ | ,, | 7 |
| నుద్దీపించు | దీపించెదు | ,, | 27 |

| తప్పు | ఒప్పు | పుట | పంక్తి |
|---|---|---|---|
| యనగపెంపెక్కు నొక్కటి | యనఁగఁ బెంపెక్కు నొకటి | ...161 | 23 |
| పేరకొామ | పేరఁగొామ | ,, | 29 |
| నాయ్యంజుని | నాయజుని | 162 | 3 |
| మహానీయుఁడు | మహనీయుఁడు | ,, | 9 |
| పుట్టియు...పొడుపు | పొట్టియు...పొడువు | ,, | 22 |
| సనయతావనంబు | నవయతావనంబు | ,, | 7 |
| నటులు | నటుఁడు | 163 | 19 |
| నిరతయ | నిరతిశయ | 164 | 3 |
| దివ్వ | దివ్య | ,, | 6 |
| దల్లాంభనంబు | దల్లంభనంబు | ,, | 21 |
| వీవు | వీపు | 16' | 7 |
| వికారి | వికార | ,, | 19 |
| దుర్గణ | దుర్గుణ | ,, | 23 |
| శిఫుఁడు | శివుఁడు | 165 | 25 |
| కాలాంత | కాంతా | 166 | 3 |
| మార్ధవికాది | మార్ధలికాది | 166 | 13 |
| సురుచిత | సురుచిర | ,, | 15 |
| వాద్యకర్మ మెఱెగి | వాద్యధర్మ మెఱిఁగి | ,, | 16 |
| సౌందర్యసామ్య | రూపసామ్య | ,, | 20 |
| సౌందర్యహృదయ | రూపసామ్యహృదయ | ,, | 22 |
| నన్నియు సుషిరాఖ్యంబనఁ | లన్నియు సుషిరాఖ్య మనఁ | 167 | 27 |
| బరఁగు | బరఁగుఁ | 168 | 3 |
| వాద్య భేద | వాద్యంపు భేద | ,, | 6 |
| వ్రసిద్ధ | ప్రసిద్ధ | ,, | 10 |
| పత్త్రిక | భస్త్రిక | ,, | 17 |
| వొకరూపుదొరయునువానుకీ | నొకరూపు దొరయును...వాసుకి | ,, | 19 |
| తన | లన | 169 | 2 |
| వైణీకు | వైణికు | ,, | 5 |
| వాదనమ్మా | వాదనమార్గ | ,, | 10 |
| యనంగ | యనంగఁ | ,, | 25 |

| తప్పు | ఒప్పు | పుట | పంక్తి |
|---|---|---|---|
| వరుసఁగ | వరుసఁ | 170 | 2 |
| బల్కెడు | పల్కెడు | ,, | 9 |
| వింపఁతుం | వింపఁదుం | ,, | 16 |
| నందుఁబ్ర | నందుఁబ్ర | ,, | 26 |
| ఇట్టి వీణాది | ఇట్టిది వీణాది | 171 | 3 |
| గావున | కావున | ,, | 26 |
| ట్టమమరుకములు | డ్డమరుకములు | 172 | 5 |
| లోనఁ | లోన | ,, | 10 |
| వలనాథ | నలయనాథ | ,, | 11 |
| పనుచు | ననుచు | ,, | 21 |
| వరుస | వరుసఁ | 173 | 9 |
| హాస్త | హస్త | ,, | 15 |
| వాయంప | వాయింప | ,, | 16 |
| మంబుపెట్టి | మంబెట్టి | ,, | 29 |
| సుప్రష్ఠాభి | సుప్రతిష్ఠాభి | 174 | 2 |
| నులఁగు | జెలఁగు | 175 | 6 |
| వాద్యోప | వాద్యోప | ,, | 23 |
| నబ్బు | నబ్బు | 176 | 8 |
| తమ్మ | తమ్మి | ,, | 24 |
| లెనిమిది | లెన్మిది | ,, | 28 |
| ,, | ,, | ,, | 29 |
| రెండును | రెండు | ,, | 31 |
| నుప్లుతము | నుబ్లుతము | 177 | 4 |
| లట్టి | నట్టి | ,, | 12 |
| వందుఁకళ | వందఁగళ | ,, | 25 |
| బొప్పు | బొప్పు | ,, | 28 |
| జిల్లుచుండు | జిల్లుచుండు | ,, | 30 |
| భ్రుమ | ధ్రువ | 178 | 12 |
| సన్నిపాతాయయష్ట | సన్నిపాతావ్యాతయాష్ట | ,, | 13 |
| క్రియొలు | క్రియలు | ,, | 15 |

| తప్పు | ఒప్పు | పుట | పంక్తి |
|---|---|---|---|
| మఱియుఁ | మఱియు | 178 | 19 |
| సంతత | సతత | 179 | 2 |
| వలనాథ | వలయనాథ | 180 | 22 |
| కాచిత్కంబు | క్వాచిత్కంబు | 181 | 6 |
| రంలైన | రంబులైన | 182 | 14 |
| గబరి | గపరి | ,, | 15 |
| బిందువన | బిందువు | 183 | 8 |
| గంగంబు | గంబు | ,, | 22 |
| త్ర్యశ్రీమిస్ర | త్ర్యశ్రమిశ్ర | ,, | 24 |
| చాగంబు | చాంగంబు | 184 | 3 |
| ద్రుతఁబన | ద్రుతంబన | ,, | 17 |
| భిప్న | భిన్న | ,, | 20 |
| యన్నఁ | యన్న | ,, | 27 |
| నుతగ | నుదగ | 188 | 11 |
| బ్రస్తార | ప్రస్తార | 192 | 22 |
| నుజోచా | నుజా | ,, | 28 |
| ప్లుతంబు | బ్లుతంబు | 193 | 12 |
| గా | గాఁ | ,, | 23 |
| ష్టోదిష్ట | ష్టోద్దిష్ట | 194 | 5 |
| లయ్యే | లయ్యె | ,, | 10 |
| బ్లుతము రెం | బ్లుతముల రెం | ,, | 15 |
| యరయ | యెనయ | ,, | 18 |
| చంద్రవర్య | మకాళివినుము | ,, | 24 |
| యొకటిగ | యొక్కటిగ | 195 | 10 |
| ఇక | ఇఁక | ,, | 14 |
| యిది | యది | 196 | 6 |
| జేతిలో | చేతిలో | ,, | 23 |
| లయాలాది | లయాది | 200 | 18 |
| దేశ్వ | దేశ్య | ,, | 20 |
| త్రిపుటాఖ్య | ద్రిపుటాఖ్య | ,, | 24 |

| తప్పు | ఒప్పు | పుట | పం క్తి |
|---|---|---|---|
| లఘులఘు | లవలఘు | 200 | 27 |
| తాళమ.ు | ళము | ” | 28 |
| ములతోనొప్పు | లలితమగుచు | ” | 30 |
| భారస్థితిఁ | భరితస్థితి | 210 | 3 |
| మలయంపఁ | మలయింప | 208 | 4 |
| ఆక | ఆక | ” | 20 |
| స్ఫురితము | స్ఫురితము | ” | 21 |
| మిటె | మటె | 210 | 6 |
| త్రలదే | త్రలచే | 211 | 15 |
| గూడ | గూడఁ | ” | 23 |
| పైకొన్న | బైకొన్న | ” | 24 |
| గోన | గోస | 214 | 5 |
| లొాదవ | లొాదవె | 215 | 11 |
| నుగుచు | మగుచు | ” | 15 |
| వైకృతతాళములు | వైశ్యతాళము | 220 | 6 |
| లేబడి | లేఁబడి | 221 | 13 |
| గుర్వాది | గుర్వాది | ” | 22 |
| నంబేసి | నంజేసి | ” | 26 |
| యుడు | యుండు | 222 | 22 |

# రాగతాళచింతామణి

(అను భరతశాస్త్రము)

## ప్రథమాశ్వాసము

శ్రీ విద్యాధరమణామరేంద్ర విబుధశ్రీదాయి పాదాంబుజ
శ్రీ విద్యోగి జనాంతరంగ విహిత శ్రేయోనిదానైక నా
దావిర్భావవిలాస వేదలతికా దాంపత్య విభ్రాజి తే
జోవృత్తిన్ మదిలోఁ దలంతుఁ గమలాక్షున్ రామభూపాగ్రణిన్. 1

కం॥ శాశ్వత మగునైశ్వర్యము
విశ్వమునకు సంఘటించు విశ్రుత సతతా
నశ్వరులఁ బార్వతీ పర
మేశ్వరులను బ్రస్తుతింతు నెంతయు వేడ్కన్. 2

శా॥ వాణిం బుస్తకపాణిఁ బాటనతగీర్వాణిన్ సఖభూత శ
ర్వాణిం గోకిలవాణి భృంగతతి భాస్వద్వేణిఁ గారుణ్య వా
గ్ధోరిణిన్ దృగ్జితకాతరైణిఁ బులినశ్రోణిం గలాహార్మ్యశ్రేని
శ్రేణిం బద్మజురాణి భావుకమునిశ్రేణిన్ గణింతున్ మదిన్. 3

సీ॥ వల్లభాహృదయాబ్జ వల్లభాకృతియును
దంతీంద్రముఖ మేకదంతగరిమ
లలితవామనరూపలంబోదరము వక్త్ర
తుండ మర్ధేందుశిఖండకంబు
మోదకహస్తంబు మూషికవాహంబుఁ
గృష్ణాజినంబును గృష్ణరుచియుఁ
జామరకర్ణముల్ చారునేత్రత్రయ
మాముక్తమౌంజి పాశాంకుశాది

సహితభుజములు నాల్గు, భుజంగ భూష
ణాళియును గల్గి సకలవిద్యాధినాథుఁ

ద్రై వెలింగెడుగణనాథు నఖిలవాంఛి
తార్థము లొసంగువిఘ్నేశు నాత్మ నెంతు. 1

సీ॥ వల్మీకసంభవద్వైపాయనులఁ గొల్చి
బాణసుబంధుల భక్తి చేసి
దండి సత్కవికాళిదాసుల వినుతించి
భవభూతి భారవి భట్టిఁ దలఁచి
చోరమయూరమురారులఁ గీర్తించి
మాఘు విద్యానాథు మదిని గూర్చి
బిల్హణ మల్హణ ప్రియకవీంద్రుల నెంచి
జయదేవహర్షుల సన్నుతించి

భోజ లొల్లట భల్లట పుష్పదంత
భామహాది కవీంద్రులఁ బ్రణుతి చేసి
భక్తిఁ దొలుఁదొల్తఁ బాణిని భాష్యకార
వరరుచుల నెంతుఁ ద్రిమునిధూర్వరరుచులను. 5

సీ॥ ఆంధ్రశాస్త్ర మొనర్చునాదికవీంద్రు నా
నన్నపాధర్వుల సన్నుతించి
కవిరాక్షసుని భీమకవిచంద్రు నెఱ్ఱాఖ్య
సుకవీంద్రుఁ దిక్కనసోమయాజి
నభినవదండిఁ బోతామాత్యు శ్రీనాథు
సోముని భాస్కరు సోమనార్యుఁ
బెద్దార్యుఁ దిమ్మార్యుఁ బినవీరనార్యుని
రామభద్రుఁ దెనాలిరామకవిని

మల్లనాభిఖ్యు ధూర్జటి మఱియు సూర సంకు
సాల సింగార్యు వెంగార్యు సరసులైన 6
ప్రాక్తనాంధ్రకవీంద్రులఁ బ్రస్తుతింతు
నాధునికు లైనసుకవుల నభినుతింతు.

ఆ॥ వె॥ భవ విరించి భరత పార్థ దత్తిల కోహ
ళాంజనేయ కుంభజామరేంద్ర

నంది గుహ మతంగ నారద శార్ఙ్గదే
వాది భరతవిదుల నాశ్రయింతు. 7

కం॥ పామర లోకానీక
భ్రామకకవనావభాసభావము వెలయం
గోమల పదవాగ్గ్రంథన
మేమియుఁ గనలేనికుకవి నెంతు రె సుకవుల్. 8

వ॥ ఇట్లభీష్టదేవతావందనంబును సుకవిజనాభివందనంబును గుకవిజననిందనంబును గావించి నే నొక్కభరతశాస్త్రం బాంధ్రవచనరచనానుబంధబంధుర ప్రబంధరత్నంబు గా నొనర్పం బూని యున్న సమయంబున. 9

చ॥ అతులితకట్టమూరికులశాంబుధికిం బరిపూర్ణచంద్రుఁడై
సుతను మనోభవుండు పరిశుద్ధమహోన్నతపుణ్యమూర్తి స
న్నుతవిభవాభిరాముఁడు వినూత్నసముజ్జ్వల రత్నభూషణో
న్నతుఁడు చెలంగె భాగ్యనిధి నాథుఁ బుస్సనృపాలుఁ డెంతయున్. 10

కం॥ శీతాద్రి సేతు మధ్య
ఖ్యాతాన్విత భోగభాగ్య గౌరవ మునఁ గా
భూతల మేలుచు బుస్స
క్ష్మాతలపతి యొక్కనాఁడు సంతసమునఁ గాన్. 11

సీ॥ ఆత్మబంధుజనంబు లాప్తసుహృన్మిత్త్రు
లంతరంగికులు సామంతజనులు
గురుబంధువర్గంబు గోవిదామాత్యులు
నయపురోహితులు శ్రోత్రియులు కవులు
పౌరాణికాళ్యలంకారైతిహాసికుల్
పరిహాసికజనంబు భట్టగణము
భరతశాస్త్రజ్ఞులు భవ్యగాయకజనుల్
గణికాజనము నర్తకప్రజంబు

గీ॥ భృత్యనిచయంబు రిత సెల్లజనులుఁ
గనుఁగొన్ని నొలగ బేలగఁజూనందు

భద్రపీఠిని గూర్చుండి భద్రయశుఁడు
సకలవిద్యాప్రసంగము ల్సలుపునపుడు. 12

గీ॥ నిరుపమాన దయాకటాక్ష రసపూర్ణ
వీక్షణంబుల నను జూచి వేడ్క నరియె
విశదదరహాస సువిలాస విమల మృదుల
మధురగంభీరతరవచోమహిమ దనర. 13

సీ॥ శ్రీరామచరణాబ్జసేవాధురీణ! యా
ర్వేలవంశాంభోధి బాలసూర్య!
సురుచిరాపస్తంబసూత్ర! కౌండిన్యస
గోత్ర! పోలూరి సత్కులపవిత్ర!
రామచంద్రాంబికాగామగర్భాబ్ధియా
మవతీంద్ర! యోబయామాత్యపుత్ర!
గోవిందసుకవీంద్ర! గుణసాంద్ర! సంగీత
శాస్త్ర మాంధ్రోక్తి విస్తారముగను

బూర్వులెవ్వరు వ్రాయ రపూర్వ మిట్టి
భరతశాస్త్రంబుఁ దెనిఁగింపఁ బ్రౌఢి నీకె
యాదు వటుగాన గాంధర్వ మాకళించి
కబ్బ మొనరింపు మొకటి నీ వబ్బురముగ.

గీ॥ సప్త సంతానములలోన శాశ్వతంబు
సత్కృతియె గాన శ్రీరామచంద్రు పేరఁ
బొంక మమరంగఁ బ్రతిపద్య మంకితముగఁ
జేయు మీకృతి చిరయశశ్శ్రీ వహింప. 14

వ॥ అనుచు నమ్మహీశ్వరుండు కృపారసార్ద్ర (1) ప్రియంబు లగు (2) వచనాతిశయంబుల గారవించి, చారుకర్పూరవీటికాహాటకాంబరాది నిఖలసత్కారంబులు గావించి, యాదరించిన నేనును బరమానంద సంతర్పిత హృదయారవిందుండ నై యుస్సభూపాలశేఖరు నిరుపమాజ్ఞామాల్యరత్న భూషణం బవలంబించి తత్సంగీత శాస్త్రప్రబంధ రచనాకుతూహలంబున. 15

(1) మధురంబు (పాఠాం)

(2) లలితవరవచనాతిశయంబుల (పాఠాం)

సీ॥ సంగీతశాస్త్రంపు సర్వాంకషప్రజ్ఞ
గలిగియుఁ దొల్లిటి కవివరేణ్యు
లీభాతి నాంధ్రోక్తిశోభితకావ్యంబు
పచరింప రిది యొక్క భాగ్య మనియు
సకలగుణాఢ్యుఁడై సర్వజ్ఞుఁడై నట్టి
రామభూపాలుఁ డీరమ్యకృతికి
నాయకరత్నమై నలువొందు టొకభాగ్య
మిది నేయ సత్కీర్తి యొసఁగు టొక్క-

భాగ్య మని యెంచి యిటువంటి భాగ్యగరిమ
దొరకె నిపు డని సంతోషపరవశమున
సాహసము నేసి భరతశాస్త్రంబు తెనుఁగుఁ
గబ్బముగఁ జేయఁ బూనితి నిబ్బరముగ. 16

గీ॥ శార్ఙ్గదేవాదిభరతజ్ఞజనుల కైనఁ
జాల దుస్సాధ మైన యీ శాస్త్రగరిమఁ
దెలియ శక్యమె యైన నా తెలిసినంత
తెలియఁ జేసితి నొక్కింత తేటపడఁగ. 17

గీ॥ ఇటు లసాహాయ్యముగఁ బూని యే నొనర్చు
కబ్బమునఁ దప్పు లొకచోటఁ గలిగెనేని
యొప్పు లొనరించి యొప్పులు దప్పు లనక
కైకొనుఁడు మీర లోగుణగ్రాహులార! 18

వ॥ ఇట్లు సభాజన ప్రార్థనాపురస్సరంబుగాఁ జేయం బూనిన యక్కబ్బంబునకు రాగతాళచింతామణి యను శుభనామంబు ఘటియించి ప్రతిపాద్య నాయక రామనామాంకిత నిరవద్యపద్యాత్మకం బై సహృదయహృదయాహ్లాదకం బై యొప్పునట్లుగా సంగీతశాస్త్రప్రబంధరత్నంబు శ్రీరామభద్రకరుణాకటాక్షవీక్షణాతిశయసంప్రాప్త సారస్వతవిశేషంబున రచియింప నుపక్రమించెద. అందు మొదల నాయకగుణవర్ణనానవద్యహృద్యంబులైన షష్ఠ్యంతపద్యంబు లెట్టి వనిన. 19

కం॥ శ్రీమదయోధ్యావిభునకుఁ
గామితఫలదానవిధికిఁ గరుణాంబుధికిన్
సామాద్యుపాయఘునునకు
రామస్వామికిని మదనరమ్యాకృతికిన్. 20

కం॥ మేదుర వితరణ విభవా
మోదవిజిత బలిభవార్కి ముదిరుకు సామ
ర్థ్యాప్రద త్రికపాదద్విక
పాదపదాద్యర్థవాక్యభావోన్నిధికిన్. 21

కం॥ అంభోరాశి నిబంధున
కంభోజభవ ప్రకల్పితా [1] జాండాళీ
[2] డంభిక మార్తిక ఘుటికా
లంభితదామాంక కీర్తిలలనామణికిన్. 22

కం॥ ధారాధర ధారాధర
ధారాధారాళదాన ధారాసారా
ధారావతారపారా
వార పరీవాహరూపవారాన్నిధికిన్. 23

కం॥ నగరాజధృతికి భుజబల
ఖగరాజ ప్లవగపతికి ఘనమతి జిత
న్నగరాజబృహస్పతికిని
మృగరాజస్తోమదసికి రిపుగజతతికిన్. 24

కం॥ దీనార్థిదైన్యతిమిరా
నూనోద్యత్తీవ్రఘృణికి సుతవాగ్విభవ
శ్రీనాథశయనఫణికిని
భూనుత గుణమణికి రామభూపాగ్రణికిన్. 25

వ॥ ప్రతిపద్యాంకితంబుగా నాయొనర్పంబూనిన రాగతాళచింతామణి
యను భరతశాస్త్రప్రబంధరత్నంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన. 26

---

[1] అజాండాది + ఈట్ + అంభిక

[2] 'అంభసిక' అనుట యుక్తము

సీ॥ శ్రీ సదాశివమూర్తి చిత్తు క్రియాశక్తిఁ
జెలఁగ విశ్వమునెల్లఁ గలుగఁజేసి
కలిగిన విశ్వంబు ఘనశాస్త్రనియతిచే
వెలయింపఁ దలఁపుచో విభునిచిత్త
మాత్మేచ్ఛ జలియించి యట ప్రాణపవనంబు
ప్రేరణసేయ సమీరుఁ డంత
మూలాబ్జపీఠిపై మొనసి యాంతరనాద
మంత నాకర్షింప నచటఁ జేరె

గీ॥ నమ్మహానాద మంతయు నధికసూక్ష్మ
బిందురీతిని బర యను పేరు గాంచె
కోసలూరీంద్ర! రఘువంశకులసముద్ర
భవ్యగుణసాంద్ర! రామభూపాలచంద్ర! 27

ఉ॥ అంతఁ బరాఖ్యనాద మనిలాహతి నూర్ధ్వగతిం జెలంగి ప
శ్యంతి యనంగ నాభివివరాంతము జోఁపుచు నంత నంగత
స్వాంతత మధ్యమాఖ్య హృదయాంతమునందు వహించి మించి యా
స్యాంతమునందుఁ గాంచెఁ బ్రణవాకృతి వైఖరి, రామభూవరా! 28

కం॥ ఈరీతి నాల్గుపాదము
లారూఢిఁ దలిర్ప నొప్పు నయ్యోంకార
శ్రీ రమణీయ సరస్వతి
భూరమణా! కోసలూరి బుధజనపాలా! 29

శా॥ ఆ యోంకారమునందుఁ గల్గె నట గాయత్రీమహామంత్రమం
దీయామ్నాయచయం బపారతరమై యింపొందఁ బ్రాపంచిక
శ్రేయోదాయి పరాశరాత్మజుఁడు నిర్మింపం జతూరూపము
ప్రాపయఖ్యాతిని దాల్చెఁ, గోసలపురీరామక్షితీశాగ్రణీ! 30

వ॥ ఇట్లు పరమేశ్వరేచ్ఛాశక్తిప్రేరిత మనశ్చోదిత మహాపవనవశంబున జనియించి యమ్మహానాదంబు మొదట నాధారకమలంబునం దతిసూక్ష్మతరం బై పరాభిధానమ్మున బిందురూపమ్ము వహించి వెండియు వాయువశంబున మెల్ల మెల్లన నూర్ధ్వగతిం జని నాభీదేశంబునందుఁ బశ్యంతీ

నామధేయంబునఁ గించిదున్మీలితభావంబు వహించి యందుండి యవ్వాలఁ జని హృదయదేశంబునందు మనస్సాంగత్యంబునం జేసి మఱియు నించుకంత విస్తరిల్లి మధ్యమాహ్వయంబునఁ బ్రచలించుట వాసి కంఠప్రదేశంబునకుం జని తత్కంఠతాలు మూలరసనాదంతోష్ఠపుటోత్తమాంగ సంఘర్షణంబు నంజేసి యత్యంతవికసితం బై స్ఫుటవై ఖరీనామవాగ్రూపం బయ్యె. అంతట నట్టినాదంబు మొదట మొదట నీశ్వరముఖంబునం దోంకారరూపంబునఁ బ్రభవించె. పరబ్రహ్మవాచకం బై త్రివర్ణ త్రిమూర్త్యాత్మకం బై కంఠోష్ఠ నాసికాజన్యం బై మహానాదమయం బైన యీ ప్రణవంబువలన వాగ్భవాద్యకారాదిక్షకారాంతం బైన పంచాశన్మాతృకాచయంబు సంభవించె. అందునుండి గాయత్రీ మహా మంత్రరాజంబు సంఘటిల్లె. గాయత్రివలన ననంతం బైన వేపసముద్రం బుదయించె. అట్టి వేదసాగరంబునందు నానా శాస్త్ర పురాణాగమ స్మృతీతిహాస సంహితా పురావృత్తాది రూపంబులైన యుల్లోలకల్లోలమాలికాజాలంబు లుద్వేలంబు లై సంతతమహానాదంబు లై జనియించి విలసిల్లె. అట్టి మహావాఙ్మయ కల్లోల మాలికాజాలంబులయందు నిత్యరిరం సం బై చిన్మయాకారపరమరాజహంసంబు ని [ది?]శాంశ శే[వే?] షభూషితదివ్యహంసవిశేషంబులతోఁ గూడ నానామత క్రియాకలాప మృణాలకాండంబులఁ జొచ్చి ఖండింపుచు మహనీయోంకారక్రేంకారకల నాదంబులు గావించుచు నవాఙ్మనసగోచర మహిమంబునఁ బరమానంద రసమయం బై యచ్చట నోలలాడుచు నుండు. అట్టి యపార వేదసముద్రం బునందు సరస్వతీనావపాత్రావలంబలాభంబునం జేసి ప్రముఖుం డై నిత్య సంచారంబు సేయుచు లోకపితామహుం డైన చతుర్ముఖప్రవర్తకుండు (సప్తమహంస) తత్పరమహంస యోగానందామలిత బిందుసందోహంబు లనుభవింపుచుఁ దన్మధ్యస్థితతద్వాక్య సమూహరూప ద్వీపాంతరమధ్య సారార్థనికరంబులు బుద్ధిమాల్యాతిశయంబులచేతఁ గ్రయవిక్రయ వ్యవహార పురస్సరంబుగా లబ్ధంబు లైనవి సంగ్రహించి తెచ్చి తత్సమృద్ధి నపేక్షించి నిజపుత్రాది పారంపర్యానుస్యూతంబు గ నిఖిలస్వజనంబులకు సమర్పించి కృతార్థులం జేసి తద్వైదికవాక్యార్థ సమృద్ధిసంప్రదాయంబు లవిచ్ఛిన్నంబు గావించె. తదనంతరంబు సకలవేద సముద్రాధీశ్వరుం డైన భారతీశ్వరుండు బోధించి యాజ్ఞాపింప నయ్యపార వేదపారావారపారాయణుం డపరనారాయణుం డగు బాదరాయణుండు నిజబుద్ధిప్రావీణ్యంబున నయ్యనంతనిగమ సముద్రంబు సర్వసాధారణంబుగా సుదుస్తరం బని తలంచి సంతోషంబు

పాటించి లోకోపకారార్థంబు గా ద్వాపరాంతంబునందు ఋగ్యజుస్సామాథర్వణంబు లైన చతుర్వేదకుల్యాప్రవాహంబు లామ్నాయసాగరంబున సంగ్రహించి సాంగోపాంగంబు గా మధ్యమలోకంబునందుఁ బ్రశస్తంబు గా విస్తారంబు గావించె. అట్టి చతుర్వేద ప్రవాహంబులలో నొక్కొక్క ప్రవాహంబు నందుఁ దద్గాంభీర్యవిశేషనిధు లైన మహాత్ములు గల్పించి నెలవుపఱచిన శాఖాతీర్థంబు లనేకంబులు గలిగియుండు. అట్టి తీర్థవిశేషంబులయందుఁ దత్తద్వేద ప్రవాహతీర నిత్యనివాసపరాయణు లై మహావైదికశిఖామణులు నిజపరిజనంబులతోఁ గూడి యధీతిబోధాచరణ ప్రచారణరూపస్నానపానదానదాపనాదివ్యవహారంబులు గావించి తన్నిర్మల గంభీరాశయపరమార్థ జ్ఞానామృతరసపూరంబు లుపయోగ్యంబులుగా ననుభవించి, పరమార్థ కుల్యైకతార్థభావంబునం బ్రసిద్ధులై యుండుదురు. మఱియు నిట్టి మహానాదనిరూపితంబు లైన చతుర్వేదంబులు నుదాత్తానుదాత్త స్వరితప్రచయాదిస్వరవిశేషప్రధానంబు లైనను నందులో విశేషించి భగవద్రూప మైన సామవేదంబు కేవలగీతప్రధానం బనఁ బ్రసిద్ధం బై హరిహరబ్రహ్మాది దేవతాప్రీతికరం బై యొప్పుచు నుండు. అట్టి సామవేదంబునందు గీతంబును, ఋగ్వేదంబువలన వాద్యంబును, యజుర్వేదంబునందుఁ జతుర్విధాభినయరూపం బైన నృత్యంబును, అథర్వణంబువలన శృంగారాదినవరసంబులును సంగ్రహించి తాదృశనవరసాత్మక నృత్తగీత వాద్యప్రపంచ ప్రతిపాదకం బైన నాట్యవేదంబు బ్రహ్మ కల్పించి నిజపుత్రుం డైన భరతమునికి నుపదేశంబు గావించె. తత్కర్మం బెట్టి దనిన సవిస్తారంబుగా నాట్యవేదావిర్భావమాహాత్మ్యం బెఱింగించెద నాకర్ణింపుము. 31

సీ॥ శ్రీకర విజ్ఞానశేఖరు లుత్తము
లత్రిప్రముఖు లైన యఖిలఋషులు,
బ్రహ్మసంభవుఁ డైనభరతర్షిఁ గని యొక్క
సమయంబునను భక్తి చాలఁ జేసి,
నాట్యవేదము గల్గిన విధంబు వినఁ గోరి
మునినాథ! వినవయ్య మున్ను బ్రహ్మ
యే సమయంబున నే నిమిత్తంబున
నెవ్వనికొఱకుఁగా నిట్టి నాట్య

వేద మొనరించుఁ, దన్నాట్యవేదజన్మ
మహిమ లెఱిఁగింపు మన, వేదమూని యిట్లు
వారలకుఁ దెల్పె, నారీతి వరుసతోడ
వినుము తెల్పెద, రామభూవిభులలామ! 82

సీ॥ దైవత దైత్య గంధర్వ యక్షోరగ
రాక్షసజన సమాక్రాంత మగుచు,
లోకపాలురచేతఁ బ్రాకటస్థితిఁ గని
తిరమైన జాంబవద్వీపమునకుఁ,
ద్రేతాయుగమునందుఁ దివిరి వైవస్వత
మన్వంతరము వేళ మనుజు లెల్ల
గ్రామ్యధర్మము మీఱి కామలోభ క్రోధ
మూఢదురాచారరూఢు లగుచు

వేదమార్గ క్రమంబులు విడిచి నడువ
నపుడు గల్పించె బ్రహ్మ నాట్యాగమంబు
సకల ధర్మానబోధన చతురుఁ డగుచు
వినుము, రామేంద్ర! యీ నాట్యవేదమహిమ. 83

సీ॥ ఇంద్రాది దివిజుల కెల్ల నానులకును
దృశ్యమై శ్రావ్యమై దివ్యమైన
నాట్యవేదము మహానటుఁడు మహేశ్వరుఁ
డొనరించె మును వేదయోగ్యముగను
వేదస్వరూపమై విలసిల్లు నది చూడ
స్త్రీ శూద్రజాతికిఁ దెలియ వినఁగఁ
జూడంగ రా దని సురగురుండు దలంచి
నాట్యవేదము వేఱె నరులకెల్ల

సర్వసాధారణంబు గా శ్రావ్య మగుచు
వెలయఁజేసెద నని తత్త్వవిదుఁడు బ్రహ్మ
విమలయోగస్థితిని నాల్గు వేదములను
దలఁచె మదిలోన, రామభూపలయమహాత్మ! 84

వ॥ ఇట్లు, లోకపితామహుం డైన బ్రహ్మదేవుండు చతుర్వేదంబుల వలన నవరసాత్మకనృత్తగీతవాద్య ప్రపంచ ప్రతిపాదకం బైన నాట్యవేదంబు లోకోపకారార్థం బై యాదిమాహేశ్వర ప్రోక్తనాట్యవేదానుగుణం బై సకలార్థ సిద్ధిప్రదం బై వెలయఁ గల్పించి యిట్టి నాట్యవేదార్థభావప్రయోగం బులయందు నెవ్వరు సమర్థు లగుదురోయని చింతించి వేదవిదుం డైన యిం ద్రుని రావించి యతనితో బ్రహ్మ యిట్లనియె.

సీ॥ వేదార్థసిద్ధ మై వివిధార్థబోధంబు
వెలయంగఁ బంచమవేదమహిమ
నెగడంగ నాచేత నిర్మితం బైనట్టి
యీ నాట్యమర్మంబు నిపుడు నేర్చి
కొమ్మన మీలోనఁ గొందఱు నాట్యంబు
కొందఱు గీతంబు కొంద ఱతుల
వాద్యంబు చేకొని హృద్యవైఖరి నేర్పు
మెఱసి సమర్థు లై మేటిగతుల

సప్రయోగంబు గావించి సకలలోక
ములకు వాడుకఁ జేయింపు మనుచు బ్రహ్మ
పలుక వినయోక్తి సద్భక్తి వాసవుండు
మగుడఁ బలికెను, రామభూమనుజనాథ

సీ॥ కమలసంభవ నాట్యకర్మంబున కయోగ్యు
లసమర్థు లరయంగ నమరజనులు
శంసితవ్రతు లైన సంయమీంద్రులు వేద
గుహ్యార్థము లెఱుంగఁ గుశలమతులు
ధన్యు లీ నాట్యవేదము లభ్యసింపంగఁ
సప్రయోగము సేయఁ దగినవారు
కావున నీసుతుల్ ఘనులు నూర్వురు భర
తాదికమునులు మహాత్ము లరయ

వారలకు నాట్యవేదంబు వరుసగాఁగఁ
దెలియ నుపదేశ మొసరించి తీర్చి ప్రప్ర

యోగ మొనరింపు మని యింద్రుఁ డొనరఁ బల్కెఁ
దెలియఁ బల్కెద, రామధాత్రీతలేంద్ర! 37

వ॥ ఇవ్విధంబున దేవేంద్రుఁడు నాట్యాభ్యాసప్రయోగంబులకు దేవతలు సమర్థులు గారని విన్నవించినపలుకు లవధరించి పితామహుండు తత్సమయంబున నిజపుత్రశతంబునందు జ్యేష్ఠుండు శ్రేష్ఠుండు సకలవేదవేదాంగాది నానావాఙ్మయ పారదృశ్వుండు జ్ఞానవిజ్ఞాననిధి యైన భరతమునీంద్రునిం గనుంగొని యితఁడీ నాట్యవేదగ్రహణధారణ ప్రచారంబులయందుఁబ్రవీణుం డని యాత్మ నెఱింగి నిజసభామధ్యంబున బ్రహ్మమునివర్గంబులోనఁ గూర్చున్న భరతఋషిని దన సన్నిధికి రావించి ప్రియోక్తుల గారవించి సభ్యజనానుమతంబున నతనికి వేదోపవేదార్థం బనిబంధబంధురం బైన నాట్యవేదంబు సాంగంబుగా నుపదేశించి భారతి, సాత్వతి, ఆరభటి, కైశికి యనియెడు నాల్గువృత్తులు నాట్యప్రయోగంబులు క్రమంబుగా నెఱింగించి యపుడు పితామహుండు భరతునిఁ జూచి నీ కుపదేశించినయీ నాట్యశాస్త్రంబు తక్కిన పుత్త్రసంఘంబున కుపదేశించి తన్ముఖంబున సర్వత్ర నాట్యప్రయోగంబు గావింపు మని యాన తిచ్చిన నంగీకరించి భరతమునీంద్రుండు బ్రహ్మానుమతంబున నాట్యవేదోపదేశ ప్రయోగంబులయం దాచార్యత్వంబు వహించె. వాక్పాల్యవాచ్య, కోహళ, దత్తిల, బత్తిల, అంబష్టక, తండు, అగ్నిశాఖ, సైంధవ, పులోమ, కోహణబంబుజధ్వజ, కాకజంఘు, స్వర్ణక, తాపస, కైదారి, శాలికర్ణ, దీర్ఘగాత్ర, శాలిక, లంబాలక, పల్లక, ముష్టిక, సైంధాయన, తైత్తిల, భార్గవ, శుచి, బుభుల, అంబుధు, బుధసేన, అంబర, మాగధ, సరళకర్త్ర, అగ్ర, తుషార, పాండవ, గోమద, బాదరాయణ, హాస్తిముఖ, పీతముత, కురుకట్లి, అశ్మకుట్ట, షట్పద, ఉత్తమ, పాదుక, ఉపానత్, శ్రుత, చాపతస్స్వర, అతిసంఘు, ఆజ్యహరుండు, [illegible], శేకరాక్షు, హిరణ్యాక్షు, కుశల, దుష్ప్రభ, జాయంభ, నాయక, బీభత్స, విచక్షణ, పుండ్రాక్ష, పూర్ణనాసిక, అసిత, సిత, విద్యుజ్జిహ్వా, శాలకాయన, శ్యామాయన, మహోదర, లోహితాంగ, సంవర్తక, పంచశిఖ, త్రిశిఖ, శిఖ, శంఖవర్ణముఖ, షండ, శంకుకర్ణ, చక్రనేమి, గభస్తి, అంశుమాలి, శఠ, విద్యుత, శతజంఘు, కాద్రవీర ఇత్యాది నామధేయంబులు గలిగిన బ్రహ్మపుత్త్రులు నూర్వురకును లోకోపకారంబుగా నాట్యవేదం బుపదేశించి భరతాచార్యుండు తత్తద్వ్యాఖ్యావిభాగానుగుణంబుగా వారలలోన వేర్వేఱ నాట్య

కర్మంబులయందు సమర్థు లగు వారి వారి నాయా నాట్యంబులయందు
వేర్వేఱ నేర్పఱచి, భారతి, సాత్వతి, ఆరభటి, యనియెడు మూఁడు మార్గం
బులచేత నాట్యప్రయోగసమర్థులం జేసి వెండియు భరతాచార్యుండు
తానునుం దనవారునుం గూడ బ్రహ్మసన్నిధి కేఁగి యతనితో నిట్లనియె. 38

ఉ॥ నీ యుపదేశమార్గమున నేనును నా జను లెల్ల నాట్యముల్
పాయక యభ్యసించితిమి భారతి సాత్వతి యారభటి క్రమం
బేయెడఁ బాయ కుండ వినవే యని నాట్యముఁ జూప బ్రహ్మ పు
త్రా! యిది యొప్పు నంచు భరతార్యునిఁ బల్కెను, రామభూవరా! 39

చ॥ సుమతివి నీవు నీమహిమ చోద్యము నాట్యముఁ జూడ వృత్తులన్
సమరస మొప్పఁ జూపితివి సంతస మయ్యెను నింకఁ గైశికీ
క్రమమున నాట్యము ల్సలుపఁగా మతి నేయుము దాని కైనద్ర
వ్యము నిటు వేఁడ మిత్తు నని యబ్జజుఁ డాడెను, రామభూవరా! 40

గీ॥ పద్మగర్భుని వాక్యంబు భరతుఁడు విని
భారతీనాథ! కైశికీభవ్యనాట్య
సాధనద్రవ్య మిమ్మని చక్క నడిగి
మఱియుఁ బల్కెను, రామభూపాలలామ! 41

సీ॥ మృదులాంగహారసంపదలతోఁ దులఁదూఁగి
నవరసస్థితులచే రవళి మీఱి,
వరవిభావానుభావముల సంచారి భా
వములను దత్క్రియాక్రమము గల్గి
చారునృత్తాభినయాదిసాధనమ్ములు గల్గి
శృంగారరసముచేఁ జెలువు మీఱి
కైశికీనాట్యంబు గనుపట్టు మును నొక్క
నాఁడు శంభుని నర్తనంబువేళ

అట్టి నాట్యముఁ గనుఁగొంట, నార్యుఁడ! దక్క
నితర పురుషులు తన్నాట్య మెఱిఁగి సేయ
శక్తు లనరాదు, పొలఁతికి శక్య మనుచు
భరతముని దెల్పె, రామభూపాలచంద్ర! 42

ఉ॥ కావున, వారిజాసన! యొకానొకరూపవిలాస విభ్రమ
శ్రీవిభవంబు సద్గుణవిశేషము గల్గియు నాటపాటలం
దేవిధ మైనఁ దా మెఱిఁగి యీశ్వరు నైనఁ గరంగఁజేయువా
మావళి గల్గఁ జేయు మని ప్రార్థనఁ జేసెను, రామభూవరా! 43

వ॥ ఇట్లు, భారతీత్యాదివృత్తిత్రయంబునఁ గావించు నాట్యంబు మహోద్ధతాంగహారకలితం బైన పురుషనాట్యం బై యుండు. కైశికీనాట్యంబు శృంగారరస ప్రచురం బై సుకుమారాంగహారాది విలాస విభ్రాజితం బైన స్త్రీ నాట్యం బై యుండు గావునఁ బురుషశక్యంబు గాని యిట్టి కైశికీ నాట్యంబునకు సాధనంబుగా సకలలక్షణ సంపన్నం బైన దివ్యాంగనాజనంబులు గావలయు నని ప్రార్థించిన భరతమునీంద్రునకుఁ బ్రసన్నుం డై పద్మాసనుండు తన దివ్యచిత్తంబునందుఁ దాదృశదివ్యకాంతాజనసంభవంబు సంకల్పించిన సమయంబున. 44

సీ॥ ముజ్జగంబుల గెల్వ సజ్జించి నిల్పిన
మదనశాంబరమహామాయ లనఁగ
రాహుకళంకాదిరాహిత్యమున నొప్పు
పరిపూర్ణ దివ్యబింబంబు లనఁగ
క్షణికధర్మము మాని శాశ్వత ప్రభలతో
మెలఁగెడి క్రొలకరిమెఱుపు లనఁగఁ
జైతన్యములు దాల్చి ధాతముందఱ నిల్చి
జోకైన పసిఁడిశలాక లనఁగ
సకలమోహన సౌందర్యసార మెల్ల
గరుగులను బోసి చేసినకరణిఁ దోఁచ
నప్సరస్త్రీలు జనియించి యజుమ్రోల
నిలిచి రప్పుడు, రామభూవలయనాథ! 45

వ॥ ఇట్లు, కమలగర్భుండు నిజమానస పుత్రిక లైన యప్సరసల భరతాచార్యుల కొసంగి యీ దివిజాంగనా జనంబులను కైశికీనాట్యం బభ్యసింపం జేసి ప్రయోగంబుఁ గావింపు మని యానతిచ్చి నారదాది గంధర్వుల సంగీతమార్గాభ్యాసంబు గావింపుఁడని నియోగించి యనిపె. ఆ సమయంబున సౌదామినియును, దేవదత్తయును, దేవసేనయును, మనోరమయును, సుర

భియు, సుందరియు, విదగ్ధయు, విబుధయు, సుమాలియు, సంతలియు, సునం
దనయు, సుముఖియు, సుమాతలియు, అర్జునయు, సరళయుఁ, గేరళయు,
ధృతియు, మంజుకేశియు, సుకేశయు, మిశ్రకేశయు, సులోచనయు, వామయు,
సుపుష్కలయుఁ, గలభయు ననియెడు నామంబులు గలిగి నాట్యాలంకార
ప్రసంగచతుర లైన యీ యిరువది నలువురు కోమలాంగులగు నప్సరస
లును, బ్రహ్మనిర్మిత లైన కొందఱు శిష్యులును, స్వాతినారదాది గంధర్వు
లును, బ్రహ్మానుమతంబునఁ గొల్చి పరివేష్టించి చనుదేర నపుడు భరతాచా
ర్యుండు పితామహు వీడ్కొని చని మంథరపర్వతాగ్రంబునందు నొక్క
రమ్యప్రదేశంబున నిల్చి క్రమక్రమంబున నాంగికవాచికాహార్యసాత్త్వికాఖ్య
చతుర్విధాభినయాత్మకంబు లైన నాట్యభేదంబులను, శ్రుతిస్వర నానా
రాగాత్మకం బైన సంగీతంబును, తతానద్ధసుషిరఘనాది చతుర్విధవాద్య
భేదంబులను, స్వరలయజ్ఞాన పురస్సరంబు గా, నప్సరసలకును శిష్యులకును
సమర్మకంబు గా నుపదేశించి నిజబుద్ధికౌశలం బేర్పడఁ గైశికీనాట్యప్రయో
గం బెల్ల సాంగంబు గా నభ్యసింపంజేసి నానావిధ నాటకాలంకార ప్రసంగ
నిర్వాహచాతురీధురీణ లైన దివ్యాంగనలం జూచి పరమసంతోషంబున భరత
మునీంద్రుం డొక్కనాఁడు స్వాతినారదాది గంధర్వ వర్గంబును నప్సరోజన
శిష్యగణంబులుఁ గొల్వ మగుడ బ్రహ్మసన్నిధికిం జని యతనికి నమస్కరించి
సవినయంబు గా నిట్లనియె. 46

శా॥ దేవా! నీ యుపదేశ మార్గమున నీ దివ్యాంగనాశ్రేణికిన్
భావం బొప్పఁగఁ గైశికీనటన మభ్యాసంబు సేయించితిన్
నీ వీ నాట్యవిధంబు లెయ్యెడల వర్ణింపన్ నియోగింతు వా
క్రేవం జూపెద నీ ప్రయోగ మని పల్కెన్, రామభూపాగ్రణీ! 47

సీ॥ అని యిట్లు పలికిన నా భరతాచార్యుఁ
బోడఁగని పల్కె యో మునివరేణ్య!
యింద్రధ్వజోత్సవ మిదె వచ్చు నా మహో
త్సవ సమయమునందు శక్రసభను
నీ కైశికీనాట్య హృద్యప్రయోగంబుఁ
గావింపు మని పల్కె కమలగర్భుఁ
డసుర పరాజయ మమరేంద్ర విజయంబుఁ
బ్రకటించు నాట్యప్రబంధ మొకటి

సరసరీతుల నిర్మించి చక్క నొసఁగి
నాంది మంగళ మాట నిం పొందఁజేసి
యిట్టి నాటక మచట వర్ణింపు మనుచు
భరతుఁ బంచెను, రామభూపాల! వినుము. 48

సీ॥ అని యిట్లు పద్మజుం డనిపిన భరతుండు
నింద్రధ్వజోత్సవ మెసఁగువేళ
అప్సరోనికురుంబ మాత్మశిష్యులుఁ గొల్వ
స్వాతి నారదయుక్తిఁ జని సురేంద్రుఁ
గాంచి యో దివిజేంద్ర! కమలజునాజ్ఞను
వచ్చితి మీ యుత్సవంబునందు
భవదీయవిజయరూపకసత్ప్రబంధక
థాప్రసంగ కళా విధాన మెసఁగఁ

గై శికీమార్గమున నాటకప్రయోగ
విధము మెఱయించి నీ కీర్తి వెలయఁజేతు
ననుచుఁ బలికిన భరతున కా మహేంద్రుఁ
డనుమతి యొసంగె, రామభూపాగ్రగణ్య! 49

వ॥ ఇట్లు, దేవేంద్రుం డర్ఘ్యపాద్యాదిషోడశోపచార పూజావిధాన పురస్సరంబుగా భరతాచార్యు నాదరించి నాట్యప్రయోగంబునకు సమ్మతించి తత్సాధన సామగ్రులెల్ల సమర్పించె. అట్టియెడ భరతుండు తన్మహోత్సవ సమయంబునం దొక్క రమ్య ప్రదేశంబున రంగమంటపంబు రంగపీఠాద్యుపద్యాది నాట్యోపగ్రహాలంకారయుక్తంబు గాఁ గల్పించి దీపకళికా సహస్రంబులు వెలుంగ రాత్రి సమయంబున నాట్యంబున కుపక్రమించునప్పుడు దేవేంద్రుండు సకలదేవగణంబులు గొల్వ సభానాయకుం డై హరిహర బ్రహ్మానుమతంబున సుఖాసీనుం డై చూచుచుండె. అంత భరతాచార్యుండు రంగపీఠంబునందుఁ గూర్చుండి నాట్యప్రయోగంబునకు నాజ్ఞాపింప భరతమునీంద్రుని శిష్యవర్గంబులు తెరలోన నిలిచి మొదట వినాయకపూజ పుష్పాంజలి సభాశీర్వాదం బైన నాందీమంగళంబు నిర్విఘ్నసమాప్త్యర్థంబుగా నాచరించి దేవేంద్ర విజయరూపనామక ప్రబంధ కథా ప్రస్తావంబు సేయించు......ట్టి కొందఱు సూత్రధారు లై నిలువఁ గొందఱు కథా

ప్రసంగంబు సేయఁ గొందఱు మృదంగాదివాద్యవాదనంబులు గావింపఁ గొందఱు స్వాతినారదాదిగంధర్వులు వీణాదితంత్రీ వాద్యంబులు వాయించి గానంబులు సేయఁ గొందఱు శ్రుతిముఖళ్యాదులు మొరయింపఁ గొందఱు తాళంబులు ధరింప సౌదామిని దేవదత్తాదు లైనయుభయులు కైశికీమార్గ నటనంబునకుఁ బాత్రలై నిలిచి యింద్రవిజయరూపకం బనుసరించి శృంగారాదినవరస ప్రధానంబు లై తత్పదార్థాభినయంబుల నెల్ల నాంగికవాచికాహార్య సాత్త్వికాఖ్యచతుర్విధాభినయంబులు గల్గఁ దాళక్రియామానపూర్వకంబు గా నభినయించి సభారంజనంబు సేయ భరతాచార్య ప్రయోగచాతుర్యంబువలన సు ప్రయోగం బై ప్రవర్తిల్లిన కైశికీనాట్యంబు హరిహర బ్రహ్మాదినిఖిలదేవతా మనోహరం బై యవాఙ్మనసగోచరాఖిలనేత్రోత్సవం బై పరులకందఱికిఁ బరమానందంబు గల్పించె, ఆ సమయంబున. 50

సీ॥ తనకుఁ జెక్కు మొసఁగెను దైవతనాయకుం
డజుఁ డిచ్చెఁ గుటిలకాఖ్యాభరణము
నీళ్లకండి యొసంగె నీరదనాథుండు
సురుచిరచ్ఛత్రంబు సూర్యుఁ డొసఁగెఁ
గార్యసిద్ధి యొసంగె ఖండేందుజూటుండు
వాయుదేవుఁ డొసంగె వ్యజన మొకటి
సింహాసన మొసంగె శ్రీరమానాథుండు
ధనపతి మకుటంబుఁ దా నొసంగె

శ్రావ్యత యొసంగె భారతీసరసభావ
హృద్యరూపబలక్రియ లితర దైవ
యక్షగంధర్వపన్నగు లర్థి నిడిరి
భరతమౌనికి, రామభూపాలచంద్ర! 51

వ॥ ఇట్లు, హరిహరబ్రహ్మాది దేవసభాజను లందఱు సంతసిల్లి నాట్యోపకరణం బైన వస్తువిశేషంబులు బహుమానపురస్సరంబు గా నొసంగి యాదరింప నప్పుడా భరతాచార్యుండు చాల సంతోషించె. ఇవ్విధంబున నింద్రవిజయోత్సవంబులయందు సార్వత్రికంబుగాఁ గైశికీనాట్య ప్రయోగంబు భరతప్రీతియుక్తం బై ప్రవర్తిల్లుచో నొక్కనాఁటి ప్రయోగ సమయంబున. 52

సీ॥ నిత్యమై దానవదైత్యనాశనకథ
ప్రస్తావనాయుక్తిఁ బ్రబలి యిట్లు
కైశికీనాట్యంబు ఘనముగా నడువఁగఁ
జూచి యోర్వఁగ లేక నీచమతులు
కోపించి క్రూరులై ఘోరాకృతులు దాల్చి
రా విరూపాక్షాదు లసురులెల్ల
ధీరులై నాట్యప్రదేశంబునకుఁ జేరి
వేవేగ రప్పించి విఘ్నతతుల

నొసఁగఁ బురికొల్ప, నవియు నయ్యసురవరులఁ
గూడి మాయలు పన్ని యగోచరముగ
రంగమంటప మధ్యస్థరంగపీఠ
మాక్రమించెను, రామభూపాగ్రగణ్య!

గీ॥ రంగపీఠముమీఁదను బొంగి విఘ్న
తతులు నర్తకజనముల స్మృతియు మతియుఁ
జతురశక్తులుఁ జేష్టలుఁ జక్క నణఁచి
వైచె నప్పుడు, రామభూపాలనాథ! 53

సీ॥ సూత్రధారులు బుద్ధిశూన్యులై నిలిచిరి
జడవృత్తి నిలిచెఁ బ్రసంగకారి
హృద్యమార్దళికానవద్యనాద (1)మణంగెఁ
దతవాద్యవాదకు లల్లడిలిరి
సోలిరి పుడమిపై శ్రుతివేణుపాణులు
వ్రాలిరి తెరలపైఁ దాళధరులు
పాత్రలు చిత్రరూపస్తంభితము లయ్యె
భరతుండు భయకంపభరితుఁ డయ్యె

తెరలేఁ దెరలును ధరణిపై దీర్ణ మగుచు
దీపకళికాకలాపముల్ రూపు మాసె
సురలు మౌనులు బెదరిరి సురవిరోధు
లెల్లఁ జెలఁగిరి, రామభూవల్లభేంద్ర! 54

(1) మార్దంగిక పద్య (పాఠాం)

వ॥ ఇట్లు, విరూపాక్షాదిరాక్షససాధ్యక్ష ప్రయుక్త మహావిఘ్న మాయా కృత్య వికల్పితం బైన భరతప్రయుక్తనాట్యప్రయోగంబు రసాభాసం బగుటఁ జూచి యీ నాట్యప్రయోగంబునకు వైకల్యంబు గల్గిన కారణం బేమి యని కొంత ప్రొద్దు చింతించి యిది రాక్షసమాయాకృత్యం బని నిశ్చయించి యాఖండలుండు మహోద్దండ విక్రమంబునఁ బ్రచండమూర్తియై రోషావేశకషాయితఘూర్ణితాక్షుం డై యతిరభసంబున లేచి రంగమంటప మధ్య స్థాపిత నిజధ్వజదండంబుఁ బెకలించి చండబాహుదండంబున మహోగ్రంబు గా ధరియించి రంగపీఠంబు నాశ్రయించి యున్న యమ్మహావిఘ్నాసురజనంబుల గెంటి యమ్మహాజర్జరసాధనంబున జర్జరితాంగులం జేసి పరాభూతులం జేసె. అప్పు డా విఘ్నంబు లెల్లఁ బలాయితంబు లయ్యె. అట్టి యెడ దివిజు లెల్ల సంతసిల్లి సురేంద్రుని జూచి యీ ధ్వజదండం బాయుధ రూపం బై, యి ట్లసురమాయావిఘ్ననివారకం బై నాట్యప్రయోగంబులయం దావశ్యకం బై నర్తకపూజకం బగుం గాక యని పలికిన విని సంక్రందనుండును నట్లె యగుం గాక యని శపథంబు గావించె. ఇట్లు పాకశాసనుండు రాక్షసప్రయుక్తవిఘ్నంబు లెల్ల జర్జరసాధనంబున సర్జించెఁ గనుక నది జర్జరీనామకం బయ్యె నిట్లు సురేంద్రుండు గా నాట్యప్రయోగంబు నడిప వెండియు భరతాచార్యుండు సంతోషచిత్తుం బై యెప్పటియట్ల నాట్యోపకరణంబులఁ జేసికొని నర్తనప్రయోగంబు గావించునప్పుడు, విరూపాక్షాదిరాక్షస నియుక్త మాయావిఘ్నంబులు యథాపూర్వంబు గా వచ్చి యక్రమంబున భరతాచార్య నిందింపఁ దలంచినఁ దల్లక్షణం బెఱింగి, యయ్యసురవిఘ్న కృత్యంబు దుష్పరిహారం బని యెంచి భయసంభ్రమంబులు రెట్టింప నృత్య కృత్యంబు నివర్తించి, భరతాచార్యుం డయ్యెడ సపరిజనంబుగా బ్రహ్మ సన్నిధికిం జని యమ్మహాత్మున కిట్లనియెను. 55

సీ॥ వినవయ్య యోగీశ! [illegible]
నాట్యశాస్త్ర వినాశనంబు సేయఁ
దలఁచి విఘ్నంబులు దళము గాఁ గల్పించి
రహి నన్న వవి వచ్చి రంగపీఠ
మాక్రమించుచు నిల్చి వక్రించి నర్తక
జనముల భయపెట్టి జడనుపఱప
నాట్యంబు నడవక నానావిధం బయ్యె-
నీ నాట్యలక్షణ మెట్లు సేతుం

దెలుపు మని పల్క బ్రహ్మ చింతించి విశ్వ
కర్మఁ బిలిపించి సర్వలక్షణసమేత
నాట్యమంటప మొకటి విన్నాణ మొనరఁ
జేయు మని పల్కె, రామభూనాయకేంద్ర! 56

వ॥ ఇట్లు బ్రహ్మనియోగంబునం జేసి విశ్వకర్మ తన శిల్పశాస్త్రప్రావీణ్యంబు మెఱసి యష్టోత్తరశతహస్తప్రమాణం బైన వికృష్టాఖ్య రంగమంటపం బొకటి దేవతాయోగ్యంబు గా నిర్మించె. అట్టి హస్తదండ ప్రమాణలక్షణం బెట్టి దనిన. 57

సీ॥ అణువు లెన్మిది గూడ నగు రజోరూపకఁ
మవి యెన్మిదియు ఫాల మనఁగఁ బరఁగు
నెన్మిమిది ఫాలము లిరవందు లక్ష గ్గైు
యెనిమిది లక్షలు నెసఁగు నూక
యూక లెన్మిది గూడ నొనరంగ యవ మయ్యె
యవము లెన్మిది గూడ నంగుళంబు
నవియు నిర్వదినాల్గు హస్త మై యిం పొందు
నవి నాల్గు దండ మై యతిశయిల్లు

హస్తములు నూటయెన్మిది యమర జ్యేష్ఠ
మఱువదియునాల్గు మధ్యమ మగుఁ, గనిష్ఠ
మెసఁగు ముప్పదిరెం డైన, నిట్లు నాట్య
శాల పరిమితి యిగ, రామజనవరేణ్య! 58

వ॥ ఇట్లు, మూఁడు తెఱుంగు లైన జ్యేష్ఠమధ్య కనిష్ఠ ప్రమాణంబు లయిన రంగమంటపంబులకు వినియోగం బెట్టి దనిన. 59

ఆ॥ వె॥ దేవయోగ్య మగుచుఁ దిర మొప్ప జ్యేష్ఠంబు
మధ్యమంబు రాజమాన్య మయ్యె
నితరయోగ్య మగుచు క్షితిని గనిష్ఠంబు
పొసఁగియుండు, రామభూపచేంద్ర! 60

గీ॥ ఇట్లు త్రివిధ మైన యీ రంగమంటప
విధము వరుస మూఁడు వికృతు లయ్యెఁ
జను వికృష్ట మనఁగఁ జతురశ్ర మనఁ ద్ర్యశ్ర
భావ మనఁగ, రామభూవరేంద్ర! 61

గీ॥ ఉన్నతాకృతి నిం(నల)పొందు నొకవికృష్ట
మసమతల మగుఁ జతురశ్రగృహము
దనరుఁ గోణత్రయంబునఁ ద్ర్యశ్ర మనఁగ
వరుసతోడను, రామభూవలయనాథ! 62

వ॥ ఇత్తెఱంగునఁ ద్రివిధంబు లైన నాట్యమంటపములలోనఁ బరిమితం బైన చతురశ్రమధ్యమమందిరం బుత్తమక్షత్త్రియయోగ్యం బై యొప్పు చుండు. అష్టోత్తరశతహస్తప్రశస్తం బైన జ్యేష్ఠవికృష్టాఖ్య నాట్యగృహంబు దేవతలకుఁ దక్క నితరయోగ్యంబు గావని (యిట్టి)శిల్పశాస్త్రలక్షణం బెఱింగి విశ్వకర్మ నిజ శిల్ప చాతుర్యంబు మెఱయించి దేవతా యోగ్య కలితం బైన జ్యేష్ఠవికృష్టాఖ్య మహారంగమంటపంబు సర్వలక్షణ సంపన్నం బును దివ్యకాంచన రత్నమయం బగు చిత్రవిచిత్రవిశేషవిభూషితంబును నై వెలుంగ శీఘ్రంబుగా సంకల్పమాత్రంబున నిర్మించి పితామహున కెఱింగించిన నమ్మహాత్ముండును సకలసురగణపరివేష్టితుం డై చనుదెంచి నిఖిల శుభ లక్షణసమన్వితం బైన రంగమంటపంబు గనుంగొని చాల సంతోషించి విశ్వ కర్మ శిల్పచాతుర్యాతిశయంబునకుఁ బెద్దయుం బ్రొద్దు నివ్వెఱఁగంది తాదృశ నాటకశాలాప్రవేశంబు గావించె. అత్తఱి నవ్విరించి దివిజుల విలోకించి మీ రందఱు నీరంగమంటపరక్షణార్థం బై మీమీ యంశంబులచేత నీ మంటప బాహ్యాభ్యంతరప్రదేశంబులయం దాద్యంతంబుగా నావహించి విఘ్నం బులు విదారించి నాట్యప్రయోగంబు నెఱవేర్పుండ యని యానతిచ్చిన నంగీకరించి సకలసురలు బ్రహ్మానుమతంబునఁ దన్నాట్యమంటప ప్రవేశంబుల యం దెల్లఁ గ్రమంబున నిలిచియుండిరి. తత్క్రమం బెఱింగించెద, ఆకర్ణింపుము. 63

సీ॥ రంగమంటపమున రజనీశ్వరుఁడు నిల్చె
దిక్పాలు రాయష్టదిశల నుండి
రల సప్తమారుతములు విదిక్కుల నుండె
నైఋత్యమున మిత్రనాముఁ డుండె

వరుణుఁ డంబరసీమ వర్తిల్లె వేదికా
తలమునఁ బావకుం డెలసియుండె
నాట్యోపకరణభాండము లెల్ల లక్షింప
నానామరవ్రాత మూనియుండె

బ్రాహ్మణాదికవర్ణము ల్వరఁగ నాల్గు
రంగముఖ్య చతుస్స్తంభరంగు లయ్యె
మఱియు నాదిత్యరుద్రప్రకరము కొన్ని
స్తంభముల నిల్చె నట, రామజనవరేణ్య! 64

సీ॥ సాలభంజికలందు, సంధిల్లెభూతముల్
శాలల నప్సరోజనము నిల్చె
నితరసద్గ్రహా లిరవయ్యె యక్షిణుల్
భూస్థలిమీఁద సముగ్రఁగ నుండె
తలవాకిటంటనే నెలకొనిరి కృతాంత
కాలు లిరువురు బలోద్వేలు రగుచు
ద్వారపార్శ్వములందు వరబలాన్వితులైన
నాగేంద్రు లిరువురు నాఁటుకొనిరి

క్రిందికడపను యము[illegible]
మీఁదికడపను శూలంబు పాదుకొనియె
సురగురుని యాజ్ఞ చేకొని వరుసతోడ
రామభూపాల! మహనీయ రమ్యగేహ! 65

సీ॥ నిఋృతియు మృత్యువు నియతులై యిర్వురు
ద్వారశాలక్రియాదక్షులైరి
వరుసగఁ బీఠపార్శ్వమునందు దివిజేంద్రుఁ
డెంతయు జాగ్రత్త నిరవుకొనియె
మత్తవారిణియందు హార్తి దైత్యనిహంత్రి
గ్రాసనవిగ్నల్లిత యమరియుండె,
మత్తవారణమహోదాత్తచతుస్స్తంభ
పరిపాలనక్రియాధారమునకు

భూతజాలపిశాచసమూహములను
యక్షగుహ్యకు లరిదర్శిరీక్షురూప
నిరుపమానబలాఢ్యులై నిలిచి రపుడు
రామభూపాల! జగదేకరమ్యశీల! 66

సీ॥ చైత్యనిబర్హణోద్ధతత్ర్యజ్వలం బైన
వజ్రంబు జర్జరవాద్యమునకు
రక్షకం బై నిల్చె, రహిని దానికిఁ గల్గు
పంచపర్వములందుఁ బరఁగ మొదటి
గణుపున వసియించెఁ గమలాసనుఁడు రెండ
వగణుపున నుండె హరుఁడు
మూఁడవగణుపున మురవైరి నివసించె
స్కంధుఁ డందు నాలవగణుపుఁ జెందె

శేషవాసుకితక్షకుల్ చేరియుండి
రేసవరి గైదవగణుపున నిట్లు దివిజ
వరులు విఘ్నహరము గ జర్జరమునందు
నధివసించిరి, రామనృపాగ్రగణ్య! 67

సీ॥ రంగపీఠికమధ్యరంగంబునను బ్రహ్మ
తాను బ్రత్యేకంబు పూని నిల్చెఁ
బాతాళవాసులై పరఁగినగుహ్యక
యక్షపన్నగజనుల్ రక్షు లగుచు
రంగపీఠాధారరక్షకై నిలిచిరి
రహి నిట్లు సురలెల్ల రంగగృహము
నల్లెడల నిలువ నావేళ వీక్షించి
యీ సభానాయకు నింద్రుఁ డేలు

నతని నాయకురాలి బ్రహ్మణి సూచు
భక్తిఁ బ్రాసంగికుని బ్రోచుఁ బ్రణవబీజ
మితరసభ్యుల శివుఁడు రక్షించు నసుచు
బ్రహ్మ పల్కెను, రామభూపాల! వినుము. 68

సీ॥ తనపల్కు గైకొని ఘను లైన దేవతా
　　　　జను లెవ్వ రెవ్వరు సభవిఁ బ్రోఁగ
నీరంగమంటప శ్రీరమ్యభూభాగ
　　　　ములలోన నెందెందు నిలిచి రపుడు
నా యాయి దేవత లాయాయి చోటుల
　　　　కధిదేవతాస్థితి నమరియుండ్రు
వివిధ విఘ్నంబుల విదళించి నాట్యప్ర
　　　　యోగంబు నెఱవేర్ప నోపఁగలరు

నిజము నిజ మని పల్కెడు నజునిఁ జూచి
సంతసంబున దేవతాజనము లెల్ల
భక్తి మ్రొక్కులు పచరించి పల్కి రపుడు
రామ భూపాల! రమణీయరమ్యశీల! 69

సీ॥ దేవ! నీ యాజ్ఞను దిరము గా నీరంగ
　　　　మంటపంబున నిల్చియుంటి మిపుడు
విఘ్నంబులు ఘటించు వికటాసురులఁ బట్టి
　　　　సంహరింతుము నీదు సత్త్వమునను
నటు లైన నిం కొక్క హరువు ప్రార్థించెద
　　　　మని యొట్టి దనిన సామాది గాఁగఁ
జతురుపాయంబుల సంధించి క్రమమున
　　　　విఘ్నకర్తల బిల్చి విశదము గను

మీరు దెల్పిన మీ మాట మీఱె రేని
వారి నంతట దండ ప్రచార ఘోర
వైఖరుల మీఱి సాధించి వైతు మనుచు
సురలు పల్కిరి, రామ భూవరలలామ! 70

మ॥ అపు డా రీతిని దేవతాన్వయపతుల్ ప్రార్థింపఁ బద్మాసనుం
డపకారాత్మకు లై మెలంగెడు విరూపాక్షాది విఘ్నక్రియా
విపరీతాసుర కోటిఁ జూచి పలికెన్ విశ్వాసయోగ్యైక సా
మ పురస్కారి వచో విలాస ముదయింపన్ రామ భూపాగ్రణీ! 71

శా॥ ఓహో! రాక్షస వీరులార! యిటు లేమో మీరు నానాశ్రుతి
వ్యాహారార్థమయాభిలాభిమత నవ్యామ్నాయ విద్యాపకా
రాహంకార వికార ఘోరహృదయవ్యాపారులైనారి దే
లా హీనస్థితి నందు బల్కె నజుఁ డొయ్యన్, రామ భూపాగ్రణీ! 72

శా॥ ఆ రీతిన్ జలజాసనుం డనఁగ దైత్యానీకవిఘ్నావళీ
పారంపర్యముతోడ నప్పుడు విరూపాక్షుండు వాణీధవ
శ్రీ రమ్యాంఘ్రి పయోరుహద్వయముఁ దా సేవించుచున్
మ్రొక్కులన్
ధీరుండై పలికెన్ మహావినయవృత్తిన్, రామ భూపాగ్రణీ! 73

సీ॥ ఓ దేవ! వినవయ్య యొక విన్నపము, లోక
నాథ! యో వాణీసనాథ! నీవు
జగములు గల్పించి జనులకు నెల్లను
దండ్రివై తాతవై దనరి సర్వ
సమవృత్తిఁ జేకొని చరియింతు, విట్టులు
నీయందు దేవతానీకములును
రాక్షస వ్రజములు రహి నొక్కరీతి గా
జన్మించి యుండఁగ సమత లేక
దైత్యనాశనకర మగు దైవతాధి
నాథ విజయ ప్రబంధముగా నాట్యవేద
మిట్లు సేయంగఁ దగునె లోకేశ! యనుచు
నసురపతి వల్కె, రామనృపాగ్రగణ్య! 74

సీ॥ ఆ విధంబునఁ బల్కు నా విరూపాక్షాది
రాక్షసజనులతో బ్రహ్మ పల్కె
వినుఁడు విఘ్నములార! విడువుఁడు దోషంబు
చిత్తవిషాదంబుఁ జెంద నేల
మీకును సురలకు మేటిశుభాశుభ
కర్మవిజ్ఞానవిక్రయము గల్గు
నానార్థమయ మైననాట్యవేదము నేను
గావించితిని మీకె కాదు మఱియు

సకలలోకంబులఁ జరించు జనులకెల్ల
సర్వధర్మంబు లెఱిఁగింపఁ జాలునట్టి
శాస్త్ర మొనరించితిని దీని సారవిభవ
మిపుడు వినుఁ డని పల్కె, రామేంద్రచంద్ర! 75

సీ॥ ఒకచోట ధర్మంబు ప్రకటించి తెల్పును
క్రీడామహిమ నొక్కక్రేవఁ జూపు
నిష్టార్థసాధన నెఱిఁగించు నొకచక్కి
నొకవంక శమవృత్త మొనరఁ దెల్పు
నొకత్రోవ హాస్యంబు సుకరంబు గావించు
యుద్ధరంగముఁ జూపు నొక్కమూల
నొకచెంతఁ గామంబు నూర్జితంబుగ నేర్పు
వడి నొక్కచో దుష్టవధము నెఱపు
నిట్టినాట్యమహత్త్వంబు నెఱుఁగ లేక
యేల విఘ్నంబు నేసెద రింక వినుఁడు
మఱియుఁ దెల్పెద మీనాట్యమహిమ యనుచు
బ్రహ్మ పల్కెను, రామభూపాల! వినుము. 76

వ॥ కావున నిట్లు సకలవేదశాస్త్ర స్మృతిపురాణాగమేతిహాస సహిత పురావృత్తాది పుణ్యకథాప్రసంగనిధానం బైన సప్తద్వీపసముద్రపర్వతారణ్యనదీనదాదిదేవ తిర్యఙ్మనుష్యాదిచరాచరాత్మక సకలలోక వ్యవహారానుకరణంబై ధర్మార్థకామమోక్ష చతుర్విధపురుషార్థసిద్ధిప్రదం బై వెలయు. ఇట్టినాట్యమహిమంబుల మీ రెఱుంగక యీనాట్యంబు కేవలదేవతావిజయరూపం బని భ్రాంతి వహించి దేవతలతోడి మత్సరంబున వేదతుల్యం బైన యీనాట్యశాస్త్రప్రయోగంబునకు విఘ్నం బాచరించుట ప్రత్యవాయంబు. కావున నిట్టిదుష్టవ్యవహారంబులు చాలించి బుద్ధిమంతులరై వైరంబు దక్కి సురలతో స్నేహంబుఁ జేసికొని మీరలు వీరలం గూడి యీనాట్యశాస్త్రప్రయోగంబునకు స్నేహంబుతో సరససల్లాపసముల్లాసభాసురంబు గా సభామంటపంబునఁ గూర్చుండి యీభరతాచార్యప్రయుక్తకైశికీనాట్యప్రయోగ మహోత్సవంబుఁ జూచి కృతార్థభావంబుం గాంచుం డని బహుప్రకారంబుల బోధించి పల్కిన నప్పద్మగర్భుని నిర్భరదయారసపరిపూర్ణ

వర్ణనీయమృదుమధుర గంభీరవచనరచనాచాతుర్య విశేషంబునకుఁ జాల సంతసిల్లి సమాధానచిత్తులై యొడంబడి పరమహర్షంబున నాలోకపితామహునకు భక్తివినయపురస్సరంబుగాఁ బ్రణామంబులు గావించి యవ్విరూపాక్షాదిరాక్షసజనంబులు, నేఁటినుండి నాట్యవిఘ్నంబు సేయువారము గామని సత్యంబుగా బ్రహ్మసమ్ముఖంబున నేకవాక్యంబుగాఁ బలికి నిజస్థానంబునకుం జనిరి. తదనంతరం బాచతుర్ముఖుండు దివిజులఁ గనుంగొని యారంగపీఠంబునందుఁ బూజ గావింపవలయు. అందు సముచిత పుష్ప విసరంబు ప్రసరింపఁ జేయుం డని నియోగించి యిఁతనుండి రంగమంటపంబునందుఁ బ్రయోగంబునకు ముందఱ పుణ్యాహవాచన మంత్ర జల ప్రోక్షణంబును, మంటపాది దేవతారాధనంబులును, హోమంబులును, బల్యన్న కుంభంబులును, షడ్రసోపేతంబులైన భక్ష్యభోజ్య లేహ్య చోష్యాది చతుర్విధాహారోపహారంబులును వేదమంత్ర పూతంబుగా సంఘటించి మంగళ వాద్య ఘోష పురస్సరంబుగా రంగ మంట పార్చనంబు గావింపవలయు. ఇట్లు పూజించి ప్రయోగించిన నాట్యంబు సకలాభీష్టంబు లొసంగు. మీరు చేసినక్రమంబున మర్త్యాది సకల లోకజనంబులును ముందఱ రంగమంటపారాధనంబు గావించి సకలశుభంబులు గాంతురుగాక! యని యానతిచ్చి యచ్చతురాననుండు దివిజులతో మఱియు నిట్లనియె. 77

సీ॥ రంగమంటపపూజ రహితంబుగా ననే
నాట్యంబు గావించు నరుని శాస్త్ర
విజ్ఞాన మంతయు విఫలం బగు నతండు
పీఁనతిర్యగ్జంతు యోనిఁ బొడము
రంగాధిదేవతారాధనం బని యజ్ఞ
విమ్మతం బని శాస్త్రచయము దెల్పు
రా జైన నటుఁ డైన రంగార్చనము సేయఁ
దగుఁ జేయకున్నను దనరు నఘము

ఆట్లు గావున శాస్త్రమార్గానురూప
ము గను రంగార్చనము సేయు ముఖ్యనటుఁడు
సకల శుభములు శాశ్వత స్వర్గ సుఖము
లందు నని పల్కె, రామనృపాగ్రగణ్య! 78

క॥ అని యిట్లు దెల్ప భరతుని
గని యత్తఱి బ్రహ్మ దివిజగణములతోడః
మునుకొని రంగారాధన
మొనరింపు మటంచుఁ బల్కె నోగి, రామనృపా! 79

వ॥ ఇట్లు చతుర్ముఖుండు నియోగించిన దేవాజ్ఞ చేకొని సకలశాస్త్రార్థ విజ్ఞానధుర్యుం డగుభరతాచార్యుండు రంగమంటపారాధనంబు సేయ నుద్దేశించె. అట్టియెడ నఖండసచ్చిదానందరూపం బైనబ్రహ్మంబు నిజశక్తి మహిమంబునం జేసి చరాచరాత్మకప్రపంచాకారంబునఁ బ్రకాశింపుచు నుండు. అట్టి ప్రపంచంబు ధర్మప్రతిష్ఠితం బై ప్రవర్తిల్లు. అట్టిధర్మంబు సత్యదయాశౌచతపోరూప పాదచతుష్టయాన్వితదివ్యగోరూపం బై విలసిల్లు. మఱియు నాధర్మంబు వేదాగమప్రతిపాదితం బై బ్రహ్మవిజ్ఞానసాధనం బగు. అట్టి వేదాగమాదివాఙ్మయంబెల్ల బ్రాహ్మణాధీనం బై యుండు. కావున నట్టి గోబ్రాహ్మణగణంబు సాక్షాత్పరమేశ్వరరూపం బై సకలలోకపూజ్యం బగు ననియును దాదృశగోబ్రాహ్మణపాదన్యాసపవిత్రం బైనక్షేత్రంబు కాశీక్షేత్రంబునుంబోలెఁ బరమపావనం బై రంజిల్లు ననియును శాస్త్రవర్ణనంబుల నిశ్చయించె. అప్పుడు భరతాచార్యుండు బ్రహ్మర్షితుల్యు లైన సహస్ర బ్రాహ్మణుల రావించి రంగాధిదేవతామంత్రజపపారాయణులం జేసి గోసహస్రంబుతోఁగూడ బ్రాహ్మణసహస్రంబును సర్వలక్షణసంపన్నం బై రంగమంటపంబునందు సప్తాహోరాత్రంబులు నివసింపం జేసె. వెండియు భరతమునీంద్రుండు శుచి యై త్రిరాత్రోపవాసంబు గావించి నాలవనాఁడు మంగళస్నానంబు గావించి ధవళాంబరాభరణంబులు ధరియించి పుణ్యకాంతాజనశుభగానంబులును, బ్రాహ్మణదేవమంత్రాశీర్వాదంబులును, బంచమహావాద్యఘోషంబులును జెలంగ రాత్రిముఖంబునందు శుభముహూర్తమున దేవమునిగణంబులును నిజశిష్యవర్గంబును గొలువ సకలాలంకారశోభితం బైనరంగమంటపంబుఁ బ్రవేశించి యందు నిల్చి పుణ్యాహవాచనాది శుభకర్మంబు లాచరించి తన్మంత్రజలప్రోక్షణంబున రంగమండపంబు సుపవిత్రంబు గావించి యంతట బ్రహ్మదిదైవత్యం బైన రంగపీఠారాధనంబు గావించి బ్రహ్మనుమతంబునఁ దత్పీఠంబునం దధివసించి నైఋత్యాది సమాభ్యంతరగృహంబులయందుఁ దత్తదధిదేవతావాహన మంత్రజపహోమ బల్యన్నదాన చతుర్విధ భక్ష్యోపహార సమర్పణాది పూజావిశేషంబులు భూ

సురులచేతం జేయించె. వెండియు భరతాచార్యుండు తాను ప్రత్యేకంబును రంగారాధనంబు సేయందలంచి క్రమంబున నయ్యధి దేవతా వాహనంబు గావించె, తత్క్రమం బెట్టి దనిన. 80

సీ॥ సర్వేశ్వరుం డైన చంద్రశేఖరు బ్రహ్మఁ
గమలాక్షు నింద్రుని గార్తికేయు
భారతి లక్ష్ముల భాస్కర చంద్రుల
సిద్ధిని మేధను స్మృతిని మతిని
బవమానచయ లోకపాలాశ్వనీసుత
మిత్రాగ్ని నలాదిత్య గోత్ర రుద్ర
వర్ణ చతుష్టయాపరకాల కలి మృత్యు
నిర్ఋతుల యమదండ నీలజాక్షు
చక్ర ఫణిరాజ గరుడవజ్రముల మెఱుఁగు
సప్తజలధి గంధర్వులఁ జగుల మునుల
యక్ష భూత పిశాచ గుహ్యకుల నరస
నావహించెను, రాయరఘూనాయకేంద్ర! 81

వ॥ ఇట్లు భరతాచార్యుఁడు రంగమంటపారాధనంబు సాంగంబు గావించి నాట్యం బుపక్రమింపువాఁ నిర్విఘ్నంబునకై మొదట గణనాథ పూజా పురస్సరంబైన యష్టాంగపదనాందీ మంగళంబును గావించి తాను రంగపీఠాసీనుం డై యప్పుడు నర్తనప్రయోగంబునకు నిజశిష్యజనంబులం బురికొల్పిన వారును బ్రహ్మేంద్రాది దేవతాధీశ్వరాధిష్ఠితం బైన సభా మంటపంబున నిల్చి గొందఱు సూత్రధారులును, గొందఱు తాళధారులును గొందఱు వీణాగాయకులును, గొందఱు శ్రుతివేణువాదకులును నై యింద్ర విజయ నాటక ప్రస్తావనా పూర్వకంబుగా నాట్య ప్రయోగంబు గావింప సౌదామిన్యాద్యప్సరోజనమాణిక్యంబులు పాత్ర లై నిలువ, నలుగురుఁ బుష్పాంజలి సభా నమస్కారాది పూర్వరంగా నంతరంబున నుపక్రమంబు గావించి చతుర్విధాభినయరూపం బైన నాట్యంబు కైశికీమార్గంబున నవ రింపుచు హావభావ విలాస విభ్రమ లలిత హసిత కిలికించిత బిబ్బోక కుట్టమిత మోట్టాయితాది శృంగార చేష్టావిశేషంబులు సరసంబులుగా నంగప్రత్యంగో పాంగ క్రియారూపంబు లైన చతుష్షష్టిహస్తవిశేషంబులచేత నభిన యించి తత్తత్పదార్థవాక్యార్థ రసాభిప్రాయంబు లరదఱకేఁ దేటపఱచి

సభారంజనంబు గావించునప్పుడా నాట్యంబు నిర్విఘ్నంబుగా సకలజన
నేత్రోత్సవంబై ప్రవర్తిల్లె. ఇట్లు భరతాచార్యప్రయుక్త కైశికీనాట్య
ప్రయోగచమత్కారావిర్భూత శృంగారరససముద్రం బుద్వేలంబై సర్వా
క్రాంతంబుగా వెల్లిపిరిసి పారవశ్యంబు నొందించునట్టియెడఁ దన్మహి
మంబునం జేసి యచేతనచేతనంబులు చేతనాచేతనంబులై తద్రసానుభవంబు
గాంచెఁ తదనంతరంబ తన్నాట్యప్రయోగవిలాస సందర్శనలాలసమానసాభ్యం
తరసందర్శితసంతతానందసందోహాపారదుగ్ధపారావారాభంగతరంగమాలికా
వగాహమాన రాజహంసాయమాన సకలదేవరాజహంసాశంసిత నృత్య
ప్రశంసావిశేషవాగార్భటిప్రచారంబులును, దౌర్యత్రికప్రపంచోదంచిత మహా
నాదవిశేషంబులుం గూడ జోడై కోలాహలంబున దండిగానిండుకొనినప్పుడు
బ్రహ్మాండభాండకుహరంబు నాదబ్రహ్మమయం బయ్యె. అట్టియెడ బ్రహ్మేం
ద్రాది దేవతాధీశ్వరు లా ప్రయోగచాతుర్యంబునకుఁ జాల సంతోషించి
భరతాచార్యులకు సకలసత్కారంబులు గావించి బహువిధంబులం గొని
యాడి యీ నాట్యవేదమార్గంబు శాశ్వతంబై నీచేత సకలలోకప్రసిద్ధం
బౌఁగాక యని యాశీర్వదించి యతని కభీష్టంబు లొసంగి వారంవఱు నిజ
నివాసంబులకుం జనిరి. అంతటఁ బ్రభాతం బగుటయు భరతమునీంద్రుండు
సంతసంబున బ్రహ్మాదుల వీడ్కొని ప్రయోగంబు చాలించి శిష్యగణసమే
తంబుగా నిజాశ్రమంబునకుం జని సుఖంబుగా నుండె. ఇట్లు భరతుండు
నాట్యశాస్త్రాచార్యుండై బ్రహ్మోపదేశంబున సకలనాట్యాగమంబు లెఱింగి
తత్ప్రయోగసమర్థుండై నిజశిష్యగణంబులుం దానును సకలదేవసభలయందు
సకల బహుమానంబు లందుకొనుచున్నంత నొక్కనాఁటి సమయంబున, 82

సీ॥ బ్రహ్మనుమతమున భరతమునీంద్రుండు
కైలాసశిఖరికిఁ గాంచి నరిగి
శివుని సన్నిధియందుఁ జెలఁగి తా నేర్చిన
నాట్యభేదంబులు నాల్గు తెఱఁగు
లమరంగ వినిపింప, నా మహానటమూర్తి
జగదంబయును దాను సంతసిల్లి
తా జయషోడశ తాండవభేదంబు
లంబ నా సప్తలాస్యక్రమంబు-

~~…~~ః దేశ మి మ్మని కృపను బనుప
నంది విన్నవించె సంతతానంది యగుచు
సాంబశివునాజ్ఞ నఖిలనాట్యార్థమర్మ
మతని కెఱిఁగించె, రామభూపాగ్రగణ్య! 83

సీ॥ ఈ క్రమంబున నంది కేశ్వరుఁ డీశ్వరు
లిరువురి యాజ్ఞ వహించి యపుడు
తాండవలాస్యాది తన్నృత్య మర్మంబు
లన్నియుఁ దెలుపంగ నభ్యసించి
భరతుఁ డంతట వచ్చి పార్వతీశ్వరులకు
భక్తితోఁ బ్రణమిల్లి భక్తవరద
నీ సేవకుఁడనైతి నీకటాక్షముచేత
నీ నాట్య కర్మంబు లెఱుఁగఁగంటి

ననుచు నీరీతి విన్నప మాచరించి
హరుని మౌళిలను దా నేర్చినట్టి నాట్య
విధము లెల్లను నెఱపిన, విశ్వవిభుఁడు
సంతసిల్లెను, రామభూజాని! వినుము. 84

సీ॥ ఈరీతి భరతార్యుఁ డిరవొంద నేర్చిన
తాండవలాస్యవిధంబు లెల్లఁ
గని శంకరుఁడు మెచ్చి కరుణాకటాక్షంబు
భరతునిపై నించి పల్కె నపుడు
నీ తాండవ క్రియా~~నైపుణ్య~~ (నిపుణత్వ) మితరులు
నేర్చి నా ముందఱ నెఱప లేరు
నీవు నేర్చితిగాన నీసిద్ధి నీబుద్ధి
నీ యధికారంబు నిరుపమ మగు

ననుచుఁ గొనియాడి దయతోడ నాదినాట్య
వేదతత్త్వ రహస్యంబు విశ్వభర్త
విశదముగఁ దెల్ప నని యొల్ల విమలమతిని
భరతముని నేర్చె, రామభూపాలచంద్ర! 85

వ॥ ఇట్లు తనకుం బ్రియశిష్యుం డై తనవలన నాట్యవేదతత్త్వరహస్యంబెల్ల నభ్యసించి ప్రయోగచాతుర్యసామర్థ్యంబునం గృతార్థుం డై నమస్కరించి కృతాంజలి యై సవినయంబుగాఁ దనముందఱ నిల్చినభరతునిం గనుంగొని యమ్మహానటమూర్తి సంతుష్టాంతరంగుం డై యోభరతాచార్యవర్య! యీ నాట్యశాస్త్రంబు వేదమయంబు గా నే నాదికాలంబునం గల్పించి బ్రహ్మ కుపదేశించితి. వెండియుఁ బితామహుండును నీ నాట్యవేదంబు వేదయోగ్యంబు గాక యితరయోగ్యంబు గా దనియును, నన్యలకు నగాధబోధం బనియును దలంచి సర్వజనానందంబు గాఁ దదనుగుణంబైన నాట్యవేదంబు వేఱె గావించి నీ కుపదేశంబు గావింప నదియును నీ వభ్యసించి తత్ప్రయోగచాతుర్యధుర్యుండ వై వచ్చి నాతాండవలాస్యక్రమంబులు నేర్చి నన్ను మెప్పించితివి గావున నీవు నాపిమ్మట నీశాస్త్రంబునకు మూఁడవకర్త వై లోకప్రసిద్ధిం గాంచెదవు. మావలన నీ వభ్యసించి లోకవిస్తారంబు బహుప్రకారంబు గాఁ జేయుటవలన నీశాస్త్రంబు జగత్ప్రసిద్ధం బయ్యెడు. నీవలన మావలన బహువేదమునిజనంబు నీశాస్త్రం బెఱింగి నిజపుత్రపౌత్రపరంపరానుక్రమంబునం జేసియు, శిష్యానుశిష్యసంప్రదాయానుక్రమంబునం జేసియు భూలోకాది సమస్తలోకంబులందు విస్తారంబు గావించి వారు వారు ప్రత్యేకమతకల్పనాసమర్థు లై బహునాట్యశాస్త్రంబులు కల్పించెదరు. అట్టి శాస్త్రంబులెల్లను నీపేరు పూని భరతశాస్త్రంబు లనం బరఁగు. అట్టి శాస్త్రకర్తలెల్లరును భరతాచార్యనామంబునఁ బ్రసిద్ధి గాంచెదరు. అదియునుంగాక జగంబునందు నాట్యశాస్త్రం బభ్యసించిన మూర్తులెల్లను భరతనామాంకితంబు లయ్యెడు. మఱియు నీ శాస్త్రాభ్యాసప్రయోగసమర్థుం డైన పురుషునకు ధర్మార్థకామమోక్షంబులు స్వతస్సిద్ధంబుగా సిద్ధించు ననె. ఇట్లు సర్వేశ్వరుం డైన శంకరుం డానతిచ్చి భరతునకు సర్వాభీష్టసిద్ధియు సకలాతిశాయిమహిమంబెల్ల నొసఁగి వీడ్కొలుప నప్పుడు భరతాచార్యుండు శివకటాక్షంబువలన సకలనాట్యశాస్త్రాచార్యసామ్రాజ్యపట్టాభిషేకమహావైభవంబు నైకొని యాపురాణదంపతులకుఁ బ్రదక్షిణనమస్కారస్తోత్రంబులు భక్తితోఁ గావించి వారల వీడ్కొని నందికేశ్వరాదిప్రమథగణంబులకుఁ బ్రణమిల్లి నిజశిష్యగణసమేతుం డై బ్రహ్మసన్నిధికి శీఘ్రంబుగాఁ జని యతనికి నమస్కరించి ప్రాంజలి యై నిలిచి తనకు శివప్రసాదంబు గలిగిన తెఱంగెల్ల నెఱింగించి యతనియనుగ్రహంబు వడసి యందుండి నిజాశ్రమంబునకుఁ జని యిష్టగోష్ఠి నుండునంత నొక్కనాఁ డత్రిమరీచ్యంగిరః ప్రభృతిబ్రహ్మర్షులెల్ల భరతమునిం

గని నమస్కరించి యీ నాట్యవేదోత్పత్తిక్రమం బడిగినఁ దచ్ఛాస్త్రరహస్యం బెల్ల వారల కుపదేశించిన వారలతనివలన నేర్చి తమశిష్యక్రమంబున నాట్యశాస్త్రంబు లోకంబున విస్తారంబు గావించిరి. మఱియు నమ్మునీంద్రునివలన బహుమునిజను లెఱింగిరి. కావునఁ దద్గురుశిష్యపరంపరాక్రమం బెఱింగించెద, అవధరింపుము. 86

ఆ॥ వె॥ అజుని హరుని గెల్చి యఖిలనాట్యరహస్య
మభ్యసించి భరతుఁ డత్రిముఖ్యు
లైన మునులకెల్ల నామహత్త్వము దెల్పెఁ
బుణ్యసాంద్ర! రామభూవరేంద్ర! 87

ఆ॥ వె॥ భరతువలనఁ దెలిసి భరతశాస్త్రాగమ
తత్త్వ మమ్మరీచి తనదుపుత్త్రుఁ
డైన కశ్యపునకు నర్థితోఁ దెలిపెను
బుణ్యసాంద్ర! రామభూవరేంద్ర! 88

ఆ॥ వె॥ కశ్యపాఖ్యమౌని కమలాప్తునకుఁ దెల్పె
జలజహితుఁడు నాట్యశాస్త్రమెల్ల
యాజ్ఞవల్క్యమునికి నంజనాసుతునకుఁ
బోసఁగఁ దెల్పె, రామభూవరేంద్ర! 89

సీ॥ ఆ యాజ్ఞవల్క్యుయు నాంజనేయుండును
భాస్కరుకృపచేత భరతశాస్త్ర
తత్త్వజ్ఞు లై మీఱి తాము ప్రత్యేకంబు
భరతశాస్త్రాచార్యపటిమఁ గనిరి
వా రిరువురిలోన వాయుపుత్త్రుం డగు
సంగీతవిద్యా ప్రసంగమునకు
సాధన్యుఁ డొక్కనాఁ డన్యోన్యసంగీత
తారతమ్య మెఱుంగ నారదుండుఁ

దుంబురుఁడు వచ్చి సద్భక్తితోడ నడుగ
నాటగుండక్రియలు పాడి మేటిరాళ్ళు
నీళ్ళు గావించి నీళ్ళను రాళ్లఁ జేసె
సరససంగీతమున, రామజనవరేణ్య! ౯౦

వ॥ ఇత్తెఱంగున సకలలోకప్రసిద్ధం బైన భరతశాస్త్రంబునందుఁ బ్రజ్ఞావంతు లై ప్రత్యేకమతకల్పకు లైన భరతాచార్యు లనేకు లనేకభరతంబులు గల్పించి లోకప్రసిద్ధంబులు గావించిరి. ఈ క్రమంబును నెఱింగించెద వినుము. సదాశివుఁడును, బ్రహ్మదేవుండును, భరతుండును, గశ్యపుండును, మతంగుండును, నిష్టకుండును, దుర్గాశక్తియు, శార్ద్దూలుండును, గోహళుండును, విశాఖులుండును, దత్తిలుండును, గంబలాశ్వతరులును, వాయుదేవుండును, విశ్వావసుండును, రంభయు, నర్జునుండును. నారదుండును, దుంబురుండును, హనుమంతుండును, మాతృగుప్తుండును, రావణుండును, నందికేశ్వరుండును, గార్తికేయుండును, నగస్త్యుండును, జ్యవనుండును, యాజ్ఞవల్క్యుయు, బలియును, శంఖపాలుండును, స్వాతిగణంబును, దేవేంద్రుఁడును, రుద్రసేనుఁడును, భూలుండును, భోజరాజేంద్రుండును, సోమేశ్వరుండును, జగదేకమహీపతియు, లొల్లభుఁడును, సుప్భటుఁడును, న...ఖకుండును, భట్టియుఁ, గీర్తికరుండను, నభినవగుప్తాచార్యుండును మొదలైన భరతాచార్యు లందఱును వేర్వేఱ లోకప్రసిద్ధ్యర్థంబు భరతశాస్త్రంబుఁ గల్పించిరి. వాని నభ్యసించి తదనుగుణంబుగాఁ దౌర్యత్రికవ్యవహారంబుఁ గావింపవలయు. ఇదిభరతశాస్త్రావతారక్రమంబు, ఎఱింగించితి. ఇంకఁ దత్స్వరూపం బెట్టి దనుటయుఁ బిమ్మట నెఱింగించెద. 91

**గద్య:**— ఇది శ్రీరామభద్ర కరుణాకటాక్షవీక్షణాసంరబ్ధ సారస్వత విచిత్ర పోలూరి రాంబయామాత్యపుత్ర సకలజనవిధేయ గోవిందనామధేయ ప్రణీతం బైన రాగతాళచింతామణి యను సంగీత శాస్త్రప్రబంధంబునందు మొదట సంగీతశాస్త్రారంభంబును, బరమేశ్వరునివలన నాదమయం బౌ ప్రణవోత్పత్తియు, నా ప్రణవంబువలన వేదసముద్రావిర్భావంబును, నావేదసారంబును సంగ్రహించి కృష్ణద్వైపాయనుండు చతుర్వేదంబులు సేయుటయును, దానివలన

బ్రహ్మ సరసంబు లైన నృత్తగీతవాద్యంబులఁ గల్పించి నాట్యవేదంబు నిర్మించె నని సూచించుటయును, బ్రహ్మదేవుండును నాట్యవేదంబు నేమినిమిత్తంబుగాఁ జేసె నని యత్ర్యాదులు భరతాచార్యుని నడిగిన నతండు వారికిఁ దెలుపుటయును, బ్రహ్మ త్రేతాయుగంబున మనుష్యులు వేదాచారవిహీను లైనచో వారికి హితంబు గా నాట్యశాస్త్రంబు గల్పించి నిజపుత్త్రు లైన భరతాదుల కుపదేశించుటయును, నందు భరతుండు మేటి గ్రా నాట్యశాస్త్రంబు ననువర్తించి విజయోత్సవంబునఁ బ్రయోగింపుచో రాక్షసులు విఘ్నంబు సేయ నది యెఱింగి బ్రహ్మ విశ్వకర్మచేఁ జతురంగమంటపంబు సేయించి నాట్యశాస్త్ర మహిమ నసురులకుఁ దెలిపి యొడంబఱచుటయును నంత భరతుండు రంగమంటపపూజ చేసి నాట్యంబు నెఱవేర్చి పోయి శివునివలన నాట్యమర్మం బెఱుంగుటయును శిష్య పరంపరానువర్ణనంబును నన్నది ప్రథమాశ్వాసము సంపూర్ణము.

—: ఇది ప్రథమాశ్వాసము :—

# ద్వితీయాశ్వాసము

కం॥ శ్రీ సంక్రందన సన్నిభ!
భాసురవిభవాభిరామ! భక్తివిబోధా!
శ్రీ సన్నుత హృదయోన్నత!
భూసురసుత! కోసలూరి బుధజనపాలా! 1

వ॥ అవధరింపుము, ఇట్లు మహేశ్వరబ్రహ్మ భరతాచార్యాది మహాజన ప్రణీతం బైన యీ భరతశాస్త్రంబునందుఁ బ్రతిపాదితంబు లైన నృత్తగీతవాద్యంబులు మూఁడునుం గూడ సంగీతనామంబున దృశ్యశ్రవ్యభావంబు వహించుచు సకలజనానురంజనంబు నిచ్చు. అందులో విశేషించి సంగీతంబు సామవేదజన్యం బై కేవల నాదచయం బై నృత్తవాద్యములకుఁ బ్రధానం బై యుండుంగావునఁ దద్గీతలక్షణంబు చికీర్షిత గ్రంథనామానుగుణంబు గావలయుట నిరూపించి పిమ్మట నృత్తవాద్యలక్షణంబు లెఱిగించెద, అందు గాంధర్వజనకం బైన సామగానమహిమం బెట్టి దనిన. 2

సీ॥ సామగానరతుండు చంద్రశేఖరమూర్తి
సామగానపరుండు చక్రధరుఁడు,
సామగానహితుండు జలజాతభవమూర్తి
సామగానప్రియుల్ సర్వసురలు
సామగానప్రియుల్ సనకాదియోగులు
సామగానప్రియుల్ సకలమునులు
సామగానాఢ్యముల్ సకలయజ్ఞంబులు
సామగానము సర్వసౌఖ్యకరము

సామగానము నిశ్శ్రేయసప్రదంబు
సామగానము సేయనిజనులు గలరె
సామదానాద్యుపాయవిశారద! విను
సామగానధన్య! రామభూజనవరేణ్య! 3

గీ॥ మున్ను రావణ బాణాది ముఖ్యజనులు
నారదాదులు సామగానంబుఁ జేసి
శివుని మెప్పించి శాశ్వతశ్రీఁ దనర్చి
రమితకృతపుణ్య! రామనృపాగ్రగణ్య 1

వ॥ ఇట్లు, సకలదేవతారాధనయోగ్యం బైన సామవేదంబు గీతశాస్త్రంబు నందు 'వేదానాం సామవేదోఽస్మి'త్యాది వాక్యంబులచేత సాక్షాత్పరమేశ్వరస్వరూపం బై భగవంతునిచేతఁ బ్రతిపాదితం బగుటంజేసి సకలమునిజనగేయం బై మోక్షప్రదాయకం బై యొప్పుచుండు. అట్లు సామవేదమార్గంబున గీతంబు సంగ్రహించి బ్రహ్మదేవుండు గాంధర్వవేదంబు సామవేదంబున కుపదేశంబు గాఁ గల్పించి సామగానప్రియు లైన హరిహరాదుల మెప్పించి భరతనారదుల కుపదేశంబుఁ గావించె. వారివలనఁ దద్గాంధర్వంబు సకల విస్తారితం బయ్యె. అట్టి సంగీత విద్యావిలాసంబు ధర్మార్థకామమోక్షపురుషార్థ ప్రదం బై యుండు. దాని మహిమంబు వర్ణింప వెయిదలల చిలువరాయని కైన శక్యంబు గాదు. ఐనను నానేర్చిన ట్లభివర్ణించెద, అవధరింపుము. 5

సీ॥ నలువ నాదామృతజలనిధి నోలాడ
వాణి గానము సేయ వీణఁ దాల్చె
వ్రేతలు మోహించి వెంటఁ గ్రమ్ముక రాఁగ
వేణుగానము సేసె విష్ణుమూర్తి
రుద్రు నానందాబ్ధి రుద్రాణి దేలించు.
రుద్రవీణాగానరూఢిఁ దనరి
హరిహరబ్రహ్మదు లౌ నని మెచ్చ నా
రదుఁడు వీణాగానరక్తి నెఱపు

నిట్టి ఘనులెల్ల సంగీతహితమతి ప్ర
ధాను లై యుండు. రితర గంధర్వయక్ష
దేవదానవమానవదేహు లెంత
భాగ్యదేవేంద్ర! రామభూపాలచంద్ర! 6

సీ॥ నేత్రముల్ దెఱవని నిసువుఁదనంబునఁ
బొత్తులలో నుండి పొరల లేక
విషయభోగైకవివేక మింతయు లేక
స్తన్యపానముఁ జేయు జాణ గాక
మలమూత్రములలోన మగ్నుఁడౌ టెఱుఁగక
చెవ్వఁచే మేన నచ్చికము మీఱె,
బాలగ్రహావేశపాటవశ్యము గల్గి
వెల్లుల్లిపొగల బల్వోగటు విసరఁ

గసరి నుసులుచు మసలుచు నెసరఁ బొలు
బాలుఁ డావేళ వెలఁదులు పాటఁ బాడ
విసుగ కేశాగ్రము గ గానరసము లాను
రామభూపాల! జగదేకరమ్యశీల! 7

ఉ॥ గొల్లఁడు మందలో నిలిచి కోమలి లీలను వేణునాదముల్
చల్లని రాగభేదములు చక్క నొనర్పఁగ గోసహస్రముల్
మెల్లన నోరు లెత్తుకొని మేఁత రొమెఱుంగక యాలకింపఁగా
నెల్లరు గానశక్తిని జరించుట వింతయె, రామభూవరా! 8

కం॥ నాగసరాన నరేంద్రుఁడు
రాగము పచరింపఁగానరంభితమతి యై
భోగి తల యెత్తి నాదము
భోగించును, గోసలూరి బుధజనపాలా! 9

కం॥ సంగీత మెడమకుచ మగు
సంగతి దక్షిణకుచంబు సాహిత్య మగున్
శృంగారము వాక్సతి యగుఁ
బొందుగ విను, కోసలూరిబుధజనపాలా! 10

సీ॥ ఆ బాలగోపాల మందఱి కంద మై
యానందకంద మై యమరియుండు,
కొండుమ్రుచ్చున నైన నిండ నిగు ర్వొంచు
గండశైలము నైనఁ గరఁగఁ జేయుఁ

చిత్రరూపములెల్లఁ జేతనమ్ములు సేయుఁ
చిత్రరూపులఁ జేయుఁ జేతనముల
నాఁకలిదప్పుల నలమటఁ గొన నీదు
కొండల మెదలోనఁ జెందనీదు

యతుల వలపించు సతుల సమ్మతిలఁ జేయు
నిఖిలకర్ణరసాయననియతిఁ జూపు
నిట్టి సంగీతమహిమ దా నెంచఁ దరమె
భవ్యగుణసాంద్ర! రామభూపాలచంద్ర! 11

కం॥ సరిగమపదాదిసప్త
స్వరసంగతనాద మఖిలజనరంజన మై
పరఁగిన నది గీతం బనఁ
బురణించును, గోసలూరిబుధజనపాలా! 12

కం॥ ఆ గీత మిరుదెఱంగుల
బా గగు గాంధర్వగానపై నాకములం
జాఁగు రెము గాఁగ శాశ్వత
భోగోన్నత! కోసలూరి బుధజనపాలా! 13

కం॥ గాంధర్వ మెట్టిరూపున
సంధిల్లును గాన మెట్టిసపరణ గల దా
సంధు లెఱిఁగింతు నే నే
ర్పుం ధృతి గల కోసలూరిబుధజనపాలా! 14

సీ॥ దేవగంధర్వులు దేవలోకానాది
సంప్రదాయాగతసరసగీత
శాస్త్రలక్షణయుక్తసంగీత మొనరింతు
రాగీత మతినియతాఖిలేష్ట
దాయకం బగుచు గాంధర్వనామముఁ గాంచు
నని గీతశాస్త్రజ్ఞు లంద్రు మఱియు
వాగ్గేయకారు లై వరలెడు శార్ఙ్గదే
వాది పూర్వాచార్యు లఖిలదేశి

రాగములుఁ గూర్చి సకలానురాగ మెసఁగ
లక్ష్యమార్గము పట్టి సలక్షణము గ
నెట్టిగీతము గావించి పట్టిగీత
మగును గానంబు, రామభూపాగ్రగణ్య! 15

సీ॥ గానగాంధర్వయుగ్మములోన గాంధర్వ
మనునది లక్షణ మనుసరించి
యభ్యసింపఁగఁ దగు నదియు లక్షణహీన
మైనచోఁ బ్రత్యవాయంబు గల్గుఁ
గావున శాస్త్రలక్షణము ప్రధానము
గాని లక్ష్యము గాదు కారణంబు
గాంధర్వలక్షణ క్రమమున కరయంగ
గాన మీ లోకలక్ష్యానుగుణము

గాని లక్షణకారణక్రమము గాదు
లక్ష్య మటఁ ద్రోచి లక్షణలక్షితము గ
గాన మొనరింప జనరంజకంబు గాదు
భవ్యగుణధుర్య! రామభూపాలవర్య! 16

కం॥ కావున లక్ష్యానుగుణం
బై వెలయుచు భువిని గాయకాభిజ్ఞాత్రం
బై వర్ధిలు నీ గానము
భూవినుతా! కోసలూరిబుధజనపాలా! 17

గీ॥ సకలసంగీత శాస్త్రార్థసంవిదుండు
శార్ఙ్గదేవుఁడు గాన లక్ష్యప్రధాన
తామహిమఁ దెల్పె వాద్యకాధ్యాయమునను
భవ్యగుణసాంద్ర! రామభూపాలచంద్ర! 18

కం॥ వస్తుస్వరూపనిర్ణయ
శస్తం బగు లక్షణంబు సద్వస్తు వగుం
బ్రస్తుతలక్ష్యము విను, మా
న్యస్తుతగుణ! రామభూప! యంచితరూపా! 19

కం॥ రాగంబుల లక్ష్యంబులు
రాగనిరూపణముఁ జేయు రంజితశాస్త్ర
భోగంబు లక్షణంబును
భోగోన్నత! కోసలూరిబుధజనపాలా! 20

కం॥ లోకుల వాడుక లక్ష్యము
లోకములో లక్షణంబు లోకవ్యవహా
రాకలిత మైన నిం పని
చేకొందురు, రామభూప! చిత్తజరూపా! 21

కం॥ లక్షణ యుక్తమె లక్ష్యము
లక్షణహీనంబు లక్ష్యలక్షణ మగునా?
లక్ష్యం బె దన్నఁ దెలిపెద
లక్ష్యముగా, రామభూప! లలితాలాపా! 22

గీ॥ శబ్దశాస్త్రాదిలక్షణశాస్త్ర మెల్ల
లోకమునఁ గల్గువ్యవహార మాకలించి
పరఁగఁ జెప్పిరి పాణినిప్రముఖు లనెడు
పలుకు విన్నయ్య, రామభూపాలవర్య! 23

కం॥ అరయఁగ లక్ష్యము లక్షణ
శరణం బగుచో 'ప్రయోగశరణా వైయా
కరణా' యను దృష్టాంతముఁ
బురణించును, గోసలూరి బుధజనపాలా! 24

ఉ॥ లక్ష్యనిధాన మై వెలయు లక్షణ మింపులు గల్గు నన్నచో
లక్ష్యము లేనిలక్షణము లక్ష్యము సేయరు లోకు లెల్ల దు
ర్లక్ష్య మటంచు వేయుఁ బదిలక్షల కైనను లక్ష్యశాస్త్రముల్
లక్ష్యము చేసి చూతురు సులక్షణలక్ష్యత, రామభూవరా! 25

కం॥ అది యెట్టి దనిన నిందుకుఁ
బదిలంబుగ లక్ష్య మేను ప్రకటించెద నిం
పొదవఁగ ఘంటారావము
మొదలుగ విను, కోసలూరి బుధజనపాలా! 26

కం॥ న్యాసగ్రహాంశనియమ
న్యాసాన్యము శాస్త్ర మరయ నన్యతరాంస
న్యాసగ్రహ మా లక్ష్యము
మీసరము గ, రామభూప! మృదులాలాపా! 27

వ॥ అని యొక్కి దనిన

శా॥ సన్న్యాసగ్రహాంశకం బగునరాజద్భైరవీరాగశా
స్త్రన్యాయం బటు లుండ లక్ష్య మనెడున్ సన్న్యాససాంశగ్రహా
ఢ్యన్యాయం బిసుమంత లేక విను ధన్యాసగ్రహాంశాఢ్య మై
ధన్యం బయ్యెను ధాత్రిఁ, గోసలపురీంద్రా! రామభూమీశ్వరా! 28

శా॥ ధన్యాసగ్రహదాంశకం బగుట గాంధర్వంబు ఘంటారవీ
యన్యాయం బగుచుండు సంగ్రహము సన్న్యాసంబు సాంశంబు గా
జన్యం బై పరిపూర్ణ మై వెలయు లక్ష్యం బైన ఘంటారవం
బన్యప్రక్రియ, జానకీహృదయరమ్యా! రామభూపాగ్రణీ! 29

సీ॥ సంప్రదాయాగతశాస్త్రలక్షణయుక్త
గాంధర్వగీతంబు గలిగినట్లు
మనుజగానం బేల? మహనీయశాస్త్రార్థ
సమ్మతి లేక విస్తార మయ్యె
శాస్త్రసమ్మతిఁ బూని సరసగాంధర్వంబు
నానాఫలంబుల నీనుచుండు
శాస్త్రసమ్మతి లేమి సత్ఫల మీనని
గాన మెంచఁగ నేల మానవులకు
తుచ్ఛమనుజు లక్ష్య తుచ్ఛంబుగాఁ గొని
దివ్యగీతశాస్త్రదీప్తి విడుచు
నట్టిగాన మెట్టు లభిమత మగు నన్ను
వినుము, రామభూప! విస్తరింతు. 30

గీ॥ దివ్యశారీరసంపదఁ దేజరిల్లు
దైవజనములు జంత్రగాత్రములయందు
శాస్త్రసమ్మతగాంధర్వసరసగీత
మొనరఁ జేతురు, రామభూజనవరేణ్యా! 31

కం॥ కా నిట్లు జంత్రగాత్రము
లానికఁ బలికింపలేని యల్పులగానం
బానెఱిని శాస్త్రసమ్మతిఁ
బూసునె మఱి, గోసలూరి బుధజనపాలా! 32

ఉ॥ వినను నంజనాతనుభవార్జునదత్తిలకుంభజాదు లీ
గానము శాస్త్రసమ్మతము గా నవరించిరి మున్ను కొన్ని నా
ళ్ళానియమంబె చెల్లినఁ దినంతన దా వికళస్వభావ మై
గానఁగనయ్యె యోగ్యులను గానమి, రామనృపాలకాగ్రణీ! 33

కం॥ మునుపటియుగమున మనుజులు
ఘను లనఘులు దేవసములు గావున గానం
బనువుగ శాస్త్రస్థితి గాఁ
బొనరించిరి, కోసలూరి బుధజనపాలా! 34

కం॥ ఇప్పటి కలికాలంబున
నప్పని మనుజులకు నేల శాస్త్రస్థితిగాఁ
జొప్పడును గానసంగతు
లొప్పింపఁగ, రామభూవరోత్తమ! వినుమా! 35

ఉ॥ కావున వారి శాస్త్రపరికల్పిత రాగవిశేషమార్గముల్
భావనసేయ లేక నగపాటికి నాత్మమనోనురంజనం
బై వెలయంగ మానుజనావళి వాడఁగ దేశదేశసం
భావితరాగభేదము లపారము లాయెను, రామభూవరా! 36

శా॥ ఆయాదేశజనానురంజనము లై యావిర్భవం బైనచో
నాయాదేశకరాగభేదములు పూర్వాచార్య శాస్త్రోక్తమా
ర్గానుగతంబులు కొన్ని కొన్నియుఁ బెడాయాతంబులుంగాక ముం
దే యానందము సేయు లోకులకు భ్రాంతిన్, రామభూపాగ్రణీ! 37

కం॥ అవాధకరాగంబులు
భావించి జనానురక్తిబెఁము గ లక్ష్య
ప్రావీణ్యగానశాస్త్రము
గావించెను శార్ఙ్గదేవకవి, రామనృపా! 38

కం॥ కావున లక్ష్యము కారణ
మై వెలయును గానమార్గమంతయు శాస్త్ర
ప్రావీణ్యం బొక్కొకరయెడ
భావించిన నైన, రామ! పార్థివతిలకా! 39

వ॥ అట్లుగావున, నవ్విధంబున నానా దేశ రాగోపరంజితం బైన గానంబు లక్ష్యప్రధానంబు గా దేవాదిపూర్వాచార్యులచేతఁ బ్రతిపాదితం బై లోకప్రసిద్ధం బై యుండుఁగావున, నట్టి గానలక్షణంబు పండిత పామర సాధారణంబు గా సలుపు మార్గంబును లోకలక్ష్యానుగుణంబుగా వివరించెద, ఆకర్ణింపుము. అది యెట్లనిన, మొదల గానంబు నానాదేశ రాగ ప్రధానం బగు. రాగంబులు స్వరప్రధానంబు లై యుండు. స్వరంబులు శ్రుతికారణంబు లై యుండు. కావునఁ దచ్ఛ్రుతిస్వరూపజ్ఞానంబు తజ్జన్యత్రిస్థానలక్షణజ్ఞానపురస్సరం బగుటం జేసి తొలుఁదొలుతఁ ద్రిస్థానలక్షణంబును నవ్వలఁ దజ్జన్యశ్రుతిజాతిస్వరస్వరూపంబును బిమ్మటఁ దజ్జాతశుద్ధస్వరవికృతస్వర లక్షణంబును, నావెనుక స్వరాధిదేవతానిర్ణయంబును, వెండియు గ్రామ మూర్ఛనాభేదలక్షణంబును, దదనంతరంబు శుద్ధతాన కూటతాన ప్రస్తారాది లక్షణంబును, నావెంటన రాగమేళలక్షణంబును, దదనుపదంబున నుత్తమ మధ్యమాధమరాగభేదనిర్ణయంబును, నాపిఱుందన న్యాసగ్రహాంశలక్షణంబును, బదంపడి యౌడవషాడవ సంపూర్ణరాగభేదార్హకాలాది నిశ్చయంబును, నానాస్వాతి స్వస్తివాద్యభేదలక్షణంబును, నాపిలఁ దాళదశప్రాణతాళభేదనిరూపణంబును నిట్లు క్రమక్రమంబునఁ దెలియ వివరించెద నని తలంచి శ్రుతిస్వరజనకం బైన త్రిస్థానలక్షణంబు మొదట నిరూపించెద, అవధరింపుము. 40

చ॥ పురుషవివక్షచే మనసు బోధముఁ జెంది శరీరవహ్నితో
నొఱయఁగ వహ్ని మారుతము నూఁదగ వాయువు బ్రహ్మగ్రంథిపైఁ
బొరసి చరించి యూర్ధ్వముగఁ బొక్కిలి హృద్గతి మస్తకాననాం
తపములఁ గల్గఁజేయు వరనాదము, రామనృపాలకాగ్రణీ!

మ॥ క్రమ మొప్పారఁగ నాభిహృత్పుటములం గంఠోత్తమాంగాస్యదే
శములం దైదు విధంబులం బొడమి ప్రాజ్యం బైన నాదంబు పెం
పమరం దా నతిసూక్ష్మసూక్ష్మపదపుష్టాపుష్టశబ్దాంకకృ
త్రిమనామాంకము లైదు గాంచును ధరిత్రిన్, రామభూపాగ్రణీ! 41

కం॥ ఈరీతి మంద్రమధ్యమ
తారకనాదములు గీతతంత్రంబున నిం
పారును ద్రిస్థానవ్యవ
హారంబున, రామభూతలాధీశమణీ! 42

కం॥ పంచస్థానభవం బై
పంచార్యులఁ గన్న నాదు భాసిలు దైవో
పంచిత గీతవ్యవహా
రాంచిత మై, రామభూతలాధీశమణీ! 43

కం॥ ఆ పంచస్వరనాదము
దీపిత మగు మనుజతతికిఁ ద్రిస్థానగతిన్
స్థాపిత మై సంగీత
వ్యాపారమునందు, రామవసుధాధీశా! 44

కం॥ అనుమంద్ర మంద్రకంబులు
ననుమధ్యమమధ్యమంబు లనుతారకమున్
వినుతారక మని యీక్రియఁ
గనుఁ ద్రిస్థానంబు ద్వివిధగతి, రామనృపా! 45

వ॥ ఇట్టి యనుస్థానత్రికప్రమాణంబు తంత్రీస్థానప్రమాణంబునకు నిం పు
కంత తగ్గియుండు నని తజ్జ్ఞు లెఱింగి వాడుదురు, అవధరింపుము. 46

కం॥ ఆ నాదము ద్వావింశతి
మానిత భేదములఁ గాంచు మఱి విన్కులచే
మానుగ నవి శ్రుతు లనఁగా
భూనుత మగుఁ, గోసలూరిబుధజనపాలా! 47

కం॥ ఇరువదిరెండు విధంబుల
నిరవగు నానాద మెట్టు లింపగు నవి యే
గుఱుతున శ్రుతు లెట్లగు నన
మురువుగఁ దెల్పెదను, రామభూపాలమణీ! 48

వ॥ శ్రుతిలక్షణం బెట్టి దనిన. 49

కం॥ స్వరమున కారంభకమై
మఱియు స్వరాంగకము హ్రస్వమాత్రస్వరమై
కర మాది నెద్ది వినఁబడు
నరయఁగ శ్రుతి యనఁగఁ బరఁగు నది, రామనృపా! 50

సీ॥ మంద్ర మాధారమై మలయు హృత్పుటమందు
మూఁ డూర్ధ్వనాడిక ల్మొనసియుండు
నానాడికలమీఁద నందంబులై యిరు
వదిరెండునాడిక ల్పదిలముగను
బర్వానుపర్వవైభవమునఁ బవనసో
పానమార్గంబునఁ బఱఁగి యుండు
నానాడికలత్రోవ ననిలుండు నడతేర
నన్నన్నివిధములై యన్నినాదు

లున్నతోన్నతవృత్తమై సుత్తరోత్త
రస్థితిని మీఱి ద్వావింశరమ్యభేద
ములను వినఁదగి శ్రుతు లనఁ బొలుపు మిగులు
భవ్యగుణధుర్య! రామభూపాలవర్య! 51

కం॥ ఇరువదిరెండు విధంబుల
వరలుచు నను మంద్ర మిట్లు ద్వావింశతిసం
స్ఫురితశ్రుతు లొనరించును
బురణింపఁగ, గోసలూరిబుధజనపాలా! 52

శా॥ ఈ రీతిన్ గళమస్తకాంతరములం దింపొందు నామధ్యమా
ఖ్యారావోచ్చకతారకారవము లేకైకంబుగా వింశసం
ఖ్యారమ్యశ్రుతిజన్మకారణములై కన్పట్టుఁ దన్నాదికా
ధారోచ్చోచ్చతరప్రచారములచేతన్, రామభూపాగ్రణీ! 53

కం॥ ఇరువదిరెండు తెఱంగులఁ
దిరమగు శ్రుతిసంచయ మట్లు త్రిస్థానజమై
యిరువదియాఱు విధంబులఁ
బురణించును, గోసలూరిబుధజనపాలా! 54

వ॥ మఱియు నిట్టి శ్రుతిజన్యస్వర భేదలక్షణం బెట్టి దనిన. 55

సీ॥ తగి షడ్జఋషభగాంధార మధ్యమపంచ
మములు ధైవతనిషాదము లనంగ
రహిం మించి సప్తస్వరంబు లాశ్రుతులందు
జనియించు నన్న దేస్వర మనంగ
నగి యెద్ది? వివరింపు మనినచో వివరింతుఁ
గృతిపతి వినవయ్య, శ్రుతికిఁ జనక
యంతనుస్యూత మై యనురణనాత్మక
స్నిగ్ధరూపముఁ దాల్చి దుగ్ధరసము
మిసిమి
మీఁద మీఱినమీఁగడ వెన్న మిగిలి
చొక్క మగు సొక్కనాదంబు శ్రోతృచిత్త
రంజనము సేయు స్వరనామరమ్య మగుచు
రామభూపాల! మహనీయరమ్యశీల! 56

సీ॥ బ్రహ్మంబు విశ్వమై పరిఢవిల్లినరీతిఁ
బాలెల్లఁ బెరుఁగు లై పరఁగినట్లు
నవనీతనికరంబు నవఘృత మైనట్లు
జలములు బుగ్గ లై చెలఁగినట్లు
మిహిరమయూఖముల్ మేఘంబు లౌభంగి
నయ్యిందుకరము మం చైనగతిని
వజ్రకీటము తొల్వ వరవర్ణ మైనట్లు
శలభంబు భ్రమర మై మెఱసినట్లు
శుక్లశోణితములు శుభశరీరాకృతి
వరలినట్లు శ్రుతుల [1] స్వరము లగుచు
విన్నవారి కొసఁగు వీనుల విందులు
సరసగతుల, రామజనవరేణ్య! 57

---

[1] శ్రుతుల — శ్రుతులు + అ = శ్రుతుల.

కం॥ ఇరువదిరెం డగుశ్రుతులకు
స్వరచయ మాఱొకటి యెట్లు జన్మించెను, నా
స్వరముల కాశ్రుతు లెన్నె
న్నెఱిగింపు మటన్న, రామనృపమణి! వినుమా! 58

సీ॥ సప్తస్వరంబులసంభవం బెఱిఁగింతు
ద్వావింశతిశ్రుతుల్ దనరఁగ నందు
మొదలంట లెక్కింప మొనసిన నాలవ
శ్రుతియందు షడ్జంబు పొంపు మీఱె
నాఱొక్క శ్రుతిమీఁద నమరె నాఋషభంబు
తగఁ దొమ్మిదింట గాంధార మమరెఁ
బదమూఁట మధ్యమభవ్యస్వరం బొప్పెఁ
బదియు నాఱొకటిపైఁ బంచమంబు

నిరువదింటను ధైవత మింపెసంగె
నిరువదియురెంట నైషాద మెసక మెసఁగె
నిరువదియురెండు శ్రుతులయం దిట్లు స్వరము
లెనసి యుదయించె, రామభూమీంద్రచంద్ర! 59

కం॥ నాలుగు మూఁడును రెండును
నాలుగు నాలుగును మూఁడు నవి రెండు శ్రుతుల్
సీలఁగ సరిగమపదనులు
చాలున నిరవొందె, రామజనపాలమణీ! 60

ఆ॥ వె॥ నాల్గు నాల్గు నాల్గు నలి రెండు రెండును
మూఁడు మూఁడు శ్రుతులు మొనసియుండు
సమపనిగరిదారి సప్తస్వరాళిక
పొసఁగ వినుము, రామభూవరేంద్ర! 61

సీ॥ సరవితో నీరీతి సప్తస్వరప్రతి
నియతసంఖ్యాగుణాన్వితలైన
శ్రుతులతో నాల్గవశ్రుతి మొదల్ శ్రుతులెల్లఁ
గారణం బగుఁ దారకార్యగతిని

నవ్వలఁ దత్తదుపాంత తృతీయాది
...కాఢ్యశ్రుతివ్రజంబు
కార్యంబు లేనిది కారణం బగు టెట్లు
తెలుపు మన్నను విశదీకరింతు

నొకటఁ గల్గిన రెండు రెండోదవు మూడు
మూట నాల్గింటఁ గాన తత్పూర్వకాంతఁ
గారణం బగుఁ దదూపాంశగశ్రుతినిచ
యంబు నిజ మది, రామనృపాగ్రగణ్య! 62

కం॥ ఏతాదృశసప్తస్వర
జాత్యుద్భవహేతుభూత సకలశ్రుతిసం
భూతస్వరజాతిపంచక
మాతత మగు, రామభూవ గానర్ఘ్యమణీ! 63

కం॥ శ్రుతిజాతిభేదలక్షణ
మతిచతురతఁ దెల్పు చింక నాశ్రుతిజాతుల్
మతిమంతు లెంచఁ దెల్పెద
మతి మంతుల కెక్క, రామమనుజేంద్రమణీ! 64

కం॥ వరుసను దీప్తయు నాయత
కరుణాయు మృదు మధ్య లనెడు ఘననామములన్
మెఱయుచు నీ శ్రుతిజాతులు
స్వరవిహితము లౌను, రామజనపాలమణీ! 65

కం॥ ఈ సప్తస్వరపాలిక
యే సొబగున సంఘటిలిన నీశ్రుతు లై దా
నా సొబగెల్లను దెల్పెద
భూసురనుత! కోసలూరి బుధజనపాలా! 66

కం॥ అరయఁగ దీప్తాయతలును
మఱియును మృదుమధ్య లనెడు మహితశ్రుతు లీ
సరణిని నాల్గును షడ్జ
స్వరమున సంధిల్లు, రామవసుదారమణా! 67

కం॥ కరుణయు మధ్యయు మృదు వనఁ
బరఁగిన జాతిత్రయంబు భాసిలు ఋషభ
స్వరమునకు సంధి కీర్తి
స్ఫురణోజ్జ్వల! గోసలూరి బుధజనపాలా! 68

కం॥ దీప్తయు నాయత యనియెడు
దీప్తశ్రుతిజాతియుగము తిరముగ మఱి సం
ప్రాప్తం బగు గాంధార
వ్యాప్తిని జన, రామభూవరామాత్యమణీ! 69

కం॥ అను వగు దీప్తయు నాయత
యును మృదువును మధ్యయునను నుగుణ జాతుల్
ఘనముగ నాల్గును మధ్యమ
మున సంధిలుఁ, గోసలూరి మునిజనపాలా! 70

కం॥ మృదుమధ్య లాయతాఖ్యయు
వదలని కరుణయు ననంగ వరజాతులు నా
ల్గాదపును బంచమపదమున
సద్వర! శ్రీరామభూప సత్యాలాపా! 71

కం॥ మఱియును, గరుణాయతలును
వరమధ్యయు ననెడు మూఁడు వర్ణితజాతుల్
కర మరుదు ధైవతంబునఁ
బురణించును, గోసలూరి బుధజనపాలా! 72

కం॥ మఱి దీప్తయు మధ్యయు నను
పరమశ్రుతిజాతియుగము...
కర మర్థి నిషాదస్వర
వర మరయఁగ, వినుము రామవసుధాధీశా! 73

కం॥ ఈ తెఱఁగునఁ బంచశ్రుతి
జాతులు సప్తస్వరాళి సంధిలురీతుల్
భాతిగఁ దెలిపితిఁ దెలియుము
జాతామోదమున, రామజనపాలమణీ! 74

ఆ॥ వె॥ ఇంక నొకటి యొకటి యీ పంచజాతులు
నాలు గైదు మూఁడు నాలు గాఁబు
వితము లయ్యె దాని విధ మెల్లఁ దెల్పెదఁ
బొసఁగ వినుము, రామభూవరేణ్య! 75

ఆ॥ వె॥ పరఁగు తీవ్ర రౌద్రి వజ్రయు నుగ్రయు
ననెడు నాల్గుపేరు లవధరించి
శ్రుతులు గల్గెనయ్య శ్రుతిజాతి దీప్తకుఁ
బుణ్యసాంద్ర! రామభూవరేంద్ర! 76

గీ॥ చనుఁ గుముద్వతి క్రోధప్రసారిణి యన
నెనఁగు సందీపని యన రోహిణియు ననఁగ
నైదు శ్రుతు లయ్యె నయ్యాయతాఖ్యజాతి
వినఁగఁగదవయ్య, రామభూవిభువరేణ్య! 77

కం॥ తనర దయావతి యాలా
పినియుమ దంతికయు ననెడు పేరులు మూటం
బెనగొన్న శ్రుతులఁ గరుణా
వినుతా! శ్రుతిజాతి గలిగె విను, రామనృపా! 78

కం॥ మందయు రతికా యనఁగా
నందంబై క్షితియుఁ బ్రీతి యను పేరుల నిం
పొందుచు నాల్గున్ భేదము
లందెను మృదుజాతి యోగ్య, మది రామనృపా! 79

కం॥ విను మిఁక ఛందోవతి రం
జని మార్జని రక్త రమ్య సంక్షోభిణి నాఁ
దనరుచు నాలు వితమ్ముల
వును మేధ్యాజాతి, రామ బుధజనపాలా! 80

వ॥ ఇట్లు పంచశ్రుతిజాతిజన్యంబు లైన తీవ్రాదిద్వావింశతి శ్రుతి భేదంబులకు యథోచితంబుగా షడ్జాదిసప్తస్వరనియమంబు తత్తజ్జాత్యను సారంబు గా నెఱింగించెద, అవధరింపుము 81

సీ॥ దీప్తాదియందునఁ దీవ్రయు నాయత
మొదటను గల్గు కుముద్వతియును
మధ్యలోనను రెండు మన్ని రంజనియును
మృదుజాతి రెండవ సదనమునకు

... ... ... ...
... ... ... ...
... ... ... ...
... ... ... ...

మఱియు రక్తిక యనునది, వరుసతోడ
నీ శ్రుతులు మూఁడు విలసిల్లు ఋషభమునకు
సంతతౌదార్యనగరాజ! శౌర్యధైర్య
భవ్యగుణధుర్య! రామభూపాలవర్య! 82

సీ॥ దీప్తలో రెండవది యగు రౌద్రియు నాయ
తాజాతి రెండవదౌను క్రోధ
యనునది వరుసఁ దా నమరఁ జి శ్రుతులు రెం
డును నిల్చు గాంధారమునకు నెపుడు
దీప్తలో మూఁడవది యగుచు వజ్రయు
దజ్జాతి మూఁడవతలమునందుఁ
గల ప్రసారణియును ఘన మృదుజాతి మూఁ
డవ మన్ని ప్రీతియు నవల మధ్య

యనెడు జాతిని మూఁడవ దైన మార
ని యనునది గూడఁ గ్రమముగా నియత మైన
నాల్గు జాతుల శ్రుతులు విన్నాణ మమరు
మధ్యమంబున, రామభూమండలేంద్ర! 83

సీ॥ మృదుజాతి నాలవపద మైన క్షితియును
మధ్యలో నాలవ మన్ని రక్తి
యును నాయతాజాతి నొనర నాలవది గ్రై
యమరు సందీపని యనునదియును

గరుణలో రెండవ వరుస నాలాపిని
యనునది గూడ నాల్గయినయట్టి
శ్రుతులు పంచమమునఁ జూటిగొంచు బుణాలఁ
దనర మూఁడవది యాందంతికయును

నాయతాజాతి నైదవ దైనరోహి
ణియును నీమధ్య నైదవనెలవు రమ్య
యను నదియుఁ గూడ శ్రుతులు మూఁ డమరియుండు
ధైవతస్వరమున, రామధరణినాథ! 84

గీ॥ దీప్తిలోఁ గల్గు నాలవ దెసను నుగ్ర
యను నదియు మధ్య నాఱవ దైన యుగ్మ
క్షోభిణియుఁ గూడ నీరెండు శ్రుతులు నిల్పఁ
దగు నిషాదమ్మునను, రామధారుణీంద్ర! 85

వ॥ ఇట్లు, సప్తస్వరనియత జన్యద్వావింశతి శ్రుతిచయంబునకుఁ
గ్రమోద్దేశం బెట్టిదనిన. 86

సీ॥ తీవ్రాఖ్యయుఁ గుముద్వతియు మందికయును ఛం
దోవతి యమర దయావతియును
రంజని రతికారాప్రియు రక్త క్రోధ వ
జ్రికయనునది ప్రసారణియుఁ బ్రీతి
యును మార్జనియు క్షేమయును రక్త యనఁగ సం
దీపని యాలాప దీప్త దంతి
యును రోహిణియు రమ్య యును నుగ్రయును క్షోభి
ణియు నన నిటు లిర్వదియును రెండు

శ్రుతులు సరిగమపధని సంతతికి వరుస
నాల్గు మూఁడును రెండును నాల్గు నాల్గు
మూఁడు రెండుగ నీరీతి మొనసియుండుఁ
దెలియ వినవయ్య, రామధాత్రీతలేంద్ర! 87

క|| ఈ తెఱఁగునఁ బంచశ్రుతి
జాతిభవ శ్రుతు లనంగ సప్తస్వర సం
ఘాతము శుద్ధస్వర వి
ఖ్యాతిని మను, రామభూపరామూల్యమణీ! 88

సీ|| శుద్ధ షడ్జకనామ శోభితస్థితిఁ గాంచి
శుద్ధ ర్షభంబు నా శుద్ధి మిగుల
శుద్ధగాంధార విశుద్ధనామముఁ జెంది
శుద్ధ మధ్యమనామ శుద్ధి గాంచి
కమనీయశుద్ధ పంచమనామకము దాల్చి
శుద్ధ ధైవతనామశుద్ధ మగుచుఁ
జక్కనిశుద్ధనిషాదనామక మంది
క్రమముతోడను సరిగమపధనులు

నొక్క టొక్కటి వేర్వేఱ నొఱపు మీఱి
సంకరము లేక సంగీతశాస్త్రమునకు
నొసరియుండును వ్యవహారయోగ్య మగును
భవ్యగుణసాంద్ర! రామాభూపాలచంద్ర! 89

కం|| ఏతాదృశశుద్ధస్వర
జాతము త్రిస్థానభేదజాతం బగుచున్
ఖ్యాతి వహించెను త్రివిధం
బై తనరన్, రామభూపరామూల్యమణీ! 90

సీ|| మంద్రషడ్జ మనంగ మధ్యషడ్జ మనంగఁ
దారషడ్జ మనంగఁ దనరుచుండు
మంద్రర్షభంబు నా మధ్యర్షభం బన
తారర్షభంబనఁ దనరుచుండు
మంద్రగాంధారంబు మధ్యగాంధారంబు
తారగాంధారంబుఁ దనరుచుండు
మంద్రమధ్యమమును మధ్యమధ్యమమును
దారమధ్యమము దనరుచుండు

మంద్రపంచమధైవతమంద్రజనులు
మధ్యపంచమధైవతమధ్యజనులు
తారపంచమధైవతతారజనులు
వరలుచుండును, రామభూవరలలామ! 91

కం॥ అరయఁగ నిక్కృత్తసప్త
స్వరములు త్రిస్థానభేదవర్ధితగతులై
యిరువదియొక్క విధంబునఁ
బురణించును, గోసలూరిబుధజనపాలా! 92

కం॥ ఈ తెఱఁగున సప్తస్వర
జాతిస్థితిఁ దెల్పి తింకఁ జక్కఁగఁ దెలియం
జేతును దద్వికృతస్వర
జాతివిభేదములు, రామజనపాలమణీ! 93

కం॥ ఈరహిఁగను శుద్ధస్వర
వారము మఱి వికృతరూపవైభవమునఁ దా
మారయఁ బదియాఱువిధా
లై రంజిలు, రామభూతలాధీశమణీ! 94

వ॥ వికృతస్వరం బెట్టి దనిన. 95

సీ॥ చ్యుతషడ్జ మనియు నచ్యుతషడ్జ మన రెండు
వికృతర్షభం బన వెలయుచుండు
సాధారణాఖ్యచేఁ గ్రాలెడుగాంధార
మంతర గాంధార మనఁగ రెండు
చుతమధ్య మనఁగ నచ్యుతమధ్య మన రెండు
చ్యుతపంచమ మనంగ నొప్పునొకటి
వికృతపంచమ మన వెలయు వేఱొక్కటి
వికృతధైవత మన వెలయు నొకటి
కైశికనిషాదకాకలీఘననిషాద
విధము లవి రెండు నీరీతి విక్కృతరూప
రంజనంబున శుద్ధస్వరాళి ద్వాద
శాకృతులు దాల్చు, రామనృపాగ్రగణ్య! 96

వ॥ మఱియు లక్ష్యైకనిర్వికల్పంబు లైనవికృతస్వరంబులు నాల్గు గల
వవి యెట్టి వనిన. 97

కం॥ పంచశ్రుతిధైవత మనఁ
బంచశ్రుతిఋషభ మనఁగఁ బరమగతిన్ ష
ట్కించిత్ధైవతఋషభము
లెంచఁగ నవి నాల్గు, రామనృపసుత్రామా! 98

కం॥ వికృతస్వరములు పదియా
ఱకలంకత నిట్లు వెలయు నట వరుసఁ బదా
ర్వికృతస్వరలక్షణములు
ప్రకటించెద, రామభూప! పార్థివతిలకా! 99

వ॥ తత్క్రమం బెట్టి దనిన. 100

శా॥ ఆధారశ్రుతి మాసి షడ్జము నిషాదోపాంత్యశ్రుతిస్థాన మా
త్మాధారంబుగఁ జెంది కైశికినిషాదాఖ్యా స్థితికాగ్రిస్థితా
స్వాధీనశ్రుతి నిచ్చు నీశ్రుతము దాఁగన్ షడ్జసాధారణా
ఖ్యోదారచ్యుతషడ్జనామకము గల్గన్, రామధాత్రీశ్వరా! 101

వ॥ ఇది చుతషడ్జలక్షణం బింక నచ్యుతషడ్జస్వరూపం బెట్టి దనిన. 102

మ॥ రహిఁ దా నెప్పుడుఁ గాకలీగరిమఁ బర్వంగా నిషాదంబు త
త్సహజాతిన్ శ్రుతి యాఁగ మానుకొన షడ్జం బప్పు డాత్మోద్ధత
ప్రహతస్థానమునందు ద్విశ్రుతులు మీఱం బొల్చు నల్పాంగ మై
మహిలో నచ్యుతషడ్జనామ ముదయింపన్, రామభూపాగ్రణీ! 103

వ॥ వికృతస్వరలక్షణం బెట్టి దనిన. 104

గీ॥ షడ్జసాధారణమువేళ షడ్జజనక
మైనశ్రుతిఁ జెంది శ్రుతులు నా ల్గమరి ఋషభ
మాత్మనిలయంబు వదలక యలరు వికృత
ఋషభ మనుపేర, రామమహీతలేంద్ర! 105

వ॥ షడ్జమధ్యమసాధారణలక్షణం బెట్టి దనిన. 106

ఉ॥ ఆరయ షడ్జమధ్యమము నాత్మపదశ్రుతు లుజ్జగించి దై
వాఱఁగఁ గైశికాకృతి నిజైకముఖశ్రుతు లానిషాదగాం
ధారము లంటఁజేయుచు శ్రుతద్వయయుక్తము షడ్జమధ్యసా
ధారణనామమై వెలయు, ధార్మికవల్లభ! రామభూవరా! 107

ఉ॥ వారక మధ్యమశ్రుతిని వారణ నొక్కటి గాంచి మధ్యసా
ధారణవేళలన్ శ్రుతియుతం బగుకైశికిసంజ్ఞఁ జెంద గాం
ధారముఁ జేరి మధ్యమఘనశ్రుతియుగ్మముఁ జెంది యంతరా
ఖ్యారమచేఁ జతుశ్శ్రుతిసమన్విత మయ్యెను, రామభూవరా! 108

వ॥ ఇది కైశికాంతరగాంధారస్వరయుగ్మలక్షణం బింక చ్యుతమధ్య
మస్వరలక్షణం బెట్టి దనిన. 109

ఉ॥ ఆరయశుద్ధమధ్యమ ముపాంత్యము చేకొని స్వాశ్రయశ్రుతిన్
సారము గాఁగ నొక్కటి నిజప్రథమశ్రుతిఁ గైశికాఖ్య గాం
ధారముఁ జెంద నిశ్రుతి యనన్యతమం బనుసంజ్ఞ మధ్యసా
ధారణవృత్తిఁ గైకొనియె, దానసురద్రుమ! రామభూవరా! 110

వ॥ అచ్యుతమధ్యమలక్షణం బెట్టి దనిన. 111

ఉ॥ చారుతరాశ్రయశ్రుతివశంగత మై మనుశుద్ధమధ్య మిం
పార నిజశ్రుతిద్వితయ మంతరసంజ్ఞ వహించు వ్యాళగాం
ధారముఁ జెంద సంగరహితం బయి యచ్యుతమధ్యమాఖ్య వి
స్తారముగా శ్రుతిద్వయయుతస్థితిఁ గైకొను, రామభూవరా! 112

వ॥ మధ్యమగ్రామలక్షణం బెట్టి దనిన. 113

గీ॥ శుద్ధపంచమ మాశ్రయశ్రుతిని మాని
మఱి యుపాంతనిజశ్రుతి మఱిగనేని
మధ్యమగ్రామసంజ్ఞ నేమఱక కాంచు
భాగ్యదేవేంద్ర! రామభూపాలచంద్ర! 114

వ॥ చ్యుతపంచమలక్షణం బెట్టి దనిన. 115

ఉ॥ పంచమ మాశ్రయశ్రుతిని బాసి యుపాంత్యనిజశ్రుతంబుతో
నంచిత మై శ్రుతిత్రయసమంచిత మై వికృతస్వరూపశో
భాంచిత మైనవేళ వెలయం జ్యుతపంచమసంజ్ఞ గల్గి వ
ర్తించు, సుదారశేఖర! సుధీనుత! రామనృపాలకాగ్రణీ! 116

వ॥ విశ్రుతపంచమలక్షణం బెట్టి దనిన. 117

గీ॥ మధ్యసాధారణమువేళ మధ్యమస్వ
రాశ్రయశ్రుతి మధ్యమగ్రామపంచ
మంబు గాంచి చతుశ్శ్రుతిమహిత వికృత
పంచమం బయ్యె, రామభూపాలచంద్ర! 118

వ॥ వికృతధైవతలక్షణం బెట్టి దనిన. 119

గీ॥ ధామముననుండి మధ్యమగ్రామవేళఁ
పంచమాధారకశ్రుతి గాంచి ధైవ
తస్వరంబు చతుశ్శ్రుతు ల్గనరి వికృత
ధైవతాహ్వాయ మగు, రామభూవరేణ్య! 120

వ॥ కైశికినాదలక్షణం బెట్టి దనిన. 121

గీ॥ షడ్జసాధారణమునందుఁ, జక్కఁగా ని
షాదకస్వర మాషడ్జకాదిమశ్రు
తి నొకటి భజించి త్రిశ్రుతుల్ చెనకి కైశి
కాహ్వాయంబయ్యె, రామనృపాగ్రగణ్య! 122

వ॥ కాకలినిషాదలక్షణం బెట్టి దనిన. 123

కం॥ చేకొని షడ్జశ్రుతియుగ
మాకలితశ్రుతుల నేర్పు నభినందింపం
గాకలి యయ్యె నిషాదము
ప్రాకటగతిఁ, బూర్వతిలకపార్థివతిలకా! 124

వ॥ పంచశ్రుతిఋషభలక్షణం బెట్టి దనిన. 125

గీ॥ శుద్ధగాంధారకారణశ్రుతినిఁ జెంది
ఋషభ మరయఁ బంచశ్రుతి ఋషభనామ
మందముగఁ జెందె లోకలక్ష్యసుగుణము
తెలియ నిది చూడు, రామధాత్రీతలేంద్ర! 126

వ॥ షట్ఛ్రుతిఋషభలక్షణం బెట్టి దనిన. 127

క॥ సాధారణగాంధారము
నాధారము చెంది ఋషభ మతులశ్రుతిష
ట్కాధారకఋషభాఖ్య న
సాధారణ మయ్యె, రామజనపాలమణీ! 128

వ॥ పంచశ్రుతిలక్షణం బెట్టి దనిన. 129

క॥ ఎంచఁగ శుద్ధనిషాదో
దంచిత దేశంబుఁ జెంది ధైవత మచ్చోఁ
బంచశ్రుతిధైవతనా
మాంచిత మగు, రామభూమిరామూల్యమణీ! 130

వ॥ శ్రుతిషట్కధైవతలక్షణం బెట్టి దనిన. 131

గీ॥ కైశికి నిషాదక స్థానకలిత మగుచు
ధైవతం బొప్పు షట్ఛ్రుతి ధైవతాభి
ధాన మిర వంద లోకలక్ష్యసుగుణము
తెలియ విను మిది, రామధాత్రీతలేంద్ర! 132

కం॥ ఈ వికృత స్వరముల యం
దావేశం బయ్యెఁ గొన్ని యభిధానంబుల్
భావించి వాని దెల్పెద
భూవరనుత; కోసలూరి బుధజనపాలా! 133

వ॥ అది యెట్టి దనిన 134

క॥ చ్యుత షడ్జ నిబంధన న
చ్యుతషడ్జక మొప్పు భువిని సొరిది నిషాద
స్థితికలిత వ్యవహారము
కతమున, రామక్షితీంద్ర! ఘనగుణసాంద్రా! 135

క॥ చ్యుత మధ్యమగాంధార
స్థితిఁ గని చ్యుతమధ్యమంబు చెలఁగును భువి ను
ద్గతి గాంధార వ్యవహా
రతకతమున, రామభూవరానర్ఘ్యమణీ! 136

క॥ చ్యుత పంచమ మధ్యమ మనఁ
జ్యుతపంచమ మొప్పు మధ్యసూక్తి ధరిత్రిన్
నుతకీర్తి గన్నకతమున
నతులితమతి, రామ భూవరానర్ఘ్యమణీ! 137

క॥ పదియేఁడు వికృతు లీగతి
నొదవియు మఱి తత్స్వరాలి యొరయఁగ లక్ష్యా
స్పదములఁ బదు నొక్కటి నై
చదు రొప్పును దెలియ, రామ జనపాలమణీ! 138

క॥ మఱి నైదు వికృతభేదము
లరయఁగ లక్ష్యముల యెడల నమరనివిత మే
వెరవున నన, నా వివరము
నెఱిఁగించెద వినుము, రామనృపతిలలామా! 139

క॥ అరయఁగ నాధారశ్రుతి
బెరసినయెడఁ గల్గు నాదభేదము మఱి యా
వెరవున స్వరభేదంబులుఁ
బురణించును, గోసలూరి బుధజనపాలా! 140

క॥ మఱియును నాధారశ్రుతి
బెరయనియెడ నేల నాద భేదము కల్గున్
స్వరభేద మేల యబ్బును
బురణించుట గల్గి, రామభూపాలమణీ! 141

వ॥ కావున నచ్యుత షడ్జాది వికృతస్వరంబు లైదును, నాధారశ్రుతి భేదంబు లేకుండుటం జేసి శుద్ధ షడ్జాదులయం దుద్భవించె. అది యెట్టిదనిన. 142

సీ॥ శుద్ధ షడ్జములోన సొరిది నచ్యుతషడ్జ
మాఁగి యొక స్థితి నమరియుండు
శుద్ధ మధ్యమములోఁ జొచ్చి యచ్యుత మధ్య
మము భేద మెనయక మలయుచుండు
శుద్ధర్షభములోనఁ జొప్పడి వికృత ఋ
షభము వేఱుగఁ గాక జరగుచుండు
శుద్ధధైవతముతో జుణఁగి వికృత ధైవ
తము భిన్నగతి లేక తనరుచుండు

వెలయు చ్యుత పంచమములోన వికృతపంచ
మంబు భేదింప నేక మై మలయుఁ గాన
నాశ్రుతి యొకటిగాఁ గల్గి నాదభేద
మెనయని కతన, రామ భూమీంద్రమౌళి! 143

వ॥ ఇట్లు క్రమంబున శుద్ధ షడ్జాది పంచస్వరంబులయందు నంత ర్భావంబుఁ జెందుకతంబున నచ్యుత షడ్జాది వికృతపంచ స్వరంబులు లక్ష్యం బులయందు వేర్వేఱ కనుపట్టి యుండు. తక్కిన పదునొకండు వికృత స్వర భేదంబులు లక్ష్యారూఢంబు లై యుండు. తత్ర క్రమోద్దేశం బె ట్లన్న చ్యుతషడ్జనిషాదంబును, చ్యుతమధ్యమగాంధారంబును, నంతరగంబును, సాధారణగాంధారంబును, చ్యుతపంచమ మధ్యమంబును బంచశ్రుతి ఋష భంబును, శ్రుతిషట్కఋషభంబును, పంచశ్రుతిధైవతంబును, నతివేల ధైవతంబును ననియెడు నిట్టి వికృతస్వరంబులు పదునొకండును, శుద్ధస్వరం బులు నొక్కటియుం గూడ సప్తాదశస్వరంబులును లక్ష్యంబు లై రాగ భేదంబులయందుఁ దఱచుగాఁ గనుపట్టియుండు. అచ్యుత షడ్జాదు లైదును

శుద్ధషడ్జాద్యభిన్నంబు లైన నొక్కొక్కయెడ సర్వనామ పురుషస్వరంబులుగా వ్యవహారయోగ్యంబు లై కనుపట్టియుండు నని సంగీతశాస్త్ర ప్రవర్తకులు లక్ష్యమార్గవ్యవహర్తలై యుదాహరింతురు, అవధరింపుము. ఇట్లు బహు ప్రకారంబులఁ బ్రతిపాదితంబు లైన షడ్జాది సప్తస్వరంబులకు మఱియును నామభేదంబు లెఱింగించెద, అవి యెట్టి వనిన. 144

కం॥ వాదియు సంవాదియు నను
వాదియును వివాది యనెడువరసంజ్ఞలు నా
ల్గాదట సప్తస్వరములఁ
బాదుకొనుఁ వినుము, రామపార్థివతిలకా! 145

కం॥ ఏరాగములం దైనను
నారయఁ దఱు చైనస్వరమంశకస్వరమం
దారయ వాది యనంగా
వారక రంజిల్లు, రామవసుధాధీశా! 146

సీ॥ ఆవాదకశ్రుతులందు నిల్చిన రెండు
రెండేసి స్వరములు రేఖవరుసఁ
బండ్రెండుగా నైనఁ బరఁగ నెన్మి దైన
శ్రుతిమండలమునందు శ్రోతలు నిలువ
నవి రెండు రెండును నన్యోన్యసంవాదు
లనఁగఁ దెలియు ముదాహరణము
షడ్జమధ్యమములు షడ్జపంచమములు
ఋషభధైవతములు నిలువ మధ్య
సామజస్వరగాంధారసామజస్వ
రంబు లివి రెండు రెండేసి రహి వహించె
నొనర నన్యోన్యసంవాదు లనఁగఁ బరఁగి
రామభూపాల! మహనీయరమ్యశీల! 147

వ॥ ఇట్లు వాదిసంవాదిలక్షణం బెఱింగించితి. ఇంక వివాద్యనువాదిస్వరలక్షణం బెఱింగించెద, అవధరింపుము. 148

కం॥ ఏయెస్వరముల కేస్వర
మ్మాయాయెడ నున్నయెడల నవరోధక మ్మా
నాయాస్వరముల కాస్వర
మాయెడల వివాది యనఁగ నగు, రామనృపా! 149

సీ॥ క్రమ మొప్పఁగ నిషాదగాంధారములు షడ్జ
మధ్యమపంచమ ... ...
ధైవతస్వరపంచకావలికి వివాదు
లౌ నన్న ననవచ్చు నవియుఁగాక
తనరు నిషాదగాంధారము లవి రెండు
ఋషభధైవతములయెడ వివాదు
లయియుండు నదిగాక యట్టిఋషభధైవ
తములు నిషాదగాంధారములకుఁ

జెరవివాదులు గానేర్చు, శేష మైన
స్వరములెల్ల వివాదిసంవాదివాది
లక్షణము లవి వినుఁడాదిలక్షణంబు
లగుచు విలసిల్లు, రామనృపాగ్రగణ్య! 150

సీ॥ బహుళస్వరంబుగాఁ బరిఢవిల్లెడివాది
రాజభావంబున రక్తిఁ గాంచు
తదనుసారస్థితిఁ దనరు సంవాదియు
వాదికే మంత్రియై వరలుచుండు
నారాజమంత్రుల కనువాదియగుటచే
ననువాది భృత్యునిహారువు గాంచు
విపరీతవృత్తిచే నలరు వివాదియు
నావాదికి విరోధి యై తనర్చు

ననుచు సంగీతశాస్త్రజ్ఞులై నఘనులు
వరుస నీరీతి వాదిసంవాదిలక్ష
ణాదివాదివివాదిగుణానుభావ
మెలుగఁజేసిరి, రామమహీంద్ర! వినుము. 151

క॥ సరిగమపదనీస్వరములు
వరుసను వివరించి పలుకువరజంతువులం
గర మర్థిఁ దెలియఁజేసెద
నరుదారఁగ, రామభూతలాధీశమణీ! 152

సీ॥ నానామయూరసంతానంబు గావించు
సంతతస్థితిని షడ్జస్వరంబు
చాతకగోవృషవ్రాతంబు వివరించు
ఋషభస్వరంబు సమీహితముగ
సతత మజావికసముదాయ మొనరించు
గాంధారనాద మఖండముగను
క్రౌంచకంచాస్యసంఘంబులు పాటించు
మధ్యమస్వరమును మాన్యపముగఁ
బంచమస్వర మెసఁగించుఁ బరభృతంబు
దర్దురాశ్వము లాదవించు ధైవతమును
సమదగజరాజ మనును నిషాదరవము
తెలియఁదగు నిది, రామధాత్రీతలేంద్ర! 153

వ॥ మఱియును సప్తస్వరంబులకుఁ గ్రమంబునఁ గల తజ్జాతిలక్షణం
బెఱింగించెద, ఆకర్ణింపుము. 154

సీ॥ నలు వంద షడ్జగాంధారమధ్యములు దే
వకులోద్భవస్థితి నీక వహించు
పంచమస్వర మొప్పుఁ బంచమకులజ మై
ఋషభధైవతములు ఋషికులంబు
లగు నిషాదస్వర మసురకులోద్భవ
మలరు సప్తస్వరకులము లిట్లు
సద్విప్రజాతులు షడ్జమధ్యమపంచ
మములు ఋషభధైవతములు క్షత్త్ర

జాతులు నిషాదగాంధారజాతు లరయ
జాతు లంతరకాకలీస్వరము లైన
నగుచు శూద్రకజాతు లై యలరుచుండు
భవ్యగుణసాంద్ర! రామభూపాలచంద్ర! 155

వ॥ మఱియు సప్తస్వరోత్పత్తిక్రమం బెట్టి దనిన. 156

క॥ పరమశివువలన షడ్జం
బిర వగు నీశానువలన ఋషభము కలిగెన్
మురు వగు గాంధారము త
త్పురుషునియెడఁ గోసలూరిబుధజనపాలా! 157

క॥ మఱియు నఘోరుని వలనను
దిరమగు మధ్యమము వామదేవునివలనం
గర మగు నై పంచమ మిటు
పురగించును, గోసలూరి బుధజనపాలా! 158

క॥ సద్యోజాతునివలనను
హృద్యంబగు ధైవతంబు నీశ్వరువలనన్
ప్రోద్యోత మగు నిషాదము
సద్యోగముఁ జెంది, రామజనపాలమణీ! 159

సీ॥ ఛందోవతి యనంగ షడ్జమానం బొప్పు
నెసఁగు రక్తిక నాఁగ ఋషభనామ
మిరవందుఁ గ్రోధాఖ్య నెనసి గాంధారంబు
మార్జని యనఁ బొల్చు మధ్యమాఖ్య
నాలాపిని యనంగ నలరుఁ బంచమనామ
మా ధైవత ... ... రమాఖ్యఁ జెందు
క్షోభిణీనామ సంశోభితాకృతిఁ గాంచి
యా నిషాద స్వర మలరు నాత్మ
కారణాకృతి నామముల్ కలిగి యిట్లు
శుద్ధసప్తస్వరాంగనల్ శ్రుతిసఖీజ
నములు గొల్వంగ గాంధర్వనగరరాగ
వీధుల మెలంగు, రామభూనాథ! వినుము. 160

వ॥ ఈ క్రమంబున స్వరలక్షణంబును సవిస్తారంబుగా నెఱింగించిన విని యింకఁ దాదృశస్వరప్రధానం బైన గ్రామమూర్ఛనాలక్షణం బెఱింగింపు మనుటయు. 161

వనమయూరము

మానకురురాజ! బుధమాన్యగుణపూర్ణా!
దీనజనపోషణ! వితీర్ణిజితకర్ణా!
సూనశరసన్నిభ! విశుద్ధవరవర్ణా!
భానునిభతేజ! పరిపాలితసుపర్ణా! 162

## గద్య

ఇది శ్రీరామభద్ర భద్రాయిత కరుణాకటాక్షవీక్షణా సంలబ్ధ సారస్వత విచిత్ర పోలూరి సోంబయామాత్య పుత్ర సకలసజ్జనవిధేయ గోవింద నామధేయ ప్రణీతం బైన రాగతాళచింతామణి యను సంగీతశాస్త్ర ప్రబంధంబునందు సంగీతమాహాత్మ్యప్రశంసయును, గానగాంధర్వభేదలక్షణంబును, దేశిరాగోత్పత్తియు, త్రిస్థానలక్షణంబును, ద్వావింశతిశ్రుతిజననంబును, షడ్జాదిసప్తస్వరోత్పత్తివిధంబును, శ్రుతిజాతిలక్షణంబును, శుద్ధ స్వరవికృత స్వరనిరూపణంబును, వాది సంవాద్యాది చతుర్విధస్వరలక్షణంబును, సప్త స్వరూపంబు ననునది ద్వితీయాశ్వాసము సంపూర్ణము.

—: ఇది ద్వితీయాశ్వాసము :—

# తృతీయాశ్వాసము

కం॥ శ్రీమదయోధ్యానగరీ
ధామ! ఘనశ్యామ! రక్షితాశేషసుర
స్తోమ! దృగుత్పలదామ! సు
ధామధురవచోభిరామ! దశరథరామా! 1

వ॥ అవధరింపుము! 2

కం॥ శ్రుతిజాతి స్వరలక్షణ
గతు లీగతిఁ దెలిపి మఱియు గ్రామత్రయ స
మ్మతమూర్ఛనాదిభాగ
స్థితు లిప్పుడు రామభూప! తెలిపెద, వినుమా! 3

సీ॥ జనసమూహమురీతి స్వరసమూహము గూడి
గ్రామం బనంగ విఖ్యాత మయ్యె
మూర్ఛనాగము తానములకు సర్ణాంగ్రికి
యాజాతులకు నాశ్రయం బనంగ
వెలయు నాగ్రామంబు వెలఁగు మువ్విధముల
నందు షడ్జగ్రామ మాదిమంబు
మధ్యమగ్రామంబు మఱి రెండవది యయ్యె
నీ రెండుగ్రామంబు లెసఁగు భువిని

మఱియు గాంధారకగ్రామ మరసి చూడ
మూఁడవది యయ్యె, నది స్వర్గభూమియందు
ముఖ్య మగు నని గాయకముఖ్యు లంద్రు
రామభూపాల! వితరణరమ్యశీల! 4

గీ॥ స్వరసమూహమునం దెల్ల స్వరము లుండ
షడ్జ మధ్యమ గాంధారసహిత మగుచు
గ్రామములు గల్గుకారణ మేమి యనినఁ
దెలియఁ జేసెద, రామభూవలయనాథ! 5

సీ॥ సప్తస్వరంబుల సముదాయమున కెల్లఁ
బేర్మిమై మొదటఁ గాన్పించుకతన
సంవాదు లైన పంచమ మధ్యమస్వర
మంత్రుల కధిక మై మలయుకతన
మొదట షడ్జగ్రామమునకు షడ్జకము ప్ర
ధాన మై చెలువొందు దానివెనుక
షాడవౌడవతాన జన్మంబు నౌషడ్జ
కగ్రామమున హీనగణన లేః

వెనుక ముందఱ నసియాడు మొనయ స్వరము
లా నడుమ నిల్చి దొరలమి నన్యమంత్రి
గానికతనను మధ్యముఖ్యంబు నెనసె
రహిని రామేంద్ర! మధ్యమగ్రామమునకు. 6

గీ॥ దైవకులమునఁ గలుగు మధ్యమముతోడఁ
బుట్టియుండెడుకతన వేల్పులకు యోగ్య
మగుచు మూఁడవగ్రామాన కర్త మై ప్ర
ధాన మగు రామభూప! గాంధార మెపుడు. 7

కం॥ షడ్జస్వరముఖ్యత్వము
షడ్జగ్రామమున నెపుడు జరుగుటకతనన్
షడ్జగ్రామం బనఁ దగు
షడ్జయ,నుతహృదయ! రామజనపాలమణీ! 8

గీ॥ మధ్యమగ్రామ మారీతి మధ్యమస్వ
రప్రధానత్వ మనెడుకారణమువలన
మధ్యమగ్రామనామసంపద వహించె
భానుకులధుర్య! రామభూపాలవర్య! 9

కం॥ గాంధారప్రాధాన్యము
గాంధారగ్రామమునకును గలుగుటకతనన్
గాంధారగ్రామం బన
సంధిల్లెను వేదు, రామజనపాలమణీ! 10

కం॥ క్రమమున గ్రామత్రయమున
ఏకమరిన భేదంబు లక్షణావళి మూర్ఛనభే
దము గా రెంటికిఁ దెల్పెద
సమరసమున వినుము, రామజనపాలమణీ! 11

సీ॥ తనచతుర్థాధారఘనతరశ్రుతియందు
సమరక శుద్ధపంచమము నిల్వ
షడ్జకగ్రామాఖ్యశాశ్వతంబగు నందు
శుద్ధధైవతము త్రిశ్రుతులు దాల్చి
కనఁబడుషడ్జకగ్రామలక్షణ మిది
మఱి మధ్యమగ్రామమహిమ వినుము
పంచమస్వర మాత్మభవకారణశ్రుతిఁ
జారక యుపాంతిమశ్రుతిని జెంది

మధ్యమగ్రామనామంబు మలయునపుడు
పంచమశ్రుతిఁ జేకొని పరఁగ ధైవ
తస్వరంబు చతుశ్శ్రుతిఁ దాల్చు,నదియు
మధ్యమగ్రామ మగు,రామమనుజనాథ! 12

వ॥ ఇది షడ్జమధ్యమగ్రామద్వయలక్షణంబు. ఇంక గాంధారగ్రామ
లక్షణం బెఱింగించెద, అవధరింపుము. 13

సీ॥ ఋషభమధ్యమములం దెసఁగెడుశ్రుతి నొక్క
టొక్కటి గాంధార మందె నేని
ధైవత మావేళఁ దగఁ బంచమశ్రుతిఁ
దాల్చెనేనియు నిషాదస్వరంబు
ధైవతశ్రుతి నొకం డావేళ షడ్జక
శ్రుతి నొకండు వహించుచోఁ దనర్పు
నతివిచిత్ర మావేళ నపుడు గాంధారక
గ్రామం బటంచు నారదుఁడు వల్కె

నిట్టి గాంధారకగ్రామ మీమనుష్య
లోకమున లేదు సురరాజలోకమునకుఁ
గలుగు నదియు గాంధారకగ్రామమగును
నాప్రకారము, రామభూనాయకేంద్ర! 14

సీ॥ గాంధారనామకగ్రామంబు భువిలోన
వాడుక లే దన్న వాఁడు మగుడ
నా మేళలక్షణ మా మూర్ఛనారీతు
లానామభేద మాహారుసారు
లా రాగసమయంబు లా దేవతాభేద
మిది యెల్లఁ దెల్పుట కేమి హేతు
వని తెల్పు మన్నచో, నాగ్రామలక్షణ
మీరీతిఁ దెలుపంగ నెఱుగ నేర్చు

బుద్ధిమంతులు లయకాంద్రుసు భూమిలోనఁ
గలిగి రేనియు వార లాగ్రామ రాగ
భేదములఁ బాడుదురు గాక పేర్మి ననుచుఁ
దెలియఁజేసెను, రామధాత్రీతలేంద్ర! 15

వ॥ ఇట్లు గ్రామస్వరూపం బెఱింగించి యింకఁ దజ్జన్యమూర్ఛనాక్రమం
బెఱింగించెద. అందు మొదటఁ దత్స్వరూపంబు లక్షణం బెట్టి దనిన. 16

కం॥ వరుసను సప్తస్వరముల
కరుదు గ నారోహణంబు నవరోహణమున్
గిఱికొల్ప మూర్ఛనాహ్వాయ
మరయఁగ నది యనుచుఁ దెలియనగు, రామనృపా! 17

కం॥ సరిగమపధనిస యనుచును
నరయఁగ నారోహణంబు నవరోహణ మా
మఱి నిధపమగరిసా యన
సరి లక్ష్యం బదియ్యె, రామజనపాలమణీ! 18

కం॥ వారక గ్రామత్రయమున
కారయ మును మూర్ఛనాళి యటఁ బ్రత్యేకర
బాఱొకటి కొక్కటయ్యెను
వారణ లెక్కింప,రామవసుధాధీశా! 19

కం॥ ఒక్కొక్క గ్రామమునకును
జక్కఁగ నాఱొకటి యైన సరిమూర్ఛనముల్,
లెక్కఁ గొన నిర్వదొక టిం
పెక్కును గ్రామములు మూటి కిది,రామనృపా! 20

కం॥ ఇక్కరణి నొక్క టొక్కటిఁ
జక్కఁగ మూర్ఛనము లరయ సప్తవిధంబుల్
నెక్కొన్నవిధ మదె ట్లన
నిక్కము దెల్పెదను, రామనృపమణి! వినవే! 21

గీ॥ స్వరము లెన్ని యైనవరుసతో మూర్ఛన
లన్ని యగును గ్రామయమళమునకు
నవియుఁ బదియునాల్గు నమరియుండు నటంచు
బుధులు దెల్పి రనఘ, పొసఁగ వినుము. 22

కం॥ ఈమూఁడుగ్రామములలో
భూమిని గలరెండుగ్రామములమూర్ఛనముల్
గ్రామకలక్షణసంయుత
మై మను వివరింతు వరుస నది, రామనృపా! 23

వ॥ మఱియు నందు గ్రామద్వయచతుర్దశమూర్ఛనానామంబులు మొదట నెఱింగించి పిమ్మటఁ దల్లక్షణంబులు వివరించెద. అందుఁ దొలుత షడ్జగ్రామసప్తమూర్ఛనానామంబు లెట్టి వనిన. 24

సీ॥ ఉత్తర మంద్ర ~~ముఖ్య~~ యొక టొప్పు మొదటిది
రజని రెండవది యై రమ్య మయ్యె
నుత్తరాయతన మంబొగి మూఁడవది శుద్ధ
షడ్జ నాలవది నిశ్చలము గాఁగ

మఱి మత్సరీకృత నాఁగ మఱియు నేనవది య
శ్వక్రాంత యనఁగ ముచ్చట వహించు
నాఱవమూర్ఛన యభ్యుద్గత యనంగ
మురు వొప్పునాల్గొక్క మూర్ఛన యగు

ననుచు సంగీతశాస్త్రజ్ఞు లైనఘనులు
క్రమముతోడను షడ్జగ్రామమూర్ఛ
నాఖ్య లీరీతిఁ దెల్పుదు రరసి చూచి
లాలితౌదార్య! రామభూపాలవర్య! 25

వ॥ మఱియు మధ్యమగ్రామసప్తమూర్ఛనాభిధానంబు లెట్టి వనిన. 26

సీ॥ సౌవిరి యనఁగ మూర్ఛన యొప్పు మొదటిది
హరిణాశ్వ రెండవ దై తనర్చు
మఱి కలోపనతాఖ్యఁ బరఁగు మూఁడవది మె
చ్చుగ నాలవది యయ్యె శుద్ధమధ్య
యైదవమూర్ఛన యలరు మార్గి యనంగ
పౌరవీ యనునామ మాఱవది గను
హృష్యకనామాంక మెనయంగ విలసిల్లు
నాల్గొక్క మూర్ఛన నరయ ననుచుఁ

జారుగాంధర్వశాస్త్రవిశారదాగ్ర
గణ్యు లీరీతి మధ్యమగ్రామమూర్ఛ
నాహ్వయంబులఁ దెల్పిరి యందముగను
భాగ్యదేవేంద్ర! రామభూపాలచంద్ర! 27

వ॥ మఱియు గాంధారగ్రామసప్తమూర్ఛనానామధేయంబు లెట్టివనిన. 28

సీ॥ నందాహ్వయంబున నలువొందు మొదటిది
చక్క రెండవది విశాల యనఁగ
సుముఖి యనంగ సొంపుగ మూఁడవది యొప్పు
నవలఁ జిత్రాఖ్య నాలవది యయ్యెఁ

బసర నైదవది చిత్రవతీసమాఖ్యను
 సహిని సుఖాఖ్య నాఱవది యొప్ప
నాలఁగ యనుపేర నాఱొక్క మూర్ఛన
 సవరారు ననుచు గాంధర్వశాస్త్ర
సారతత్త్వజ్ఞుఁ డైనయా నారదుండు
సరసగాంధారకగ్రామసప్తమూర్ఛ
నాఖ్య లీమాడ్కి వివరించె నందము గను
రామభూపాల! మహనీయరమ్యశీల! 29

వ॥ ఇంక భూలోకయోగ్యంబైన గ్రామాభ్యుదయమూర్ఛనా చతుర్దశకంబునకుఁ గ్రమంబున లక్షణంబులు నిరూపించెద. అందుఁ దొలుత షడ్జగ్రామ సప్తమూర్ఛనాలక్షణం బెట్టి దనిన. 30

సీ॥ మధ్యమస్థానసమ్మతషడ్జ మాది గా
 మొదట మూర్ఛనఁ గూర్చ ముద్దు గుల్క
మఱి దానిక్రిందట మంద్రనిషాదంబు
 మొదలు గా రెండవ మూర్ఛనయును
మంద్రధైవత మాదిమం బైన మూఁడవ
 దామంద్రపంచమ మాది గాఁగ
నాలవ మూర్ఛన నాఱొక్కటియు షడ్జ
 కగ్రామమున, రామజనవరేణ్య!

... ... ... ...
... ... ... ...
... ... ... ...
... ... ... ...

(గ్రంథపాతము) 31

వ॥ మధ్యమ గ్రామసప్త మూర్ఛనాలక్షణం బెట్టి దనిన. 32

సీ॥ హామనమధ్యమం బాదిమంబుగను గాం
ధారాంత మయిన సద్వీరి యయ్యె
దాని వెన్కఁ గల గాంధారంబు మొదలు గా
రెండవ మూర్ఛనారీతి యమరె
నావెన్క ఋషభస్వరాది మూఁడవ దగు
నావెన్క షడ్జస్వరాది గాఁగ
నాలవ దింపొందు నావెన్క మంద్రని
షాదాది గాను బంచమిచెలంగు

మంద్రధైవత మాది గాై మలయ నేసఁగు
నాఱవది మంద్రపంచమ మాది గాఁగ
నాఱొకటి, యిట్లు మూర్ఛన లాఱొకటిగను
మధ్యమగ్రామమున, రామమనుజనాథ! 33

వ॥ ఇట్లు నిరూపితం బైన చతుర్దశమూర్ఛనావర్గంబునకు స్వాంతఃకరణం
బెట్టి దనిన. 34

సీ॥ సరిగమపదనీలు సంధిల్లు మొదటను
నిసరిగమపధలు నిలుచు రెంట
ధనిసరిగమపలు దనరారు మూఁటను
బధనిసరిగమ లొప్పఁగఁ జతుర్థ
మపధనిసరిగలు మార్కొను నైదింట
గమపధనిసలును గలది షష్ఠ
రిగమపధనిసలు నెగడు నాఱొక్కటఁ
గ్రమ మొప్ప షడ్జకగ్రామసప్త

శుద్ధమూర్ఛన లీరీతిఁ జెణుఁగ నెఱిఁగి
గేయ మొనరింపఁగలుగు వాగ్గేయకార
జనులఁ బొగడుదు రఖిలభూజనులు మిగుల
రామభూపాల! మహనీయరమ్యశీల! 35

వ॥ మఱియు మతాంతరప్రసిద్ధం బైన చతుర్దశమూర్ఛనాలక్షణంబు గల దెఱింగించెద. అది యెట్టి దనిన, మధ్యమస్థానషడ్జంబు మొదలు చేసికొని మధ్యమనిషాదాంతంబు గాఁ బ్రథమమూర్ఛనవి... గావించుకొని యవ్వల మంద్రనిషాదాదులు విడిచి మధ్యమస్థానజన్యంబు లైన నిషాద ధైవతపంచమ మధ్యమ గాంధార ఋషభంబులు మొదలు గావించి మిగిలిన మూర్ఛనాషట్కంబుఁ గల్పింపఁదగు. అది యెట్లనిన, సరిగమపధని యను ప్రథమమూర్ఛనయందలి షడ్జాదిసప్తస్వరస్థానంబులందు నిసరిగమపదా యని షట్కర్మంబునందు మధ్యమంబును, ధైవతస్థానంబునందుఁ బంచమంబును, నిషాదస్థానంబునందు ధైవతంబును గ్రమంబున నిట్లు గ్రహస్వరంబులు నిలుపుకొని మధ్యమస్థానస్థిత షడ్జాది సప్తస్వరప్రమాణంబులు తగ్గక యుండునట్లుగా నిషాదాది యైన రెండవమూర్ఛన నవరింపవలయు. ఇవ్విధంబున ధనిసరిగమపా యని పధనిసరిగమపా యని మపధనిసరిగమా యని మప ధనిసరిగా యని గమపధనిసరి యని రిగమపనిసా యని ఇట్లు క్రమంబుగా మధ్యమస్థాన ధైవతాది స్వరంబులను షడ్జాదిసప్తస్వరస్థానంబులయందును గ్రహస్వరంబుగా నిలుపుకొని ధైవతపత పంచమ మధ్యమ గాంధార ఋషభంబులు మొదళ్లు గాఁ గలిగినయీ తక్కిన యైదు మూర్ఛనలు గల్పింపవలయు. ఇదిషడ్జగ్రామమూర్ఛనాలక్షణంబు. ఇంక మధ్యమగ్రామమూర్ఛనాలక్షణం బెఱింగించెద. అది యెట్లన్న, మధ్యమస్థానమధ్యమంబు మొదలుకొని గాంధారపర్యంతంబుగా మొదటిమూర్ఛనఁ గల్పించి పిమ్మట మపధనిసరిగా యనియెడు ప్రథమమూర్ఛనయందలిమధ్యమాదిస ప్తస్వరంబులయందు గమ పధనిసరి యని మధ్యమస్వరస్థానంబునందు గాంధారంబును, బంచమంబునందు మధ్యమంబును, ధైవతంబునందుఁ బంచమంబునందు నిషాదంబునందు ధైవతంబునందు ధైవతంబును, షడ్జంబునందు నిషాదంబును, ఋషభంబునందు షడ్జంబును, గాంధారంబునందు ఋషభంబును నిట్లు క్రమంబున గ్రహస్వరంబులు నిలుపుకొని మధ్యమాదిసప్తస్వరప్రమాణంబులు తగ్గక యుండునట్లు గాంధారాది యైన రెండవమూర్ఛన నవరింపవలయు. ఈక్రమంబున సరిగమ పదనిసా యని, సరిగమపదని యని, నిసరిగమపదా యని, ధనిసరిగమపా యని, పధనిసరిగమా యని, మపధనిసరిగా యని, గమపధనిసరి యని, యిట్లు వరుసగా మధ్యమాదిసప్తస్వరస్థానంబులయందు ఋషభాదిసప్తస్వరంబులును గ్రహస్వరంబుగా నిల్పుకొని ఋషభషడ్జనిషాదధైవతపంచమంబులు మొదళ్ళుగాఁ గలిగిన కడమపంచమూర్ఛనలు నివరింపవలయు. ఇది మధ్యమ

మూర్ఛనలక్షణం బగు. ఇట్లు గ్రామద్వయసంభూతచతుర్దశమూర్ఛనలు శుద్ధమూర్ఛనానామకంబు లనం బెం పెక్కియుండు. ఇంకఁ దద్భేదంబు లెఱిం గించెద, అవధరింపుము. 36

సీ॥ కాకలికలిత మై కనఁబడు నొకభేద
మంతరయుక్త మై యమరు నొకటి
యుభయాన్వితమ్ముగా నొకభేద మిం పొందు
నొకటి శుద్ధప్రతి నొనరి యుండు
ని ట్లొక్క టొక్కటి యీనాల్గురూపము
లింపొంద వెలసి వ ర్తించె నేని
క్రమ మొప్ప నొక్కొక్క గ్రామాన కిరువది
యెనిమిది భేదము లెసఁగు చుండు

నట్లు గావున గ్రామయుగ్మానుగతము
లైన పదునాల్గు మూర్ఛన లమరి యుండి
యేఁబదాఱు విధంబుల హెచ్చు ననుచు
శాస్త్రవిదు లంద్రు, రామభూజనవరేణ్య! 37

వ॥ ఇట్లు గ్రామద్వయనిబంధ శుద్ధషట్పంచమూర్ఛనాభేదంబులు క్రమమూర్ఛనా మార్గంబున బహువిధంబు లయ్యె. అ త్తెఱం గెఱింగించెద, అవధరింపుము. 38

సీ॥ అ త్తెఱంగున నేఁబదాఱు భేదంబులఁ
జదు రొప్పునట్టి మూర్ఛనలయందు
నొక్కొక్క మూర్ఛన కొనరిన స ప్త స్వ
రము లొక్క టొక్కటి క్రమముతోడ
మొదటిది మొదలు గా మొగదల ల్గూర్చుచు
మూర్ఛ కలమరింప మూర్ఛనంబు
లొక్కొక్క టిరవందు నొక్క టొక్కటిగాఁగ
నాఱొక్క భేదము లానుకొలెన

సేఁబదాఱింట్లు లెక్కింప నెసఁగు లెక్క
రీతి మున్నూటతొంబది రెండు గాఁగ
నిట్లు క్రమశుద్ధమూర్ఛన లిం పెసంగు
భాగ్యదేవేంద్ర! రామభూపాలచంద్ర! 39

వ॥ ఇట్టి క్రమమూర్ఛనావర్గంబునకు స్వరలక్షణం బెట్టి దనిన. 40

సీ॥ సరిగమపధనులు చక్కఁగా మొదటను
రిగమపధనిసలు రెంట నెలుఁగు
గమపధనిసరులు గనుపట్టు మూఁటను
మపధనిసరిగలు మలయుఁ దుర్యఁ
బధని సరిగమలు పరఁగు నైదింటను
ధనిసరిగమపలు దనరు షష్ఠ
నిసరిగమపధలు నిలుచు నాఱొకటి ని
ట్లొకటి యాఱొక్క లై యొనరుకతనఁ

గ్రమము లనుపేర షడ్జగ్రామమూర్ఛ
నంబు లెసఁగది రొనిమిది, నయము గాంచె
నూటతొంబదియాఱు గా నూలుకొనుచు
రామభూపాల! మహనీయసమ్యశీల! 41

వ॥ ఇవి షడ్జగ్రామక్రమ మూర్ఛనాస్వరలక్ష్యంబు. ఇంక మధ్యగ్రామ క్రమ మూర్ఛనాస్వరలక్ష్యం బెట్టి దనిన. 42

సీ॥ మపధని సరిగలు మార్కొను మొదటను
పధనిసరిగమలు పరఁగు రెంట
ధనిసరిగమపలు దనరు మూఁడవచోట
నిసరిగమపధలు నిలుచుఁ దుర్య
సరిగమపధనులు సంధిల్లు నైదింట
రిగమపధనిసలు నెగడు షష్ఠ
గమపధనిసరులు గలిగె నాఱొకట ని
ట్లొకటి యాఱొకటిగా నొదవుకతనఁ

గ్రహము లను పేర మధ్యమగ్రామ మూర్ఛ
నంబు లిరువది యెనిమిది నయము మీఱ
నూటతొంబదియాఱుగా నూలుకొనియె!
రామభూపాల! మహనీయరమ్యశీల! 3

వ॥ ఇట్లు, షడ్జగ్రామ క్రమమూర్ఛనాభేదంబులు మున్నూటతొంబది యాఱును మధ్యమగ్రామ క్రమమూర్ఛనాభేదంబులు నూటతొంబది యాఱునుం గూడి గ్రామద్వయంబునందుఁ గ్రమమూర్ఛనాభేదంబులు మున్నూటతొంబదిరెండుతెఱంగు లయ్యె నని శాస్త్రజ్ఞు లుదాహరింతురు. ఇట్లు శుద్ధమూర్ఛనాప్రకరణం బెఱింగించితి. ఇంక గ్రామద్వయ శుద్ధచతుర్దశమూలమూర్ఛనాభేదంబులు షాడవౌడవమార్గంబులచేతఁ దానాసామకంబు లై బహువిధంబు లయ్యె. పిమ్మట దాని దెలిపెద, ఆకర్ణింపుము. 44

గీ॥ శుద్ధమూర్ఛన లీరీతి సొబగు మీఱ
షాడవౌడవభావముల్ సంధిలంగఁ
దాననామము లయ్యె నాతానపథము
లెఱుఁగఁజేసెద, రామభూమీంద్రచంద్ర! 45

గీ॥ షడ్జగ్రామసప్తమూర్ఛనలు వరుస
సరిగ ముక్తమవర్జ్యమై జరగనేని
యివ్వ దెనిమిది భేదము లెనయు చుండు
నెట్టు లన్నను, రామభూమీంద్ర! వినుము 46

సీ॥ ఒకభేద మిందందు నొకషడ్జవర్జ్యమై
ఋషభవర్జ్యంబుగా నెసఁగు నొకఁడు
పంచమహీన మై పరఁగు వేఱొకటి ని
షాదవర్జ్యంబుగా జరుగు నొకటి
యొకొక్కమూర్ఛన యొగి నాల్గుభేదము
లీరీతిఁ గాంచి పెం పెసఁగుకతన
షడ్జగ్రామోక్తసప్తమూర్ఛన లిట్లు
షట్స్వరాస్వితవృత్తిఁ జదురు మీఱి

షాడవాహ్వయతాన విశాలగతుల
నిరువదెనిమిది భేదము లెనయు ననుచు
సారసంగీతశాస్త్రజ్ఞచంద్రు లిట్లు
తెలియఁజేసిరి, రామధాత్రీతలేంద్ర! 47

వ॥ ఇట్లు షడ్జగ్రామ షాడవతానసంఖ్యాక్రమంబు తెలియించితి.
ఇఁక మధ్యమగ్రామషాడవతానసంఖ్యాలక్షణం బెట్టి దనిన. 48

గీ॥ క్రమముతోడను మధ్యమగ్రామమూర్ఛ
నలును నాషడ్జఋషభగాంధారవర్జ
ము లను నేకవింశతి భేదములు వహించె
రామభూపాల! జగదేకరమ్యశీల! 49

వ॥ అవి యెట్టి దనిన. 50

సీ॥ షడ్జస్వరం బవర్జంబు గాఁగ గలిగి యా
ఱొక్కటిహీనంబుల నొప్పు గాంచు
ఋషభస్వరంబు విహీనంబు గాఁ గల్గి
సప్తభేదంబుల జరుగుచుండు
గాంధారలాభంబు గల్గుటకతమున
సప్తమార్గంబులఁ జక్క నమరుఁ
గ్రమమున మధ్యమగ్రామసప్తవిరుద్ధ
మూర్ఛన లీరీతి మూఁడు నేడుఁగు
లమరఁ గైకొని షట్స్వరావాప్తు లెసఁగ
షాడవాహ్వయతానవిస్తారగరిమ
నేకవింశతి భేదము లెనయుచుండు
రామభూపాల! మహనీయరమ్యశీల! 51

క॥ ఇరువదియెనిమిది మొదలిట
నిరువదియొక్కటియు రెండు నీషాడవముల్
పరలఁగ నలువదితొమ్మిది
యిర వగు గ్రామములు రెంటి కిది, రామనృప 52

వ॥ ఇట్లు గ్రామద్వయషాడవతానంబు లేకోనపంచాశద్భేదంబు లై యుదయించె. ఇంక గ్రామద్వయౌడవతానభేదంబు లెఱింగించెద, ఆక ర్ణింపుము. 53

గీ॥ షడ్జకగ్రామసప్తమూర్ఛనల వరుస
సరఁగ వర్జించి ద్విశ్రుతిస్వరము లెడసి
బుధులు వర్ణింప భేదము లిరువదొకటి
పరఁగు నె ట్లన, రామభూపాల! వినుము. 54

సీ॥ షడ్జపంచమవర్జసంపన్నములు గాక
సప్తభేదంబులు చక్క నమరఁ
దనరి నిషాదగాంధారవర్జము గల్గి
సప్తవిభేదముల్ దీప్తిఁ గాంచు
ఋషభధైవతములు నింపొందగాఁ గల్గి
సప్తవిధంబు లెచ్చఁగఁ దనర్చుఁ
గ్రమ మొప్ప షడ్జకగ్రామసప్తవిశుద్ధ
మూర్ఛనలీభంగి ముక్తాఱింగు

లరయఁ గైకొని పంచస్వరాన్వితంబు
లైనయౌడవతానవిఖ్యాతు లెనయ
నేకవింశతిభేదము లాకలించు
రామభూపాల! జగదేకరమ్యశీల! 55

వ॥ ఇది షడ్జగ్రామౌడవతానభేదలక్షణంబు. ఇంక మధ్యమగ్రా మౌడవతానలక్షణం బెట్టి దనిన. 56

గీ॥ ఋషభధైవతహీనత యొనయఁ గల్గి
విశ్రుతిద్వయవర్జమై వెలయుసప్త
మధ్యమగ్రామమూర్ఛనల్ మలయఁ బదియు
నాల్గు తెఱఁగుల, రామభూనాథ! వినుము. 57

వ॥ అది యెట్టి దనిన. 58

ఋషభర్షైవతలోప మెనయుటకతమున
సప్తభేదంబులు సంఘటిల్లుఁ
జారునిషాదగాంధారవర్జంబు లై
మఱి సప్తవిధములు మలయుచుండు
రహిఁ నిట్లు మధ్యమగ్రామసప్తవిశుద్ధ
మూర్ఛనల్ ద్వివిధ మై మొనయుకతనఁ
బంచస్వరాఢ్య మై పరఁగునౌడవతాన
విఖ్యాతి పదునాల్గువిధము లయ్యెఁ

షడ్జగ్రామ మౌడవసంఘ మేక
వింశతియు మధ్యమగ్రామవిశ్రుతౌడ
వమును బదునాల్గుఁ గూడిన వరలు ముప్ప
దేనుదానంబు లన, రామనృపతిచంద్ర! 59

వ॥ మఱియు నిట్టి షాడవౌడవతానంబులకుఁ గ్రమంబున స్వరలక్ష ణంబు లెఱింగించెద. అందు మొదట షడ్జగ్రామషాడవతానస్వరలక్షణం బెట్టి దనిన. 60

సీ॥ రిగమపధని యంచు నెగడింప షడ్జవి
హీన మై యొకభేద మెసగు చుండు
సగమపధని యనఁ బొగడొంది ఋషభవ
ర్జము గాఁగ నొకభేద మమరి యుండు
సరిగమపధని నా సంధిలి పంచమ
హీన మై యొకభేద మెనసి యుండు
సరిగమపధ యనఁ బరఁగి నిషాదవి
హీన మై యొకభేద మిం పెసంగు

నిట్టు లాఱొక్కతానము లెనయు నాల్గు
తెఱఁగు లటు గాన షడ్జవిఖ్యమాన
షాడవము లిర్వదెన్మిది జరుగు ననుచుఁ
దెలియవలయును, రామధాత్రీశ లేంద్ర! 61

వ॥ మఱియు మధ్యమగ్రామషాడవస్వరలక్ష్యం బెట్టి దనిన. 62

సీ॥ మపధనిరిగ యని మార్కొల్ప షడ్జహీ
నము గాఁగ నొకభేద మమరుచుండు
మపధనిసగ యని మలయింప ఋషభవి
హీన మై యొకభేద మెనసి యుండు
మపధనిసరి యని మఱి గూర్ప గాంధార
లోప మై యొకభేద మేపు చూపు
నొక్కొక్క టీమాడ్కి నొనరు ముత్తెఱఁగుల
రహి నిట్టు సప్తమూర్ఛనలు వెలయ

మధ్యమగ్రామషాడవమహితతాన
సముదయం బేకవింశతిసంఖ్య యొదవ
నుదయ మయ్యెను, సంతతాభ్యుదయవితర
ణాతిశయధన్య! రామనృపాగ్రగణ్య! 63

వ॥ ఇట్లు గ్రామద్వయషాడవతానస్వరలక్ష్యం బెఱింగించితి. ఇంక నౌడవతానస్వరలక్ష్యంబు నెఱిఁగించెద. అందు షడ్జగ్రామౌడవతానస్వరంబు లెట్టి వనిన. 64

సీ॥ రిగమధనీ యన నెగడిషడ్జకపంచ
మరహిత మొకభేదగరిమ వెలయు
సరిగమపధ యన నొఱసి గాంధారహీ
నంబుగా నొక్క భేదంబు దనరు
సగమపనీ యని నిగిడింప ఋషభధై
వతహీన మొకభేద మతికి యుండు
నీమాడ్కిఁ బ్రత్యేక మీ మూఁడువిధముల
సప్తమూర్ఛనములు జరిగెనేని

షడ్జకగ్రామరాజసంజాత మైన
యౌడవాహ్వాయతానచయంబు తెలియ
నేకవింశతిభేద మై యొసఁగు నంద్రు
రామభూపాల! జగదేకరమ్యశీల! 65

వ॥ మఱియు, మధ్యమగ్రామషాడవతానస్వరలక్ష్యం బెట్టి దనిన. 66

సీ॥ సమనిసగా యన నమిత మై ఋషభర్షా
పతవర్జ మై యొక్క వితము వెలయు
మపధసరీ యన మలసి నిషాదగాం
ధారవర్జ మొకవిధంబు మెఱయు
నీరీతిఁ బ్రత్యేక మీరెండు విధముల
నెనయుచు సప్తమూర్ఛనలు మెఱయ
మధ్యమగ్రామజన్మంబు లౌడవములు
పదునాల్గు జనియింపఁ బరఁగ నివియు

నవియుఁ గలయంగ ముప్పదిన్నైదు నౌడ
వములు గ్రామద్వితయషాడవమ్ము లవల
వదియుఁదొమ్మిది గూడ నెన్బదియునాల్గు
తానములు గల్గె, రామభూజాని! వినుము. 67

వ॥ ఇట్లు షడ్జమధ్యమగ్రామజన్యంబు లైన యెనుబదినాల్గు షాడ
వౌడవవిశుద్ధతానంబులకు వేదోక్తంబు లైన యజ్ఞనామధేయంబులు సంగీత
శాస్త్రప్రసిద్ధంబు లై యొప్పుచుండు. క్రమంబున నా నామంబు లెఱింగించెద,
ఆకర్ణింపుము. 68

సీ॥ ఆది నగ్నిష్టోమ మనఁగ నత్యుపపదా
గ్నిష్టోమ మనఁగను నెగడి భువిని
వాజపేయం బన వరలి షోడశి యనఁ
బౌండరీకం బన బాగు మీఱి
యశ్వమేధ మనంగ నలరారి రాజసూ
య మనంగ నిటులు సప్తాహ్వయములు
చక్కఁగా గతి షడ్జగ్రామసంభూతస
ప్తమహీనషాడవతానచయము

లోనఁ గ్రమముగ షడ్జవిహీనతాన
సప్తవిధములు పెంపొందు సరసగతుల
ననుచు సంగీతశాస్త్రజ్ఞు లైన జనులు
తెలియఁ జేసిరి, రామధాత్రీతలేంద్ర! 69

సీ॥ స్విష్టకృ త్తనఁగ రాజిలి బహుసౌవర్ణ
మన గోసవర్ణక మనఁగఁ బరఁగి
మఱి మహావ్రత మన మఱి విశ్వజి త్తన
నలువుగ బ్రహ్మాయజ్ఞం బనంగఁ
దనరి ప్రాజాపత్య మనఁగఁ బెం పెసఁగెడు
నీసప్తనామము లిట్లు గల్గి
షడ్జనామగ్రామసంభూతసరిప స
ప్తమవర్జషాడవతానగణము

లోన ఋషభస్వరవిహీన తాన సప్త
భేదవర్గముఁ జూపట్టి పేర్మిఁ గాంచు
ననుచు గాంధర్వశాస్త్రజ్ఞు లండ్రు నిజము
రామభూపాల! జగదేకరమ్యశీల! 70

సీ॥ ఆది నశ్వక్రాంత మనఁగ రథక్రాంత
మనఁగ విష్ణుక్రాంత మనఁగఁ బ్రబలి
యవల సూర్యక్రాంత మనఁగ గజక్రాంత
మన నభిజి త్తన నవనిఁ బరఁగి
నాగయుక్తగమణ బాగురగతి నిట్లు
క్రమముగా సప్తనామములు గలిగి
షడ్జకగ్రామసంజాత సరిపసప్త
మరహితషాడవమహితతాన

సముదయములోనఁ బంచమస్వరవిహీన
సప్తతానము లతులితదీప్తిఁ గాంచు
ననుచు గాంధర్వవిద్యావిహార కుశల
మతులు వివరించి రిటు, రామమనుజనాథ! 71

సీ॥ తొలుదొల్తఁ దనరుఁ జాతుర్మాస్య మనఁగను
సమిదాఖ్య మనఁగ శస్త్రం బనంగ
నను వందు నుకరిక మనఁగ సౌత్రామణి
య మనంగఁ జిత్తి సౌ హాదుష్య మఱి !

యుద్భిదాఖ్యం బన నొనరునీమాడ్కి-ని
గ్రమ మొప్ప సప్తనామములు దాల్చి
షడ్జనామగ్రామసంభవసరిపస
ప్తమహీనషాడవభవ్యతాన

వర్గకములోపల నిషాదవర్జితంబు
లైనతానము లాటొక్క-టమరి యుండు
ననుచు వాగ్గేయకారజనాగ్రగణ్యు
లెఱుఁగఁజేసిరి, రామమహీంద్ర! వినుము! 72

వ॥ ఇట్లు షడ్జమగ్రామమందుఁ గలిగిన యిరువదెనిమిది షాడవ తానంబులకు నామంబు లెఱింగించి వెండియు మధ్యమగ్రామ షాడవ తానము లిరువదొక్క-టినామంబు లెఱింగించెద, అవధరింపుము. 73

సీ॥ సావిత్రి యన నర్ధసావిత్రి యన సర్వ
తోభద్ర మనఁగఁ దోడ్తోడ నవల
నమర నాదిత్య యం చనఁగను వాయన
మనఁగ సర్వాయత మనఁగఁ దనరి
యాడవ యనఁగను నమరుచు నీచక్కి-
నాటొక్క- నామధేయములు దాల్చి
మధ్యమగ్రామసంభవ సరిగవిహీన
షాడవతాన సంచయముతోడఁ

దనరు షడ్జకవర్జిత తాన సప్త
విధము లతులితవిఖ్యాతి వెలయు ననుచు
సుసంగీతశాస్త్రజ్ఞు లెఱుఁగఁ బలికి
రనఘగుణధన్య! రామనృపాగ్రగణ్య! 74

సీ॥ అగ్నిజిత్తన ద్వాదశాఖ్య మనఁగ ను
పాంశు వనఁగను వశోమాఖ్య మనఁగ
నశ్వప్రతిగ్రహ మనఁగ నొప్పారుచు
బర్హి యనఁగ సమర్హ మనుచు

నభ్యుదయాఖ్యలై యమరుచు నీరీతిఁ
క్రమ మొప్ప సప్తనామములు గల్గి
మధ్యమగ్రామసమ్మత సరిగ స్వర
త్రయహీనషాడవతానచయము

లోన షాడవస్వరరహితానవద్య
సప్తతానవతాన ముద్దీప్త మయ్యె
ననుచు సంగీతశాస్త్రజ్ఞు లైనఘనులు
తెలియఁజేసిరి, రామధాత్రీతలేంద్ర! 75

సీ॥ తనరారు సర్వస్వదక్షిణం బనఁగను
పౌరిది దీక్ష యనంగ సోమ మనఁగ
నట సమింధ మన స్వాహాకార మనఁగ న
నూనప మనఁగ సన్నుతి వహించి
గోదానం బన గుఱుతుగా నీలీల
సప్తనామంబులు చక్కఁ దాల్చి
మధ్యమగ్రామసంభావ్య సరిగవర్జ
కలితషాడవతానకులములోన

వెలసి గాంధారవర్జితవిహితసప్త
తానసంతాన మత్యంతధన్య మయ్యె
ననుచు గేయవిశారదు లైన జనులు
తెలియవలయును, రామభూవలయనాథ! 76

వ॥ ఇట్లు గ్రామద్వయంబునందుఁ గలిగిన నలువదితొమ్మిది శుద్ధ తానంబులకు నామంబు లేర్పఱిచి మఱియు నా గ్రామద్వయాడవతాన పంచత్రింశ భేదంబులకుఁ గ్రమంబున నామధేయంబులు దెలిపెద, అవధరింపుము. 77

సీ॥ పొసఁగును సౌఖ్యయుఁ బురుషభేద మనంగ
శ్యేన మనంగ విశేష మగుచు
వజ్రం బనంగను వరలుచు నిషు వన
నంగిర స్సనఁగఁ బొసఁగ నేర్చి

కంఠాఖ్య మనఁగ విఖ్యాతిఁ గైకొని యిట్లు
సప్తాహ్వయమ్ముల దీప్తిఁ గలిగి
షడ్జముఖ్యగ్రామసప్తనిగరివర్జి
తౌడవతానచయంబులోన

సంఘటిల్లిన షడ్జపంచమవిహీన
సప్తతానము లద్భుతశాంత కీర్తి
గాంచు నం చిట్లు వాగ్గేయకారజనులు
తెలియఁబలికిరి, రామధాత్రీతలేంద్ర! 78

సీ॥ అమర జ్యోతిష్టోమ మనఁగ దర్శ మనంగ
సవ్యాఖ్య మనఁగ నాస్వంద మగుచు
పౌర్ణమాస్య యనంగఁ బరఁగి పరిగ్రహం
బనఁగను రాత్రి యం చనఁగ వెలసి
సౌరభ మనఁ గల్గి చక్కఁగా నిర్ధాత్రి
నాఁకొక్కనామధేయములు దాల్చి
షడ్జాహ్వయగ్రామ సంభృతసపరిగ
రిధవర్జితౌడవప్రథితతాన

దళములోన నిషాదగాంధారహీన
తానసప్తవిధంబు లుద్దామమహిమఁ
బాయక ధరించు ననుచు వాగ్గేయకార
జనులు దెల్పిరి, రామభూజనవరేణ్య!

సీ॥ సౌభాగ్యకృత్తన శాంతి యనంగను
శాంతికృత్తనఁగను మంతు కెక్కి
పుష్టికృత్తనఁగను సరవిని వైనతే
య మనంగ నుచ్చాటన మన నమరి
మఱి వశీకరణాఖ్య నిరవంది యీరీతి
సప్తావధానవిశాలగరిమఁ
గైకొని షడ్జకగ్రామోక్త సపనిగ
రిధవిహీనౌడవ ప్రథితతాన

వర్జమునఁ గల్గు ఋషభధైవతవిసర్జి
తానుగతతాన సప్తవిధంబు లెపుడు
వెలయు నని రిట్లు గాంధర్వవేదవిదులు
సకల గుణమూర్తి! శ్రీరామచంద్రమూర్తి! 80

వ॥ ఇవి షడ్జగ్రామషాడవతానంబులు. మఱియు మధ్యమగ్రామషాడవ
తానంబు లెట్టి వనిన. 81

సీ॥ మొదటిది త్రైలోక్యమోహనాఖ్య మనంగఁ
దనరుచు వీరాఖ్య మనఁగ నెగడి
పొలుపొందుఁ గందర్పబలశాతనంబన
శంఖనాద మనంగ ఛాయ యనఁగ
రౌద్రము విష్ణువిక్రమ మన నీక్రియ
సుకరమై సప్తనామకము లమరఁ
గనుపట్టు మధ్యమగ్రామసరిధనిస
హీనషాడవాహ్వయతానసమితి

లోన ఋషభధైవతవర్జితానుభావ
సప్తతానము లత్యంతదీప్తిఁ గాంచు
నంద్రు గాంధర్వవేద విద్యావిశార
దాగ్రగణ్యులు, రామనృపాగ్రగణ్య! 82

సీ॥ శైగవం బనఁగ నొప్పారుచుఁ గకుదాఖ్య
మనఁగను నవభృథ మనఁగ వెలసి
యష్టాకపాలంబు స్విష్టకృత్తనఁగను
గనుపట్టు మఱి వషట్కార మనఁగ
మోక్షదాఖ్యం బన ముద్దు గుల్కుచు నిట్లు
సప్తవిధాభిధానాప్తి గలిగి
మధ్యమగ్రామజమహానీయ రిధనిగ
స్వరవర్జితౌడవచారుతాన

తతిని గల్గు నిషాదగాంధారరహిత
సప్తతాళము లింపొందు జగతి ననుచు
గానవిద్యావిశారదు లైన బుధులు
తెలియ నేర్తురు, రామభూవలయనాథ! ౮౩

సీ॥ ఆ యజ్ఞనామంబు లాతానముల కేల
ఘటియింప నగు నేమి కార్య మనిన
లక్షణసంయుక్త లలితగాంధర్వంబు
నందు శ్రేయోనిధానంబు లగుచు
శుద్ధమూర్ఛనలును శుద్ధతానంబులు
వేదచోదితము లై వెలయుకతన
నేయజ్ఞనామంబు లేతానముల కబ్బు
నాసిద్ధతానంబు లాశ్రయించి

గేయ మొనరింతు రెట్టివాగ్గేయకారు
లట్టివారికి నిత్య మాయజ్ఞఫలము
లబ్బు నని గీతశాస్త్రజ్ఞు లంద్రు భువిని
రామభూపాల! జగదేకరమ్యశీల! 84

వ॥ ఇవ్విధంబున గ్రామద్వయజన్యంబు లైన చతురశీతిశుద్ధతానంబులకు నామధేయక్రమం బెఱింగించి యింక కూటతానలక్షణంబు వివరించెద. ఎట్లనిన, మొదట సంపూర్ణం బనియును, నసంపూర్ణం బనియును దానంబు రెండు విధంబు లయ్యె. అందు సంపూర్ణతానంబు గ్రామద్వయశుద్ధమూర్ఛనాభేదంబులవలన మొదటఁ జతుర్దశవిధం బై మఱియుఁ గాకల్యంతరసంయోగభేదంబువలన షట్పంచశద్భేదకలితం బై పిమ్మటఁ గ్రమమూర్ఛనాభేదంబులవలన మున్నూటతొంబది రెండు భేదంబు లయ్యె. అవియును బ్రస్తారవశంబుననంబు లనం బరఁగి మఱియును బహువిధంబు లయ్యె. కావునఁ దత్కూటతానసంఖ్యాలక్షణంబు ముందఱఁ గ్రమంబున నెఱింగించెద. మఱియును సంపూర్ణతానం బన్న దీనవ్యత్క్రమోచ్చారణవశంబున షడ్విధంబయ్యె. తల్లక్షణం బెఱింగించెద, అవధరింపుము. 85

గీ॥ పూర్ణతానముతుదినుండి పొసఁగు నొక్క-
యొక్క-స్వరమును దగ్గింప నొగి నపూర్ణ
తానషట్కము షట్స్వరాంత్యంబు గాఁగ
వరుస నిరవందు, రామభూవలయనాథ! 86

సీ॥ సరిగమపధనీతి సప్తస్వరాన్విత
సంపూర్ణతానంబు జరుగునపుడు
సరిగమపధ యని స్వర మొక్క-టియుఁ ద్రోవ
షాడవంబున నొప్పుఁ జక్క- నొకటి
సరిగమపా యని స్వరయుగ్మ మటు ద్రోయ
నౌడవం బనుపేర నమరు నొకటి
సరిగమ యనుచుఁ ద్రిస్వరములు ద్రోయ స్వ
రాంతర మనుపేర నలరు నొకటి

సరిగ యనియు సరియు సాయని సాయని
సాను నైదు నాలు స్వరములిడిన
నలరు సామికాఖ్య మటు గాధికంబును
బొసఁగు నార్చికంబు, వసుమతీశ! 87

వ॥ ఇట్లేకస్వరంబును ద్విస్వరంబును త్రిస్వరంబును చతుస్స్వరంబును పంచస్వరంబును షట్స్వరంబునుం గలిగి విలసిల్లు. ఈ తానంబులు క్రమంబున నార్చికం బని, గాధికం బని, సామికం బని, స్వరాంతరం బని, యౌడవం బని, షాడవం బని యిట్టి పేర్లు గలిగి వెలయు. నిజషడ్విధతానంబులును సప్తస్వరాన్వితసంపూర్ణతానంబునుంగూడ సప్తవిధంబు లైన సంపూర్ణతానంబులుగూడఁ దానసంజ్ఞకంబు లై (ప్రస్తార) భాగంబు లై తన్మూల క్రమంబుల ననుపుచుండు. అందు మఱియును సా యనెడు నేకస్వరం బైన కోష్ఠం బార్చితానంబు ప్రస్తారంబునందుఁ దానభేదరహితం బైనను నష్టోద్దిష్టకార్యద్వయోపయోగ్యత్వంబునం జేసి ఖండ మేరుప్రథమంబునందు లేఖనయోగ్యం బయి యితరకూటతానంబునకు నిత్యోపయోగిని యగుటం జేసి తానును గూటతాననామకం బై రంజిల్లు. ఇట్లు మఱి సప్తవిధ తానంబులకును గ్రమంబునఁ బ్రస్తారసంఖ్యానిర్ణయం బెఱింగింపం దలఁచి మొదటఁ దత్సంఖ్యానోపాయంబు వివరించెద, ఆకర్ణింపుము. 88

సీ॥ తొంటిగా నే డింప్లు తోడ్తోడ లిఖియించి
యందొక్కటియు రెండు నవల మూఁడు
నాలుగు నైదును నాఱు నాటొక్కటి
క్రమముగా వ్రాసి కోష్ఠములయందు
మొదటి లెక్కలచేత ముందటిలెక్కల
హెచ్చుగ గుణియించు చొనసి వరుస
వేర్వేఱ నొక్కొక్క విపులమూర్ఛనయందు
నమరిన నేకస్వరాది సప్త
తాన సంఖ్యలు వెలయుఁ బ్రస్తారనీత
సంఖ్య లవి యని సుజనులు చక్కఁ దెలిసి
వ్యవహరింపఁగఁ బ్రస్తారవైభవమున
సరసగుణగణ్య! రామభూజనవరేణ్య! 89

వ॥ మఱియు నందుఁ దానసంఖ్యాగుణితం బెట్టి దనిన. 90

సీ॥ ఒక్కొక్క టొక టొక్కొ నొకట రెంటను హెచ్చ
నొక రెండు రెం డయ్యె నొనర నవల
రెండు మూటను హెచ్చ రెండు మూ ళ్లాఱయ్యె
నాఱు నాల్గింటితో నతికి హెచ్చ
నాఱునాలుగు లయ్యె నమర నిర్వదినాల్గు
నేను నిర్వదినాల్గు హెచ్చు గాఁగ
నేసింట గుణియింప నిర్వదినాల్గైదు
లగు నూటయిర్వది యట్ల నూట
యిర్వదియు నాఱిటను హెచ్చ నేడు నూట
యిరువ దయ్యెను నెన్నూట యిరువదేళ్లు
నైదువేలును నలువది యయ్యె గుణిత
మిదియ తానములకు, రామనృపవరేణ్య! 91

వ॥ ఇట్లు గుణితంబు లైన సప్తవిధస్వరప్రస్తారంబులయందుఁ దాన సంఖ్యా ప్రకారం బె ట్లన్న నేర్పఱచెద. ఒక్కొక్క మూర్ఛనయందు సప్తవిధంబు లైన ప్రస్తారంబులు గలిగి యుండుఁగావున, నందు మొదటియేక స్వరప్రస్తారంబునందు స్వరభేదంబు లేదుగావున, సా యనియెడు నార్చిక

తానం బొక్కటియె జన్మించె. రెండియు సరి యను ద్విస్వరప్రస్తారంబునందు సరి యనం దగుఋషభాంతతానం బొక్కటియును, రిస యనియెడు షడ్జాంతతానం బొక్కటియునుం గూడ రెండుగాధికతానంబు లుదయించె. మఱియు సరిగ యనియెడి త్రిస్వరప్రస్తారంబునందు గాంధారాంతతానంబులు రెండును ఋషభాంతంబులు రెండును షడ్జాంతంబులు రెండునుం గూడ సామితానంబు లాఱు జనియించె. సరిగమ యని యిది చతుస్స్వరప్రస్తారంబు. అందు మధ్యమాంతతానంబు లాఱును, గాంధారాంతంబు లాఱును, ఋషభాంతంబు లాఱును, షడ్జాంతతానంబు లాఱును, వరుసగాఁ గూడి స్వరాంతతానంబు లిరువదినాల్గు సంభవిల్లె. సరిగమపా యనం దగు పంచస్వరప్రస్తారంబునందుఁ బంచమాంతతానంబు లిరువదినాల్గును, మధ్యమాంత తానంబు లిరువదినాల్గును, గాంధారాంతతానంబు లిరువదినాల్గును, ఋషభాంతతానంబు లిరువదినాల్గును, షడ్జాంతంబు లిరువదినాల్గును నన్నియు నుం గూర్ప నౌడవతానంబులు నూటయిరువది యయ్యె. మఱియు సరిగమపధ యనియెడి షట్స్వరప్రస్తారంబునందు ధైవతాంతతానంబులు నూటయిరువదియును, మధ్యమాంతతానంబులు నూటయిరువదియును, మధ్యమాంత గాంధారాంతఋషభాంత షడ్జాంతతానంబులు వెవ్వేఱఁ గ్రమంబున నూటయిరువదిగా జతగూడి యన్నియును నేడునూటయిరువది షాడవతానంబు లుద్భవిల్లె. రెండియు సరిగమపధయనియెడు సప్తస్వర ప్రస్తారంబునందుఁ గ్రమంబున నిషాదాంతతానంబు లేడునూటయిరువదియును, ధైవతాంతతానంబు లేడునూటయిరువదియును, నిట్లు పంచమాంత మధ్యమాంత గాంధారాంత ఋషభాంతషడ్జాంత మను నేడునూటయిరువది నూటయిరువదియును జతగూడి యన్నియును నైదువేలనలువది సంపూర్ణతానంబులు సంఘటిల్లె. ఇట్లు క్రమంబున నొక్కమూర్ఛన యనియెడి సప్తవిధస్వరప్రస్తారంబులయందు మొదట నార్చికతానం బొక్కటియును, రెండు గాధికతానంబులును, నాఱు సామికతానంబులును, నిరువదినాల్గు స్వరాంతరంబులును, నూటయిరువది యౌడవతానంబులు, నేడునూటయిరువది షాడవతానంబులును గూడ నన్నియు నెనమన్నూట డెబ్బదిమూఁడు సంపూర్ణతానంబులు గల్గె. ఇవియును సంపూర్ణతానంబు లైదువేల నలువదియుఁ గూడ నొక్క మూర్ఛనయందు నైదువేలతొమ్మన్నూటపదమూఁడు సంపూర్ణకూటతానంబు లుదయించె. ఇట్టిది ప్రస్తారకూటతాన సంఖ్యాలక్షణంబు. మఱియుఁ బ్రత్యేక కూటతానసంఖ్యాలక్షణం బేర్పఱచెద. అందు మొదట గ్రామద్వయజనిత

షట్పంచాశన్మూర్ఛనలకు సంపూర్ణకూటతానంబు లెన్ని యని వివరింతెద,
ఆకర్ణింపుము. 92

సీ॥ ఒక్కొక్కమూర్ఛన కొనరఁ బంచసహస్ర
ములు నబ్బియును దానములు ఘటిల్లు
కతన గ్రామద్వయస్థితములు మూర్ఛన
లేఁబదియాఱింటి కెసఁగుఁ బూని
కూటతానంబులకొలఁది యెట్టి దటంచుఁ
దెల్పెద వినవయ్య! తెలివి మీఱ
రెండులక్షలమీఁద నిండి యెన్బదిరెండు
వేలు నిన్నూటి పై వెలయునాల్గు

పదులుగా సంఘటిల్లు నేఁబదియునాఱు
మూర్ఛనావర్గములకు సంపూర్ణకూట
తానము లటంచు సంగీతధన్యు లండ్రు
భవ్యగుణధుర్య! రామభూపాలవర్య! 93

వ॥ మఱియుఁ గ్రమమూర్ఛనాసంపూర్ణకూటతానంబు లెట్టివనిన. 94

సీ॥ క్రమమూర్ఛనలయందుఁ గనుపట్టు సంపూర్ణ
కూటతానంబు లేపాటి యనినఁ
దోడ్తోడ మున్నూటతొంబదిరెండైన
క్రమమూర్ఛనలయందుఁ గల్గినట్టి
కూటతానంబులు గొబ్బునఁ దెల్పెద
నేఁబదియాఱింట నెసఁగు పూర్ణ
కూటతానకసంఖ్య గొనకొని యేడింట
హెచ్చు గుణించిన నెనయు లెక్క-

వెలయుఁ బందొమ్మి దైనలక్షలకు మీఁద
నమర డెబ్బదిరెండువేలాఱునూట
యెనుబది ఘటించు గాయకు లేర్పఱించి
తెలియఁ జేసిరి, రామధాత్రీతలేంద్ర! 95

వ॥ మఱియు సంపూర్ణకూటతానసంఖ్యాలక్షణం బెట్టి దనిన. 96

సీ॥ గ్రామద్వయమునందుఁ గనుపట్టు నేఁబది
యాఱు మూర్ఛనలకు నపరిపూర్ణ
కూటతానంబుల కొలఁది యేర్పఱచెద
నొక్కొక్కమూర్ఛన కొనరు లెక్క
గొని యవి నూఱులకొనను డెబ్బదిమూఁడు
హారు వొప్ప నేఁబదియాఱిటికిని
నెనయంగ నలువదియెన్మిది వేలును
నెనిమిదియాఱును నెనయఁ బదియు

నెన్మిదియుఁగాఁడ జనిత మై యొసఁగు ననుచు
నపరిపూర్ణక కూట తానైకసంఖ్య
తెలియఁ జేతురు; గాయకధీరమణులు
రామభూపాల! మహనీయరమ్యశీల! 97

వ॥ క్రమమూర్ఛనలకు సంపూర్ణకూటతానసంఖ్య యెట్టి దనిన. 98

సీ॥ క్రమమూర్ఛనలయందుఁ గలిగిన పరిపూర్ణ
మూలకూటప్రదానములను సంఖ్య
యెఱిగింతు వినవయ్య యేఁబదియాఱింట
నపరిపూర్ణాఖ్య తానౌఘసంఖ్య
యేడింట హెచ్చించి యిరవంద లెక్కింపఁ
బరఁగు మున్నూటతొంబదియు రెండు
క్రమమూర్ఛనల కొప్పుగా మూఁడులక్షలు
నలువదిరెండువే లొలయ రెండు

నూఱులకుమీఁదఁ బదియాఱు నూలుకొనఁగ
నపరిపూర్ణాఖ్యకూటతానాళిసంఖ్య
వెలయు ననుచును గాంధర్వవేదవిదులు
తెలియఁజేసిరి, రామభూవలయనాథ! 99

వ॥ మఱియు నాపదియాఱు మూర్ఛనలకు సంపూర్ణకూటతాన
సంఖ్యాక్రమం బెట్టి దనిన. 100

సీ॥ వినుము పూర్ణాపూర్ణ మిశ్రితప్రస్తార
కూటతానాళి యేర్పాటు సేయ
మూర్ఛన యొకటికి మొగి నైదువేలును
బరఁగఁ దొమ్మిదినూర్లు పదియుమూఁడు
నింపొందుకతనమున నేబదియాఱుమూ
ర్ఛనలకు నమరినసంఖ్యరీతి
మూఁడులక్షలమీఁద ముప్పదియొక్క వే
యియు నూటయిరువదియెనిమిదిగను

నపరిపూర్ణాఖ్య విలసితవిపులకూట
తానసంఖ్యలు గేయవిధానపరులు
నేఁబదాఱింటి కీరీతి నేర్పఱచిరి
రామభూపాల జగదేకరమ్యశీల! 101

వ॥ ఇంకఁ గ్రమమూర్ఛనలకుఁ బూర్ణకూటతానసంఖ్యాక్రమం బెట్టి
దనిన. 102

సీ॥ దొరసినమున్నూటతొంబదిరెండైన
క్రమమూర్ఛనలయందుఁ గలిగినట్టి
చాటుపూర్ణాపూర్ణకూటతానంబుల
సంఖ్య నేర్పఱచెదఁ జక్క వినుమ
యేబదియాఱింట నెసఁగినయాసంఖ్య
యేడింట హెచ్చ గుణించుకతన
ముద మొప్ప నిరువదిమూఁడులక్షలమీఁదఁ
బదియునాఱొకవేయి పరఁగు నవియ

నెనుమనూటతొంబదియాఱు నింపెసంగఁ
బూర్ణకాపూర్ణకూటాఖ్య భూరితాన
సంఖ్య క్రమమూర్ఛనల కిట్లు జరుగు ననుచు
నెఱుఁగఁజేసిరి, రామభూమీంద్ర! వినుము! 103

వ॥ ఇంకఁ బ్రత్యేకషాడవతానసంఖ్యాక్రమం బెట్టి దనిన. 104

సీ॥ మూర్ఛన యొకటికి మురువుగా నేన్నూట
యిరువది తానంబు లెనయుకతన
నేఁబదియాఱింటి కిర వందుషాడవ
కూటతానంబులకొలఁది వినుము
నలువదివేలపై నలువందుమున్నూట
యిరువదితానము లింపు మీఱ
నీసంఖ్య గైకొని యీరెంట హెచ్చింప
రెండులక్షలమీఁద నిండుకొనఁగ

నెనుబదియురెండువేలును నెనయ రెండు
నూఱులకు మీఁద నలువది నూలుకొనియుఁ
గ్రమమునఁ మూర్ఛనాళికి నమరుఁ గూట
షాడవము లంద్రు, రామభూజనవరేణ్య! 105

వ॥ మఱియు నౌడవతానసంఖ్యాక్రమం బెట్టి దనిన. 106

సీ॥ నలువొంద నొకమూర్ఛనకు నూటయిరువది
తానాల కొక్కప్రస్తార మైన
నేఁబదియాఱింటి కెనయంగ నాఱింట
నాలువేలేన్నూటయఱువది గను నౌడ
వాహ్వయకూటతానాళి నేర్పఱచితిఁ
గ్రమమూర్ఛనలయందుఁ గలుగుసంఖ్యఁ
దెలియింతు వినవయ్య నలువదియాఱొక్క
వేయును నలువది వెలయు కతన

లెక్క మున్నూటతొంబదిరెండు గాఁగ
నమరుఁ గ్రమమూర్ఛనాళికి నౌడవాఖ్య
కూటతానాళిఁ దెలిపి రీకొలఁది గాయ
కాగ్రగణ్యులు, రామభూపాగ్రగణ్య! 107

వ॥ మఱియు స్వరాంతరతానసంఖ్యాక్రమం బెట్టి దనిన. 108

సీ॥ ముద మొప్ప నొక్కొక్కమూర్ఛన కిరువది
నాల్గు తానంబులు గల్గుకతన
ననువుగా నేఁబదియాఱింటికి స్వరాంత
రాహ్వాయకూటతానాళి వినుము
వెలయఁగా మున్నూటు వెలయ నల్వదినాల్గు
తానము ల్గలిగె నీతానసంఖ్య
నేడింతలుగఁ జేసి హెచ్చింపఁ గ్రమమూర్ఛ
నాళికిఁ దనరు సంఖ్యాక్రమంబు

పాటి తొమ్మిదివేల నన్నూట యెనిమి
దనుచుఁ గ్రమమూర్ఛనలకు స్వరాంతరాఖ్య
కూటతానాళి సంఖ్య యిప్పాటి దండ్రు
గాయకేంద్రులు, రామభూనాయకేంద్ర! 109

వ॥ ఇంక సామికతాన సంఖ్యాక్రమం బెట్టి దనిన. 110

సీ॥ క్రమ మొప్ప నొక్కమూర్ఛనకు నాఱింటికి
నాపదాఱింటికి నమరినట్టి
సామికతానాళిసంఖ్య నేర్పుఱచితి
మున్నూటముప్పదా ఱెన్నుకొనుచు
నేఁబదాఱిటిసంఖ్య నేడింతలుగఁ జేసి
క్రమమూర్ఛనలకు సంఖ్యలు ఘటింప
రెండువేలు న్నూట రెండెనుబది రెండు
సంఖ్యలు జనియించు సామికాఖ్య

కూటతానాళిప్రస్తారఘాటి ననుచు
లెక్క మున్నూటతొంబదిరెండు గాఁగ
నమరు క్రమమూర్ఛనాళిసంఖ్యా క్రమంబు
నిట్లు దెలిపిరి, రామభూమీంద్ర! వినుము. 111

వ॥ మఱియు గాధికతాన సంఖ్యాక్రమం బెట్టి దనిన. 112

సీ॥ ప్రకటించి యొకమూర్ఛనకు రెండు లెక్కను
దనరిసగాధికతాన సంఖ్య
నమరంగ నేఁబదియాఱు మూర్ఛనలకు
నూటపండ్రెండు నేర్పాటు గాఁగ
నాలొక్క యింతగా నాయేఁబదాఱింటి
సంఖ్య గుణించినసంఖ్య వినుము
హారు వొప్పఁ గ్రమమూర్ఛనాళికి నేనూట
యెనుబది నాల్గు గా నెసఁగు మఱియు

నొక్కమూర్ఛన కార్చిక మొకటి గాఁగ
నేఁబదాఱింటికి జనించె నేఁబదాఱు
నార్చికాహ్వయకూటతానాళి యనుచు
నిట్లు తెల్పిరి, రామభూమీంద్రచంద్ర! 113

వ॥ ఇంకఁ గ్రమమూర్ఛనార్చికకూటతానసంఖ్యాక్రమం బెట్టి దనిన. 114

గీ॥ ఏఁబదాఱింటిసంఖ్య లేడింత లైన
లెక్క మున్నూటతొంబదిరెండు గాఁగ
నెనయుక్రమమూర్ఛనాళికి నెసఁగునార్చి
కాఖ్యతానాళి, రామనృపాగ్రగణ్య! 115

వ॥ ఇవ్విధంబున వ్యుత్క్రమం బేర్పడ సంపూర్ణౌడవాది సప్తవిధ తానప్రస్తారవిశేష విస్తారితకూటతాన సంఖ్యాక్రమనిర్ణయం బొనరించి తత్సంఖ్యానిదర్శనం బైన తాదృశప్రస్తారలక్షణం బెఱింగించెద. అవి యెట్టి వనిన గ్రామద్వయమూర్ఛనలం బదియాఱింటిలో నొక్కొక్కమూర్ఛనకు నార్చిక గాధిక సామిక స్వరాంతరాదిభేదంబులచేతఁ దానంబులు సప్తవిధంబులు గల్గి యుండు. కావున నట్టి సప్తవిధతానంబులలోన మొదటి యార్చికతానం బేకస్వరం బగుటం జేసి దానిక్రిందట లేఖ్యం బైన స్వరంబు లేదు గావున, నదియును బ్రస్తారయోగ్యంబు గాక కేవలంబుగా ఖండమేరూపరిప్రథమ పంక్తి ప్రథమకోష్ఠంబునందుఁ బ్రథమాంకం బై నిలిచి యయ్యార్చికతానంబున...తానోద్ధారకార్యమాత్రోపయోగంబు విలసిల్లు. మఱియుఁ దక్కిన గాధికసామికాధితానషట్కంబు లేఖ్యస్వరసంపన్నం బగుటం జేసి నిత్యంబును

ప్రస్తారయోగ్యం బై తన్మూలక్రమంబునఁ బరఁగి యుండు. అందులో గాధిక సామికస్వరాంతరతానంబులు మూఁడును ప్రస్తారసులభచ్ఛందంబు లై యుండు. మిగిలిన యాడవషాడవ సంపూర్ణతానంబులు మూఁడును దానాధిక్యంబు గలుగుటంజేసి ప్రస్తారకార్యంబు లై యుండు. కావున యథాయోగ్యంబుగా నట్టి దైన యొక్కతానంబు మూలక్రమంబుగా నిలిపి సలక్షణంబుగాఁ బ్రస్తారంబు కఠినంబు సేయవలయు. అది యెట్లన్న నం దొక్క సంప్రదాయంబు సాధనసంవేద్యం బై. కనుపట్టియుండు. తద్విధంబు మొదట వివరించి పిమ్మటఁ బ్రస్తారలక్షణం బెఱింగించెద, వినుము. సరిగమపధని యనెడు సప్తస్వరంబులయందు మొదట షడ్జస్వరంబునకు ఋషభాదిస్వరంబు లాఱును బరంబు లనం బరఁగి యుండు. వీనికెల్ల షడ్జంబు పూర్వనామకం బై యుండు రెండవ ఋషభంబునకు గాంధారాదిస్వరంబు లైదును బరాఖ్యంబు లై యుండు వీనికెల్ల ఋషభంబు పూర్వం బనం బరఁగు. మూఁడవ గాంధారంబునకు మధ్యమాదిస్వరంబులు నాల్గును బరాఖ్యంబు లై యుండు. వీనికెల్ల మధ్యంబు పూర్వం బనం బరఁగు. పంచమంబునకు ధైవతాదిస్వరంబులు రెండును బరాఖ్యంబు లై యుండు. ఈ రెంటికిని బంచమంబు పూర్వం బనం బరఁగు. ఆఱవ ధైవతంబునకు నిషాదంబు పరాఖ్యం బై యుండు. మఱియు నిషాదంబునకు షడ్జాదు లాఱును బూర్వం బనం బరఁగు. నిషాదం బీ యాఱింటికిని బరం బై యుండు. ఇట్లు మూలక్రమంబు లైన సరిగమాది సప్తస్వరంబులయందుఁ బూర్వపరవ్యవహార సంప్రదాయం బెఱింగి ప్రస్తారంబు గావింపవలయు. అట్టి ప్రస్తారలేఖనాలక్షణం బెట్టి దనిన. 116

సీ॥ క్రమ మాది లెక్కించి క్రమ మొప్పఁ బూర్వంబు
పవముక్రిందను వ్రాసి పరఁగ నదియె
ముందఱ నిల్వఁ దత్పూర్వంబె గొని దాని
కవ్వల నిల్పి పరాఖ్య మైన
స్వరముక్రిందను వ్రాసి వరుసగా మీఁదటి
స్వరములు ముందఱ చక్కఁగ నిడి.
మొదటికిఁ బూర్వము ముందఱ దగుచున్న
నందులోఁ బూర్వంబు నవల నిలిపి

యొనర మూలక్రమక్రమంబునను శేష
మాదిని లిఖించి యాదితానావరోహ

ణాంతము లెటెంగి తదవరోహాంతము గను
ప్రస్తరింపంగఁ దగు, రామపార్థివేంద్ర! 117

వ॥ ఇట్టి లక్షణ క్రమంబునను వ్రాయం దగిన ప్రస్తారక్రమం బుదాహరణ క్రమంబున వివరించి తెలిపెద. అది యెట్లన్న నుత్తమ మంద్రాఖ్య యైన షడ్గ్రామప్రథమమూర్ఛనయందుఁ గలిగిన సప్తనంతానంబులలో మొదటి ప్రస్తారయోగ్యంబు గాని యార్చికరాగంబు దక్కఁ దక్కిన గాధికాదితానంబు లాటెంటిలోఁ గేవలప్రస్తారమాత్రప్రయోజనంబు లై ప్రస్తారమూలక్రమంబు లైన మొదటిగాధిక సామిక స్వరాంతరతానంబులు మూఁడును బ్రస్తారసులభంబు లై బాలబోధకంబులు గావున, నామూఁటిని గ్రమంబున నుదాహరించి తెలియంజేసెద. అది యెట్టి దనిన మొదట సరి యనెడు ద్విస్వరం బైనగాధికతానంబులు మూలక్రమంబులు గా నిలుపుకొని 'క్రమాదన్యస్వరస్థాప్యః పూర్వః పూర్వపరాదధః' అను న్యాయంబుచేతఁబూర్వస్వర బైన షడ్జంబునకుఁ బరం బైనఋషభంబుక్రిందలిఖించి శేషం బైనఋషభంబును మున్ను క్రింద వ్రాసిన షడ్జంబువెనుకటిభాగంబున లిఖియించినచో రెండవ పంక్తియందు రిస యనురెండవతానం బవరోహణరూపం బై జనియించు. అట్లు ఋషభాంతతానం బొక్కటియునుగూడ రెండుతానంబు లవరూఢస్వరాంతంబు లై గాధికప్రస్తారంబునందు జనియించినవిధంబున సరిగ యను త్రిస్వరాన్వితసామికతానంబు క్రమంబుగా మొదట నిలిపి యందులో గ్రమమార్గంబునఁ బూర్వం బైనషడ్జంబును బరం బైనఋషభంబుక్రింద లిఖించి 'పురస్తుపరివర్తనమ్' అను న్యాయంబుచేత మీఁది పంక్తిగాంధారంబుక్రింది పంక్తి షడ్జంబునకు ముందట వ్రాసి 'మూలక్రమక్రమాద్వ్యష్ట విశేషః ప్రస్తారదృశః' అను న్యాయముచేత శేషం బైనఋషభంబుక్రింది పంక్తిషడ్జంబు వెనుక వ్రాసినచో, సరిగా యనియెడురెండవతానం బుదయించె. అంతట నిట్టిరెండవతానంబునందు మొదటిఋషభము మొదట నుండుటం జేసి పూర్వ[illegible] బని యెంచి పరంబునందునను షడ్జంబుక్రింద వ్రాయుద మన్నచో మూలక్రమమార్గణంబున దాని కిది పూర్వంబు గావున, షడ్జంబు విడిచి 'సచే దుపరి తత్పూర్వః' అను న్యాయముచేత దానికిఁ బూర్వమున నున్న ఋషభంబునే పూర్వంబు గావించుకొని పరం బైనగాంధారంబుక్రింద వ్రాసి శేషంబు లైనషడ్జగాంధారంబులను గ్రిందటిఋషభంబు మొదట మూలక్రమంబున సగా యని వ్రాసినచో సగరి యను మూఁడవతానంబు

జనియించు. అంత నామూఁడవపంక్తియందుఁ బూర్వం బైనషడ్జంబును బరం బైనగాంధారంబుక్రింద వ్రాసి మీఁదటిఋషభంబును గ్రింద షడ్జంబుముందఱను వ్రాసి శేషం బైనగాంధారంబును గ్రిందటిషడ్జంబువెనుక వ్రాసినచో గసరి యనునాలవతానం బుదయించె. వెండియు నాలవ పంక్తియందలి మొదటిగాంధారంబునకు షడ్జఋషభంబులు పూర్వంబులు గాని పరంబులు గావు. కావున గాంధారంబులు విడిచి పూర్వం బైననడిమిషడ్జంబును బరం బైనఋషభంబుక్రింద నిలిపి శేషంబు లైనగాంధారఋషభంబులను గరి యని వ్రాయక మూలక్రమం బనుసరించి రిగా యని క్రిందిషడ్జంబువెనుక వ్రాయం దగు. అందుకతన రిగసా యనుపంచమతానం బుదయించె. అంత నా పంచమపంక్తియందుఁ బూర్వం బైనఋషభంబును బరం బైనగాంధారంబు క్రింద లిఖియించి మీఁదట షడ్జంబు నెప్పటియట్లు క్రింద ఋషభంబుముందఱ వ్రాసి శేషం బైనగాంధారంబు నాఋషభంబువెనుక వ్రాసినచో సరిగ యను మొదటితానంబున కవరోహి యైన గరిసా యనునాఱవతానం బుదయించె. ఇట్లు రెండు గాంధారంబులు, రెండు ఋషభాంతంబులును, రెండు షడ్జాంతంబులును గూడ నాఱుతానంబు లవరోహితస్వరాంతంబు లై త్రిస్వరప్రస్తారంబునందుఁ గ్రమంబుగ జన్మించు. ఇవ్విధంబునఁ జతుస్స్వరం బైన స్వరాంతరతానప్రస్తారం బుదాహరించి చూడవలయు. అది యె ట్లనిన సరిగమ యనుచతుస్స్వరతానంబు మూలక్రమంబుగా జన్మించు. ఇవ్విధంబునఁ జతుస్స్వరం బైనస్వరాంతరతానప్రస్తారం బుదాహరించి చూడవలయు. అది యె ట్లనిన సరిగమ యనుచతుస్స్వరతానంబు మూలక్రమంబుగా మొదట వ్రాసికొని 'క్రమాదన్యస్వరః స్థాప్యః పూర్వపదాదధః' అను లక్షణంబుచే తనునట్టితానంబునందుఁబూర్వంబైనమొదటిషడ్జంబునుబరం బై యువ్వాలనున్న ఋషభంబుక్రింద వ్రాసి 'ప్రస్తారపరివర్తనః' అను న్యాయంబుచేతను మీఁద నున్నగమలను గ్రిందిషడ్జంబునకు ముందఱ వ్రాసి 'మూలక్ర మాత్తత్పృష్ఠే శేషా' అను న్యాయంబుచేతను శేషం బై ఋషభంబును షడ్జంబువెనుకను వ్రాసినచో సగమ యనురెండవతానంబు జన్మించె. అంత నా రెండవ పంక్తియందు మొదటిఋషభంబునకు ముందఱఁ బూర్వం బైనషడ్జం బున్నది గావున 'స చేదుపరి తత్పూర్వమ్' అనున్యాయంబు గైకొని దానికి మొదట నున్నఋషభంబును బూర్వంబు సేసికొని నడిమిషడ్జంబును విడిచి ఋషభంబును ఖరం బైనగాంధారంబుక్రింద వ్రాసి మీఁదటిమధ్యమమును గ్రింద ఋషభంబుముందఱ వ్రాసి శేషంబు లైన సగలను గ్రమంబుగాఁ గ్రింద ఋష

భంబునకు వెనుకటిభాగంబున వ్రాసినచో సరిగమ యనుమూఁడవతానం బుదయించె. అట్టిమూఁడవపంక్తియందు మొదటఁ బూర్వం బైనషడ్జంబు పరం బైనగాంధారంబుక్రింద నిల్పి మీఁదట రిమలక్రింద రిమలు వ్రాసి శేషం బైనగాంధారంబును గ్రింద షడ్జంబువెనుక వ్రాసినచో సరిగమ యను నాలవ తానంబు సంఘటిల్లు. మెండియు నానాలవపంక్తియందు మొదటిగాంధా రంబునకుఁ బరంబున నున్న సరులు పూర్వంబులుగాని పరంబులు గావు గావున, వాని విడిచి పరం బైన మధ్యమంబుక్రింద గాంధారంబును నిలుపం దగు. అట్లయిన నింక రెండుమధ్యమాంత్యతానంబులు పుట్టకపోవు. అమ్మొ దటికిఁ బూర్వములు ముందఱఁ దఱచుగం గూడి యిరువదినాల్గుతానంబులు మగరిసాయను నవరోహణాంతంబు లై తదవరోహిస్వరాంతంబు లయి పుట్టి నట్లు గాఁ జతుస్స్వరప్రస్తారంబునందు సంభవించు నని యెఱిఁగి బుద్ధిమంతులు తాదృశప్రస్తారంబులు లిఖింపవలయు. ఇవ్విధంబున సరిగమా యను పంచమ స్వరం బైనయౌడవప్రస్తారంబును సరిగమపద యందుఁ బూర్వం బవలరాశి యనున్యాయంబుచేత మొదటిగాంధారంబును విడిచి పూర్వం బైనషడ్జం బును బరం బైనఋషభంబుక్రింద లిఖియించి మీఁదట మధ్యమంబు క్రింద మధ్యమంబు వ్రాసి శేషంబు లైన గురులను గరి యని యని వ్రాయక మూలక్రమంబు ననుసరించిరి. గా యనిక్రింది షడ్జంబువెనుక వ్రాయుట కతన రిగమస యను పంచమతానంబు గలుగు. అంత నాపంచమపంక్తి యందుఁ బూర్వం బైన గాంధారంబుక్రింద నిల్పి మీఁదటిసమలక్రింద గమల వ్రాసి శేషం బైనగాంధారంబున కాదిఋషభంబునకు వెనుక నిల్పినచో సరిగమ యను నాల్గవతానంబు సంభవించె. ఇట్లు మధ్య మాంత్యతానంబు లాఱును సంఘటిల్లు. ఇంక మధ్య మాంత్యతానంబు గల్పింప బ్రహ్మ కైనఁ దరంబు గాదు. కావున నింకగాంధారంబు లాఱుఁ గ్రమంబునఁ బుట్టవలయుటంజేసి యట్టియాఱవపంక్తియందు మొద టిగాంధారంబునకు రిసలు రెండును బూర్వంబులు గావున, వానిరెంటిని ద్రోసి పూర్వం బైన గాంధారంబునకు వెనుకటిభాగంబున వ్రాయం దగు అందుకతంబున సరిగమ యని గాంధారాంతం బైన సప్తమ తానం బుద్భయించు. ఇట్లు మొదటి మధ్యమాంతతానంబు లాఱు, గాంధా రాంతంబు లాఱును, ఋషభాంతంబు లాఱును, షడ్జాంతంబు లాఱునుం గూడ నిరువదినాల్గు తానంబులు మగరిసా యను నవరోహితానాంతంబు లై తదవరోహిస్వరాంశంబుగాఁ బుట్టినట్లు చతుస్స్వరప్రస్తారంబునందు సంభ

వించు నని యెఱింగి బుద్ధిమంతులు తాదృశప్రస్తారంబులు లిఖింపవలయు.
ఇవ్విధంబున సరిగమా యను పంచస్వరం బైన యౌడవప్రస్తారంబును, సరి
గమపద యను షట్స్వరాంతం బైన షాడవతానప్రస్తారంబును, సరిగమపదని
యను సంపూర్ణసప్తమతానప్రస్తారంబును గ్రమంబున నూటయిరవై తానంబు
లును, నేడు నూటయిరువది తానంబులును, అయిదువేలున్నలువది తానం
బులు గల్గు. తత్త్రప్రథమతానావరోహస్వరాంత తానసంఖ్యాక్రమంబు లెఱింగి
ప్రథమతానంబునకు నవరోహిణ్యైన తానంబు ప్రస్తారంబుకొనను బుట్టునట్లుగాఁ
బ్రస్తారింపవలయు. ఇట్లు ప్రస్తారలక్షణం బేర్పఱచితి. నష్టోద్దిష్టతానోద్ధార
క్రమం బెఱింగించెద. ఇ దెట్లన్న నిట్లు ప్రస్తరించిన గాథికసామిక స్వరాంత
రౌడవ షాడవసంపూర్ణతాన ప్రస్తారంబులయందు నేనవప్రస్తారంబులో నేనవ
తానంబు కాన్పించెద. దానికి స్వరంబు లెవ్విధంబున నుండు నని యడిగినట్టి
షష్ఠతానంబులును ధరించుట షష్ఠతానోద్ధారం బనం బరంగు మఱియునిన్ని
స్వరంబుల ప్రస్తారంబులో నిట్టి స్వరంబుల తానం బెన్నవదో యని యడిగి
నచో దాని సంఖ్య యుద్ధరించి చెప్పుట యుద్దిష్టతానోద్ధారం బనం దగు.
కావున నిట్టి నష్టోద్దిష్టంబు లాదిమం బైన యార్చికతానంబు ప్రధానంబు గా
వివరింపం దలంచి యింగులకుఁ బరమసాధనం బైన ఖండమేరుచక్రోద్ధార
క్రమం బెఱింగించెద. అందు మొదటఁ దచ్చక్రకోష్ఠలేఖన ప్రకారం బెట్టి
దనిన. 118

సీ॥ ఆఱొక్కయిలు గల్గి హారు వొప్పునొకబంతి
తొలుత నందంబుగాఁ దెలియ వ్రాసి
యది యొక్కటియుఁ ద్రోసి యాక్రింద నాఱిండ్లు
పరఁగిన రెండవబంతి వ్రాసి
యం దొక్కటి వదల్చి యాక్రింద నైదిండ్లు
బలిసిన మూఁడవబంతి వ్రాసి
యం దొక్కటి హరించి యా క్రింద నాల్గిండ్లఁ
బరఁగిన యాఱవబంతి వ్రాసి

గీ॥ మఱియు మూఁ డిండ్లు రెం డిండ్లు వరుస నొక్క
యిల్లు గల బంతు లట్లు ఘటిల్లఁ జేయఁ
గల్గు నాఱొక్కబంతి యా ఖండమేరు
చక్రసీమను, రాఘభూజాని! వినుము.

వ॥ ఇట్లు మొదట మొదట నొక్కొక్క యిల్లు తక్కువ గా నమరిన యాఱొక్కఖండ పంక్తి గల్గు ఖండమేరుచక్రలేఖనంబు గావించుకొని యంత నా ఖండమేరువునందు మొదటినుండి క్రమంబుగాఁ దుదిదన్కను నూర్ధ్వాధో రూపంబు లై కన్పట్టెడు నీ సప్తపంక్తులను నేకస్వరాదు లైన యార్చికాది సప్తతానంబులకు వరుసగాఁ దానకంబు లగు నని భావించి వెండియు దాని కోష్ఠంబులయందుఁ దత్తానసంఖ్యాలేఖనంబు సేయవలయు. అది యెట్టి దనిన. 120

సీ॥ ఆఖండమేరువు నాఱొక్కపంక్తిలో
నాద్యపంక్తినిఁ గల్గు నాది కోష్ఠ
మును నొక్కటి ఘటించి మునుకొని తక్కిన
యాఱిండ్ల నొసున్న నమర వ్రాసి
యూర్ధ్వాధరాకృతి నొనరిన మొదటిది
మొద లైనబంతుల మొనలయందుఁ
గలిగినలెక్కలు గలయంగఁ గూడుచు
సున్నలక్రిందట సొబగుగఁ జిచి

అవియె మొదలుగఁ గోష్ఠసంఖ్యాగుణంబు
గలుగ లెక్కించి యాక్రిందినెలవులందు
నిట్టిలెక్కలు లిఖియింప నమరియుండు
ఖండమేరువు, రామభూమండలేంద్ర! 121

వ॥ మఱియు నీఖండమేరుసంఖ్యాలేఖనక్రమంబులు విస్తారంబు గాఁ దెలియ వివరించెద. 'సప్తాద్యేకాంతకోష్ఠానామ్, అధోధ స్సప్తకోష్ఠయః' అనున్యాయంబుచేత మొదట నేడిండ్లపంక్తి నందంబుగా లిఖియించి దానిక్రింద నాఱిండ్ల బంతియు దానిక్రింద నయిదిండ్లబంతియు, దానిక్రింద నాల్గిండ్ల బంతియు, దానిక్రింద మూఁడిండ్లబంతియు, దానిక్రింద రెండిండ్లబంతియు, దానిక్రింద నొంటిబంతియు నిట్లాఱొక్కబంతియు నందంబుగాఁ గ్రమంబున లిఖించి 'తా స్వాద్యా యా మధ్యకోష్ఠలిఖితేషు పరేషు ఖమ్' అను న్యాయంబుచేత నట్టియాఱొక్కబంతిలో మొదటిబంతి మొదటి కోష్ఠంబు నందు నొక్కటి లిఖియించి మిగిలినయాఱిండ్లలో నాఱుసున్నలు వ్రాసి యంత నూర్ధ్వాధోరూపంబు లైనయయ్యాఱొక్కపంక్తిలోన మొదటిపంక్తి

మొదలుకొని యాపంక్తులన్నిటిక్రిందఁ గోనలయందుఁ గలిగినలెక్కలు క్రమం
మంబునఁ గలయం గూడి యాపైయింటి సున్నలక్రింద రెండవబంతికోష్ఠముల
యందు నాకూడినలెక్కలు వ్రాసి యాయిండ్లు మొదలుచేసికొని కోష్ఠ
సంఖ్య రెట్టించి యాక్రిందియిండ్లలోన నాలెక్కలు క్రమంబునఁ గలయం
గూడియాపైయింటిపంక్తులక్రింద రెండవబంతి లిఖింపవలయును. 'ప్రాక్పఙ్క్త్యం
తాంకసంయోగా దూర్ధ్వాధస్థితపఙ్క్తిషు। శూన్యంహ్యధో లిఖే దంకంతం
చాధోధ స్స్వకోష్ఠకాత్ కోష్ఠసంఖ్యాగుణశ్చేద్యఖండ మేరురయం మతః॥"
అను న్యాయం బనుసరించి తత్క్రమంబున సంఖ్యాలేఖన క్రమంబును వివ
రించెద. ఎట్లనిన. ఖండమేరువునందు నూర్ధ్వాధోరూపంబు లైన సప్త
పంక్తులలోన మొదటి పంక్తి మొదటియింట నొక్కటున్నదిగావున నా
యొక్కటియు 'నేకమేకంబు' గుణించి యా యొంటి మొదట సున్నక్రింది
రెండవపంక్తి రెండవయింటను లిఖియించి యాపిమ్మటఁ బైబంతి మొదటి
యింటి యొకటియు మొదటిసున్నక్రింద రెండవ పంక్తి రెండవయింటి యొక
టియు నొక టొకటి రెం డని కలయంగూడి యా రెంటిలెక్క రెండవసున్న
క్రింద మూడవబంతి రెండవయింట వ్రాసి యాయిల్లే మొదలుచేసి 'సకోష్ఠా
త్కోష్ఠసంఖ్యా గుణంన్యసేత్' అను న్యాయంబుచేత నా మూఁడవపంక్తి
రెండవసున్నక్రింది రెండవయింటి రెంటిలెక్క రెట్టించి దానికి రెండవక్రింది
యింటను రెట్టించిన నాలుగు లెక్క వ్రాసి పిమ్మట నూర్ధ్వాధోరూపమైన
మూఁడవపంక్తిక్రిందిమూఁడవయింటనాల్గును రెండవపంక్తిమొదటసున్నక్రింది
రెండవయింట నొక్కటి ప్రథమాది కోష్ఠాంకం బొక్కటియును, నీమూఁడు
బంతులక్రింది కోన మూఁడిండ్ల లెక్కలును గలయఁగూడి యయ్యాఱును
నాలవబంతి మూఁడవసున్నక్రింద రెండవయింట లిఖించి యది మొదలుచేసి
దానిక్రింది రెండవయింటి యా యాఱును రెట్టించి పండ్రెండును వ్రాసి
యా యింటిక్రింది మూఁడవయింట నాయాఱును బంచి పెంచి పదునెనిమిది
వ్రాసి మఱియు 'ప్రాక్పఙ్క్త్యంకసంయోగా'దను న్యాయంబుచేత నాలవ
యూర్ధ్వాధోరూప మైన నాలవపంక్తిక్రింది నాలవయింటి పదునెనిమిదియును
మూఁడవయింటిక్రింది మూఁడవయింటి నాల్గును రెండవబంతి సున్నక్రింద
రెండవయింటి యొకటియుఁ బ్రథమాదికోష్ఠాంకం బొకటియు నీ నాల్గు
పంక్తులక్రింది కోనయిండ్ల లెక్కలోఁ గలయఁ గూర్చి యా యిరువదినాల్గును
నైదవపంక్తిపైయింటి నాలవసున్నక్రింది రెండవయింట లిఖించి యది మొదలు
చేసికొని యా క్రింది రెండవయింటి యా యిరువదినాల్గును రెట్టించి నలువది

రెూనిమిది లిఖించి యాక్రింది మూఁడవయింటి యా యిరువదినాల్గును ముబ్బ డించి రెట్టించి రెండు వ్రాసి దానిక్రింద నాలవయింటను నా యిరువది నాల్గును నలువడించి క్రిందిది యాఱు లిఖించి యంతటఁ బై యూర్ధ్వాధో రూపం బైన యైదవబంతిక్రిందికొౕన నైదవయింట తొంబదియాఱును నాలవ బంతిక్రిందికొౕన నాలవయింటి పదునెనిమిదియును మూఁడవబంతిక్రిందికొౕన మూఁడవబంతినాల్గును రెండవబంతి సున్నక్రింది రెండవయింట నొక్కటియు మొదటిబంతి మొదటిరెూక్కటియును గూడ నీర్గైదుబంతుల క్రింది కొౕక్కొక్కయింటనైదు లెక్కలును గలయఁ గూర్చి యానూటయిరువది యును నాఱవపంక్తిమీఁది యాఱవసున్నక్రింది రెండవయింట లిఖించి యా యిల్లే మొదలుచేసికొని నూటయిరువదియును, నా నూటయిరువదియును రెట్టించి దానిక్రింది రెండవయింట ౨౪౦ నా యిన్నూటనలువది వ్రాసి, దాని క్రింద మూఁడవయింట నానూటయిరువదియు ముబ్బడించి మున్నూటయఱు వదిగా విభజించి దానిక్రింది నాలవయింట నానూటయిరువదియును నలువ డించి౪౮౦ వ్రాసి దానిక్రింది యయిదవయింట నానూటయిరువదియును నయి దింట హెచ్చించి ౬౦౦ లిఖించి అంతట నయూర్ధ్వాధోరూపం బైన యాఱవపంక్తిక్రిందికొౕన నాఱవయింట నాఱునూఱును నయిదవపంక్తిక్రింది కొౕన నైదవయింటఁ దొంబదియాఱును నాలవబంతిక్రిందికొౕన నాలవయింటఁ బదునెనిమిదియును మొదటిబంతిక్రిందికొౕన మూఁడవయింటినాల్గును రెండవ బంతి సున్నక్రింది రెండవయింటిరెూకటియు మొదటిబంతి ప్రథమకోష్ఠాంకం బొక్కటియును గూడ నాఱిండ్ల బంతులక్రిందికొౕన యిండ్ల నాఱు లెక్కలను గలయ లిఖించి యా యేడునూటయిరువదియును సప్తపంక్తిపై నాఱవ సున్నక్రింది రెండవయింట లిఖించి యా యిల్లే మొదలు చేసికొని దాని క్రింద రెండవయింటను నా యేడునూటయిరువదియును రెట్టించి ౧౪౪౦ లిఖించి వెండియు నా యేడునూటయిరువదియును ముబ్బడించి దానిక్రింద మూఁడవయింట ౨౧౬౦ లిఖించి యా యేడునూటయిరువదియును నలువ డించి దానిక్రింది నాలవయింట ౨౮౮౦ వ్రాసి మఱియును నా యేణ్ణూట యిరువదియును , నైదింట హెచ్చించి దానిక్రింద నయిదవయింట ౩౬౦౦ వ్రాసి వెండియు నా యేడునూటయిరువదియును నాఱింట హెచ్చించి దాని క్రిందికొౕన నాఱవయింట ౪౩౨౦ లిఖింపం దగు. ఇట్లుద్ధరించిన ఖండమేరు చక్రంబునందలి రెండవయడ్డపంక్తి యాఱిండ్లలోనను మొదటింట నొక్క టియు, రెండవయింట రెండును, మూఁడవయింట నాఱును, నాలవయింట

యిరువదినాల్గును, నైదవయింట నూటయిరువదియును, నాఱవయింట ౭౨౦ యును గలిగి యుండుటంజేసి తత్తత్సంఖ్యాక్రమంబున నాయాయిండ్లయందును నేకస్వరాదు లైన యార్చికాదిషట్తానంబులకును దాదృశప్రస్తారజన్యకూటతాన సంఖ్యలు వరుసగాఁ దెలియం దగు. ఇంతమాత్రంచే కాని సంపూర్ణ సప్తమతానప్రస్తారకూటతానసంఖ్యమాత్రంబు కానిపింపరాదయ్యె నని తలంచి సూత్రకారుండు ఖండమేరువునందు నాసంఖ్య తెలియుటకై వేఱే సూత్రాంతరంబు సర్వతానసామాన్యంబుగాఁ గల్పించె. అది యెట్టి దనిన. 122

గీ॥ అన్ని స్వరముల తానంబు లన్నినిడుద
బంతులకుఁ గ్రింద నెక్కము లంతుచేసి
యార్చికాదికతాన సంఖ్యాక్రమంబు
తేటపఱతును, రామధాత్రీతలేంద్ర! 123

వ॥ అది యెట్టిదనిన. 124

శ్లో॥ తానస్య మితో ర్ధ్వాధః
పంక్తిగాత్యంకమిశ్రణాత్
ఏకస్వరాదితానానాం
సంఖ్యా సంజాయతే క్రమాత్ ॥ 125

వ॥ అనుశాస్త్రన్యాయం బనుసరించి యేకస్వరాదిసప్తతానసంఖ్యాక్రమంబులు వివరించెద. అది యెట్టి దనిన వినుము, ఖండమేరువునందు నూర్ధ్వాధోరూపము లైనసప్తపంక్తులలోన మొదటితానానకు నొక్కయిల్లు గలసి మొదటిబంతి రెండవతానంబునకు రెండిండ్లు గలిగిన రెండవబంతియు, మూఁడవతానంబునకు మూఁ డిండ్లు గలిగిన మూఁడవబంతియు, నాలవతానంబునకు నా ల్గిండ్లు గలిగిన నాలవబంతియు, నయిదవ తానంబునకు నయిదిండ్లు గలిగిన యయిదవబంతియు, నాఱవతానంబునకు నా ఱిండ్లు గలిగిన యాఱవబంతియు, నాల్గొక్కతానానకు నాయొక్కయిండ్లు గలిగిన యాయొక్కబంతియు, నియతంబు లై యుండుఁ గావున, నందులో మఱియును ని ట్లేకరీత్యాదిసప్తాంతకోష్ఠాన్వితంబు లై యూర్ధ్వాధోరూపంబు లైనయాఖండమేరుస్థితసప్తపంక్తులను షడ్జాదిసప్తస్వరంబులకును బ్రతినియతంబు లగు

టంజేసి యన్నిస్వరంబులతానప్రస్తారంబునకు సంఖ్యాక్రమం బడిగిన నన్య
పంక్తులక్రిందికోనయిం డ్ల యన్ని లెక్కలు మొదటిబంతిమొదటిలెక్కయందు
నుండి కూడి తెలియఁజెప్పవలయు, అది యె ట్లన్నఁ దత్క్రమంబు వినుము,
తెలిపెద. ఆర్చికతానంబునకు మొదటిబంతిమొదటియొక్క లెక్కయు, గాథిక
తానంబునకు రెండుబంతులక్రింది రెండును, సామికతానంబునకు మూఁడు
బంతులక్రింది మూఁడులెక్కలు స్వరాంతరతానంబునకు నాల్గుబంతులక్రింది
కోననాల్గులెక్కలును, ఔడవతానంబునకు నైదుబంతులక్రిందికోనల నైదు
లెక్కలును, షాడవతానంబునకు నాఱుబంతులక్రిందిట కోనల యిండ్ల నాఱు
లెక్కలునూ సంపూర్ణతానంబునకు నేడు బంతులక్రిందికోనలయిండ్లను నేడు
లెక్కలునూ గ్రమక్రమంబుగాఁ బ్రత్యేకంబునుం గలయఁగూడినచో నేక
స్వరప్రస్తారంబు నొక్కతానంబును, ద్విస్వరప్రస్తారంబునందు రెండుతానంబు
లును, త్రిస్వరప్రస్తారంబునందు నాఱుతానములును, జతుస్స్వరప్రస్తారంబు
నందు నిరువదినాల్గుతానంబులును, బంచస్వరంబునందు నూటయిరువది
తానంబులున్ను, షట్స్వరప్రస్తారంబునందు నేడు నూటయిరువదితానంబు
లును, సప్తస్వరప్రస్తారంబునందు నయిదువేలనలువదితానంబును గ్రమం
బొప్ప నేకాదిసప్తతానప్రస్తారంబులయందు జన్మించు నని యిట్లు ఖండమేరు
చక్రంబునం దార్చికాదిసప్తవిధతానప్రస్తారజన్యతత్తానసంఖ్యాక్రమంబులను
బుద్ధిమంతు లెఱింగి వ్యవహరింపవలయు. మఱియు నిట్టిఖండమేరుచక్రంబు
కొని తత్ప్రకారంబున విహితంబు లైనగాథికాదిషట్తానప్రస్తారంబులయందు
వలసినచోట నష్టోద్దిష్టతానోద్ధారక్రమంబు ఖండమేరుప్రథమపంక్తిప్రథమకోష్ఠ
స్థితైకస్వరార్చికతానంబు ప్రధానంబుగా వివరించి తద్జ్ఞులు తెలుపుదురు.
అందు మొదట నుద్దిష్టోద్ధారక్రమంబు తెలియక నష్టోద్ధారక్రమంబు తెలియదు
గావునఁ, దొలుత నుద్దిష్టతానోద్ధారక్రమం బెఱింగించెద. అది యెట్టి
దనిన. 126

గీ॥ తెలియఁ దగుఁదానపంక్తి యుద్దిష్ట మైన
స్వరము లెన్నియొ యన్నిలోష్టములమీఁద
ఒంతియిండ్లను మొద లంటఁ బాదుకొల్ప
వలయుఁ గ్రమముగ, రామభూపాలయనాథ! 127

తా॥ ఇట్టి పద్యార్థం బే వివరించి తెలిపెద. అది యె ట్లన్న 'వేద్య
తానస్వరమితాన్ న్యసే త్తేష్వవలోష్టకాన్' అను న్యాయంబుచేత మొదట

మొదట ద్విస్వరతానం బుద్దిష్టంబైనచో లోష్టద్వయంబును, త్రిస్వరోద్దిష్టంబునకు లోష్టత్రయంబును, చతుస్స్వరోద్దిష్టంబునకు లోష్టచతుష్కంబును, పంచస్వరోద్దిష్టంబునకు లోష్టపంచకంబును, షట్స్వరోద్దిష్టంబునకు లోష్టషట్కంబును; సప్తస్వరోద్దిష్టంబునకు సప్తలోష్టంబును, నిట్లు క్రమంబున నుద్దిష్ట ప్రకారంబున షడ్విధతానంబులకు షడ్విధంబులు గల్గ నున్నలోష్టంబులు ఖండమేరువుపై యడ్డబంతియందుఁ బ్రథమకోష్ఠము మొదలుకొని సప్తకోష్ఠంబులయందు వరుసగా నిలుపవలయు. లోష్టంబు లనగా మృత్తికా శకలంబు లనం బరఁగు, అది గాయినను చణకాదిధాన్యవిశేషంబు లైనను బూర్వోక్తప్రకారంబునఁ బ్రథమపంక్తి సప్తకోష్ఠంబులయం దున్మీలితచాలనప్రకారంబున నుద్దిష్టతానోద్ధారంబు సేయవలయు. తల్లక్షణం బెట్టి దనిన. 128

సీ॥ ఎన్నిస్వరంబుల కిప వగు నుద్దిష్ట
మన్నిస్వరంబుల నమరిపట్టి
మూలక్రమము దానిముందఱ లిఖియించి
యంత యుద్ధార మైనట్టి స్వరము
స్వరసమూలక్రమా త్యస్వరంబులకుం గ్రి
మొదటివి లెక్కింప నుద్ది గుణ్య
నెన్నన దాక్రింద నన్నవచోటికి
సున్న మీఁదటినుండి చూనిపి లోష్ట

మంత్య మాఁగ లబ్ధంబు నవల నుంచి
శిష్ట మెల్లను గ్రమ మని లోష్టసంగ
తాంకములు గూడి యుద్దిష్ట మన్నవ దని
తెలుపఁ దగునయ్య, రామధాత్రీతలేంద్ర! 129

వ॥ వెండియు నిట్టియుద్దిష్టలక్షణపద్యార్థంబె విస్తరించి తెలుపం దలంచి షడ్విధంబు లైనయుద్దిష్టతానోద్ధారక్రమంబులయందు సులభం బైన చతుస్స్వరోద్దిష్టతానోద్ధారణప్రకారం బుదాహరించి చూపెద. అది యెట్టి దనిన, నిట్లు చతుస్స్వరతానం బుద్దిష్టంబుగావునఁ దదనుగుణంబుగా నాల్గు లోష్టంబులు ఖండమేరువునం దూర్ధ్వాధోరూపంబు లైననాల్గుబతులందు మీఁదటియింటిలోన మొదటియింటి ౧ మీఁదఁ దక్కు లోష్టంబు నావలి

మూఁడుసున్నలమీఁద మూఁడు లోష్టంబులును నిల్పుకొని యంతటఁ జతుస్స్వరప్రస్తారంబునందు మగరిస యను నిరువదినాలవయవరోహితానం బుద్దిష్టంబుగా వ్రాసికొని యవ్వలసరిగమపదని యనుసప్తస్వరతానసంపూర్ణ తానంబునందు నాలుతానంబులు ప్రస్తారమూలక్రమముం బై యున్నవి. కావున నదియానుంగాక యుద్దిష్టతానంబున నన్నిస్వరంబులు గలమూలక్రమంబు దాని క్రింద సరిగా వ్రాసి చూడవలయు. కావున నయ్యాకంటిలోనఁ గల్గు సరిగమ యనుచతుస్స్వరమూలక్రమతానంబు మగరిస యను నుద్దిష్టతానంబు క్రింద సమానంబుగా లిఖించి యుద్దిష్టతానంబున నన్నవరూపంబు మూలక్రమంబుకొననుండి మీఁదికి నెంచంగా నావల దై యున్నది. కావున నూర్ధ్వాధోరూపం బైన నాలవబంతిమీఁదియింటి మూఁడవసున్నమీఁది లోష్టంబు నాయింటిక్రింద నాలవయింటికి డించి యందు నిల్పవలయు, అంతే నుద్దిష్టమూలక్రమంబునం దుపలబ్ధం బైనషడ్జంబును నవ్వల వ్రాసికొని మగరి యనునుద్దిష్టంబును గరిగ యనుమూలక్రమంబును ద్రిస్వరంబులు గలుగ సమయంబుగా నిల్పుకొని యుద్దిష్టాంత్యం బైనఋషభంబు మూలక్రమంబు తుదినుండి మొదటికి నెంచఁగా మూఁడవ దై యున్నది కావున నూర్ధ్వాధోరూపం బైనమూఁడవపంక్తిమీఁదిటియింటి రెండవసున్నమీఁది లోష్టంబు నాయింటిక్రింది మూఁడవయింటికి డించి యం దునుపవలయును. ఇట్లుభయతానం బైనఋషభంబును దివిచి మున్నవ్వల వ్రాసినషడ్జంబు వెనుక రిసయని లిఖించి వెండియు మగ యనునుద్దిష్టంబును గమ యని మూలక్రమంబును సమయంబుగా నిల్పుకొని చూచుచో నుద్దిష్టాంత్యం బైన గాంధారంబు మూలక్రమంబునందుఁ గొననుండి మొదటికి నెంచగా రెండవ దై యున్నదిగావున నూర్ధ్వాధోరూపం బైనరెండవబంతిమీఁదటియింటి సున్న మొదటిసున్నమీఁదిటిలోష్టంబును దానిక్రింది రెండవకోష్ఠంబునకుఁ దెచ్చి నిలుపవలయు. ఇట్లుభయతానంబులయందు నుపలబ్ధం బైనగాంధారంబును సంగ్రహించి మున్నవ్వల వ్రాసిన రిసలకు వెనుక గరిస యని వ్రాసి వెండియు మ యని యుద్దిష్టమూలక్రమంబులు సరిగ నిల్పుకొని చూచినచో నుద్దిష్టాంత్యం బైనమధ్యంబును స్థానభేదంబు లేక రెండును సమంబుగా నుండుటం జేసి ప్రథమపంక్తి ప్రథమకోష్ఠప్రథమాంకంబుమీఁదటి లోష్టంబునకుఁ జలనంబు లే కయ్యె. అట్లయిన నుభయత్ర లబ్ధమధ్యంబు లబ్ధం బగ్యొ ననియెంచి యామధ్యమంబును మున్నవ్వల నిలిపినగరిసల వెనుకల వ్రాసి మగరిస యని యుద్దిష్టతానం బెప్పటియట్ల. నేయం దగు. ఇ

ట్లుద్దిష్టతానమాత్రోద్ధారంబునం దెల్లఁ దుదినుండి మొదటికి లోష్టచలనంబు సేయుచు వచ్చి యంతట నిట్లు లోష్టంబు లెక్కిన నాల్గులెక్కలలోఁ బ్రథమ పంక్తి ప్రథమాఙ్కం బొక్కటియును రెండవపంక్తి క్రింది రెండవయింటి లెక్క యొక్కటియును మూఁడవపంక్తిక్రింది మూఁడవయింటిలెక్క నాల్గును నాలవపంక్తిక్రింది నాలవయింటిలెక్క పదునెనిమిదియును గూడని నాల్గు పంక్తులక్రింది నాల్గిండ్ల లెక్కలను లోష్టాక్రాంతంబులు గావున నానాల్గు లెక్కలను గలయఁ గూర్చినచో నిరువదినాల్గగుటం జేసి యీయంతు లెక్కచేసికొని 'లోష్టాక్రాంతాఙ్కసంయోగా, దుద్దిష్టస్య మితి ర్భవేత్' అనెడు న్యాయముచేత మగరిస యనునుద్దిష్టతానంబు చతుస్స్వరప్రస్తారంబునందుఁ గడనవరోహి యైనయిరువదినాలవతానం బగు నని తెలుపం దగు. 130

'శ్లో॥ స్వరా న్మూలక్రమస్యాంత్యా త్పూర్వాఁ యావతిథస్స్వరః
ఉద్దిష్టాంత్య స్థానతిథే కోష్ఠాధో లోష్టకం భవేత్
లోష్టచాలన మంత్యాత్స్యా త్త్యక్త్వా లబ్ధం క్రమో భవేత్
లోష్టాక్రాంతాఙ్కసంయోగా దుద్దిష్టస్య మితి ర్భవేత్'॥ 131

ఈను శాస్త్రన్యాయంబు చేతఁ బూర్వోక్తక్రమంబున నవరోహి యైన చతుర్వింశోద్దిష్టతానం బుద్ధరించుక్రమం బెఱింగించి మఱియును వల్లతుణ క్రమంబున వ్యుత్క్రమంబు లైన యుద్దిష్టతానంబుల నుద్ధరించు ప్రకారం బెఱింగించెద. అది యెట్టి దనిన నాకర్ణింపుము. ఎప్పటియట్ల నాలుగులోష్టంబులు పైబంతి మొదటిళ్లు మొదలుకొని నాల్గిండ్లను సంఘటించి గసమరి యను వ్యుత్క్రమతానం బెన్నవ దని యుద్దిష్టంబుగా వ్రాసికొని దానిక్రింద సరిగమ యని మూలక్రమంబు లిఖించి చూచునప్పు డుద్దిష్టంబుకొన నున్న ఋషభంబు మూలక్రమంబునందుఁ దుద నుంచి మొదటికి నెంచగా మూఁడవదై యున్నది. కావున నూర్ధ్వాధోరూపం బైన నాలవపంక్తి మొదటియింటి నున్నమీఁది లోష్టంబును దానిక్రింది మూఁడవయింటికి డించి యందు నిలుపం దగు. ఇట్లు భయస్థలంబులయందును లబ్ధం బైన ఋషభంబు నవ్వల నెత్తి వ్రాసి పిమ్మట గసమ యను నుద్దిష్టంబును గమ యను మూలక్రమంబును ద్రిస్వరంబులు గల నారెండును నిలుపుకొని చూచుచోట నుద్దిష్టాంత్యం బైన మధ్యమంబు మూలక్రమంబునందు సరిగఁ గొన నున్నది కావున స్థానభేదంబు లే కుండుటం జేసి మూఁడవపంక్తి మీఁదియింట రెండవనున్న

మీఁదిలోష్టంబునకుఁ జలనంబు లే దయ్యె. అట్లైనను నామధ్యమం బుప లబ్ధం బైనట్టుగా నెంచుకొని యాస్వరంబు నుద్దిష్టమూలక్రమంబులయందుఁ ద్రోసి మున్నవ్వల వ్రాసిన ఋషభంబు వెనుక మరి యని వ్రాయునంత గగ యను నుద్దిష్టంబును సగ యను మూలక్రమంబును ద్విసరంబులుగా నిలుపు ............నుద్దిష్టాంత్యం బైన షడ్జంబు మూలక్రమంబులోఁ దుదినుండి మొదటికి నెంచగా రెండవ దై యుండె. కావున ఖండమేరువునందు నూర్ధ్వాధోరూపం బైన రెండవపంక్తి మీఁదటి నున్న మీఁది లోష్టంబు నాసున్న క్రింది రెండవయింటికిం దెచ్చి నిలుపవలయు. ఇట్లు భయత్ర లబ్ధం బైన షడ్జంబును ద్రోసి మున్నవ్వలనుండి సమరులవెనుకను సమరి యని వ్రాసి నిల్పి పిమ్మట గాగ యని యుద్దిష్టముల క్రమంబులు సరిగా నేకస్థం బులుగా నిలుపుకొని చూచుచో నుద్దిష్టంబునకు మొదటిది యైన గాంధా రంబు మూలక్రమంబునందు మొదటిది యై సరిగా నున్నది. కావున నా మొదటిపంక్తి మొదటింట మొదటిలోష్టంబు చలింపక యున్న గాంధారం బుభయత్ర లబ్ధంబయ్యె నని తలంచి యీ రెండు దిక్కులయందు నా స్వరంబు ద్రోసి మున్నవ్వల లిఖించిన సమరులవెనుక గసమరి యని యుద్ది ష్టం బెప్పటి యట్టున వ్రాయం దగు. ఇట్లు తుదినుండి మొదటికి లోష్టంబు చాలనంబు సేయుచు వచ్చి యంతట లోష్టాక్రాంతంబు లైన యిండ్లు నాల్గు పంక్తులలో నుండు డిండ్లు గావున నందులో మొదటిబంతి ప్రథమకోష్ఠాంకం బొక్కటియును రెండవపంక్తి నున్న క్రింది రెండవయింటిక్రింద నొక్కటి యును, నాలవపంక్తి నున్న క్రింద మూఁడవయింట పంద్రెండును నీ మూఁ డిండ్ల లెక్కలును గలయఁ గూర్చినచోఁ బదునాలు గయ్యె. అట్టియాయంతు లెక్క చేకొని గసమరి యను నుద్దిష్టతానంబు చతుస్స్వర ప్రస్తారంబునందుఁ బదునాలవతానం బని తెలుపందగు. నిట్లు వ్యుత్క్రమోద్దిష్టతానోద్ధారణ క్రమం బెఱింగించితి. ఇత్తెఱంగున గాధికాది షట్తానప్రస్తారంబులయందును నిన్ని స్వరంబుల యుద్దిష్టం బొప్పి యన్నిలోష్టంబులు ఖండమేరూపరిపంక్తి యందు నిలుపుకొని యన్నిస్వరంబుల.......... ..బులు వ్రాసికొని యుద్ది ష్టంబునందుఁ దుదనుండి మొదటికి నడుచుచు మూలక్రమంబునందుఁ గొన నుండి మొదటికి నెంచుచు స్వరం............దని తెలుపుచు లబ్ధత్యాగ శిష్టక్రమంబులు సేయుచుఁ దుద నున్న మీఁదినుండి లోష్టచాలనంబు మొద టికిఁ జేయుచుఁ బ్రథమాజ్కంబు విడువక లోష్టక్రాంతకోష్ఠాంకంబు లన్నియుఁ గలయం గూడి యుద్దిష్టం బెన్నవదని తత్సంఖ్యఁ దెలుపుచు ని

ట్లాడవసుంపూర్ణాది స్వరప్రస్తారోద్దిష్టతానోద్ధరణ క్రమానుగుణంబుగా నష్ట తానోద్ధరణప్రకారం బెఱింగించెద. వినుము! తల్లక్షణం బెట్టి దనిన. 132

శ్లో॥ స్థైః గంకై ర్నష్టసంఖ్యా సా కాలైకాఙ్కసమన్వితా
తేషు లోష్టం క్షిపేన్మూలలోష్టస్థాన మిదం భవేత్

ఇట్లను శ్లోకార్థంబు గలిగిన నష్టతానోద్ధారణ లక్షణపద్యం బెట్టి దనిన. 133

సీ॥ మూలికైకాంకసమన్వయస్థితిఁ గన్న
నేయంకములచేత నెఱుఁగవచ్చు
నష్టతానము సంఖ్య నలు వొప్ప నందుల
మీఁదటి సున్నలమీఁద లోష్ట
ములు డించి నిలిపి సున్నలనుండి నష్టతా
న స్వరస్థాన మెన్నంగఁ గ్రింద
నేనవయింటను నింపొందు లోష్టంబు
లన్నవస్వరము క్రమాంతిమస్వ

రంబుదగ్గఱనుండి పూర్వాన్య కెన్న
నష్టతానాఖ్య మగుఁ(చు లబ్ధంబు) విడుచు
టదియుగాఁ దొంటిగతి నిట్టులైన నష్ట
తాన మెఱుగంగఁ దగు, రామధారుణీంద్ర! 134

వ॥ ఇది నష్టతానోద్ధారలక్షణం బగు ఈయర్థంబు విస్తరించి స్పష్టంబుగా వివరించెద. ఎట్లన్న, నెన్ని స్వరంబులతానంబునడిగిన నన్ని లోష్టంబులు ఖండమేరువు పైబంతియం దన్ని యిండ్లయందు మొదటినుండి నిల్పి, యంత నాప్రథమపంక్తిప్రథమకోష్ఠగికంబుతోఁగూడ నెన్ని యిండ్లనున్న యంకెలచేత నష్టతానసంఖ్య వచ్చు నన్నియిండ్ల యంకెలయందు నాపంక్తులమీఁదిటి యిండ్ల నున్నయామీఁది లోష్టంబులు డించి తెచ్చి యందుల నిలిపి మీఁద సున్న యున్నయిండ్లు మొదలుకొని క్రింద లోష్టంబు లున్నయిండ్లఁ గనుఁ గొని యెంచుకొన్నచో మీఁది సున్నలయొద్దనుండి క్రింద నెన్నవయింటి లోష్టం బున్నదియో యన్నవస్వరము మూలక్రమాంత్యస్వరము దగ్గఱ

నుండి మొదటికి నెంచగా నచ్చోటఁ గన్పట్టునదియె నష్టతానాద్యస్వరూపం బై చెలు వొందు. ఇట్లు చూచుచో లబ్ధంబు విడుచుటయును శేషంబు క్రమంబు సేయుటయును సున్నమీఁదిటి లోష్టంబు చేరింపక యున్న మూల క్రమాంత్య స్వరంబును నష్టతానాంత్యస్వరంబును సమం బని యెంచుట యును నిదియెల్ల నుద్దిష్టతానోద్ధారణంబునందునుంబోలె దీనియందును దెలియవలయు. ఇట్లు తెలియ నేర్చినచో నష్టతానసంఖ్య నెఱుంగవచ్చు. ఇదియునుం గాక నష్టతానసంఖ్యకు సందేహంబు గలిగినచో మొదట నుద్దిష్ట తానోద్ధారణంబు గావించు. నీయాయుద్దిష్టతానసంఖ్యాప్రకారంబున నన్ని బంతులయిండ్లయందుఁ గ్రింద లోష్టంబులుండు. నయ్యధిష్ఠితతానస్థాన లోష్టంబులే గుఱిచేసికొని నష్టతానం బుద్ధరించి తత్సంఖ్యాక్రమం బెఱిం గింపవలయు. నది యొక్కసంప్రదాయం బగు. ఇదియునుంగాక లెక్కలు గూర్చుచోట నొక్కొక్కబంతికి నొక్కయింట లెక్కగా నమరి యొక్క యింట నొక్కటి గాకయుండు, ఇది యొక్కసంప్రదాయంబు దీని నెఱుంగ వలయు. ఇదియునుంగాక యుద్దిష్టతానోద్ధారణంబు నష్టతానోద్ధారణకారణం బనియును నారెంటికిఁ బ్రథమకోష్ఠాంకంబైన ప్రథమతానంబు మూలకారణం బనియు నిది యొక్కసంప్రదాయంబు. దీని నెఱుంగవలయు. ఇట్టిక్రమంబునఁ జతుస్స్వర ప్రస్తారంబునందు నష్టతానోద్ధారణం బుదాహరించెద. అది యెట్టి దనినఁ జతుస్స్వరప్రస్తారతానంబులయందు నిరువది నాలవతానం బెట్టి దని నచో ఖండమేరూర్ధ్వాధఃపంక్తు లేడింటిలో నాలుస్వరంబులతానంబునకు నాల్గు బంతుల లెక్కలు గూడవలయు. కావున నాలవబంతికిందినాలవయింటి పదునెనిమిదియును, మూడవబంతిక్రింది మూఁడవయింటి నాల్గును, రెండవ బంతిక్రింది రెండవయింటి యొక్కటియును, మూలాఙ్కం బొక్కటియును గూడ నాల్గుబంతులక్రింది నాల్గిండ్ల లెక్కలు కలియఁ గూర్చినచో నిరువది నాల్గయ్యె. అట్టినాల్గిండ్లును నష్టతానస్వరస్థానంబు లని యెంచి యాబంతుల మీఁదిటి సున్నల మీఁదిటి లోష్టంబులు తిరుగఁ గ్రిందికి దించి యానష్టతాన స్వరస్థానంబులయందు నిలిపి తదనంతరం బా సరిగమ యను మూలక్రమంబు సరిగా లిఖయించి తుదినుండి మొదటికిఁ జూచుతఱి నాలవబంతి సున్న మీఁదటి లోష్టం బా క్రిందటి నాలవయింట నున్నది కావున, మూలక్రమంబు తుదినుండి మొదటికి నెంచఁగా నాలవ దైన షడ్జంబు నష్టతానాంత్యస్వరం బని యెంచి యాషడ్జంబు మూలక్రమంబునందుఁ ద్రోసి యవ్వల వ్రాసి శేషంబును రిగమ యనుమూలక్రమంబు చేసికొని చూచుచో నంత

మూఁడవ బంతిసున్న మీఁది కోష్ఠం బా క్రిందిమూఁడవయింట నున్నది గావున, మూలక్రమంబునందుఁ దుదినుండి మొదటికి నెంచఁగా మూఁడవ దైన ఋషభంబు నష్టతానతృతీయస్వరం బని యెంచి యా ఋషభంబు నచ్చటఁ ద్రోసి మున్నవ్వల నుంచిన షడ్జంబువెనుక రిస యని వ్రాసి శేషంబు రిమ యనిక్రమంబుచేసి యంత రెండవబంతిసున్న మీఁది లోష్టంబు క్రింద రెండవయింటనున్నది గావున, మూలక్రమంబునందు న ట్లెంచఁగా, రెండవ దైన గాంధారంబు నష్టతానద్వితీయస్వరం బని యెంచి యది యెత్తి మున్ను వ్రాసిన నిరిసలవెనుక సరిగ యని వ్రాసి మాను శేషస్వరంబు క్రమంబుచేసి మూలాంత్యంబు మీఁదిటి లోష్టాంకంబు చలింప కుండుటం జేసి మూలక్రమాంత్యం బైనమధ్యమంబున నష్టతానాదిమం బై సమానం బయ్యె నని యెంచి యది యెత్తి...యును వ్రాసినస్వరంబులవెనుక మగరిస యని నష్టతానంబు వ్రాసి స్వరాంతరప్రస్తారంబునందుఁ గుఱుమ నవరోహి యైన యిరువది నాలవది యైననష్టతానంబు పుట్టు నని యెఱింగింపవలయు. మఱియు నిది యవరోహినష్టతానోద్ధారక్రమం బగు. ఇంక వ్యుత్క్రమనష్ట తానోద్ధారణక్రమం బెఱింగించెద. ఎట్లన్నఁ జతుస్స్వరప్రస్తారంబునందుఁ బది యాఱవతానంబు గన్పట్ట దని యెట్టి దని యడిగినచో నాల్గుబంతులలెక్కలు గూడవలయు గావున, నరియుసుంగాక యొకబంతికి నొకయింటలెక్క గాని వేఱొక్కయింటిలెక్క రాదు గావున, నందులో నాలవయూర్ధ్వపంక్తిపైనున్న యింటిక్రింది మూఁడవయింటిపంద్రెండును మూఁడవ పంక్తి మీఁది సున్నక్రింది రెండవయింటిరెండును రెండవపంక్తిసున్నక్రింది రెండవయింటియొక్కటి యును మూలాంకం బొక్కటియును గూడ నాల్గుబంతులనాల్గిండ్లలెక్కలను గలయఁ గూర్చినచో బదియాఱయ్యె. కావున నాల్గుబంతులయందుఁ గలి గిన షష్ఠతానస్వరతానంబులందు నానాల్గుపంక్తులపై నున్నసున్న మీఁది లోష్టంబులక్రిందికి డించి యుంచి సరిగమ యనుమూలక్రమంబు నిల్పి మీఁది నుంచి క్రిందికి నెంచఁగా నాలవబంతిసున్న కిందికి మూఁడవయింటను లోష్టం బున్నదిగావున మూలక్రమంబు తుదినుండి మొదటి కెంచగా నందులో మూఁడవ దైనఋషభంబు నష్టతానంత్యస్వరము నిలిపి యది ఎత్తి యివ్వల వ్రాసి శేషంబు సగమ యని క్రమంబుచేసి చూచుచో నంతట మూఁడవ బంతిసున్నక్రింద రెండవయింటిలోష్టం బున్నదిగావునమూలక్రమంబులోఁ దుదినుండి మొదటికి నెంచఁగా రెండవ దైనగాంధారంబు నష్టతానతృతీయ స్వరం బని యెంచి యది యెత్తి మున్నవ్వల వ్రాసి యుంచినఋషభంబు

వెనుక గరి యని వ్రాసి శేషంబు మా యని క్రమంబు చేసి చూచుచో మొదటిబంతి మొదటింటిలోష్టంబు చలింప కున్నది గావునమూలక్రమంబు నందలి మొదటిమధ్యంబు నష్టతానంబునకు మొదటి దైనమానం బయ్యెనని యెంచి యామధ్యంబులు మునుపటి సరులవెనుకను మగసరి యని వ్రాసి యిదిచతుస్స్వరప్రస్తారంబునందుఁ బదియాఱవ దైననష్టతానం బని యెఱింగి యిట్లు వ్యుత్క్రమనష్టతానస్వరంబు లెఱింగింపవలయు. ఇట్లు పంచస్వరప్రస్తారాదులయందును గ్రమంబున నష్టతానస్వరంబు లెఱింగింపఁ దగు. అది యె ట్లన్నఁ బంచస్వరప్రస్తారంబునందుఁ బదియవ తానం బెట్టి దని యడిగినచో నాడవనష్టతానంబునందుఁ గలిగినపంచస్వరంబులకు ఖండమేరువునందు నేడు బంతులయిండ్లుఁ గూడవలయును గావున, నందులో నాలవ్వబంతి మూఁడవ యింటిపంౘెండును మూడవబంతిసున్నక్రింది రెండవయింటి రెండును మూలాంకం బొక్కటియును గూడి యిట్లే నీ మూడుబంతులయందును మూఁడిండ్ల లెక్కలు గూర్చినచోఁ బదియు నయ్యెఁ గావున నాపై బంతి నైదిండ్లయందును గలిగిన లోష్టములలోన నాలవబంతిమీఁ సున్న మీఁదిటి లోష్టంబు దానిక్రింది మూడవయింట నిల్పి, మూడవబంతి సున్నమీఁది లోష్టంబు నాక్రింది రెండవయింట నిల్పి యయిదవబంతిసున్న మొదటి లోష్టంబును బ్రథమమూలకోష్ఠంబుమీఁది లోష్టంబును జలింపం జేయక యిట్లు మూలాంకంబుతోఁ గూడ లోష్టంబుక్రిందఁ దక్కోష్ఠంబులు మూఁడును నష్టతానసంఖ్యాతానంబు లని యెంచి యంతట సరిగమపధ యను మూలక్రమంబు వ్రాసికొన మున్ను నిలిపిన నష్టతానపంచస్వర స్థానంబులమీఁది కోష్ఠంబులు తుదినుంచి మొదటికి నెంచి చూడఁగా నైదవబంతిసున్న మీఁదటిలోష్టంబు క్రిందికిఁ జలింపకుండుటంజేసి మూలక్రమాంతం బైన పంచమస్వరంబు నష్టతానాంతిమస్వరం బైనమానం బగు నని యెంచి యట్లు లబ్ధం బైనపంచమంబును మూలక్రమంబునఁ ద్రోసి యివ్వల వ్రాసి శేషంబు సరిగమ యని క్రమంబు చేసికొని చూచుచో నాలవబంతిమీఁదిసున్నమీఁది లోష్టంబు దానికి మూఁడవయింట నున్నది గావున, మూలక్రమంబు ద్రోసి యీవల వ్రాసి శేషంబు తుదినుండి మొదటికి నెంచఁగా నందులోమూఁడవ దైనబుషభంబు నష్టతానచతుర్థస్వరం బౌనని యెంచి యని యెత్తి మున్నవల నుంచినఁ బంచమంబునకు వెనుక రిష యని వ్రాసి శేషంబు సగమా యని క్రమంబుచేసి చూచుచో మూఁవడబంతిసున్నమీఁది లోష్టంబుక్రింద రెండవయింట నున్నది గావున, మూలక్రమం బెన్నగా నందులో రెండవ

మైనగాంధారంబు నష్టతానతృతీయస్వరం బౌ నని యెంచి లబ్ధం బైనగాంధారంబును మున్నువల వ్రాసి సరిపలవెనుక గరిపా యని వ్రాసి శేషంబు సమా యని క్రమంబు చేసికొని మీఁదినుంచి క్రింది కెంచుచో మూఁడవ బంతినున్న మీఁది లోష్టంబు చలింపకుండుట జేసి మూలక్రమం బెన్నఁగా నందులో నంతిమం బైనమధ్యమంబు షష్ఠస్థానద్వితీయస్వరం బై సమానం బయ్యె నని యెంచుకొని యట్లయినను లబ్ధం బైనమధ్యమంబునుమూలక్రమంబున ద్రోసి మునుపటిగరిపల వెనుక మగరిపని వ్రాసి శేషం బైనషడ్జంబును గ్రమంబు చేసికొని చూచుచో మూలాంకంబుమీఁదిలోష్టంబు కదలకుండుటం జేసి మూలక్రమాదిక్రమం బైనషడ్జంబు నష్టతానాదిమం బైన... నం బయ్యె నని తలంచియా షడ్జంబు నెత్తి మున్నువలె వ్రాసి యుంచిన మగరిపల మొదటను సమగరిపా యని వ్రాసి యిట్లు కనిపట్టిన యాడవ తానంబు పంచస్వరప్రస్తారంబునందు నష్టం బైనపదియేనవతానంబు నష్టతాన స్వరంబు లెఱింగింపవలయు. ఈ క్రమంబున షాడవసంపూర్ణాదిప్రస్తారంబుల యందు నష్టతానోద్ధారంబు సేయవలయు. ఇట్లు ఖండమేరుప్రకారంబున నార్చికతానప్రస్థానంబు గా నుద్దిష్టతానోద్ధారంబు లొనరింపవలయు నని గాయకాగ్రణు లుదాహరింతురు. ఇట్లు సలక్షణంబుగా ప్రస్తారనిరూపణంబును ఖండమేరుచక్రోద్ధారక్రమంబును, నుద్దిష్టనష్టతానోద్ధారణక్రమంబును సవిస్తరంబుగాఁ గ్రమంబు గావించి మఱియును సులబోధాకరం బై సకలజనలక్ష్యం బై విద్వద్గాయకజనాభిజ్ఞేయం బై వెలయునట్లు గాఁ బ్రస్తారయోగ్యాధికారి షడ్విధతాన ప్రత్యేకప్రభేదసంఖ్యాజ్ఞానసాధకం బైన స్వరప్రస్తారక్రమంబును దాదృశప్రస్తారజన్య నష్టోద్దిష్టతానోద్ధార ప్రథమసాధనం బై లిఖించి చూపెద. అది యెట్టి దనిన, అందు మొదట గాధికసామిక స్వరాంతరతానప్రస్తారంబులు మూఁడును క్రమంబుగా లిఖించి లక్ష్యంబు చూపెద. ఎట్లనిన.

సరి । రిస । సరిగ । రిసగ । సగరి । గసరి । సరిగమ । రిసగమ । స
గరిమ । సగరిమ । రిగసమ । గరిసమ । సరిమగ । సరిగమ । మసరిగ । రిమ
సగ మరిసగ । సగమరి । గసమరి । సమగరి । మసగరి । గమసరి । మగసరి ।
రిగమస గరిమస । రిమగస మరిగస । గమరిస । మగరిస । సరిగమప । రిసమ
గప । సగరిమప । రిగసమప । గరిసమప । సరిగమప । రిసగమప । సమరిగప ।

మసరిగప । రిమసగప । మరిసగప । సగమరిప । గసమరిప । సమగరిప । మస
గరిప । గమసరిప । రిగమసప । రిమగసప । మరిగసప । గమరిసప । మగరిసప ।
సరిగమప । రిసగమప । సగరిమప । గసరిమప । రిగసమప । గరిసమప । సరిప
గమ । రిసపగమ । సపరిగమ । పసరిగమ । రిపసగమ । పరిసగమ । సగపరిమ ।
గసపరిమ । సపగరిమ । పసగ మ ॥ గపసరిమ । పగసరిమ । రిగపసమ । గరిప
సమ । రిపగసమ । పరిగసమ । గపరిసమ । పగరిసమ । సరిమపగ । రిసమపగ ।
సమరిపగ । మసరిపగ । రిమసపగ । మరిసపగ । సరిపమగ । రిసపమగ । సపరిమగ ।
పసరిమగ । రిపసమగ । పరిసమగ । సమపరిగ । మసపరిగ । సపమరిగ । పసమరిగ ।
మపసరిగ । పమసరిగ । రిమపసగ । మరిపసగ । రిపమసగ । పరిమసగ । మపరి
సగ । పమరిసగ । సగమపరి । గసమపరి । సమగపరి । మసగపరి । గమసపరి ।
మగసపరి । సగమపరి । గసమపరి । సపగమరి । పసగమరి । గపసమరి । పగసమరి ।
సమపగరి । మసపగరి । సపమగరి । పసమగరి । మపసరిగ । పమసగరి । గమప
సరి । మగపసరి । గపమసరి । పగమసరి । గమపసరి । పగమసరి । మపగరిస ।
పమగసరి । రిగమపస । గరిమపస । రిమగపస । మరిగపస । గమరిపస । మగరి
పస । రిగమపస । గరిపమస । రిపమగస । పరిగమస । గపరిమస । పగరిమస ।
రిమపగస । మరిపగస । రిపమగస । పరిమగస । మపరిగస । పమరిగస । గమప
రిస । మగపరిస । గపమరిస । పగమరిస । మపగరిస । పమగరిస ।——

ఇట్లు గాధికాదిప్రస్తారంబు లాఱింటిలోన గాధికప్రస్తారంబునందు రెండు తానంబులు, సామికప్రస్తారంబునందు ౬ తానంబులు, స్వరాంతర ప్రస్తారంబునందు ౨౪ తానంబులును,ఔడవప్రస్తారంబునందు ౧౨౦ తానంబులును గల్గ ప్రథమతానావరోహితానంబులు గాఁ దదవరోహిస్వరాంతము లొక్కటొక్కటి రెండు రెండును నాలు నాలును ౨౪ నిరువదినాల్గును నిట్లు గాధికాదిప్రస్తారంబు లిఖించితి తక్కిన షాడవసంపూర్ణప్రస్తారంబులు విస్తారంబు లని లిఖింపఁగూడని వయ్యె. బుద్ధిమంతు లీరీతిని నా రెండు ప్రస్తారంబులును వ్రాసి చూడవలయు. మఱియు నష్టోద్దిష్ట తానోద్ధారమూలం బైన ఖండమేరుచక్రంబు లిఖించి చూపెద. అది యెట్టి దనిన.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ౧ | ౦ | ౦ | ౦ | ౦ | ౦ | ౦ |
| | ౧ | ౨ | ౬ | ౨౪ | ౧౨౦ | ౭౨౦ |
| | | ౪ | ౧౨ | ౪౮ | ౨౪౦ | ౧౪౪౦ |
| | | | ౧౮ | ౭౨ | ౩౬౦ | ౨౧౬౦ |
| | | | | ౯౬ | ౪౮౦ | ౨౮౮౦ |
| | | | | | ౬౦౦ | ౩౬౦౦ |
| | | | | | | ౪౩౨౦ |

ఈక్రమంబున ఖండమేరుచక్రంబు లిఖించి యీక్రమంబునందు పైబంతి సప్తకోష్ఠంబులందును వేద్యతానస్వరసంఖ్యానురూపంబులైనలోష్టంబులు ప్రథమకోష్ఠంబు మొదలుకొని తుదిదనుక నిల్పుకొని షడ్విధప్రస్తారంబులలో నెట్టిప్రస్తారంబునందు నుద్దిష్టనష్టోద్ధారంబు సేయవలయు, నట్టిప్రస్తారంబునందు ప్రథమతానంబున మూలక్రమంబుగా సంఘటించి ఖండమేరుమార్గంబునం దత్ప్రథమకోష్ఠాంకప్రధానంబులైనయుద్దిష్టనష్టోద్ధారంబులు పూర్వోక్తక్రమంబున బుద్ధిమంతులు గావింపవలయు. నిట్లు ప్రస్తారఖండమేరుచక్రంబు లిఖించి లక్ష్యంబు చూపితి. ఇత్తెఱంగున నిరూపితంబులైనయార్చికాదిసప్తతానంబులోన నష్టోద్దిష్టతానసాధనమాత్రప్రయోజనకంబైనయార్చికతానంబు దక్కఁ దక్కినగాథికాదిప్రస్తారయోగ్యంబు లాటింటిలోన గాథికసామికస్వరాంతరతానంబులు మూఁడును గేవలప్రస్తారమాత్రప్రయోజనంబులై యుండుఁగాని రాగరూపంబులై గానయోగ్యంబులై యుండుట సంఘటింపదు. మిగిలినయౌడవషాడవసంపూర్ణతానంబులు ప్రస్తారయోగ్యంబు లయ్యును గేయార్హంబులై జనమనోరంజకంబు లగుటం జేసి దేశమార్గక్రమంబున నానారూపంబులై నిఖిలజనపరిగ్రాహ్యంబు లయ్యె నని తెల్పిన(నివియ)ట్టియౌడవషాడవసంపూర్ణతానరూపంబులైనత్రివిధరాగభేదంబులు సవిస్తారంబుగా నెఱింగింపు మని యడుగుటయును,

— గద్య —

ఇది శ్రీమద్రామభద్రభద్రాయిత కరుణాకటాక్షవీక్షణసంలబ్ధసారస్వతవిచిత్ర పోలూరిరోబయామాత్యపుత్ర సకలసజ్జనవిధేయ గోవిందనామధేయప్రణీతంబైన 'రాగతాళచింతామణి' యను సంగీతశాస్త్రప్రబంధంబునందు గ్రామత్రయలక్షణంబును, గ్రామద్వయజన్యచతుర్దశమూలమూర్ఛనా

లక్షణనిరూపణంబును, తన్నామధేయాదివివరణంబును, శుద్ధక్రమమూర్ఛనా విశదీకరణంబును, చతురశీతిశుద్ధతానస్వరూపప్రతిపాదనంబును, తదీయయజ్ఞనామకథనంబును, నార్చికగాథికసామిక స్వరాంతరౌడవషాడవ సంపూర్ణాది సప్తవిధవ్యుత్క్రమకూటతానలక్షణంబును, తత్ప్రస్తారతానసంఖ్యా నిర్ణయంబును, స్వరప్రస్తారలక్షణంబును, ఖండమేరు నష్టోద్దిష్టతానోద్ధారస్వరూపోపపాదనంబును, దాదృశప్రస్తారఖండమేరు చక్రలేఖనలక్ష్యవిలసనంబు నన్నది తృతీయాశ్వాసము సంపూర్ణము.

ఇది

తృతీయాశ్వాసము

# చతుర్థాశ్వాసము

క॥ శ్రీ కమలాసన వందిత!
కాకుత్స్థకులాబ్ధిచంద్ర! కరుణాసాంద్రా
లోకస్తుత! దానవహర!
శ్రీకాంత! గుణాభిరామ! శ్రీరఘురామా! 1

సీ॥ అవధరింపుము! షాడవౌడవ సంపూర్ణ
రాగలక్షణము శ్రీరాగమునకుఁ
దెలుపంగఁ దలఁచి యుఁ దొలుతఁ దత్తద్రాగ
మూలంబు లగురాగమేళనములు
వివరించి తెల్పెద వెలయు నేరాగంబు
ముఖ్యమై యేమేలమున మెలంగు
నారాగనామము నామేళముల కెల్ల
దేశభాషావ్యవస్థితము లగుచు

నమరుఁ దాదృశరాగమేళముల నిపుడు
మొదట నిర్దేశ మొనరించి ముఖ్యలక్ష
ణంబు లటుమీఁదను యథాకృతంబుగాఁగఁ
దెలియ వివరింతు, రామధాత్రీతలేంద్ర! 2

వ॥ అట్టి రాగోద్దేశక్రమం బెట్టి దనిన. 3

సీ॥ రాగమేళములలో రహిం కెక్కు మొదటిదై
యాముఖారీమేళ మమర నవల
మాళవగౌళకమేళ మనంగ శ్రీ
రాగమేళంబు సారంగనాట
మేళము హిందోళమేళము శుద్ధరా
మక్రియామేళంబు మఱియు నవల
దేశాక్షిమేళంబుఁ దిన్నని కన్నడ
గౌడమేళంబును ఘనతఁ గాంచు

శుద్ధనాటయు మేళ మై సొబగు మీాఱు
నాహరీ మేళ మనగఁ జెల్వొందు నిట్లు
మేళదశకంబు విలసిల్లు మీాసరముగ
లాలితౌదార్య! రామభూపాలవర్య! 4

సీ॥ నాదరామక్రియా నవమేళశుద్ధవ
రాళికామేళము లోలి మెఱయు
లలి నొప్పు రీతిగౌళకమేళము వసంత
భైరవిమేళ కేదారగౌళ
మేళ హేజిజ్జికామేళసామవరాళి
కామేళములు చాలఁ గ్రాలు నవ్వ
లను రేవగుప్తిమేళంబు సామంతమే
ళంబు కాంభోజిమేళంబు వెలయుఁ

బదియు మేళంబు లి ట్టరయ్యేఁ బదియు నవియు
నివియుఁ గూడఁగ మేళము లిరువదయ్యె
వరుస నీరాగమేళాళి వలనఁ గలిగె
రాగవర్గము, రామభూరమణ! వినుము. 5

క॥ ఆవల నీ వింశతి మే
లావలి వరలక్షణంబు లావలియామే
ళావలి భవ నానారా
గావళి వివరింతుఁ దెలియు మవి, రామనృపా! 6

గీ॥ శుద్ధసప్తస్వరంబులుఁ జొనుప శుద్ధ
మేళ మనఁగ ముఖారికామేళ మొప్పఁ
గలిగె నందు ముఖారియు గ్రామరాగ
చయముకొమ్మయు, రామభూజనవరేణ్య! 7

వ॥ ఇది ముఖారిమేళలక్షణం బగు. ఇంక మాళవగౌళమేళలక్షణం
బెట్టి దనిన. 8

సీ॥ శుద్ధ షడ్జర్షభ శుద్ధమధ్యమములు
శుద్ధపంచమములు శుద్ధధైవ
తంబును జ్యుతమధ్యమం బైనగాంధార
మునుచ్యుతషడ్జకమనునిషాద
మునసనిట్లు శుద్ధంబు లైదుస్వరంబులు
వికృతస్వరంబులు వెలయ రెండుఁ
గూడ సప్తస్వరకూటంబు విలసిల్లి
మాళవగౌళక మేళ మమరుఁ

క్రమముగా నిట్టిమాళవగౌళ మేళ
మున జనించినరాగసమూహ మిప్పుడు
తెల్లముగ నుగ్గడించెద నెల్లజనులు
తెలియవలయును, రామధాత్రీతలేంద్ర 9

సీ॥ మేళముఖ్యమయిన మాళవగౌళయు
లాలితలలితాఖ్యబౌళికములు
సౌరాష్ట్రి యనఁగ గుజ్జరి యన మేచక
గౌళి యన ఫలమంజరి యనంగ
మఱియు గుండక్రియ మఱి సింధు రామక్రి
యనఁగ ఛాయాగౌళి యనఁ గురంజి
కన్నడబంగాళకము లన మంగళ
కైశిక మలహరుల్ గలయ నిట్లు

రమ్యనామము లెనసినరాగచయము
మొదలుగాఁ గొన్నిరాగము లుదయ మయ్యె
లలితమాళవగౌళమేళంబునందుఁ
దెలియఁ దగు నయ్య, రామభూవలయనాథ 10

వ॥ శ్రీరాగమేళం బెట్టి దనిన 11

సీ॥ శుద్ధషడ్జక మాది సొబ గొందుపంచశ్రు
తులు గల్గుఋషభంబుదొరయు నవల
గణన సాధారణగాంధార మవ్వల
శుద్ధపంచమమును శుద్ధమధ్య
మమును బంచశ్రుతుల్ మలయుధైవతమును
గైశికాఖ్యనిషాదక మ్మనంగ
మూఁడు శుద్ధస్వరంబులు నాల్గు వికృత
స్వర లిట్లు సర్వస్వరసముదయము

వెలయ శ్రీరాగ మేళంబు చెలువ మమరు
నిట్టి మేళంబునందు రచించినట్టి
రాగముల నేర్పరింతు సరాగము గను
రామభూపాల! జగదేకరమ్యశీల! 12

సీ॥ మేళప్రధాన మై మీఱు శ్రీరాగంబు
భైరవి గౌడియుఁ బరఁగు నవల
మఱియు ధన్యాసియు మఱి శుద్ధభైరవి
వేళావళియన వెలయుచుండు
మాళవశ్రీయును మే లైనశంకరా
భరణ మాంధోళియుఁ బరఁగ దేవ
గాంధారి యనఁగఁ జక్కని మధ్యమాదియు
ననఁ గల్గు, నేకాదశాఖ్య లమరు

రాగచయ మాది గాఁ గొంతరాగనికర
మాల జనియించె శ్రీరాగ మేళమునను
దశరథేశ్వరపుత్ర! సీతాకళత్ర!
శుకమునిస్తోత్ర! శ్రీరామ! శుభచరిత్ర! 13

వ॥ సారంగనాటక మేళలక్షణం బెట్టి దనిన. 14

గీ॥ పంచశ్రుతులు గల్గి మించినఋషభంబు
శుద్ధషడ్జంబును శుద్ధమధ్య
మ మనంగ శుద్ధపంచమము పంచశ్రు
తులు గల్గు ధైవత మలరు నవల
చ్యుతషడ్జకనిషాద మొగి చ్యుతమధ్యమ
గాంధార యనఁగ నిత్యంబు గాఁగ
వికృతస్వరంబులు వెలయు నాలుగు మూఁడు
శుద్ధస్వరంబులు సొబగు మీఱ

నిట్లు సప్తస్వరంబుల నింపు మీఱె
మెఱయు సారంగనాటాఖ్యమేళ మెపుడు
దానిరాగములు గల్గె దాని నెల్లఁ
దెలియఁజేసెద, రామధాత్రీతలేంద్ర! 15

సీ॥ మేళముఖ్యంబుగా మెలఁగెడ సారంగ
నాటయు సావేరి మేటియనుచు,
మీఱిన సారంగభైరవి యును నట
నారాయణి యనంగ సార మైన
శుద్ధవసంతంబు సొంపిల్లుపూర్వగౌ
ళియును గుంతల వరాళియును భిన్న
షడ్జనారాయణీచారురాగద్వయం
బాదిగా నవసంఖ్య నమరు నాట్య

రాగములు కల్గెఁ గొన్ని సారంగనాట
మేటిమేళంబునందు నేర్పాటు మెఱసి
యమితసౌందర్యచర్య! హేమాద్రిధైర్య!
విభవగుణధుర్య! రామభూపాలవర్య! 16

వ॥ హిందోళమేళలక్షణం బెట్టిదనిన. 17

సీ॥ శుద్ధషడ్జస్వరశుద్ధపంచశ్రుతుల్
గల్గినఋషభంబు క్రమము మీఱఁ
సాధారణాహ్వాయచారుగాంధారంబు
మఱి శుద్ధపంచమమధ్యమములు
చూపట్టు నవ్వల శుద్ధధైవతముక్కై
శికినిషాద మనంగఁ, జెలగునిట్లు
శుద్ధస్వరంబులు, సొరిదినాల్గును మూఁడు
వికృతస్వరంబులు వెలయుకతన

విదితసప్తస్వరంబు లివ్విధిని నమరఁ
జారుహిందోళమేళ ముదార మగును
నందు జనియించు రాగము ల వచింతు
లలితగుణయూథ! రామభూవలయనాథ! 18

సీ॥ శ్రీరాగమేళలక్షితలక్ష్యముం జూడ
హిందోళమేళస మేత మగుచుఁ
బొలుపొందు నైనను బొందుగా నొకవిశే
షంబు హిందోళమేళంబునందుఁ
జూపట్టు నెట్లన్న శుద్ధధైవత మందుఁ
గనుపట్టు నెయ్యెడఁ గలయ లేదు
కావున నీలీల ఘన మైన హిందోళ
మేళానఁ గల్గురాగాల వినుము

హిందోళమార్గంబు హింగోళిరాగంబు
భూపాలదివిరాగములు ననంగ
నివియు నాలుగు మొదలు గా నెసఁగుఁ గొన్ని
రాగముల్... రామభూమీంద్రచంద్ర! 19

వ॥ శుద్ధరామక్రియాందోళలక్షణం బెట్టి దనిన. 20

సీ॥ శుద్ధషడ్జంబును శుద్ధర్షభంబును
దగు శుద్ధపంచమధైవతములు
మఱి చ్యుతపంచమమధ్యమమును జ్యుత
మధ్యమగాంధారమహిత మగుచుఁ
జ్యుతషడ్జకనిషాద మొగిఁ గూడ నాలుగు
శుద్ధస్వరంబులు సొరిది మూఁడు
వికృతస్వరంబులు విలసిల్లు నిట్లు స
ప్తస్వరంబులు గల్గి తనరునపుడు

శుద్ధరామక్రియాఖ్యాత మిద్ధగతులఁ
జెలువు గాంచును దన్మేళకులమునందు
సంభవించిన రాగసంచయము నిపుడు
తెలియఁ జేసెద, రామధాత్రీతలేంద్ర! 21

గీ॥ ఆది శుద్ధరామక్రియ యనఁగఁ బాడ
నార్ద్రిదేశియు, దీపక మనఁగఁ గొన్ని
మంజురాగాలు శుద్ధరామాక్రి యార్య
మేళమునఁ గల్గు, రామభూపాల! వినుము! 22

వ॥ దేశాక్షీమేళలక్షణం బెట్టి దనిన. 23

సీ॥ శ్రుతిషట్కఋషభంబు శుద్ధషడ్జంబును
శుద్ధమధ్యమమును శుద్ధపంచ
మమునుఁ బంచశ్రుతి మహితధైవతమును
జ్యుతషడ్జకనిషాదశోభితముగఁ
జ్యుతమధ్యమాహ్వాయ స్ఫురితగాంధారంబుఁ
దనరు నాలుగు వికృతస్వరములు
మూఁడు శుద్ధస్వరంబులు గూడ నీక్రియ
నీ సప్తస్వరములు నెలమిఁ గల్గి

వెలయు దేశాక్షిమేళంబు వికృతము గను
నట్టిమేళంబునందు దేశాక్షి మొదలు
గాఁ గలుగురాగములు కొన్ని గలిగె నయ్య!
రామభూపాల! మహనీయ రమ్యశీల! 24

వ॥ కన్నడగౌడమేళలక్షణం బెట్టి దనిన. 25

సీ॥ శ్రుతు లాఱు గలిగిన శోభితఋషభంబు
శుద్ధషడ్జంబును శుద్ధమధ్య
మము నొగి శుద్ధపంచమమును బంచశ్రు
తియుత ధైవతమును దిరముకొనఁగఁ
గైశికాఖ్యనిషాదకంబును జ్యుతమధ్య
మాఖ్యగాంధారంబు నాల మెలఁగ
వికృతస్వరంబులు వివరింప నాలుగు
మూఁడు శుద్ధస్వరమ్ములు మెలంగ

నిట్లు సప్తస్వరమ్ముల నింపు మిగిలి
లలితకన్నడగౌడమేళంబు వెలయు
నందుఁ గలిగినరాగంబు లభినుతింతు
క్రమము మీఱఁగ, రామభూరమణ! వినుము. 26

సీ॥ దేశాక్షిమేళసంధితలక్షణంబు క
న్నడ గౌళమేళ సన్నద్ధమగుచు
నొకరీతి నైనను నొకభేద మింపొందుఁ
గైశికాఖ్యనిషాదకలన నిచట
నిరవొందఁ గల వన నిటు లొప్పుఁ గన్నడ
గౌళమేళభవరాగములు వినుము
కన్నడగౌళయు ఘంటారవంబును
గ్రమ మొప్పు శుద్ధబంగాళ మనఁగ

దొరయు నవల ఛాయానాట తురకతోడి
వరనాగ ధ్వనియును దేవక్రియాఖ్య
రాగమాది గాఁ గల కొన్ని రాగములకు
జనక మీచ్యుత మగు, రామ జనవరేణ్య! 27

వ॥ శుద్ధనాటమేళలక్షణం బెట్టి దనిన. 28

సీ॥ శుద్ధషడ్జంబును శుద్ధమధ్యమమును
శుద్ధపంచమము షట్ఛ్రుతిక మనఁగ
ధైవతయుగ్మంబు దనరారుచ్యుతమధ్య
మాఖ్యగాంధార సమన్వితము గ
చ్యుతషడ్జకనిషాద మొగి నిట్లు నాలుగు
వికృతస్వరంబులు వెలయు మూఁడు
శుద్ధస్వరంబులు సొంపొందు, నీలీల
సప్తస్వరంబులజాడ గల్గి

శుద్ధనాటాఖ్యమేళంబు సొంపెసంగు
నిట్టి మేళంబునం దుదయించు వినుము
శుద్ధనాటయు మొదలు ప్రసిద్ధమైన
రాగములు కొన్ని, రామభూరమణ! వినుము. 29

వ॥ ఆ హారిమేళలక్షణం బెట్టి దనిన. 30

సీ॥ శుద్ధషడ్జంబును శుద్ధమధ్యమమును
శుద్ధపంచమమును శుద్ధధైవ
తమును బంచశ్రుతుల్ దనరు ఋషభముసా
ధారణాభిఖ్యగాంధార మలర
చ్యుతషడ్జకనిషాదశోభితంబు గ నిట్లు
శుద్ధస్వరంబులు సొరిది నాల్గు
వికృతస్వరంబులు విశ్రుతంబు గ మూఁడు
సప్తస్వరంబు లీజాడ

యాహారిమేళ మిం పొందు నట్టిమేళ
మునను జనియించె నాహారిముఖ్యరాగ

భేదములు కొన్ని సకలసంభోధరవము
లమితగుణధన్య! రామనృపాగ్రగణ్య! 31

వ॥ నాదరామక్రియామేళలక్షణం బెట్టి దనిన. 32

సీ॥ శుద్ధషడ్జంబును శుద్ధమధ్యమమును
శుద్ధపంచమమును శుద్ధధైవ
తము శుద్ధఋషభంబు తగుచ్యుతషడ్జని
షాదంబు సాధారణాది గైన
గాంధార మీరీతిగా నైదు శుద్ధస్వ
రము లొప్పు వికృతస్వరములు రెండు
సప్తస్వరము లిట్లు సంఘటిల్లంగ నాద
రామక్రియా మేళ రాజ మలరు

నిట్టి మేళంబునందుఁ గన్పట్టు వినుము
నాదరామక్రియాముఖ్యనవ్య రాగ
భేదములు కొన్ని గాయకప్రేయములుగ
రామభూపాల! జగదేకరమ్యశీల! 33

వ॥ శుద్ధవరాళిలక్షణం బెట్టి దనిన. 34

సీ॥ చ్యుతషడ్జకనిషాద మొదవంగఁ జ్యుతపంచ
మాఖ్యమధ్యమము చెల్వొందు చుండు
శుద్ధషడ్జర్షభశుద్ధపంచమధైవ
తములును శుద్ధగాంధార మెనసి
తనరార నైదు శుద్ధస్వరంబులు రెండు
వికృతస్వరంబులు వెలయు నిట్లు
సప్తస్వరంబులు సంధిల్లి శుద్ధవ
రాళికా మేళంబు రహిఁ దనర్చు

నట్టి మేళంబునందుఁ జూపట్టు లెపుడు
ముఖ్యశుద్ధవరాళికాముఖ్యరాగ
భేదములు కొన్ని దేశవిభేదములను
రామభూపాల! సంతతరమ్యశీల! 35

వ॥ రీతిగౌళమేళలక్షణం బెట్టి దనిన. 36

సీ॥ శుద్ధషడ్జర్షభశుద్ధగాంధారమ
ధ్యమములు శుద్ధపంచమము నమరఁ
బంచశ్రుతు ల్గలుభవ్యధైవత మొప్ప
గైశికాఖ్యనిషాదకలితము గను
బంచశుద్ధస్వరపరితంబు గా రెండు
వికృతస్వరంబులు గలుగ నిటులు
సప్తస్వరంబుల జాడ గైకొని రీతి
గౌళమేళంబు విఖ్యాతి గాంచు

రీతిగౌళయు మొదలు రీతిగాఁగ
మేళమునఁ బుట్టె యొకకొన్ని మేలు రాగ
ముఖ్యములు సర్వగాయకామోద మొసఁగ
భవ్యగుణసాంద్ర! రామభూపాలచంద్ర! 37

వ॥ వసంతభైరవిమేళలక్షణం బెట్టి దనిన. 38

సీ॥ చ్యుతమధ్యమాహ్వయస్ఫురితగాంధారంబు
కైశికాఖ్యనిషాదంబు మఱియు
శుద్ధషడ్జంబును శుద్ధమధ్యమమును
శుద్ధర్షభంబును శుద్ధపంచ
మము శుద్ధధైవత మమరంగ నైదు శు
ద్ధస్వరంబులు వికృతస్వరత్ర
యం బొప్ప సప్తస్వరాలి కల్గి వసంత
భైరవిమేళంబు పరిధవిల్లు

నిట్టి మేళంబునందు జనించి మించు
భూమిని వసంతభైరవి సోమరాగ
ముఖ్యరాగము లొకకొన్ని శ్లాఘ్యగతుల
రామభూపాల! సంతతరమ్యశీల! 39

సీ॥ శుద్ధషడ్జాన్వితశుద్ధమధ్యమ పంచ
మములు పంచశ్రుతిమహితఋషభ
ధైవతస్వరములు భావింపఁ జ్యుతమధ్య
మాధారగాంధార మవల మఱియుఁ
జ్యుతషడ్జకనిషాద మతికిన నిట మూఁడు
శుద్ధస్వరంబులు సొబగు మీఱ
వికృతస్వరంబులు విశదంబు గా నాల్గు
సప్తస్వరంబు లీజాడ నలర
లలితకేదారిగౌళమేళంబువెలయు
దానినుండి జనించెఁ గేదారగౌళ
నామనారణగౌళకనామముఖ్య
రాగములుకొన్ని, రామభూపాల! వినుము. 40

శా॥ కాకల్యంతరవర్జితంబు లయి చొక్కంబైనమేళంబునన్
జొక్కై మించు దశప్రభేదముల నిచ్చో నిట్లు వర్ణించి యా
కాకల్యంతరయుక్తమేళముల వీఁకంబొప్పఁ బంచప్రభి
న్నాకారంబుల నేర్పఱింతు వినవయ్యా, రామభూపాగ్రణీ! 41

వ॥ అట్టి పంచవిధమేళమధ్యంబులలోన మొదట హేజిజ్జిమేళలక్షణం
బెట్టి దనిన. 42

సీ॥ శుద్ధషడ్జర్షభ శుద్ధమధ్యమములు
శుద్ధపంచమములు శుద్ధధైవ
తము నంతరాఖ్యగాంధారంబు కాకలి
కలితనిషాదంబు గలయు నిట్లు
పంచశుద్ధస్వరభంగులు విలసిల్లు
వికృతస్వరంబులు వెలయు రెండు
సప్తస్వరంబు లీసరణి గైకొనుచు హే
జిజ్జికామేళంబు చెల్వు మీఱు
నందు జనియించి హేజిజ్జి యాది యైన
రాగములు కొన్ని మఱి గ్రామరాగములును

మఱియు నిట్టిది గాంధారమేళ మనుచు
శార్ఙ్గదేవమతము, రామజనవరేణ్య! 43

వ॥ అందు ద్వితీయం బైన సామవరాళిమేళలక్షణం బెట్టి దనిన. 44

సీ॥ శుద్ధషడ్జస్వర శుద్ధగాంధారమ
ధ్యమ శుద్ధపంచమధైవతములు
తగు కాకలీనిషాదము గూడ నాలు శు
ద్ధస్వరా లొకవికృత స్వరంబు
సప్తస్వరంబు లీ సరణిని నమరంగ
సామవరాళికా నామమేల
మను వగు నీమేళమునఁ గల్గె సామవ
రాళియుఁ దొంటి వరాళి యనఁగ

రాగములు రెండు మఱికొన్ని గ్రామరాగ
మార్గములు గల్గె నవి గీతమార్గవేది
శార్ఙ్గదేవుండు వివరించె సమ్మతము గ
నతుల గుణధుర్య! రామనృపాగ్రగణ్య! 45

వ॥ మఱియు నందుఁ దృతీయం బైన రేవగుప్తమేళలక్షణం బెట్టి
దనిన. 46

సీ॥ శుద్ధషడ్జంబును శుద్ధఋషభంబును
శుద్ధమమును శుద్ధపంచ
మము శుద్ధధైవతమ్మును శుద్ధనిషాద
మంతరగాంధార మనఁగ నిటులు
నొకవికృతస్వరము కలుగగతి మీఱ
శుద్ధస్వరము లాఱు సొంపు గాంచు
సప్తస్వరము లిట్లు సంఘటిల్లిన రేవ
గుప్తిమేళము సముద్దీప్త మయ్యె

నిట్టి మెళంబునందు జనించు రేవ
గుప్తిరాగము మఱియును గొన్నిగ్రామ
రాగము లటంచు రత్నాకరమున శార్ఙ్గ
దేవకవి దెల్పె, రామధాత్రీతలేంద్ర! 47

వ॥ అందు మఱియుఁ జతుర్థం బైన సామంతమేళలక్షణం బెట్టి దనిన. 48

సీ॥ శ్రుతు లాఱు గల్గిన శోభితఋషభధై
వతములు కాకలీవరనిషాద
మంతర గాంధార మట శుద్ధ షడ్జము
శుద్ధమధ్యమమును శుద్ధపంచ
మముఁ గూడ శుద్ధస్వరములు మూఁ డొనరంగ
నాలుగు వికృతస్వరాలు వెలయ
సప్తస్వరము లిట్లు సంగతి యొనరింప
సామంత మేళంబు సంఘటిల్లు

నట్టి సామంత మేళంబునందుఁ గల్గె
మొదటి సామంతరాగంబు మొదలు గాఁగ
రాగములుకొన్ని సకలానురాగకరము
లమితగుణధన్య! రామనృపాగ్రగణ్య! 49

వ॥ మఱియు నందుఁ బంచమం బైన కాంభోజమేళలక్షణం బెట్టి దనిన. 50

సీ॥ అంతరగాంధార మటుఁ గాకలీనిషా
దమును బంచశ్రుతు లమరినట్టి
ఋషభధైవతము నిక శుద్ధషడ్జమ
ధ్యములు పంచమస మేతముగ మఱియు
మూఁడు శుద్ధస్వరంబులు గల్గి నాలుగు
వికృతస్వరంబులు వెలయుచుండు
సప్తస్వరము లిట్లు సమ్మిళితము గాఁగఁ
గాంభోజమేళంబు గనరునట్టి

దైన మేళంబునందు సమగ్రముదను
మొదటి కాంభోజరాగంబు మొదలు గాఁగ
రాగములు కొన్ని యుదయించె రమ్య మగుచు
రామభూపాల! కమనీయరమ్యశీల! 51

వ॥ ఇవ్విధంబున నిరూపితంబు లైన వింశతి మేళంబులు గాత్రనియతంబు లై యొప్పుచుండు. వెండియు జంత్రమార్గంబునందు రెండుపక్షంబులు గల్గియుండు. అవియు లక్ష్యసమ్మతి గా నెఱింగించెద. అదెట్లన్న నంతర గాంధార కాకలీనిషాదంబులు ప్రత్యేకస్వరంబులు గావించుకొని తత్స్వరయుక్తంబు గాఁ గ్రమంబున నిరూపితం బైన యీ మేళపంచకంబుతోఁ గూడ నన్నియు నిరువది మేళంబులు నిశ్చయం బనియెడుపక్షం బొకటియును మఱియు నంతరగాంధారంబునకుఁ జ్యుతమధ్యమ గాంధారంబును గాకలీనిషాదంబునకుఁ జ్యుతషడ్జనిషాదంబును నిట్లు రెంటికి రెండును బ్రతినిధులు గావించుకొనియె. తత్స్వరద్వయయుక్తంబు లైన హేజిజ్జ్యాది మేళపంచకంబు తత్స్వరద్వయయుక్తంబు లైన పంచదశ మేళంబులందు లీనంబు గావించి మేళంబులు పదియే ననియెడు పక్షంబు రెండవపక్షం బగు. అట్టి పంచలీన ప్రకారం బెట్టి దనిన. 52

వ॥ వసంత భైరవి మేళంబునందు హేజిజ్జి మేళంబును, శుద్ధవరాళి మేళంబునందు సానువరాళి మేళంబును, గౌళ మేళంబునందు రేవగుప్తి మేళంబును, కన్నడగౌళ మేళంబునందు సామంత మేళంబును, కేదారగౌళ మేళంబునందుఁ గాంభోజ మేళంబును, నిట్లంతర్భావంబు గావించుకొని లిఖించినచోఁ బ్రతినిధిపక్షంబునందు ముఖారి మేళంబు మొదలుకొని కేదారగౌళ మేళాంతంబుగాఁ గలిగిన యీ పంచదశ మేళంబులు గాత్రంబునందుఁ బ్రసిద్ధంబు లై యుండు నని గీతజ్ఞు లైన బుధులు దెల్పుదురు. వెండియు నిట్లు వింశతి మేళంబులయందు జన్మించిన రాగసమూహంబులోన నుత్తమమధ్యమాధమ రాగంబుల నేర్పఱచి తెలిపెద, ఆకర్ణింపుము. 53

సీ॥ ఆదియందు ముఖారి యన శుద్ధనాటయు
మాళవగౌళియు మహిత మైన
శుద్ధవరాళియు సొంపొందు గుజ్జరి
లలితాఖ్యరాగంబు లలిత మైన
శుద్ధరామక్రియ శుద్ధవసంతంబు
భైరవి హిందోళి భవ్యరాగ
మవల శ్రీరాగాఖ్య మనఁగ గన్నడగౌళ
రాగంబు సామంతరాగ మనఁగఁ

బరఁగు దేశాక్షి ధన్యాసిబౌలికయును
నాహరీరాగ మన మలహరి యనంగ
రమ్య మాళవశ్రీయు సారంగనాట
లమరు నిరువదిరాగముల్, రామభూప! 54

కం॥ ఈ వింశతిరాగంబులు
భాపితగీతప్రబంధ పటుతాయాగ్ర
శ్రీవిప్రముఖులు తమగతు
లై వెలయును సంకరంబు లై రామనృపా! 55

వ॥ మఱియు మధ్యమరాగంబు లెట్టి దనిన.

సీ॥ క్రమ మొప్పఁ గేదారగౌళాఖ్య కాంభోజ
కన్నడబంగాళకము లనంగ
మఱియు భైలాహంరీ మధ్యమాదియు నార
ణి యనంగ రీతి గౌళయు ననంగ
నాదరామక్రియ నలు వైన హౌళియు
భూపాల రేవగుప్తులును మఱియు
గుండక్రి హేజిజ్జి కొసరు వసంతభై
రవియును సామవరాళి యనఁగ

నిట్లు పదియేనువితముల నెసఁగునట్టి
మధ్యమాహ్వాయరాగముల్ మహిని వెలయు
నతులగీతప్రబంధతాయాగ్ర మగుచు
రామభూపాల! మహనీయ రమ్యశీల 56

వ॥ మఱియు నధమరాగంబు లె నన్నిన. 57

సీ॥ సౌరాష్ట్రి జౌలిమెచకరాగమును ఛా
యాగౌళియుఁ గురంజి యనఁగ సింధు
రామక్రియయు గౌడరాగంబు దివిరాగ
మంగళకైశికీమహిపూర్వ

గౌళలు సామరాగంబు నాందోళియు
ఫలమంజరీరాగ భవ్యశంక
రాభరణాఖ్యంబు లా దేవగాంధారి
యా దీపకనటనారాయణములు

చక్క శుద్ధభైరవి భిన్నషడ్జ మనఁగ
నిట్లు పదియు నెన్మిది చూడ నెన్నఁ దగిన
నధమరాగము లసుచు మహాత్ములైన
గీతవిదులండ్రు, రామభూమీతలేంద్ర! 58

సీ॥ క్రమముగాఁ గుంతలాఖ్యవరాళి యనఁగ సా
రంగభైరవి యన రంగు గల్గు
శుద్ధబంగాళంబు సొబగు నాగధ్వని
ఘంటారవాఖ్య రాగంబు మార్గ
హిందోళకాఖ్యచే నెసఁగు రాగంబు ఛా
యానాట దేవక్రియాఖ్య మవల
నారాయణీగౌళ చారుతోంటవరాళి
యనఁగఁ ధురకతోడి యనఁగ మఱియుఁ

జెలఁగు సావేరి యాంధ్రిదేశియు ననంగ
నిట్లు పదమూఁడు రాగము లనియు మొదలు
గల్గురాగంబు లధమరాగంబు లండ్రు
రామభూపాల! జగదేకరమ్యశీల! 59

సీ॥ ఇట్లు ముప్పదియొక్కటిం పైనలెక్కచే
నమరిన యధమరాగములు తొంటి
యుత్తమమధ్యమప్రోక్తరాగములందు
నంతర్భవించుచు నజ్ఞజనులు
ప్రత్యేకరాగసంభ్రమము నందము నెంచఁ
బామరభ్రామకప్రభులు గాంచి
సంకీర్ణవృత్తిచే బలఁగూడి గీతప్ర
బంధకాయాలాపభాగములకు

నర్హములు గాక విలసిల్లు ననుచుఁ బూర్వ
గీతవిదు లాడి రిప్పటి గీతవిదులు
వాని గీతప్రబంధరాయానుగతుల
నమరఁ జేసిరి, రామనృపాగ్రగణ్య! 60

వ॥ ఇట్లిరువదియాఱు భేదంబులచేత నిరూపితంబు లైనయుత్తమమధ్య
మాధమరాగంబులకుఁ గ్రమంబున గ్రహాంశన్యాసషాడవౌడవసంపూర్ణ
భావకలక్షణం బెఱింగించెద, ఆకర్ణింపుము. 61

సీ॥ దేశిరాగములెల్ల దెలుఁగొప్పషడ్జక
గ్రామసంభవములై ఘనతఁ గాంచు
నా దేశిరాగమ్ము లన్నిటిలోనను
మఱిగ్రహాంశన్యాసమంద్రకాది
షాడవౌడవభావసంపూర్ణభావముల్
కొన్నిటి కొనఁగూడఁ గొన్నిటిగూడల
దేశిత్వమునఁ జేసి తిర మొప్ప కుండు న
ట్లయినను లక్ష్యంబు నాశ్రయించి

క్రమత నిరువదియుత్తమరాగములకు
రహిని బదియేనుమధ్యమరాగములకు
నధమములు కొన్నిటికి లక్షణానువృత్తి
యెఱుఁగఁ జేసెద, రామభూమీంద్ర! వినుము. 62

వ॥ అంశగ్రహన్యాసాదిలక్షణం బెట్టి దనిన. 63

సీ॥ అంశగ్రహన్యాసాదిలక్షణములు
క్రమమున విను మెఱుఁగంగఁ జేతుఁ
దలుచుగా నెద్ది గీతములోనఁ జరియించు
నాస్వర మంశస్వరాంక మొనయు
గీతాదిగీతాంతకీర్తితస్వరములు
గ్రహన్యాసంబున రహిఁదనర్చు
మఱియుఁ ద్రిస్థానముల్ మంద్రాదు లన నొప్పు
షట్స్వరరాగంబు షాడవంబు

మఱియుఁ బంచస్వరాన్వితమహితరాగ
మౌడవం బగు సప్తస్వరానుషక్త
మైనరాగంబు సంపూర్ణ మనఁగఁ బరఁగుఁ
దెలియ వినవయ్య రామధాత్రీతలేంద్ర! 64

గీ॥ ఏస్వరంబులు గలవృత్తి నింపెసంగు
నాస్వరంబులె యంశకన్యాసగతుల
గీతముల నిల్పు ననుచు సంగీతవిదులు
పలుకరింతురు, రామభూపాల! వినుము. 65

వ॥ మఱియు రాగలక్షం బెఱింగించెద అందు మొదట నుత్తమ రాగంబు లిరువదింటిలోనఁ బదిపూర్ణంబు లైదు షాడవంబు లైదునౌడవంబు లై యుండు. తత్క్రమంబున రాగంబు లేర్పఱచెద. అట్టి సంపూర్ణరాగ దశకంబునందు మొదట ముఖారిరాగలక్షణం బెట్టి దనిన. 66

సీ॥ షడ్జగ్రహాస్వరషడ్జస్వరన్యాస
షడ్జస్వరాంశకసహిత మగుచు
షడ్జర్షభాదికసప్తశుద్ధస్వర
పరిపూర్ణభావసంపద వహించి
సకలకాలములందు సంగీతశాస్త్రజ్ఞు
లెలమి రాగము సేయ నింపెసంగి
వెలయు నుత్తమరాగవింశతిలోఁ బూర్ణ
దశ రాగములలోనఁ దాను మొదట

ఘనత మీఱినపూర్ణరాగము ముఖారి
దుష్టగాయకజనతాళిదుర్ముఖారి
గణ్యగాయకులధనమ్ము ఖారియనుచుఁ
దెలియవలయును, రామధాత్రీతలేంద్ర! 67

వ॥ శుద్ధనాటలక్షణం బెట్టి దనిన. 68

శా॥ సంపూర్ణస్వరరాగ మై వెలయుచున్ షడ్జగ్రహాన్యాసముల్
సంపన్నంబులు గాఁగ నంశ మగుచున్ సంగీతవిద్యానిధుల్
సొం పొప్పన్ దివసాంతయామమున మెచ్చు ల్గులుక్గేయంబు నా
సంపాదించినశుద్ధనాటి తగు నిచ్చ న్రామభూపాగ్రణీ! 69

వ॥ మఱియు శుద్ధవరాళిరాగలక్షణం బెట్టి దనిన. 70

మ॥ అరయన్ సంతతసంగ్రహం బగుచు సన్న్యాసాంశసంయుక్త మై
దొరయన్ శుద్ధవరాళి గాయకులు దోడ్తోఁ బూర్ణరాగంబుగాఁ
బురణింపంగ సమస్తయామముల మెప్పు ల్గల్గు గేయక్రియా
స్థిరతం బూన్పగఁ బొల్చుఁ గోసలపురీశ్రీరామభూమీశ్వరా! 71

వ॥ సారంగనాటలక్షణం బెట్టి దనిన. 72

గీ॥ సగ్రహన్యాససాంశకసహిత మగుచుఁ
బొసఁగు సారంగనాట సంపూర్ణ రాగ
మనఁగఁ బగటి యామంబునందు గేయ
ఫణితిఁ గాంచును, రామభూపాల! వినుము. 73

వ॥ శుద్ధరామక్రియరాగం బెట్టి దనిన. 74

గీ॥ శుద్ధరామక్రియానామసుభగరాగ
మరయసగ్రహసాంశకన్యాస మగుచుఁ
బూర్ణవృత్తిని మధ్యాహ్నమునకు వెనుక
గేయ మై యుండు, రామభూనాయకేంద్ర! 75

వ॥ భైరవిరాగలక్షణం బెట్టి దనిన. 76

గీ॥ సాంశకన్యాససగ్రామశ్లాఘ్య మగుచుఁ
బూర్వరాగము భైరవి పొలుపుమీఱి
పగటివెనుకటిజామునఁ బాటఁబాడఁ
బాత్ర మై యుండు, రామభూపాలచంద్ర! 77

వ॥ ఆహారిరాగలక్షణం బెట్టి దనిన. 78

గీ॥ షడ్జకన్యాససాంశకసగ్రహములు
పొసఁగి యాహారిరాగంబు పూర్ణవృత్తిఁ
బగటి నాలవజామునఁ బాటఁబాడఁ
జాల నొప్పారు రామభూపాలచంద్ర! 79

వ॥ సామంతరాగం బెట్టి దనిన. 80

శా॥ సాయంతాహ్వయరాగ మెల్లపుడు షడ్జన్యాససాంశగ్రహ
శ్రీమీఱం బరిపూర్ణరావమున విస్తీర్ణస్థితిం గాంచి యు
ద్దామం బై దివసాంతయామున నందం బొప్పు సంగీతవి
ద్యామూర్ధన్యులు పాటఁ బాడ నగు నయ్యా! రామభూపాగ్రణీ! 81

వ॥ కన్నడగౌళరాగలక్షణం బెట్టి దనిన. 82

మ॥ అరయం గన్నడగౌళరాగము నిషాదాంశగ్రహన్యాస మై
పరిపూర్ణస్వరమయ్యె నొక్కవిధముల్ భావింపనారోహణా
చరణన్ మధ్యమహీన మై దివసపశ్చాద్భాగ గేయంబుగా
బురణించున్ భువి నుత్కలప్రియగతిన్, భూమీసుతానాయకా! 83

వ॥ దేశాక్షీరాగలక్షణం బెట్టి దనిన. 84

శా॥ అమరన్ సగ్రహసాంశకస్ఫురితసన్యాసస్తుతుల్ గాంచి ని
త్యముఁ బూర్ణస్వర మయ్యు మధ్యమనిషాదత్యాగ మారోహణా
క్రమవేళం బురణింప గానమునకుం గన్పట్టు దేశాక్షి యో
గ్యముగా రేపటి జాము వేళ, వినవయ్యా! రామభూమీశ్వరా! 85

వ॥ ఇట్లు ముఖారిరాగంబును, శుద్ధనాటరాగంబును, శుద్ధవసంత ...గౌళి రాగంబును, సారంగనాటరాగంబును, శుద్ధరామక్రియరాగంబును, భైరవి రాగంబును, నాహరిరాగంబును, సామంతరాగంబును, గన్నడగౌళరాగంబును, దేశాక్షీరాగంబు లయ్యె. ఇంక నుత్తమషాడవంబు లైదును ద్రికంబున నేర్పఱిచెద. అందు మొదట బౌళిరాగలక్షణం బెట్టి దనిన- 86

సీ॥ సగ్రహన్యాససాంశకోదగ్రమగుచు
మధ్యమోజ్ఝితషాడవమహిమఁ గాంచి
బౌళిరాగంబు మాపటివేళయందు
గేయమగునయ్య, రామభూనాయకేంద్ర! 87

వ॥ శుద్ధవసంతరాగలక్షణం బెట్టి దనిన. 88

మ॥ సరసు ల్శుద్ధవసంతరాగము షడ్జన్యాససాంశగ్రహా
చరణం బంచమహీనభావ మెనయించన్ షాడవం బగు్యం దా
నరయం బంచమయుక్తిం గాంచి యవరూహం బైనచో గానభా
సురమై మాపటిజాము వేళ రహి మించున్, రామభూపాగ్రణీ! 89

వ॥ మాళవశ్రీరాగ లక్షణం బెట్టి దనిన, 90

మ॥ జతలై సగ్రహసాంశకస్ఫురిత షడ్జన్యాసముల్ బొఱంగా
సతతంబుల్ విగతర్షభంబులు నయోజన్ మాళవశ్రీమహా
న్నతరాగంబులు షాడవం బగుచు నానాయామగేయక్రియా
యత మై సంతతభద్రదాయి యగు, సయ్యా! రామభూపాగ్రణీ! 91

వ॥ గుర్జరిరాగలక్షణం బెట్టి దనిన. 92

మ॥ హరు వై మీరగ రిగ్రహంబు ఋషభన్యాసాంశక్రము ల్గూడి ఘూ
ర్జరియుం బంచమ వర్జితస్థితి ఘటించన్ షాడవాకార భా
సుర మై యున్న వరోహ వేళ నసూతస్ఫూర్తిః విరాజిల్లు భా
స్కరబింబోదయయామగేయ మయి యిచ్చున్, రామభూపాగ్రణీ! 93

వ॥ లలితరాగలక్షణం బెట్టి దనిన. 94

మ॥ లలితా గము పంచమోజ్ఝితము గా నాలించినన్ షాడవో
జ్వలరూపంబు వహించి సగ్రహము షడ్జన్యాసముస్ సాంశమును
దల మై సంఘటిలంగ గాయకులు ప్రాతఃకాలగేయంబు గా
వెలయింపన్ శుభదాయి యై యమరు సుర్వీన్, రామభూపాగ్రణీ! 95

వ॥ ఇవ్విధంబున బౌళిరాగంబును, శుద్ధవసంతరాగంబును, మాళవశ్రీరాగంబును, ఘూర్జరీరాగంబును, లలితరాగంబును, నీనైదు రాగంబు లయ్యె నుఱియు నుత్తమశాడవరాగంబు లెఱింగించెద. 96

గీ॥ సకలశుభదము ఋషభపంచమ వివర్జి
తౌడవం బైన హిందోళ మమర సగ్ర
హాంశ కన్యాసభరిత మై యఖల సమయ
గేయరుచిఁ గాంచె, రామభూనాయకేంద్ర! 97

వ॥ మలహరిరాగలక్షణం బెట్టి దనిన. 98

గీ॥ వరుస గాంధారకనిషాదవర్జనమున
నౌడవం బైన మలహరి యమరె సగ్ర
హాంశకన్యాసధన్య మై యమరి యుదయ
రాగ మిది యన, రామభూరమణ వినుము. 99

వ॥ ధన్యాసిరాగలక్షణం బెట్టి దనిన. 100

శా॥ సన్యాసగ్రహసాంశక స్ఫురణముల్ సంధిల్ల బాహుళ్య మై
సన్యస్తర్షభదైవతంబున న యోజ న్నౌడవాకార మై
ధన్యానందకరంబుగాఁ దనరు నీధన్యాసి గాంధర్వమా
ధన్యు ల్ధన్యులు గాఁ బ్రభాతమునఁ గూర్పన్, రామభూపాగ్రణీ! 101

వ॥ మాళవగౌళిలక్షణం బెట్టి దనిన. 102

మ॥ తనరన్ మాళవగౌళరాగము నిషాదన్యాససాంశగ్రహా
ర్జన మొప్పన్ రిపవర్జితౌడవరుచుల్ సంధిల్ల వేకువ్ ప్రచో
నను వందన్ రిపసంగతం బగుచు సాయాహ్నైకగేయంబు గాఁ
యకరాజేంద్రులు సేయ నిం పెసఁగు, నయ్యా! రామభూపాగ్రణీ! 103

వ॥ శ్రీరాగలక్షణం బెట్టి దనిన. 104

శా॥ శ్రీరాగంబు గయోజితౌడవగతిం జెల్వొందియున్ వేతె గాం
ధారాన్వీతము ధైవతం బొకతఱిన్ నల్వొంద సంపత్ప్రభో
ద్ధారం బౌ నన సగ్రహాంశకలనాత్తన్యాస మా గేయ మై
మీఱున్ మాపటిజామునన్, నిజము సుమ్మీ! రామభూపాగ్రణీ! 105

వ॥ ఇట్లు, హిందోళరాగంబును, మలహరిరాగంబును, ధన్యాశిరాగంబును, మాళవరాగంబును, శ్రీరాగంబును, ననునయిదు రాగంబు లుత్తమౌడవరాగంబు లయ్యె. ఇట్టి సంపూర్ణషాడవౌడవభేదంబులు గలిగిన యిరువది యుత్తమరాగంబులు నిరూపించి వెండియు మధ్యమరాగలక్షణంబులు వివరించెద. అందులో నెనిమిది సంపూర్ణంబులును నాల్గు షాడవౌడవంబులును, మూఁ డౌడవంబులును గూడ పదియేను మధ్యమరాగంబుల నే తత్క్రమంబున నేర్పఱించెద. అందు మొదట సంపూర్ణాష్టకంబులో నాదిమం బైన కేదారగౌళరాగంబునకు లక్షణం బెట్టి దనిన. 106

మ॥ క్రమసన్యాసక నిగ్రహాంశయుత మై గన్పట్టి కేదారగౌ
ళమహారాగము పూర్ణరాగగరిమన్ లాలిత్యరత్నాకరో
పమ మై మాపటిజాము వేళ రహి నింపన్ గానము ల్సేతు రు
త్తమ గీతజ్ఞులు, కోసలూరికులచంద్రా! రామభూమీశ్వరా! 107

వ॥ నాదరామక్రియాలక్షణం బెట్టి దనిన. 108

శా॥ రాగజ్ఞు ల్పరిపూర్ణ రాగ మన కూర్పన్ నాదరామక్రియా
రాగం బెప్పుడు స గ్రహాంశకమున్యాసమై గేయపుం
బాగం బైన ది నాంతయామమయిన సంపన్నంబు గా గాయకుల్
భోగింపన్ విలసిల్లు, భక్తినుతశంభూ రామభూపాగ్రణీ! 109

వ॥ కాంభోజిరాగలక్షణం బెట్టి దనిన. 110

శా॥ రాజు ల్మెచ్చఁగఁ బూర్ణరాగగరిమం బ్రాపించియు న్మించి కాం
భోజీరాగము సగ్రహాంశఘటనంబున్ షడ్జకన్యాసమున్
రాజిల్లంగ మఱొక్కచోట మనివర్జం బొప్ప నారోహణ
శ్రీ చె న్నొందు దినాంతగేయ మగు సుర్విన్, రామభూపాగ్రణీ! 111

వ॥ నారాయణీరాగలక్షణం బెట్టి దనిన.

మ॥ నలు వందం బరిపూర్ణ రీతి గనియు న్నారాయణీరాగ మిం
పలరంగా మఱియొక్కవేళ ఋషభత్యాగావరోహక్రియా
కలితం బై చెలు వందెగ గ్రహముగా గ న్యాసపాంశంబు గా
వెలయన్ జేపటివేళఁ బాడఁదగు నుర్విన్, రామభూపాగ్రణీ! 112

వ॥ వేలావలీరాగలక్షణం బెట్టి దనిన. 113

మ॥ పెరు వొప్పం బరిపూర్ణ మయ్యు నొకచో వేలావలీనామభా
స్వర రాగం బవరోహ వేళ రిపవర్జం బొప్ప నిం పొందు సుం
దర మై జేపటి వేళ గాయకులు ధన్యాసగ్రహాంశక్రియా
పరతన్ గానము సేయ రక్తి గిటికొల్పన్ రామభూపాగ్రణీ! 114

వ॥ ఇవ్విధంబునఁ గేదారగౌళరాగంబును, నాదరామక్రియరాగం
బును, గాంభోజిరాగంబును, సామవరాళిరాగంబును, రీతిగౌళరాగంబును,
హిజ్జిజ్జిరాగంబును, నారాయణీరాగంబును, వేలావలిరాగంబును నీ యెని

మిదిరాగంబులు మధ్యమసంపూర్ణరాగంబు లయ్యె. ఇంక మధ్యమషాడవ రాగంబులు లేర్పఱిచెద. అందు మొదటి కన్నడ బంగాళరాగ లక్షణం బెటు లనిన. 115

గీ॥ గగ్రహాంశక గన్యాసకలిత మగుచు
నెసఁగు గన్నడబంగాళబుషభహీన
షాడవాకృతి తేపటి సమయమునను
గేయ మగు, నయ్య! రామభూనాయకేంద్ర! 116

వ॥ బౌలిరాగలక్షణం బెట్టి దనిన. 117

గీ॥ సగ్రహన్యాససాంశకశ్లాఘ్య మగుచు
బౌలిరాగంబు గాంధార బాహ్యషాడ
వాకృతి వహించి నాలవయామమునను
వాడుకను గాంచె, రామభూవరలలామ! 118

వ॥ వసంత భైరవరాగలక్షణం బెట్టి దనిన. 119

ఉ॥ రాగవిదు ల్దినం బుదయరాగ మనంగ వసంతభైరవీ
రాగము సగ్రహాంశములు పంజలషడ్జము న్యాసరూప మై
రాగిలం బంచమంబును మొఱంగిన షాడవ వృత్తిఁ జెందుచో
రాగము నించు నందఱికి, రాజశిఖామణి! రామభూవరా! 120

వ॥ గుండక్రియారాగలక్షణం బెట్టి దనిన. 121

గీ॥ త్యక్త ధైవత మయ్యును ధైనతాఢ్య
మగుచు నొకయెడ సగ్రహన్యాసాంశ
ముఖ్యషాడవ గుండక్రి మొదటిజాము
వేళ నిం పొందు రామభూపాలచంద్ర! 122

వ॥ ఇట్లు, కన్నడబంగాళరాగంబును, బౌలిరాగంబును, వసంతభైరవి రాగంబును, గుండక్రియారాగంబును నీ నాల్గురాగంబులు మధ్యమషాడవ రాగంబు లయ్యె. ఇంక మధ్యమౌడవంబుల వివరించెద. అందు మొదటి మధ్యమాదిరాగలక్షణం బెట్టి దనిన. 123

గీ॥ మగ్రహ న్యాస మాంశసమగ్రమధ్య
మాదిరాగము గ ధవర్జితౌడ వాంక
మేరకఁ గాంచి మాపటిజామునందు
మేలిమి వహించు రామభూపాలచంద్ర! 124

వ॥ భూపాలరాగలక్షణం బెట్టి దనిన. 125

గీ॥ మధ్యమనిషాదవర్జిత మహి మౌడ
వాంక మెనయుచు సగ్రహన్యాస మింక
లీలఁ గైకొని ప్రొద్దున మేలుకొలుపుఁ
బొసఁగ భూపాలరాగము భువిని, రామ! 126

వ॥ రేవగుప్తిరాగం బెట్టి దనిన. 127

గీ॥ రిగ్రహాన్యాసకాంశమై రేవగుప్తి
మధ్యమనిషాదయుగ్మ మేమరక విడిచి
యౌడవాఖ్యను బశ్చిమయామగేయ
మగుచు నిలసిల్లు, రామభూపాగ్రగణ్య 128

వ॥ ఇట్లు, మధ్యమాదిరాగంబును, భూపాలరాగంబును, రేవగుప్తి
రాగంబును, నీ మూఁడును మధ్యమౌడవరాగంబు లయ్యె. ఇత్తెఱంగునఁ
బదునేను మధ్యమరాగంబుల దేర్పఱచితి. ఇంక నధమరాగంబులు కొన్ని
పూర్ణషాడవౌడవక్రమంబున వివరించెద. అందు మొదట సౌరాష్ట్రరాగ
లక్షణం బెట్టి దనిన. 129

గీ॥ షడ్జకన్యాసషడ్జాంశ సగ్రహముల
రమ్యమై మీఱు సౌరాష్ట్రరాగ మెపుడు
బూర్ణరాగము మాపటిపూటఁ బాడ
వలయు రామవాడఁగు భూవలయనాథ! 130

వ॥ నాగధ్వనిరాగలక్షణం బెట్టి దనిన, 131

కం॥ నాగధ్వనియును పూర్వక
రాగము షడ్జగ్రహాంశ రమ్యన్యాస
శ్రీ గాంచి యెల్లవేళల
దా గేయం బయ్యె, రామధరణీనాథా! 132

వ॥ సోమరాగలక్షణం బెట్టి దనిన. 133

ఉ॥ గాయకు లెల్లవేళలను గానము సేయఁగ మంద్రమధ్యమ
శ్రీయుతవృత్తిఁ దారకముఁ జెందని దైనను బూర్ణరూపముం
బాయక సగ్రహాంశములు పర్వఁగ షడ్జము న్యాసమై ఖరిన్
రాయఁగ సోమరాగము విరాజిలు, రామనృపాలశేఖరా! 134

వ॥ శంకరాభరణరాగలక్షణం బెట్టి దనిన. 135

మ॥ వరుసన్ సగ్రహసాంశకస్థితులఁ బర్వన్ షడ్జకన్యాసముం
జరియింపం బరిపూర్ణరాగ మగుచున్ సామంతరాగానకున్
సరి గాఁ బశ్చిమయామగేయ మని మెచ్చన్ భూజనుల్ శంకరా
భరణం బింపు వహించు గాయకులు దెల్పన్, రామభూపాగ్రణీ! 136

వ॥ ఇట్లు సౌరాష్ట్రీనాగధ్వని సోమసామంతరాగమను శంకరాభర
ణంబులు నాలుగు పూర్ణాధమరాగంబు లయ్యె మఱియు సధమషాడవ
రాగంబులలో మొదటిఘంటారవరాగం బెట్టి దనిన. 137

గీ॥ ధగ్రహన్యాసధాంశకధర్మ మెనసి
చారుగాంధారవర్జితషాడవాంక
మమర ఘంటారవంబు సమస్తకాల
గేయ మగు, నయ్య, రామభూనాయకేంద్ర! 138

వ॥ భిన్నషడ్జరాగం బెట్టి దనిన. 139

గీ॥ భిన్నషడ్జము మధ్యమభేద మెనసి
షాడవస్థితిఁ గైకొని సగ్రహాంశ
షడ్జకన్యాసములు గ్రాల సర్వకాల
గేయ మగు నయ్య, రామభూనాయకేంద్ర! 140

వ॥ మఱియు నౌడవం బైనసావేరిరాగం బెట్టి దనిన. 141

గీ॥ ధైవతాంశకధన్యాసధగ్రహములు
వెలయు నౌడవ మైనసావేరి షడ్జ
పంచమమ్ములఁ దొలఁగి ప్రభాతగేయ
మగుచు నింపొందు, రామనృపాగ్రగణ్య! 142

వ॥ మఱియు నట్టిరియాందోళరాగం బెట్టి దనిన. 143

గీ॥ నిగల వర్జించి యౌడవనియతిఁ బంచ
మగ్రహన్యాసకాంశమై మధ్యమాది
సాటి నాందోళిపడమటిజాము వేళ
గేయరుచిగాంచు, రామభూనాయకేంద్ర! 144

వ॥ ఇట్లు, ఘంటారవభిన్నషడ్జరాగంబులు రెండును షాడవంబు లగు. సావేరియు నాందోళియు నీరెండును నౌడవంబులగు. ఇవియు నాల్గును సంపూర్ణరాగంబులు నాల్గును గూడ నెనిమిదియును సంకీర్ణాధమరాగంబులే. ఇట్లు కొన్ని యధమరాగంబులు లెఱింగించితి. తక్కినయధమరాగంబులు సంపూర్ణషాడవాదిక్రమంబునఁ దత్తద్గానయోగ్యకాలంబు లెఱింగి బుద్ధిమంతులు గేయవ్యవహారసమర్థులు గావలయు. మఱియు సంపూర్ణషాడవౌడవకారంబులైనయుత్తమమధ్యమాధమరాగంబులకుఁ గ్రమోద్దేశం బొనరించెద. ఆకర్ణింపుము 145

సీ॥ ఒనర నాదిముఖారియును శుద్ధనాటాఖ్య
రాగంబు శుద్ధవరాళి యనఁగ
సారంగనాటాఖ్యచారురాగము శుద్ధ
రామక్రియాహ్వయరాగ మనఁగ
భైరవిరాగంబు పరఁగ నాహరినామ
రాగంబు సామంతరాగ మనఁగఁ
గన్నడగౌళరాగంబు దేశాక్షిరా
గంబును బదియురాగములు సరుసఁ

బూర్ణరాగము లుత్తమపూర్తిఁ గన్న
రాగవింశతిలోన సరాగ మగుచు
శాశ్వతౌదార్య! గిరిరాజసామ్యధైర్య!
భవ్యగుణధుర్య రామభూపాలవర్య! 146

సీ॥ చక్కనిబౌళియు సరసశుద్ధవసంత
మాళవశ్రీఘూర్జరిలలితలు
నీయైదు రాగంబు లెన్న నుత్తమషాడ
వము లౌడవంబులు వరుస వినుము

హిందోళమలహారు లిం పైనధన్యాసి
ఘన మైనమాళవగౌళరాగ
మనఁగ శ్రీరాగ మిట్లయినరాగము లుత్త
మౌడవరాగము లనఁగఁ బరఁగు

రహిని నిరువది యుత్తమరాగములను
షాడవౌడవసంపూర్ణసరణి నిట్లు
తెలిపె నిక మధ్యమమ్ములఁ దెలియఁ జేతు
రామభూపాల! మహనీయ రమ్యశీల! 147

సీ॥ కేదారగౌళయు నాదరామక్రియా
కాంభోజినామరాగం బనంగ
సామవరాళికాహ్లాఘ్యరాగము రీతి
గౌళహిందోళిజ్జరాగంబు నార
జీయును వేళావళీనియతి నెన్మిది పూర్ణ
మధ్యమరాగముల్ మఱియు నాలు
కన్నడ బంగాళకము జాలియు వసంత
భైరవి గుండక్రి పఁగ నిట్లు

నాల్గు మధ్యమషాడవనామము లగు
మధ్యమాది భూపాలనామముల రేవ
గుప్తియును మూఁడు రాగము ల్గాంధి మధ్య
మౌడవము లయ్యె, రామనృపాగ్రగణ్య! 148

సీ॥ రహి నిట్లు మధ్యమరాగము ల్పదియేను
షాడవౌడవ పూర్ణసగణిఁ దెల్పి
హీనరాగంబుల నెఱిఁగింతు సౌరాష్ట్రి
నాగధ్వనియు సోమరాగ మనఁగ
శంకరాభరణంబు చక్కఁగా నీనాల్గు
నధమ సంపూర్ణరాగాఖ్య లయ్యె
ఘంటారవాఖ్యరాగము భిన్నషడ్జము
నివి రెండు నధమషాడవము లయ్యె

నరయ సావేరి యాందోళి యనెడు రెండు
నధమ రాగము షాడవఖ్యాతి నమరు
నివియు నెన్మిది యధమము లి ట్లుండంగ
వలయు మఱికొన్ని, రామభూపాలరఘునాథ! 149

వ|| మఱియు శ్రీ పున్నాగరాగలక్షణం బెట్టి దనిన. 150

సీ|| క్రమ మొప్పఁ బురుషరాగంబులు స్త్రీరాగ
ములు నపుంసకరాగములు నెఱుంగ
వలయును వినిపింతు వరుసతో వినవయ్య
భైరవిరాగ భూపాలరాగ
ములును శ్రీరాగంబు మురు వైన రాగంబు
జరనామరాగ వసంతరాగ
మాళవరాగ బంగాళకరాగము
నాటరాగంబు ననంగ నిట్లు

పురుషరాగము లెనిమిది పొసఁగి యుండు
ననుచు భరతజ్ఞు లైన మహాత్ము లండ్రు
దశరథేశ్వరపుత్ర! సీతాకళత్ర!
భవ్యగుణసాంద్ర రామభూపాలచంద్ర! 154

వ|| అట్టి పురుషరాగంబులకు స్త్రీరాగంబు లెట్టి వనిన. 152

సీ|| మేఘరంజి కురంజి మేలు దేవక్రియ
ముగురు భైరవిరాగమునకు సతులు
మఱియు బలావహరి మలహరి జావళియు
భామలు ముగురు భూపాలమునకు
దేవగాంధారియు దిల మొప్ప బిలహరి
సావేరి శ్రీరాగజాయ లరయ
లలి మించు దేశాక్షి లలితయుఁ దోంటియు
రమణులు ఘలమంజరమున కెపుడు

శుద్ధరామక్రియాఖ్యయు శుద్ధనామ
ఘనవరాళియు మంగళకైశికి యనఁ
గాంతలు మగురు శుద్ధ వసంతమునకు
రామభూపాల! జగదేక రమ్యశీల! 153

సీ॥ ధన్యాసియు ముఖారి తగు మాళవశ్రీయు
మాళవగౌళను సువిధ లిట్టు
లెవమంద్రుఁడు పురుషుల కెన్న నొక్కొక్కరి
మమూర్మగ్గ రెనయుకతన
... ... ... ...
... ... ... ...

బొసఁగి రిరువది నలుగురు పురుషరాగ
గణముతో ముప్పదియు రెండుగాఁగ నిట్లు
తగును దెలియంగ లింగభేదముల వలన
రాగభేవము, రామభూరమణ! వినుము. 154

వ॥ ఇదియునుంగాక మఱికొన్ని స్త్రీపురుషరాగంబులు గలిగియుండు. నవి యెవ్వియన సామంత హిందోళ కేదారగౌళ కన్నడగౌళ మార్గహిందోళ శుద్ధబంగాళ సోమరాగ ఘంటారవ నాగధ్వని భిన్నషడ్జక దీపకాది రాగంబులు పురుషరాగంబులై యుండు. కొన్ని నపుంసక లక్షణంబు లెఱుంగ వలయు. మఱియు గొందఱు గీతప్రబంధకాయాగ్హంబులు గాక యధమాధమంబులైనరాగంబులు నపుంసకంబు లండ్రు. గావున వారి మతంబున నుత్తమమధ్యమాధమరాగంబులు క్రమంబునఁ బురుష స్త్రీనపుంసకరాగంబులని నిశ్చితంబు లయ్యె. మఱియు రాగభేదంబు లేర్పఱచెద. ఎట్లన్న గుండక్రియా దేవక్రియా నాదరామక్రియా సింధురామక్రియా శుద్ధరామక్రియా భేదంబులు మాళవగౌళ, నారాయణగౌళ, రీతిగౌళ. పూర్వగౌళ, ఛాయాగౌళ భేదంములు, శుద్ధవరాళి, సామవరాళి, పంతువరాళి, ............, పున్నాగవరాళి, ప్రతాపవరాళి, కుంతలవరాళి, తోండివరాళి. శోకవరాళి యివి వరాళిభేదంబులు; శుద్ధనాట ఛాయానాట గంభీరనాట సారంగనాట యివి నాట భేదంబులు; భైరవి, శుద్ధభైరవి, ఆనంద భైరవి, వసంత భైరవి, సారంగ భైరవి యివి భైరవి భేదంబులు, కల్యాణి, భూపాల కల్యాణి,

మోహన కల్యాణి, పూర్వి కల్యాణి యివి కల్యాణి భేదంబులు; కాంభోజి, గుమ్మ కాంభోజి, యెఱుకల కాంభోజి యివి కాంభోజి భేదంబులు. రాగ భేదంబులు లి ట్లనంతంబులు నుండును. బుద్ధిమంతు లెఱింగి వ్యవహరింప వలయు. ఇట్లు రాగలక్షణం బెఱింగించితి. మఱియు నట్టి రాగస్వరూపంబు లెఱింగి యుత్తమశరీరంబు గల్గి పరేంగిత జ్ఞాని యై సదా రంజనంబు సేయుచు నిర్దోషంబు గా ముఖంబున గేయంబు గావించువాఁడు వాగ్గేయ కారుం డని తజ్జ్ఞులు దెల్పుదురు. తల్లక్షణంబులు తెలియ వివరించెద అవధరింపుము. 155

సీ॥ స్థానత్రయ మెఱింగి మానితశ్రుతిజాతు
లెఱిఁగియు శుద్ధవైకృతము లైన
సర్వవిధంబు లెఱింగి షడ్జాదికగ్రామ
ములు శుద్ధసత్కృత్రిమమూర్ఛనలును
శుద్ధతానంబులు శుభకూటతానమ్ము
లెఱిఁగియుఁ బ్రస్తారకృత్య మెఱిఁగి
కళలు వర్ణము లలంకారముల్ గ్రహముల
సన్న్యాసముల రాగజాతు లెఱిఁగి

రాగమేళతద్భేద తద్విన్యసమయ
షాడవౌడవ సంపూర్ణచర్య లెఱిఁగి
గేయ మొనరించువాఁడు వాగ్గేయకారు
డనుచు బుధు లంద్రు, రామనృపాగ్రగణ! 156

సీ॥ దేశిమార్గ విభాగదివ్యతౌర్యత్రిక
కలనచేబోధంబు గల్గి మిగుల
సౌందర్యవంతుఁ డై సౌమనస్యము కల్గి
స్వరదోషములు నాల్గు జాఱ విడిచి
కంపితసీత్కృతకావ్యాది పంచవిం
శద్రాగదోష సంచయము దెలిసి
స్వరలయజ్ఞాని యై సాహిత్య చతురుఁ డై
రమణీయ నేత్రతారము లమరి

త్రివలి సంయుక్తుఁడై సమదృష్టి గలిగి
కంఠము దృఢంబు గా నిల్పి ఘనులు మెచ్చ
గేయ మొనరించువాఁడు వాగ్గేయకారుఁ
డనఁగఁ బరఁగును, రామనృపాగ్రగణ్య! 158

గీ॥ తాళవిధములు తత్ప్రాణదశక మెఱిఁగి
యతుల గీతప్రబంధఛాయాదు లెఱిఁగి
కాముకుఁడు గాక సద్వర్ణకలన నేర్చి
గేయపరుఁ డొప్పు, రామభూనాయకేంద్ర! 159

వ॥ మఱియు నిట్టి సద్గుణంబులు గల్గినవాఁ డుత్తమగాయకుం డనఁ బరఁగు. ఇందులోఁ గొన్ని గుణంబులు లేనివాఁడు మధ్యమగాయకుఁ డనఁ బరఁగు; సర్వగుణరహితుం డై కేవలదోషయుక్తుండగువాఁ డధమగాయకుం డనం బరఁగు. ఇది గాక సముదాయలక్షణంబును నదియునుంగాక వేఱు గాయకభేదంబులు నెఱింగించెద, అవధరింపుము. 160

సీ॥ శిక్షకాఖ్యుఁ డనఁగఁ జెలు వందు ననుకారి
రసికుఁ డనంగను రంజకుఁ డన
భావకాఖ్యుఁ డనంగఁ బరఁగు నేకలుఁడన
యమళాఖ్య బృందాఖ్య లనఁగ నిట్టు
లెనమండ్రు గాయకు లెన్నంగ వీరల
లక్షణంబులు విను లక్షణముగ
శిక్షకుం డనువాఁడు శిక్షించు నన్యుల
ననుకారి పరభంగి ననుకరించు
రసము లెసఁగించు రసికుండు రంజకుండు
రక్తి గల్పించు నతిశయవ్యక్తిఁ జూపు
గానమున భావకుఁడను గాయకుండు
రామభూపాల! నిరుపమ రమ్యశీల! 161

గీ॥ ఏకము గఁ బాటఁ బాడువాఁ డేకలుండు
యమళుఁ డనఁగను జోడు గానములు సేయు
బృందమున గాన మొనరింప బృందుఁ డయ్యెఁ
దెలియ వినవయ్య, రామధాత్రీతలేంద్ర! 162

వ॥ ఇది యష్టకాయకభేదం బగు. ఇందులో విశేషించి బృందగా యకుం డుత్తమోత్తముం డని శాస్త్రజ్ఞులు వ్యవహరింతురు. తద్బృందం బన్నది యేమి యనిన, నదియె మేళం బనఁబడియెడి. తల్లక్ష్యం బెఱింగించెద. అవధరింపు. 163

సీ॥ గాయకవాదకగణము బృంద మనంగఁ
దగు నది త్రివిధ మై తనరు నుత్త
మము మధ్యమము నధమము నాఁగ గ్రహముగ
విను మెఱిగింతుఁ దద్విధము లెల్ల
నను వైనముఖ్యగాయకచతుష్టయమును
సదృశగ యక చతు యము మఱియు
గాయనిద్వాదశకంబు వంశికచతు
ష్టయము మార్దమును చతుష్కలగూడ

బృంద మిట్టిది యుత్తమ, మేతదర్ధ
మంద్రు మధ్యమ, మేతదంశాధ్య మధమ
మిందు లోజ్జన నతిహీనదృష్టి యగును
రామభూపాల! వితరణరమ్యశీల! 164

సీ॥ ఈవిధమ్మునఁ గాక యిచ్చకుఁ దగునట్టి
లెంతయుఁ గూర్ప యభేష్ట మగుచు
నుత్తమాభ్యధిక మై యొనరినబృందంబు
కోలాహలాఖ్య మైకొనలు గాంచు
నిట్టిబృందవిశేష మిర వందఁ గుతపాఖ్య
మగు నని భరతాఖ్యుఁ డానతిచ్చె
నతికుతపంబునం దమరి ముఖ్యంబు గా
యకమాళి యింతపాలధిగమించు

నిట్టి బృదంబు మేళాఖ్య నెసఁగు భువిని
ద్రివిధమేళము లీరీతిఁ దెలిసి యచట
గేయ మొనరించువాఁడు వాగ్గేయకారి
చక్రి యనఁ దగు, రామభూజాని వినుము 165

వ॥ ఇది వాగ్గేయకారలక్షణం బగు. ఇంక స్వరరాగదోషంబులు క్రమంబున వివరించెద. అందు స్వరంబులు నాల్గు నెవ్వి యనిన. 166

సీ॥ మఱియు ఖాపుళము బోంభకము నారాటంబు
మిశ్రకాఖ్యంబును మీఱ నాల్గు
స్వరదోషములు। వానివరలక్షణంబులు
విను మెఱింగించెద విశదము గను
సుకుమారధుర్య సుస్నిగ్ధమంద్రకమధ్య
మస్థానసంభవ...పంబు
ఖాపుళం బగు దారకప్రోతనిస్సార
పరుషచ్యుతస్థూలపాటవంబు

బోంబకం బగుఁ ద్రిస్థానగుంభితైక
రమ్యఘనతరగంభీరరాగ మగుచు
నారహాటక లివి రెండు చేరి కలయ
మిశ్రకంబగు రామభూమీశ! వినుము. 167

వ॥ మఱియు నిట్టి మిశ్రకాఖ్యదోషంబు బోంభకఖాపుళస్వరద్వయ సమ్మిళితస్వరూపం బెన్న నొక్క-భేదంబును మఱియు నారహాటకబోంభక స్వరద్వితీయసమ్మిశ్రితస్వరూపం బై యొక్క-భేదంబును నిట్లు రెండు తెఱంగు లయ్యె. అందులో విశేషపౌరుషస్వరూపం బైనబోంభకస్వరంబును స్నిగ్ధ రూపం బైనఖాపుళస్వరంబును బరస్పరశుద్ధరూపంబులు గావున నీరెండు గూడిన మిశ్రకదోషం బత్యంతత్యాజం బై యుండు. మఱియు ఘనరూపం బైననారహాటస్వరంబును, నిస్సారరూపం బైనభోజకస్వరంబును గూడిన మిశ్రకదోషంబు నన్యోన్యవిరుద్ధస్వరాన్వితంబుగావున గేవలహేయం బని యెఱుగవలయు. కాన సంవిరుద్ధంబు లైనమాధుర్యస్థౌల్యాదిస్వరసమ్మిళిత రూపంబులు దెలిసి త్రివిధం బై యుండుబోంభకంబు నిస్సారపరుషస్థూల చ్యుతరూపంబులచేతఁ జతుర్విధం బై యొప్పు చుండు. నారాటంబు త్రిస్థాన కలితఘనరూపంబున నొక్క-భేదంబు, మిశ్రకంబు సముదాయరూపంబున మొదట ద్వివిధ౦ బైనను మఱియును విశేషించి బోంభకఖాపుళస్వరత్రయ క్రమమేళనంబునం జేసి త్రివిధం బయ్యెను నారహాటకబోంభక మేళంబునం జేసి యొక్క-విధంబునం గూడఁ జతుర్విధం బయ్యె. కావున స్వరదోషంబులు

వ॥ ఇది యష్టకాయకభేదం బగు. ఇందులో విశేషించి బృందగాయకుం డుత్తమోత్తముం డని శాస్త్రజ్ఞులు వ్యవహరింతురు. తద్బృందం బన్నది యేమి యనిన, నదియె మేళం బనఁబడియె: ఁల్లక్షణ్యం బెఱింగించెద. అవధరింపు. 163

సీ॥ గాయకవాదకగణము బృంద మనంగఁ
దగు నది త్రివిధ మై తనరు నుత్త
మము మధ్యమము నధమము నాగఁ గ్రమముగ
విను మెఱిగింతుఁ దద్విధము లెల్ల
నను వైనముఖ్యగాయకచతుష్టయమును
సదృశగాయక చతు యము మఱియు
గాయనిద్వాదశకంబు నంశికచతు
ష్టయము మార్దమును చతుష్కలగూడ

బృంద మిట్టిది యుత్తమ, మేతదర్ధ
మం(డు మధ్యమ, మేతదంశాధ్య మధమ
మిందు లొజ్జన నతిహీనదృష్టి యగును
రామభూపాల! వితరణరమ్యశీల! 164

సీ॥ ఈవిధమ్మైనఁ గాక యిచ్చకుఁ దగునట్టి
లెంతయుఁ గూర్ప యభీష్ట మగుచు
నుత్తమాభ్యధిక మై యొనరినబృందంబు
కోలాహలాఖ్య మైకొనలు గాంచు
నిట్టిబృందవిశేష మిర వందఁ గుతపాఖ్య
మగు నని భరతాఖ్యుఁ డానతిచ్చె
నతికుతపంబునం దమరి ముఖ్యంబు గా
యకమాళి యింతపాలధిగమించు

నిట్టి బృదంబు మేళాఖ్య నెసఁగు భువిని
త్రివిధమేళము లీరీతిఁ దెలిసి యచట
గేయ మొనరించువాఁడు వాగ్గేయకారి
చక్రి యనఁ దగు, రామభూజాని వినుము 165

వ॥ ఇది వాగ్గేయకారలక్షణం బగు. ఇంక స్వరరాగదోషంబులు క్రమంబున వివరించెద. అందు స్వరంబులు నాల్గు నెవ్వి యనిన. 166

సీ॥ మఱియు ఖావుళము బోంభకము నారాటంబు
మిశ్రకాఖ్యంబును మీఱ నాల్గు
స్వరదోషములు' వానివరలక్షణంబులు
విను మెఱింగించెద విశదము గను
సుకుమారధుర్య సుస్నిగ్ధమంద్రకమధ్య
మస్థానసంభవ...పంబు
ఖావుళం బగు దారకప్రోతనిస్సార
పరుషచ్యుతస్థూలపాటవంబు

బోంబకం బగుఁ ద్రిస్థానగుంభితైక
రమ్యఘనతరగంభీరరాగ మగుచు
నారహాటక లివి రెండు చేరి కలయ
మిశ్రకంబగు రామభూమీశ! వినుము. 167

వ॥ మఱియు నిట్టి మిశ్రకాఖ్యదోషంబు బోంభకఖావుళస్వరద్వయ సమ్మిళితస్వరూపం బెన్న నొక్క-భేదంబును మఱియు నారహాటకబోంభక స్వరద్వితీయసమ్మిశ్రితస్వరూపం బై యొక్క-భేదంబును నిట్లు రెండు తెఱంగు లయ్యె. అందులో విశేషపౌరుషస్వరూపం బైనబోంభకస్వరంబును స్నిగ్ధ రూపం బైనఖావుళస్వరంబును బరస్పరశుద్ధరూపంబులు గావున నీరెండు గూడిన మిశ్రకదోషం బత్యంతత్యాజం బై యుండు. మఱియు ఘనరూపం బైననారహాటస్వరంబును, నిస్సారరూపం బైనభోజకస్వరంబును గూడిన మిశ్రకదోషంబు నన్యోన్యవిరుద్ధస్వరాన్వితంబుగావున గేవలహేయం బని యెఱుగవలయు. కాన సంవిరుద్ధంబు లైనమాధుర్యస్థౌల్యాదిస్వరసమ్మిళిత రూపంబులు దెలిసి త్రివిధం బై యుండుబోంభకంబు నిస్సారపరుషస్థూల చ్యుతరూపంబులచేతఁ జతుర్విధం బై యొప్పు చుండు. నారాటంబు త్రిస్థాన కలితఘనరూపంబున నొక్క-భేదంబు, మిశ్రకంబు సముదాయరూపంబున మొదట ద్వివిధం బైనను మఱియును విశేషించి బోంభకఖావుళస్వరత్రయ క్రమమేళనంబునం జేసి త్రివిధం బయ్యును నారహాటకబోంభక మేళంబునం జేసి యొక్క-విధంబునం గూడఁ జతుర్విధం బయ్యె. కావున స్వరదోషంబులు

ద్వాదశవిధంబు లయ్యె. ఇట్టిదోషంబులు హరించి గేయంబు సేయువాఁడు వాగ్గేయకారుం డనం బరఁగు. ఇది స్వరదోషవివరణంబు. మఱియు రాగదోషంబులు పంచవింశతివిధంబు లై యుండు తల్లక్షణం బెట్టి దనిన. 168

సీ॥ ఒనరంగ సందష్ట ముద్ఘృష్టభీతిశం
కితకాకకరభసంహతియు ఝుంబు
కాఖ్యంబుఁ దుంబుకావ్యక్తకాఖ్యా వ్యయ
స్థితములుఁ గంపితసత్కృతములు
ననునాసికాఖ్యంబు నటు శిరోద్గీతమ్ము
కంఠదోషణము వికలిత మనఁగ
మఱియు నిరాశనిష్ఠురకనిస్సారచ్ఛి
ద్రాంతశ్రుతివివర్జితాహ్వయములు

నవలఁ కాకుస్వరంబు ప్రయాణయు నగు
మానతాళహీనాఖ్యము లైనయట్టి
పంచవింశతిదోషముల్ పరఁగు నెపుడు
రాగములయందు, రామ! వీరాగ్రగణ్య! 169

వ॥ ఇట్లు, క్రమోద్దిష్టం బైనపంచవింశతిదోషవర్గంబునకుఁ గ్రమంబున లక్షణంబు లెఱింగించెద. వినుము, దంతంబు లొండొంటం గదియించి పంటిగానంబు సేయుట సందష్టం బనంబరఁగు. వీరరసోద్ఘాతగానం బుద్ఘృష్టం బనంబరఁగుఁ భయసహితగానంబు భీతాఖ్యం బగు. త్వరితంబుగా గానంబు సేయుట శంకితాఖ్యం బగు- కాకఘూకనాదంబు కాకాఖ్యంబగు. కంఠం బూర్ధ్వముఖంబు గావించి చేసినగానంబు కరభం బనం బరఁగు. ఫాలవదనకంఠంబులయందు నరంబులు దెలియ మహోద్ధృతంబు గా గానంబు సేయుట ఝుంబుకం బనం బరఁగు. నదియె యంబుకాఖ్యం బని చెప్పుదురు. మఱియుఁ దుంబుకారోత్ఫుల్లగల్లవితగానంబు తుంబుకం బనఁ దగు. గద్గదాషిపనాదం బవ్యక్త్యం బనం బరఁగు. త్రిస్థానవ్యవస్థారహితగానం బవ్యవస్థితాఖ్యం బగు. శిరఃప్రభృతిశరీరాయవకంపకకలితగానంబు కంపితాఖ్యం బగు. పునఃపునస్సీత్కారయుక్తనాదంబు సీత్కృతం బనం బరఁగు. నాసికానుస్యూతగానం బను నాసికాహ్వయం బగు. శిరోవిపాటనోచ్చైర్గానంబు శిరోద్గీతం బనం బరఁగు. అదిస్వరాఖ్యం బగు. మఱియు రక్తిసాహిత్యంబు నిరా

శాఖ్యం బగు. కంఠరోత్పతననాటపారుష్యంబు నిష్ఠురాఖ్యం బగు. నాద కమ ణాపాదనగానదౌర్బల్యంబు నిస్సారాఖ్యం బగు. అవిహితస్వరోచ్చారణంబు ఛిద్రాంతం బనం బరఁగు. అదియె యపస్వరాఖ్యం బనుదోషంబుగాఁ దెల్పు దురు. స్వరవిహితనిజశ్రుతిన్యూనాదిభావంబు శ్రుతివివర్జితం బనం బరఁగు. భయశోకానుసూత్యతస్వరవిశేషంబు కాకుస్వరాఖ్యంబు. రాగాంతరార్ద్ర దేశంబు ప్రయాణ యనం బరఁగు. సమశార్ఙ్గవరాహిత్యం బసమాననామకం బగు. కాలక్రియామానరహితగానంబు తాలమానహీనం బనం బరఁగు. ఇట్లు నిరూపితంబు లైనపంచవింశతిగానదోషంబులు తెలిసి వర్జించి ఘనరక్తిపంజ రాయితవిశ్వనామంబు లైనచతుర్విధరాగభేదంబులు తెలియ నేర్చియు వాది సంవాద్యానువాద్యాదిస్వరంబుల నెఱింగియు, మఱియు నాయిత్తంబును, ఎడుపును, సుద్గ్రాహంబును, జారును, నొక్కును, దాట్లును కంపితంబునొఱ యికయును, ముక్తాయియు, సంచారియు, నొమ్మ్గమకంబులును మొద లయినరాగమార్గంబు లెఱింగియు గానంబు గావించువాఁడు గాయకశేఖరుం డని గాంధర్వవిదు లానతిత్తురు. ఇది రాగదోషనిరూపణం బగు. ఇట్లు పూర్వోక్తప్రకారంబున గీతస్వరూపం బాంతంబు నెఱిఁగించితి. అనిన విని యవ్వలఁ క్రమప్రాప్తం బైననృత్తవాద్యస్వరూపలక్షణం బెట్టి దని యడు గుటయు. 170

— గద్య —

ఇది శ్రీరామభద్ర భద్రాయిత కరుణాకటాక్ష వీక్షణాసంలబ్ధసారస్వత విచిత్ర పోలూరి యోబయామాత్యపుత్ర సకలసజ్జనవిధేయ గోవిందనామధేయ ప్రణీతం బైన రాగతాళచింతామణి యనుసంగీతశాస్త్రప్రబంధంబునందు వింశతి రాగ మేళలక్షణతజ్జన్యరాగనిరూపణ బును, నుత్తమమధ్యమాధమరాగనిర్ణ యంబును, గ్రహసన్యాసషాడవౌడవసంపూర్ణరాగలక్షణకాలనిశ్చయంబును, స్త్రీపుంనపుంసకరాగవివరణంబును, వాగ్గేయకారలక్షణంబును, నష్టవిధగా యకస్వరూపంబును, బృందత్రయనిరూపణంబును, స్వరరాగ దోష వివరణం బును నన్నది చతుర్థాశ్వాసము సంపూర్ణము.

ఇది చతుర్థాశ్వాసము.

# పంచమాశ్వాసము

కం॥ శ్రీరమణీ స్తనకుంకుమ
సారంగ విశాలవక్ష! జలజాతాక్షా!
కారుణ్యాంబుధి ప్రోవుము
శ్రీరమ్యకళాభిరామ! సీతారామా!

వ॥ అవధరింపుము ఇవ్విధంబున రాగతాళచింతామణి యను గ్రంథ నామ నిర్దేశానుగుణంబుగా మొదట రాగస్వరూపం బెఱింగించితి. ఇంకఁ దాళస్వరూపం బెఱింగించెద. ఇట్టి తాళంబులు కాలమార్గాదిదశప్రాణ కలితం బైన తౌర్యత్రికదేహంబునకు జీవప్రాయం బై తద్వ్యవహారంబున దీపించు. గావున మొదటియందుఁ దౌర్యత్రిక స్వరూపనిరూపణం బవశ్యకర్తవ్యం బగుటంజేసి యాంగాంగిన్యాయంబునఁ దాళనిరూపణంబునకు ముందు తౌర్యత్రికస్వరూపంబు వివరించెద. అది యెట్లన్న, నృత్తగీత వాద్యంబులు మూఁడును గూడఁ దౌర్యత్రిక మనం బరఁగు. అదియు నాట్యవేద ప్రతిపాదితం బై యుండు. తన్నాట్యవేదంబు............బ్రహ్మదేవుండు లోకోపకారంబునకై నృత్తగీతవాద్యంబులు చతుర్వేదంబులవలన సరసంబులుగా సంగ్రహించి తచ్ఛాస్త్రంబు నిర్మింప భరతాచార్యులు సుఖంబుగ లోకంబున విస్తారంబు గావించె నని మున్నెఱింగించితి. కావున నట్లు త్రయీజన్యం బైన నృత్తగీతవాద్యత్రయంబు మార్గదేశీయభేదంబులచేత ద్వివిధం బై యుండు. తొల్లి సదాశివప్రోక్తాంబై భరతశాస్త్రమార్గంబున బ్రహ్మభరతాచార్యాదులు ప్రయోగించిన తౌర్యత్రికంబు మార్గం బనం బరఁగు. మున్ను నానాదేశంబులందుఁ దద్దేశీయ జనహృదయరంజనానుగుణంబుగా భరతానుమతి మహాపురుషులు సూచన గావించిన తౌర్యత్రికంబు దేశ్యమానంబున వెల్వొందు. అట్లు ద్వివిధం బైన నృత్తగీతవాద్యత్రయంబులోన ముఖ్యం బైన గీతస్వరంబు మున్నెఱింగించితి. కావున నిం గ్రమప్రాప్తనిరూపణంబు లైన నృత్త్యగీతవాద్యంబులోన నృత్తంబు హావ్యానుగుణం బైనను ప్రథమోద్దిష్టం బయ్యెను. అంగాంగిన్యాయంబున వానికన్న ముఖ్యం బయ్యును ప్రసిద్ధం బగుటంజేసి మొదట నృత్తస్వరూపంబు వివరించెద. అవధరింపుము.

సీ॥ ఘనకీర్తి యొసఁగుఁ బ్రాగల్భ్యవైదగ్ధ్య సౌ
భాగ్యయోగానందభరము లిచ్చు
శౌర్యధైర్య స్థైర్యసౌందర్య వీర్యముల్
గల్గించి సువిలాసకారణము లగు
కడుదుఃఖశోకార్తికలితనిర్వేదంబు
లణఁచి శుద్ధస్థితి నమరఁజేయు
బ్రహ్మపరానంద భావానుభవ మహా
వైభవాదికము గా వరలుచుండు

నారదాదికమునిమనోహారి యగుచు
వెలయు నీవర్ణమునకన్న వేఱె యొకటి
దృశ్యసంశ్రావ్య మై భువిఁ దెలియఁగలదె
చాలఁ బరికింప, రామభూపాల తిలక 3

వ॥ ఇట్లు సర్వార్థసిద్ధంబును సకలజనానందకరంబును నైన నృత్త్యంబు మఱియు నాట్యనృత్త నామ బులచేతఁ ద్రివిధంబై యుండు. అట్టి త్రివిధ నృత్త్యంబునకుఁ గ్రమంబునఁ బ్రయోగకాలనిర్ణయం బెఱింగించెద నది యెట్టి దనిన. 4

సీ॥ సర్వకాలములందుఁ బరఁగు విశేషించి
నాట్య నృత్తైక సందర్శనంబు
నృత్త మెప్పు డటన్న నృపతిఁ సామ్రాజ్యాభి
షేకమహోత్సవ శ్రీలయందు
దేవయాత్రానరదేవయాత్రలయందు
స్త్రీసంగమమునందుఁ బెండ్లియందు
నగరసంసేవాభినవ మందిర ప్రవే
శమునందు పుత్త్రికోత్సవమునందు

సర్వపర్వంబులందును సరసనృత్య
మహిమ జూపిన సంతతమంగళంబు
లమరు నని పల్కె మున్ను పద్మాసనుండు,
రామభూపాల! నిరుపమరమ్యశీల! 5

వ॥ ఇట్లు నిత్యశుభం బైన యీ నాట్యనృత్తంబులకుఁ గ్రమంబున లక్షణంబులను దద్భేదంబులు వివరించెద వినుము. నాట్యం బన్నది శృంగారాభినయరసాది పంక్తి కారణం బగుటంజేసి ముఖ్యత స్స్వరరూపం బై విలసిల్లు. అదియును గేవలంబును నాంగికవాచికాదిచతుర్విధాభినయ ప్రచురం బై విభావానుభావసంచారిభావాదులచేత రసవ్యంజకం బై సామాజికులకు రంజనంబు కల్పించుచు నుండు. అట్టి నర్తనంబు నాట్యం బనం బరఁగు; నానావిధ కథానుబంధబంధుర నాటక ప్రబంధాశ్రితవాక్యార్థ పదార్థం బభినయాత్మకంబు గావునఁ దన్నాట్యంబును భరతాదినాట్యజ్ఞులు నాటకప్రసంగంబులయందుఁ బ్రచురంబుగాఁ బ్రయోగింతురు. ఇట్టి నాట్యంబునకు నభినయంబు గారణంబుగావున, నట్టి యభినయభేదంబు లెఱింగించెద. ఆకర్ణింపుము. 6

సీ॥ ఆంగికవాచికహార్యసాత్త్వికనామ
కాభినయచతుష్టయంబు వలయు
కరచరణాదికాంగస్తోమదర్శనా
భినయ మాంగిక మన ననుసరించు
నాటకాలంకారనయవాగ్విలాసప్ర
చారంబు వాచిక శ్లాఘ్య మయ్యె
హారకేయూరకోటీర వివిధ భూష
ణావళి హార్య మంచ గనఁ బరఁగు
మఱియు సాత్త్వికభావసంభావితంబు
సాత్త్వికం బగుఁ నిటు నాల్గు జాడ లమర
నభినయంబులలోపల నాంగికాభి
నయము త్రివిధంబు, రామభూనాయకేంద్ర! 7

అత్తెఱం గెట్టి దనిన, శాఖాభినయంబును, నంకురాభినయంబును, సూచ్యాభినయంబును ననియెడు నీ యభినయత్రయంబునందు మొదట శాఖాభినయంబు చిత్రవిచిత్రకర ప్రవర్తనాత్మకం బై యొప్పుచుండు నుం దఱ రాఁ దగిన వాక్యంబు నుపజీవించి కావించునభినయంబు లంకురనామకం బై యుండు. భావికార్యోపజీవితంబు లైన కరణాంగహారాదులతోఁ గూడిన యభినయంబు సూచ్యాభినయం బనం బరఁగు. ఏతాదృశాభినయాత్మకంబు నాట్యం బనం దగు. మఱియు విభువానుభావంబుల కాశ్రయం బైన యీ

నాట్యంబులోకధర్మియు నాట్యధర్మియు నని రెండు తెఱంగులఁ బరిఢవిల్లు. తల్లక్షణంబు వినుము. చిత్తవృత్త్యాత్మకం బై కైశికమార్గంబున లోకవృత్తానుకరణపురస్సరంబు గాఁ బ్రవర్తిల్లిన నాట్యంబు లోకధర్మియనఁ దగు. మఱియు బ్రాహ్మవృత్త్యాత్మకం బై కేవలవైదికాశ్రయాంగవిన్యాసపురస్సరం బైన నాట్యంబు నాట్యధర్మి యనం బరఁగు. ఇదియునుం గాక యాంగికాభినయయుక్తంబును నేకోనపంచాశీద్భావ సహితంబు నైన నటనంబు మార్గనృత్తం బనంబరఁగు. మఱియు గాత్రవిక్షేపమార్గం బై సర్వాభినయవర్జితం బై యాంగికప్రకారంబున నటించు నర్తనంబు ,నృత్యం బనం బరఁగు. అట్టి నృత్యంబు తాండవలాస్యభేదంబులచేత ద్వివిధం బై యుండు. తల్లక్షణం బె ట్లన్న వధమానాధికరంబులు గీతంబులును ధ్రువాదితాళంబులును గరణాంగహారాదులునుం గలిగి నటించునప్పుడు మహోదరాంగవిన్యాసంబులు గల్గునది తాండవం బనం దగు. సుకుమారాంగహారంబులు గల్గి శృంగారరస ప్రచురం బై మకరధ్వజవర్ధనం బైన నటనంబు లాస్యం బనం దగు. అందు తాండవం బనం దగునది షోడశవిధం బై యొప్పుచుండు. లాస్యం బన్నది సప్తవిధం బై చెల్వొందుచుండు. ఇట్టి తాండవలాస్యంబులు పార్వతీపరమేశ్వరులకుఁ బ్రియంబు లై లోకప్రసిద్ధంబు లై యుండు. మఱియు నట్టి విషమవికటలఘుభేదంబులచేతఁ ద్రివిధం బై యొప్పు. ఇందులో రజ్జుభ్రమణపూర్వకం బైనది విషమనృత్తం బనం బరఁగు విరూపంబు లైన వక్షోవయవాద్యంగహారంబులు గలది వికటనృత్తం బనం బరఁగు. అల్పంబు లైన కరణాదులు గలిగి రంజకంబు లైన బారిమండలంబులతోఁ గూడినది లఘునృత్తం బనం బరఁగు. కావున నిట్లు నిరూపితంబు లైన నాట్యం బష్టవిధంబులఁ బ్రసిద్ధం బై యుండు. అదియును గాక మఱియును శుద్ధాదిసప్తనాట్యంబులు గల్గియుండు. అది యెట్టి దనిన. 8

గీ|| శుద్ధనాట్యంబనఁ జూపించు నొక్కటి
దేశ్య మనంగ సంధిల్లు నొకటి
పేరణి యనగ నుద్దీపించు నొక్కటి
పెక్కణి యనగ పెంపెక్కు నొక్కటి
కుండలి యనుపేర గొమరొప్పు నొక్కటి
దండనృత్యం బనఁ దనరు నొకటి
బహుచారి యనగను రహి నొప్పు నొక్కటి
యిట్టి నామంబుల నెసగు నొకటి

సప్తనాట్యంబు లాడిన జనుల వినుము
హరుఁడు హరురాణి యజుఁడు నాయ్యజునిరాణి
హరియు హరిరాణి రంభాదు లట్టి నాట్య
విధము లాడిరి, రామభూవిభులలామ! 9

వ॥ ఇవ్విధంబున నాట్యలక్షణం బెఱింగించితి. ఇంక నట్టి నాట్యంబు లాడి యాడింప నేర్చినవాఁడు నాట్యాచార్యుండగు తల్లక్షణం బెఱింగించెద. ఆకర్ణింపుము. 10

సీ॥ మంచికులంబున మహనీయుఁ డై పుట్టి
వరనాట్యశాస్త్రతత్త్వంబుఁ దెలిసి
ఇంద్రియజయము వహించి యూహాపోహ
లెఱిఁగి లక్ష్యముఁ జూపుగరిమఁ గాంచి
కవితఁ జెప్పఁగ నేర్చి ఘనవాద్యవాదనా
దక్షుఁ డై (తా) నాట్యశిక్షఁ గల్గి
శిష్యుల శిక్షింపఁ జిత్రచాతురిఁ బూని
సంగీతవిద్యకు జాణ యగుచు

వివిధ దేశీయనృత్యసంవేది యగుచు,
గామశాస్త్రజ్ఞుఁ డై గర్వకణము లేక
సంప్రదాయాగతోపదేశంబు గల్గి
నటుఁడు విలసిల్లు, రామభూనాయకేంద్ర! 11

సీ॥ అతిమాంసలుఁడు గాక యతికృశాంగుఁడు గాక
పుట్టియు మిక్కిలి పొడుపు గాక
సంస్కృతాంధ్రాదిక సకలదేశోద్భవ
భాషావిశేషము ల్పరఁగఁ దెలిసి
సామాదికాభీష్టసాహిత్యము లెఱింగి
సద్బలంబున జితశ్రమము గల్గి
వేగ వేషాంతరాభోగంబుఁ గొన నేర్చి
సమయోచితంబుగాఁ జదువు గల్గి

తనకు సరి యైన పరిజనుల్ దండఁ గల్గి
తలను దలవెండ్రుకలు గుంపు దాల్చి మిగుల
మధురశారీరనాద సంపదలు గల్గు
వాఁడు నటుఁ డగు, రామభూవలయనాథ! 12

సీ॥ నవయౌవనంబు సౌందర్యంబు శుచియు నా
నాదేశలక్షణజ్ఞాన మహిమ
దేశనృత్తజ్ఞప్తి ధీరత్వమును గల్గి
పాత్ర నొద్దికసేయు పటిమఁ దనరి
మేళవశ్యము గల్గి మేటి యై నిష్కామ
తాయతాంతర్ముఖత్వంబు లమరి
సంగీతసాహిత్యచతురుఁ డై సంకీర్తి
ధన్యుఁ డై నాగవేత్రంబు దాల్చి

ఇంగిత, మెఱింగి నవపాత్రనృత్తశిక్ష
పాత్రముఁ గ జేసి సభలోనఁ జిత్రగతుల
నాట్య మాడింప నేర్చిన నటుఁడు నటుఁడు
రామభూపాల వితరణరమ్యశీల! 13

వ॥ కావున నిట్టి సద్గుణవిశేషంబులు గలవాఁడు నటశేఖరుండని 'పేరు దెల్పుదురు. అట్టి నటులు సాక్షాన్మహానటుం డనునుబోలె సర్వజనపూజ్యుం డై విలసిల్లు. అంత నాగవేత్రశిరోవేష్టనంబులు ధరించు సామర్థ్యంబు గలుగ నేరదు. అది యెట్టి దనినఁ దన్మహత్త్వంబు దెల్పెద. తొల్లి యొక్క సమయంబున సరస్వతీ నదీతీరంబునందు దారుకావనాశ్రమవాసు లైన మునీంద్రు లెల్లను దురహంకార సంకలితహృదయు లై నిరీశ్వరవాదంబునం జేసి కేవల కర్మపరతంత్రు లై మీఱి నిజకాంతాపాతివ్రత్య మహత్త్వంబునం జేసియు, నిజతపోమహత్త్వంబునం జేసియు, లోకేశ్వరుం డైన శివుని నొక్క చీరికిం గొనకయుండు నట్టియెడ, సర్వజ్ఞుఁ డైన పరమేశ్వరుఁడు వారల దురహంకారంబు నివారింపం దలంచి సకలలోకసమ్మోహనాకారధురంధరుం డై దిగంబరవేషంబున దారుకాశ్రమవీథులయందుఁ బ్రవేశించి సకలమోహనానంద తాండవంబు సేయుచు, భిక్షాటనంబుఁ గావించునట్టి సమయంబున నచట్టి

మునిరాజకాంతాజనంబులు పరమేశ్వరుని దివ్యజగన్మోహన దిగంబరాకారంబుఁ గనుంగొని మోహించి కామాంధకారం బావరింప నిరతిశయమోహాపారవశ్యంబున దేహంబు లెఱుంగక నిజనీవీబంధంబులు సంసారబంధంబులఁ బోలి తమకుఁదామే వదలి జాఱ నిర్వాణవేషంబులు ధరించి యమ్మహేశ్వరుని దివ్యమోహన నిర్వాణవేషంబు నిర్నిమేషంబుగాఁ జూచు సమయంబున మహాతపోధను లైన యమ్మునీశ్వరులెల్ల నీశ్వరకృపానిజకాంతా మానభంగంబునకుఁ జాలఁ గోపించి యాభిచారికహోమంబుఁ గావింప నం దొక్క రాక్షసశిరం బుదయించి శివుని డాయం జనునప్పు డప్పరమేశ్వరుఁడు నవ్వుచు నవ్వికటకృత్తిశిరంబుఁ దనశిరంబున ధరించి మఱియొక్క నాగంబు వచ్చినదాని శిరోవేష్టనంబు గావించె. మఱియు నొక్క మహానాగంబు సనుదెంచిన దానిని కటిసూత్రంబుగా వహించె. వేఱొక్క చిత్రవిచిత్రాకార మహానాగేంద్రంబు పఱతెంచినం జూచి యాశ్చర్యంబునం బొదలుచుఁ దన్నాగవిభూషణుండు తన్నాగంబును నిజదివ్యహస్తంబునకుఁ బాత్రం బైన వేత్రంబుగా ధరించి, నిజస్థానంబునకుం జని యం దొక్కనాఁడు మహోల్లాసంబున మహేశ్వరుం డూర్ధ్వతాండవంబు సేయుచు తన తాండవంబునకు జ్ఞాని గ్యా తాళంబు గల్గించిన బ్రహ్మకు సంతోషాతిశయంబున నాగవేత్రంబు శిరోవేష్టనంబులు రెండును బహుమానంబులుగా నొసంగె. అతఁడు వాని గొన్నాళ్లు ధరించి నిజపుత్రుం డైన భరతాచార్యున కొసంగె. అతం డొకనాఁడు రంభాదుల నాట్యంబులు సూచి మెచ్చి వారిని శిక్షించిన నటశేఖరునకుఁ దల్లాంభనంబు లొసంగె. అతం డగ్జునున కొసంగె. ఆతండు భూలోకంబునకుఁ దెచ్చి విస్తారంబు గావించె. ఇట్టు నాగవేత్రశిరోవేష్టనంబులు భూమికి వచ్చిన తెఱం గని పెద్దలు దెల్పుదురు. అట్టి నాగవేత్రంబు ముప్పది యాఱంగుళంబుల నిడుపును, బంచపర్వంబులును, కనిష్ఠాంగుళిస్థౌల్యంబున గలిగి విలసిల్లు. ఇట్టి బెత్తంబు మొదటిగణుపునఁ జంద్రుండును, రెండవ గణుపున రుద్రుండును, మూడవగణుపున విష్ణుండును, నాలవ గణుపున బ్రహ్మదేవుండును, నేనవగణుపున సూర్యుండును, నధిదైవతంబు లై యుండుదురు. అట్టి నాగబెత్తంబు ధరియించిన యమ్మహానర్తకుని శరీరంబునం దెల్ల నీయధిదేవతలు నిల్చి రక్షింతురు. ఇది నాగవేత్రమహాత్త్వంబు ఇట్టిది నాట్యజ్ఞలక్షణంబు. ఇంక నాట్యయోగ్యం బైన పాత్రలక్షణం బెట్టి దనిన.

సీ॥ కులమును గుణమును గోరంతయును లేక
చక్కని రూపు లేశంబు లేక
పూచిక కనుదోయి పొడు వైన నెమ్మేనుఁ
బొట్టితనంబును మిట్ట నొసలుఁ
గడుపెద్దవాతెఱ నిడుదపల్వరుసయుఁ
గొంచెపుఁ జన్నులు గూని వీపుఁ
గొక్కరమెడయును జిక్కినదేహంబు
బలిసిన యొడలును బట్టతలయు

నున్నతపు ఱొమ్ము చింతాకువన్నెకన్ను
లడిరి బెడఁగారు బెడిదంపునడుముఁ గలిగి
వెలయునట్టింద్రు వెలదుఁలు వలదువలదు
నాట్య మొనరింప, రామభూనాయకేంద్ర! 15

వ॥ మఱియును. 16

సీ॥ కఠినదేహము గల్గి కడుఁదామ్రకేశి యై
యతిరక్తి కృష్ణవర్ణాంగి యగుచు
నక్షరవిజ్ఞాన మావంతయును లేక
సంగీతశిక్ష లేశంబు లేక
దీర్ఘరోగవికారి దీన యై ప్రజ్ఞావి
హీన యై యవయవన్యూన యగుచు
దాసికి విధవకుఁ దనుజ యై షట్సప్త
పంచాష్టమాసగర్భములు గల్గి

వెలయునట్టిడి దుర్గుణస్త్రీల నెపుడు
భరతశాస్త్రజ్ఞుఁ డగువాఁడు భవ్యనాట్య
శిక్ష సేయంగరా దని శివుఁడు మున్ను
పార్వతికిఁ దెల్పె, రామభూపాలచంద్ర! 17

వ॥ ఇట్లు దెల్పినదుర్గుణంబులు లేశమాత్రంబులు లేక సకలసాముద్రికశుభలక్షణంబులును, దివ్యసౌందర్యనవయౌవనలాసవిభ్రమంబులును, ధైర్యస్థైర్యచాతుర్యౌదార్యాది సద్గుణవిశేషంబులును, సదాచారసంపత్తియుఁ

గల్గినకాంతాశిరోమాణిక్యంబు నాట్యశిక్షకుఁ బాత్రయై సకలజనస్తోత్రపాత్రయై విలసిల్లు. అట్టికాలాంతరత్నంబు సలక్షణంబుగా భరతకళాశాస్త్రాదు లభ్యసించి నానావిధకళానిధాన నాటకాలంకార ప్రసంగచమత్కారపటుత్వమాన్యసాహిత్యంబు నిత్యంబు గాఁ గల్గి నృత్తగీతవాద్యావద్యహృద్య ప్రయోగానివార్యచాతుర్యధుర్యరా లై రంగమంటపంబున నిల్చి పుష్పాంజలిఁ జేసి, నాట్యంబు గావించుచో 'మొదట సమ'పాదంబును సమదృష్టియుఁ గల్గి రేఖ పట్టి పతాకహస్తంబులతో నిల్చునప్పుడు దాని రేఖయందు సకలదేవత లధివసింతురు. కావున నిట్టి రేఖాసమయంబున సకలశుభలక్షణసంసన్నంబైన నర్తకేశి శిరోమాణిక్యంబున సర్వదేవతామయంబై, సకలజనసందర్శనీయంబై, యాటపాటలచేత సభారంజనంబు సేయుచు నిఖిలసజ్జనపూజనీయంబై యుండు. ఇట్టిది పాత్రలక్షణంబు. మఱియు నాట్యోపకరణసంగవంబునఁ బ్రాప్తావసరంబు గావున, మార్దవికాదిలక్షణంబులు క్రమంబున నెఱింగించెద, ఆకర్ణింపుము. 18

సీ॥ వరవర్ణకవ్యక్తసురుచిత రేఖలు
దనరి యూర్ధ్వకవాద్యకర్మ మెఱిగి
హస్తలాఘవభర మవధానపరిచయ
శ్రమజయపాత్రానుసరణమహిమ
లమరి యుఁ జర్మవాద్యప్రవీణత గల్గి
సకలరంజనసౌందర్య సామ్యహృదయ
మంజుళాచ్ఛాదముల్ మార్దలికుఁడు గల్గి
సకలరంజనసౌందర్యహృదయ

... ... ... ...
... ... ... ...
... ... ... ...
సన్నుతి వహించు, రామభూజనవరేణ్య! 19

గీ॥ ఇట్టిగుణములు గల్గినయట్టివాఁడు
మార్దలికచంద్రుఁ డగు నట్టిమార్దలికులు
నిరువు రైనను నలువురయేని వలయు
నాట్యవేళను, రామభూనాయకేంద్ర! 20

వ॥ మఱియుఁ దాళధారిలక్షణం బెట్టి దనిన. 21

శా॥ తాలజ్ఞానము శీఘ్రహస్తతయునుం దత్తత్స్వరాహిత్య వా
క్పాలీమార్దవముల్ ప్రసన్నముఖముం బాహాక్షరవ్యక్తి లీ
లాలాలిత్యకరస్థిరత్వములు శీలశ్రేయ మాకారముం
జాలం గల్గినవాఁడ తాళధరుఁ డెంచన్, రామభూపాగ్రణీ! 22

వ॥ మఱియు వైణవలక్షణం బెట్టి దనిన. 23

గీ॥ నృత్తగీతవాద్యనిరుపమచాతుర్య
విమలరూపశీల విశదమతులు
గల్గి వెలయువాఁడు ఘనవేణువాద్యంబు
దాల్పవలయు, రామధరణినాథ! 24

వ॥ శ్రుతిభస్త్రికావాద్యధారియును నట్టివాఁడు గావలయు నండ్రు. బృందపాఠకలక్షణంబు మున్ను రాగాశ్వాసంబున నెఱింగించితి. కావున నిట్టి పరిజనంబు గల్గినపాత్ర నాట్యం బైన సభాజనరంజనంబు గావించు నని భరతజ్ఞులు దెల్పుదురు. ఇట్లునాట్యస్వరూపనిరూపణానంతరంబునందుఁ బ్రసంగవశంబునం జేసి మహానటనటీలక్షణంబులును మార్దలికతాళధరవేణుధరాదిస్వరూపంబు లేర్పఱచి వరుసగా నెఱింగించితి. ఇంక వాద్యస్వరూపంబును దన్మహిమయుఁ దద్భేదంబులు క్రమంబున నెఱింగించెద, నవధరింపుము. 25

కం॥ తతమును నానద్ధంబును
నతులిత మగుసుషిరఘనము లనునామములన్
జత యై నాలుగువితములఁ
బొత మగు వాద్యంబు, రామభూపాలమణీ!

వ॥ తల్లక్షణం బెట్టి దనిన. 26

సీ॥ వీణాదితంత్రికావిశ్రుత వాద్యంబు
లన్నియుఁ దతవాద్య మనఁగఁ బరఁగు
వేణుకాహళముఖ్య వివిధ వాదిత్రంబు
లన్నియు సుషిరాఖ్యంబనఁగఁ బరఁగు

మర్దల ప్రముఖచర్మపినద్ధవాద్యంబు
లన్నియు నానద్ధ మనఁగఁ బరఁగు
దాళాదికాంస్యవిస్తార వాదిత్రంబు
లన్నియు ఘనవాద్య మనఁగఁ బరఁగుఁ

దనరు నిట్టి వాద్యభేదములలోన
వెలసియును మర్దళంబును వేణునాద
తాళములు నాల్గు నృత్తగీతప్రధాన
భావమునఁ జెంది, రామభూపాలచంద్ర! 27

వ॥ ఇట్లు లోకప్రసిద్ధం బైన తతానద్ధసుషిరఘననామక చతుర్విధ వాద్యంబులలోన ముఖ్యంబు లై నృత్తగీతప్రధానంబు లై సకలదేవముని జన యోగ్యంబు లైన యీ వీణామృదంగమురళి నాదతాళంబులు నాల్గింటి యందుఁ గల్గిన మహత్త్వంబును నెఱింగించెద. అందు మొదటఁ దతవాద్య ముఖ్యం బైన వీణావాద్యమహిమం బెట్టి దనిన. 28

సీ॥ దండంబు కంభుండు తంత్రులు శాంభవి
కమలాధినాథుండు కకుభ మయ్యె
పత్త్రికయిందిర బ్రహ్మ కుంభాకృతి
నాభి సరస్వతి వైభవంబు
దోరరూపు దోరయును వానుకీ
...జీవాలిసార లినుడు
గావున నీవీణ ఘనసర్వదేవతా
మయమూర్తి యై సర్వమంగళ యగు

బ్రహ్మహత్యాదిపాతకపతితజనులు
భక్తిఁ జేయంగ దర్శనస్పర్శనములు
స్వర్గభోగంబు మోక్షంబు వరలు ననుచు
భరతముని చెప్పె, రామభూపాలచంద్ర! 29

సీ॥ కావున నీరీతి గంధర్వనిపుణులు
వినుతింప శ్లాఘ్య మై వెలయు వీణ
ధర్మార్థకామసంతతమోక్షపురుషార్థ
ములకు సాధన మని మునులు చెప్పి

రది యెట్టు తన విప్రుఁ డశ్వమేధమునందు
వీణ వాయింపుచు వివిధగతుల
గానంబు సేయుట కర్తవ్య మనియును
వసుధాదినాథులు వైణికులకు

ధనము లిత్తు రనియు దరుణులు గాయక
జనులు వలతు రనియుఁ జారుగీత
కామహేతు వనియు గానంబు వీణెను
బోడము ననియు రామభూవరేంద్ర! 30

సీ॥ మఱియు వీణావాద్యమహితవాదనమార్గ
చణు లయ్యు స్వరలయజ్ఞాను లయ్యు
శ్రుతిజాతిలక్షణశోధననిపుణు లై
తాళలక్షణములు తగ నెఱింగి
రాగమార్గజ్ఞానరమణీయు లై మీఱి
లక్షణశుద్ధి గా శిక్ష గల్గి
గానంబు గావించుఘనులకు మోక్షంబు
సులభం బనియు నిటు శ్రుతులు దెల్పు

కతన నీరీతి ధర్మార్థకామమోక్ష
ఫలము లొసఁగుచు వల్లకి వెలయు ననుచు
యాజ్ఞవల్క్యాదిమునిజను లభినుతించి
రి త్తెఱంగున, రామభూమీంద్రచంద్ర! 31

సీ॥ పొలుపొందు నీరీతిఁ బురుషార్థసాధన
విభవంబు గైకొన్నవీణె యెపుడు
సప్తతంత్రీభవస్వరపూర్ణమూర్తి యై
పరివాదిని యనంగ బరిఢవిల్లు
రుద్రప్రియం బైనభద్రస్థితి వహించి
రుద్రవీణె యనంగ రూఢి గాంచు
మఱి రుద్రవీణెయు మార్గభేదముచేత
మహతి యనంగను బృహతి యనఁగ

వరుసఁగ గచ్ఛపియనఁ గళావతి యనంగ
వెలయునిత్యాదినామాంక వీణె లగ్ర
భృతము లౌ నారదాదికప్రియము లగుచు
రామభూపాల! మహనీయ రమ్యశీల! 32

సీ॥ నిత్యనారాయణనియతిశబ్దము మ్రోయు
మహతిని నారదమౌని గాంచు
నెవ్వరి కేలాగు నింపిడునాలాగె
బల్కెడుబృహతి విశ్వావసుండు
వరియించు వేదాదివరవాఙ్మయనినాద
మమరుగచ్ఛపిని బ్రహ్మణి దాల్చు
గాంధర్వమునఁ గల్గుకళల మిన్నగఁబల్క
దొరయు కళావతిఁ దుంబురుండు

దాల్చు నిట్టిఁడివీణెలు తమకుఁదామె
రాగమేళము లమరినరాగము గను
నాద మొదవింపఁ దుంబురునారదాదు
లభవుఁ గొల్తురు, రామభూపాగ్రగణ్య! 33

వ॥ ఇట్లు సకలదేవతామయంబును సకలలోకరంజనంబు నైన యీ వీణమహిమంబు వర్ణింప నవాఙ్మానసగోచరంబై యుండు. మఱియు నిట్టి తంత్రికావాద్యరాజం బైనరుద్రవీణె కనుసారిక లౌస్వరమండలంబును మందిక యనియును, కామాటి యనియును, తంబుఱయనియును, రావణహస్త యనియును నిట్టి జంత్రవాద్యంబులు మార్గభేదంబులు ననేకంబులు గల్గి యుండు. అందు స్వరమండలంబు ద్వావింశతితంత్రికాకలితం బై పార్వతీ ప్రియం బగుటం జేసి రుద్రవీణాసామ్యంబున సకలలోకప్రసిద్ధం బయ్యె. మఱియు నొకింత వీణానుసారంబు లగుటం జేసి దండిక తుంబురువీణె, యని కొందఱు సెప్పుదురు. ఇదియునుంగాక తల్లక్షణంబు భరతశాస్త్రంబునందు బ్రతిపాదితం బై యుండు. మఱియుఁ గామాక్షీ తంబుఱవాద్యంబులు కలికాలకల్పితంబు లని చెప్పుదురు, రావణహస్తం బన్నది కైలాసం బెత్తినసమయంబునఁ బర మేశ్వరప్రార్థనార్థంబుగా ననాదికం బైననిజహస్తంబు జంత్రవాద్యం బొనర్చి గానంబుఁ జేసి యీశ్వరప్రియంబు గావించి రావణుండు వాడినవాద్యంబు

రావణహస్తం బని పెద్దలు చెప్పుదురు, కిన్నెరవాద్యం బని కొంద ఱందురు. ఇట్టివీణాదితంత్రీవాద్యమహిమంబు. మఱియుఁ జర్మవాద్యముఖ్యం బైన మర్దళమహత్త్వం బెట్టి దనిన. 34

సీ॥ కుడిభాగమున బ్రహ్మ యెడమభాగంబున
దైత్యారి నడుమ సదాశివుండు
నివసించు సామజనినదంబు చంద్రుండు
దక్షిణనాదంబు తపనమూర్తి
విలసిల్లు నెడమ కుండలియందు శంఖుండు
కుడికుండలిని దక్షుఁడు వహించు
గోమూత్రికాబంధగుణమున వాసుకి
నంది మృదంగంబునందు వెలయు

నరయ నీరీతి మూర్తిత్రయాత్మ మైన
మర్దళంబునఁ దన్నాదమహిమఁ గొనఁగ
నావహింతురు పరమేశ్వరాజ్ఞఁ బూని
సకలసురలును, రామభూజనవరేణ్య! 35

కం॥ తద్ధింతోన్నంగంబున
సిద్ధిని దగబుగులుపుచ్చు చిత్రమృదంగం
బిద్ధార్ధచంద్రకరమున
శుద్ధిగ వాయింపవలయు సుమీ, రామనృపాల! 36

వ॥ ఇట్లు సకలదేవతామయంబున సకలజనయోగ్యం బైన మర్దళంబునకు నందికేశ్వరుం డధినాయకుం డగు నని యామృదంగమహత్త్వంబు బ్రహ్మదేవుండు నిజపుత్రుం డైనభరతమునికిఁ దెల్పె. ఇట్టిమృదంగవాద్యవాదనసమర్థు లయిన కుమారనందికేశ్వరులు పరమేశ్వరతాండవంబునందు మృదంగంబులు వాద్యంబులు వాయించి శివుని మెప్పింతు రని శాస్త్రసిద్ధంబుగాఁ జెప్పుదురు. గావున నిట్టిమృదంగవాద్యం బితరలోకరంజనం బగుటెంతయుఁ బోద్యంబు. ఇది మృదంగలక్షణంబు. ఇకఁ దత్సజాతీయంబులైనచర్మవాద్యభేదంబు లెట్టి వనిన. 37

సీ॥ తమ్మటమ్ము లనంగఁ దప్పెట లనఁగను
డోలిక లనగ మడ్డుక లనంగఁ
డముకు లనంగఁ దంత్రిమములు వీణలు
ఢక్కలు మలహారు ట్టమరుకములు
పణవవాద్యంబులు పటుఝర్ఝరంబులు
మురజమ్ము లనఁగ గోముఖము లనగఁ

నిట్లు బహుభేదములచేత నింపెసంగి
యంకమాలింగమూర్ధక మనెడుచర్మ
వాద్యభేదము లివికొన్ని వసుధలోనఁ
వెలయు నీరీతి, రామభూవలనాథ! 38

సీ॥ సర్వేశ్వరుం డైనశంకరుం డానంద
తాండవం బొనరింపు చుండువేళ
సూర్యుండు చంద్రుండు సురుచిరమురలికా
వాద్యము ల్దాల్చి సంహృద్యగతులఁ
దాళమానక్రియాధర్మంబు లెఱుఁగుచు
వాయింతు రనియును వాసుదేవుఁ
డైనగోపాలకుం డాగోపగోపికా
జనులరాసక్రీడసలుపువేళ

మురళినాదాతిశయమున మోహపఱచె
ననుచు నీరీతి భరతజ్ఞు లభినుతింప
స్వర్హమై యొప్పు సుషిరవాద్యములలోన
మురళివాద్యంబు, రామభూవరలలామ! 39

వ॥ మఱియు సుషిరవాద్యంబు లెవ్వి యనిన. 40

గీ॥ కాహళము శంఖములు నాఁగ స్వరము శీలు
కర్ణకంబులు భేరీలు కంచుకొమ్ము
బూరుగ లనంగ బహుభంగిఁ బొనఁగు సుషిర
వాద్యవిధములు, రామభూవరలలామ! 41

వ॥ ఘనవాద్యముఖ్యం బైనతాళమహిమం బెట్టి దనిన. 42

సీ॥ నాదము గలుగఁగ నదియును శివరూప
మగు నంద్రు వరుసతో నందులోన
శివనాద మెసఁగు దక్షిణతాళ మావామ
తాళంబు శక్తినాదంబు లొసఁగు

నధిపుఁ డగుశివతాళమధ్యమున శివుడు
దైవమగు శక్తితాళమధ్యమున శక్తి
సొగియ నారదతుంబురుల్ సురలువరుస
దాళములు రెంటికిని, రామధరణినాథ! 43

వ॥ తాళమూలంబునందు బ్రహ్మదేవుండు, తాళమధ్యమున జనార్ద నుండు, తాళయుగ్మాంతరంబునందు రుద్రుండును, నాధిదైవంబు లై యుండుటం జేసి తాళంబు త్రిమూర్త్యాత్మక మై యుండు. మఱియు నిట్టి శివశక్త్యాత్మకతాళంబులు రెంటిలో శక్తితాళంబు కటకాముఖవామ హస్తంబున ధరియించి శివతాళంబు కపిత్థాఖ్యదక్షిణహస్తంబున నెత్తి వాయింపవలయు. ఇట్లు సేయక తద్విపర్యయంబు గావించినచో శివతాళం బునం దల్పనాదంబును, శక్తితాళంబునం దధికనాదంబును సంభవించు. అందువలన రసభంగదోషంబు ఘటియించు. కావున నట్లు గాక యథా క్రమంబు పరమేశ్వర నిర్మితంబయ్యెను, జిటితాళంబు బ్రహ్మనిర్మితం బయ్యెను రెండును లోకప్రసిద్ధంబు లై యుండు. అట్టి చిటితాళంబు ధరి యించి మహేశ్వర తాండవ బునందు బ్రహ్మ తాళం బుగ్గడించు నని భర తజ్ఞులు దెల్పుదు, ఇట్టిది తాళమహత్త్వంబు. మఱియును, గంట జామంట చిఱుఘంట, గజ్జెలు మొద లైన కాంస్య వాద్యంబులు కొన్ని గల వన్నియు ఘనవాద్యజాతీయంబు లై యుండు. అన్నిటిలో ముఖ్యంబును నాట్యాంగంబును, దేవతాళయోగ్యంబును, శివశక్త్యాత్మకంబును నయి తాళంబు విలసిల్లు. ఇది వాద్యనిరూపణం బయ్యె. ఇవ్విధంబున నొక్కొ క్కటి బహురూపంబు లై యుండెడు నృత్తగీతవాద్యస్వరూపంబు లెఱింగిం చితి. ఇంక నట్టి తౌర్యత్రికంబునకుఁ బరమార్థం బైన తాళలక్షణంబు నిరూ పించెద. ఇందు మొదటం దాళస్వరూపమహిమంబు బెట్టి దనిన. 44

సీ॥ సుప్రస్తాభిసంశోభిత తలధాతు
భవరూప తాళశబ్దంబు వెలయుఁ
గావునఁ దౌర్యత్రికంబు తాళంబును
సుప్రతిష్ఠితవృత్తి సొంపుఁ గాంచి
తనధీనవృత్తి యై దాళక్రియామాన
సరణిని లోకరంజనము సేయు
కతమున ఘనగంధగజమున కతినిశి
తాంకుశస్థితి నుద్భటాశ్వమునకుఁ

గర్కశఖలీన సూత్రంబు కరణిఁ బెనఁగి
తాను నడచిన తెఱఁగున దాని నడపుఁ
గాన తౌర్యత్రికనయ ముఖంబు తాళ
మగును నిజ మిది, రానున్నపాగ్రగణ్య! 45

వ॥ మఱియుఁ దన్నిజరూప మెట్టి దనిన. 46

గీ॥ హస్తతలమున వేటొక్క హస్తతలము
నంటఁ దాటించి క్రమ్మఱ హస్త మెత్త
నడుమ నెంతటి కాలంబు నడిచె నదియ
తాళరూపంబు రామభూపాలచంద్ర! 47

వ॥ ఇట్లు తాళక్రియామానస్వరూపం బైన తాళంబునకుఁ దౌర్య త్రికావశ్యకత్వం బెట్టి దనిన. 48

సీ॥ భానుబింబము లేని పగటిచందంబున
రహిాని జంద్రుఁడు లేని రాత్రి పగిది
రాజరక్షణ లేని రాష్ట్రంబురీతిని
దీపంబు లేని మందిరము గతిని
పుణ్యసంపద లేని పురుషునివైఖరి
ధర్మంబు లేని విత్తంబు కరణి
ఘనవితరణ లేని మనుజాధముని భాతి
పతి ప్రోపు లేనట్టి పణఁతుకవలెఁ

ప్రాణవాయువు లేని దేహంబుమాడ్కి
నరయఁ దాళము లేని తౌర్యత్రికంబు
వ్యర్థమగు రంజనము లేక యందుకతనఁ
బొసఁగఁ దాళ మవశ్య మౌ, బుధవరేణ్య! 49

సీ॥ శివరూపమహిమను నులగు నుదారంబు
మఱిలాక్షరము శక్తిమహిమ గాంచు
శివశక్తిరూప విశిష్టలక్షణసమ
న్వితతాళము జగత్పవిత్ర మయ్యె
శివశక్తియుక్తిని జెల్వొందు విశ్వంబు
శివశక్తిరూప మై చెలఁగు నిట్లు
శివశక్తి, రాగవిశేషభావం బైన
తాళంబువలన విస్తార మగుచు

సకల తౌర్యత్రికప్రపంచంబు వెలయు
నిత్యతాళస్వరూప మై నియతి మీఱ
నట్టి తాళంబు మహిమ బ్రహ్మాదులైనఁ
బొగడఁజాలరు, రామభూపాలచంద్ర! 50

గీ॥ తాక్షరముఁ దెల్పుఁ బడియాఱు తాండవములు
లాక్షరముఁ దెల్పు నాయొక్క లాస్యవిధము
నట్టిరీతిని దాళంబు నాట్యరూప
దీపితం బయ్యె, రామధాత్రీతలేంద్ర! 51

వ॥ మఱియు నిట్లు తాళంబు తాండవలాస్యాత్మకంబు గావున, నవియు రెండును నృత్తరూపంబు గావున నదియును గీత వాద్యోపబృంహితం బగుటం జేసి తాళంబు తౌర్యత్రికం బయ్యె. అట్టి తాళజ్ఞానసాఫల్యం బెట్టి దని. 52

సీ॥ తాళస్వరూప మై తౌర్యత్రికం బొప్పుఁ
దాళంబు నాద మై తనరు చుండు
నాదంబె బ్రహ్మ మై నయ మొప్పుఁ గావున
బ్రహ్మస్వరూప మై పరఁగినట్టి

తాళత్వ మెఱేఁగియుఁ దౌర్యత్రికమునందు
వర్తించు నతఁడు తత్త్వజ్ఞుఁ డిట్లు
శివశక్తిరూపంబు శ్రీకరంబును భుక్తి
ముక్తిప్రదము లోకరక్తికరము
పాపపరిహారి దశవిధ ప్రాణయుతము
మంగళప్రద మాతాళమహిమఁ గన్న
మోక్ష మఱిచేత నబ్బునబ్బురము లోక
పావనము తాళ మగు, రామపార్థివేంద్ర! 53

వ॥ ఇవ్విధంబున శివశక్త్యాత్మకం బై తౌర్యత్రికప్రధానం బై కాల క్రియామానలక్షణం బై నాదస్వరూపం బైన తాళంబును దివ్యదేహాక ప్రాణాపానాదిదశప్రాణంబులు భూతమయశరీరిం బోలె. 54

శ్లో॥ కాలో మార్గక్రియాంగాని
గ్రహో జాతి కలా లయా
యతిః ప్రస్తారకశ్చైవ
దశప్రాణాస్సమాహితాః

అనియెడు దశప్రాణంబులు గల్గియుండు. అందు కాలమార్గాదు లైదును మహాప్రాణంబు లై యుండు. ఇతరగ్రహకలాదు లైదును సుప్రాణంబు లై యుండు. అట్టి కాలాదిప్రాణదశకంబులోనఁ గాలప్రాణంబు ప్రాణంబు నుంబోలె ముఖ్యప్రాణం బై యుండు. ఇతరప్రాణనవకంబు తన్మయం బై యుండు. అట్టి కాలప్రాణంబు మొదలుకొని మహాప్రాణంబు లైదింటికి నీ క్రమంబున లక్షణంబు లేర్పఱిచెద. అందు మొదటఁ గాలస్వరూపం బెట్టి దనిన. 55

సీ॥ తమ్మ రేకులు నూఱు తగ దొంతిగా నిల్పి
సూదిచే నది గ్రుచ్చి చూడ నెంత
కాల మా, నది చూడ క్షణ మనఁ బరఁగును
క్షణము లెనిమిది గూడ జరుగు లవము
లవము లెనిమిదిగూడ లలిఁ గాష్ఠ యగునది
కాష్ఠ లెనిమిది గూడఁగల్గు నిమిష
మానిమిషాష్టక మగుఁ గళ; కళలు రెం
డమరఁ జతుర్భాగ మవియు రెండును

తగ నణుద్రుత మది రెండు దనర ద్రుతము
రెండుద్రుత లైన లఘువగు, రెండు లఘువు
లమర గురువు లఘుత్రయ మగును ప్లుతము
రామభూపాల! వితరణరమ్యశీల! 58

వ॥ ఇట్లు దెలిపినకాలభేదంబులలో క్షణంబు మొదలుకొని చతుర్భాగపర్యంతంబును నాఱు సూక్ష్మరూపంబు లై వ్యవహారయోగ్యంబు గాక యుండు, ఇవ్వల నణుద్రుతంబు మొదలుకొని ప్లుతాంతంబుగా నైదు భేదంబులు తరతమభావంబున స్థూలరూపంబు లై తాళాంగంబు లనంబరఁగి వ్యవహారయోగ్యంబు లయ్యె. ఐనను సూక్ష్మంబు లేక స్థూలంబు లైదు గావున నవియును వానికిఁ గారణం బగు నని తెలియవలయు. మఱియు నట్టిస్థూలకాలరూపంబు లైనయణుద్రుతాదు లైదింటియందు నణుద్రుతము పాదమాత్ర మనియును, ద్రుతం బర్ధమాత్ర యనియును, లఘు వేకమాత్ర యనియును, గురువు ద్విమాత్ర యనియును, ప్లుతము త్రిమాత్ర యనియును భరతజ్ఞులు వ్యవహరింతు. ఇట్టిది కాలప్రాణలక్షణంబు. మఱియు రెండవమార్గప్రాణలక్షణం బెట్టి దనిన. 59

గీ॥ దక్షిణము వార్తిక మన జిత్ర మనఁ జిత్ర
తర మనఁగను నర్ధచిత్రతర మనఁగఁ
జిత్రతమ మన మార్గము లెసఁగి యాఱు
తాళమున కొప్పు, రామభూపాలతిలక! 60

వ॥ ఇట్టి మార్గషట్కంబునకుఁ గ్రమంబున లక్షణం బెఱింగించెద. అది యెట్టి దనిన, 61

సీ॥ ఎనిమిది మాత్రల నింపొందు కళతోడ
దక్షిణమార్గంబు దనరుచుండు
నాలుగుమాత్రల నలువొందుఁ కళతోడ
వార్తికమార్గంబు వరలుచుండు
రెండుమాత్రలఁ జాల నిండినకళతోడఁ
జిత్రమార్గం బొప్పుఁ జిత్రమగుచు
మఱియొక్కమాత్రచే దొరసినకళ కల్గి
చిత్రతరంబు రంజిల్లుచుండు

సర్ధమాత్రయె కళ గాంచు సర్ధచిత్ర
తర మనుద్రుతమాత్రను బరఁగుకళను
మలయు నతిచిత్రతమ మిట్లు మార్గషట్క-
మిం పెసంగెను, రామభూమీంద్రతిలక! 62

వ॥ మఱియును మూఁడవక్రియాప్రాణలక్షణం బెట్టి దనిన. 63

సీ॥ మార్గక్రియ లనంగ మఱి దేశ్యకక్రియ
లన నిరుతెఱఁగుల నమరుఁ గ్రియలు
నా రెండుతెఱగుల యందు నొక్కొక్కటి
యెనిమిది తెఱఁగుల నెసఁగు చుండు
నెఱి మించు నావాపనిష్కా-ౕమవిక్షేప
సంప్రదేశధ్రుమశమ్యతాళ
సన్నిపాతాయయష్టవిధమార్గక్రియ
లందు నావాపమాద్యముగ నాల్గు
క్రియొలు నిశ్శబ్దముల్ ధ్రువక్రియయును మొదలు
నాల్గుక్రియలు సశబ్దము లగ్గియుండు
రెండు తెఱఁగుల మార్గక్రియలు వెలయు
రామభూపాల! జగదేక రమ్యశీల! 64

వ॥ మఱియుఁ దేశ్యక్రియనామధేయంబు లెట్టి వనిన 65

సీ॥ ధ్రువకాఖ్య, మొదలిడి తోరంపు సర్పిణి
క్రేష్య పద్మిని వివర్జిత యనంగఁ
దనరు విక్షిప్త పతాకయుఁ బతితయు
నన దేశ్యకక్రియ లష్టవిధము
లగు నందులో ధ్రువకాఖ్యక్రియ సశబ్ద
మగు నితరక్రియ లాఱొకటియు
నిశ్శబ్ద సంజ్ఞల నెఱిమించు నీ రెండు
విధములకు వెలయు వేఱువేఱ

తాళపంచాంగములఁ గొల్చుతాదులందు
పరుస వినియోగ మెఱిగింతుఁ బరఁగ వినుము

సంతత సంగీతసాహిత్య సరసహృదయ!
రామభూపాల! సంతతరమ్యశీల! 66

వ॥ తత్క్రియా వినియోగం బెట్టి దనిన. 67

సీ॥ ఒక్క శబ్దక్రియ యొనరంగ రెండు ని
శ్శబ్దముల్ ప్లుతమున జరపవలయు
నొక సశబ్దంబును నొక్క నిశ్శబ్దంబు
గురువున కెప్పుడుఁ గూర్పవలయు
లఘువు లెచ్చుట నున్న లలితశబ్దక్రియ
లచ్చట నెల్లను నతుకవలయు
ద్రుత మనుద్రుతము పొందుగ నొక్కయొకచోట
శబ్దనిశ్శబ్ద మిశ్రంబు లగుచుఁ

జాల నీరీతి మార్గదేశ్యక్రియాంగ
శబ్ద నిశ్శబ్దగతులు విశాలతాళ
లలిత పంచాంగములయందుఁ దెలుపవలయు
రామభూపాల! మహనీయరమ్యశీల! 68

వ॥ ఇట్లు సశబ్ద నిశ్శబ్దక్రియలచేత వ్యవహరింపఁదగిన తాళస్వరూపంబు హస్తయుగసుయోగ వియోగాత్మకంబు గావునఁ దాదృశవ్యవహారంబు నందుఁ దదీయపంచాంగగోచరం బైన హస్తక్రియాప్రమాణనిర్ణయం బెట్టి దనిన. 69

సీ॥ అంగుళద్వయమాన మమర హస్తము నెత్తఁ
బొసఁగు ననుద్రుతమునకు నెపుడుఁ
జతురంగుళంబుల మితము గా హస్తంబు
ద్రుతమున కెత్తంగ దొరయు నెపుడు
నక్షరకాలంబు వీక్షించి హస్తంబు
లఘువున కెత్తంగ లలిత మగుచు
ద్విగుణిత లఘుమాన విలసితంబు గ హస్త
మెత్తంగ గురువున కిం పెసంగుఁ

త్రిగుణతాంచిత లఘుమాన దీప్త మైన
హ స్త మెత్తుట ప్లుతమున కమరియుండు
నిట్లు హస్తక్రియామాన మెఱుఁగవలయు
తాళగతులందు, రామభూపాలతిలక! 70

వ॥ ఇవ్విధంబునఁ గ్రియాప్రాణలక్షణం బెఱింగించితి. ఇంక నాలవ యంగప్రాణలక్షణంబు వివరించెద. ఎట్లన్న మున్ను దెలిపిన కాలమాన రూపంబు లైన యనుద్రుతాది పంచాంగంబులు భరతశాస్త్ర ప్రసిద్ధంబు లై తాళంబునకుఁ గల్గియుండు. తాదృశాంగ పంచకంబునకుఁ గ్రమంబున జన్మాదిలక్షణంబు లెఱింగించెద, ఆకర్ణింపుము. 71

సీ॥ నాట్యవేదము సేయు నలువ దలంచెఁ ద
న్ముఖ భుజోరు పదాబ్జములను వరుస
ద్రుతలఘు గురువులు దోడ్తోడఁ బ్లుతమును
జనియించి తజ్జన్మసమయమునకు
ముఖమున ఋగ్వేదమున ద్రుతం బుదయించె
మఱి వెన్క లఘువు సామమునఁ గల్గె
గురువు యజుర్వేదసరణిని జన్మించెఁ
బ్లుత మథర్వణవేదమున జనించె

నంగములు నాలు గిట్లు నిజాంగములను
గ్రమముగాఁ గల్గఁ గనుగొని కమలగర్భుఁ
డవ్వల విరామహంస పాదాహ్వయాంగ
ములను గల్పించె, రామభూవలనాథ! 72

వ॥ ఇట్లు బ్రహ్మదేవుండు నిజవదనబాహూరుపాదంబులయందుఁ గ్రమంబునఁ బుట్టిన తాళచతురంగంబులలోన మొదట ద్రుతంబు బ్రాహ్మణ జాతి యనియును, లఘువు క్షత్రియజాతి యనియును, గురువు వైశ్యజాతి యనియును, బ్లుతంబు శూద్రజాతి యనియును బిమ్మటఁ గల్గిన విరామం బక్షరకాలరూపంబున సర్వానుస్యూతంబు గావున, సంకీర్ణం బనియును, నా పిమ్మటఁ గల్గిన హంసపాదంబు సర్వబహిష్కృతంబు గావున సంకీర్ణసంకరం బనియును, గ్రమంబున జాతి నిశ్చయంబు గావించి యిట్లు తరతమభావంబున నిశ్చితంబు లైన షడంగంబులలో సంకరాంగంబులు రెంటిని విసర్జించి

ముఖ్యద్రుతాది చతురంగ ప్రధానంబైన తాళంబుఁ గల్పించి యాతాళంబు బ్రాహ్మణ జాతీయతాళం బని నిశ్చయించి, యంతట గమలగర్భుం డితర క్షత్రియాది జాతీయతాళంబులు గల్పింపఁదలఁచి సంకరంబు లైన విరామ హంసపాదంబులలోనఁ గేవలసంకీర్ణ సంకరం బైనహంసపాదంబు తాళక్రియా సమయంబునఁ గాచిత్కం బైన యగతికగతిప్రాయంబు గా గ్రాహ్యం బౌఁ గాని సర్వథా తాళయోగ్యంబు గా నేర దని వర్జించి విరామంబు సదాను స్యూత లక్షణంబున సంకరం బైనను బ్రస్తారయోగ్యంబు గాను నవశ్య గ్రాహ్యంబుగాను నగు నని యెంచి తాదృశ విరామంబును ద్రుతాపర పర్యాయనామం బని నిశ్చయించి యట్టి యనుద్రుతద్రుతాది పంచాంగ యుక్తంబు లైన తాళంబులు నాల్గు గల్పించె. ఇట్లు మొదటి చతురంగ ప్రధానం బైన క్షత్రియవైశ్యశూద్ర సంకీర్ణజాతి తాళంబులును గ్రమంబుగఁ గల్పించి యిట్టి తాళపంచకంబునకుఁ జతురశ్రాదిపంచకంబు క్రమంబునఁ గల్పించె. గావున బ్రాహ్మణ జాతీయం బైన చతురశ్రతాళప్రస్తారంబు లను ద్రుతంబునకు భేద్యాంగం బైనను సంకరంబు గావునఁ, దద్వర్జితం బై శుద్ధ ద్రుతాది చతురంగమాత్రప్రధానం లై యొప్పుచుండు. కావునఁ దత్ప్రస్తార జన్యతాళంబు లన్నియును సంకరంబు లేక పరిశుద్ధంబు లై యుండు. తక్కిన క్షత్రియత్ర్యశ్రాది తాళప్రస్తారంబులెల్ల సంకరాంగంబు లగు పంచాంగ ప్రధానంబు లై యుండు. కావునఁ దజ్జన్యతాళంబు లవియును దాదృశంబు లై యనుద్రుతయుక్తంబు లై యుండు. ఇట్లు కమలగర్భుండు విప్రాది జాతీయ తాళపంచకంబు గల్పించి తన్మయంబుగాఁ దౌర్యత్రికప్రపంచంబు విస్తారంబు గా నిర్మించె. ఇట్లు కల్పితంబు లైన తాళప్రపంచంబునకు మర్యాదాలక్షణంబు క్షత్రియమూలంబు గావున, నిట్టి తౌర్యత్రికప్రపంచంబునందుఁ గల్గిన చతురశ్రాది పంచజాతీయ తాళజాతంబునకు నన్యోన్యసంకరంబు లేక యుండు. మర్యాదాలక్షణంబునకై నిజబాహుజన్యం బైనక్షత్రియ లఘువును రాజును గావించిన పంచజాతులయందుఁ బంచవిధప్రమాణంబులు గల్గినలఘు రాజు పట్టంబుఁగట్టి తదనుగుణముగా గురువులను బ్లుతద్రుతముల సంఘటించి తౌర్యత్రికప్రపంచంబు రక్షించె. అప్పుడు పంచజాతీయతాళ జన్మంబులు నిజరాజలఘుప్రమాణవిభక్తలక్షణంబు లై పరస్పరసాంకర్యంబు లేక చతురంగపంచాంగాదినిజస్వభావంబులతోఁ బ్రవర్తిల్లుచు నుండు. ఇట్లు పంచజాతులయందుఁ గలిగినబ్రాహ్మణవర్గం బైనద్రుతంబు లన్నింటియందును నొక్కవిధంబున నుండు. మఱియును లఘుగురుప్లుతంబులు తత్తజ్జాతిలఘు

ప్రమాణానుగుణంబుగా భిన్నభిన్నప్రకారంబులై యుండు. సంకరవర్ణంబైన యనుద్రుతంబు త్ర్యశ్రాదిచతుర్జాతులయందును నొక్కరూపం బైనను వెండియు నక్షరకాలరూపంబున సర్వజాతిసాధారణరూపం బై యుండు. ఇట్టి పంచజాతీయతాళప్రస్తారప్రచురం బైనతౌర్యత్రికప్రపంచంబు వేదమూలంబుగాఁ గల్పించి దానికి యథోచితమర్యాదానియామకం బైననాటకంబు బ్రహ్మదేవుఁడు గల్పించె. ఇవ్విధంబునఁ దౌర్యత్రికప్రపంచకర్త యైనచతుర్ముఖ నిజవదనాదిచతురంగంబులయందు జనియించి విప్రాదిచతుర్వర్ణంబు లైన ద్రుతాదిచతురంగంబులకుఁ బిమ్మటఁ బుట్టినమాత్రంబునం జేయుసర్వానుస్యూతం బగుటం జేసి సంకరాఖ్యం బై చతురశ్రవిప్రజాతికి నర్థంబుగా నున్నమాత్రం బైగాని యనుద్రుతంబు ప్రస్తారంబులయందును నక్షరకాల పరీక్షలయందును నర్ధమాత్రం బైనద్రుతంబులో సగం బై పాదమాత్ర యనఁ బరఁగె మఱియు నక్షరకాలరూపంబునఁ దాళంబులకుఁ బ్రథమాంగం బై వెలయుటం జేసి యక్షరం బైనయనుద్రుతంబు ద్రుతాదులకు మొదట నిల్పియును ద్రుతాదిపంచాంగపరిగణనంబుఁ జేసి వ్యవహరింపవలయు. కావున నిట్లు పరిగణితంబు లై బ్రహ్మాంగసంభవంబు లైనయనుద్రుతాది తాళపంచాంగంబులకుఁ గ్రమంబున స్వరూపలక్షణంబును నధిదేవతాక్రమంబును వివరించెద, అది యెట్టి దనిన. 73

సీ॥ అర్ధచంద్రాకృతి నమరు ననుద్రుత
మవ్వలఁ బూర్ణ చంద్రాభ మగుచు
ద్రుత మొప్పు లఘువు పొందుగ నూర్ధ్వశరరూప
మగు వక్రచాపాభ మగును గురువు
గురురేఖ పై శిఖఁ గూర్పఁ బ్లుతాకృతి
యమరు నిం పొందు పంచాంగములకు
నధి దైవతంబుల నమరింతు వినవయ్య
హరి యనుద్రుతమున కధిపతి యగు

హరుఁడు ద్రుతమున కధిదైవ మా లఘువుకు
గిరిజ దైవంబు గౌరియు గిరిశుఁ డిరువు
రరయ గురువున కధినాథు లాప్లుతాధి
పతులు ముమ్మూర్తు లగు, రామపార్థివేంద్ర! 74

వ॥ మఱియు ద్రుతాది తాళపంచాంగంబులకుఁ బర్యాయనామంబు లెట్టి వనిన. 75

సీ॥ అర్ధచంద్రము రంగ మవ్యక్త మనునాసి
కము విరామ మనంగఁ గలిగి క్రమము
గా ననుద్రుతనామకంబులు విలసిల్లు
నర్ధమాత్రంబుస్త్వో వ్యోమాహ్వయంబు
నర్ధబిందు వన మలయాఖ్య మనంగను
ద్రుతనామకంబులు దొరసియుండు
హ్రస్వంబు సరళంబు నలమాత్రకం బని
వ్యాపక మనుపేర్ల వరలు లఘువు

వరుసను ద్విమాత్ర మనఁగ లా వక్ర మనఁగ
దీర్ఘయమళాఖ్యలఁ జెలంగఁ దిరము కొనియె
గురు సమాఖ్యలు భరతజ్ఞకోటి బొగడ
రామభూపాల! వితరణరమ్యశీల! 76

వ॥ మఱియును బ్లుతనామంబు లెట్టి వనిన. 77

గీ॥ త్ర్యంక మనఁగ దీప్తమనఁగ సోమద్భావ
మనఁ ద్రిమాత్రక మన నమరినట్టు
నాల్గుతీఱు లొప్పు నలిగనా ప్లుతమున
కరయ, రామభూవరాగ్రగణ్య! 78

వ॥ ఇట్లు దెలిపిన పర్యాయనామంబులు గైకొని తాళాంగవ్యవహారంబులయందు ననుద్రుతాది పంచాంగంగంబులు గావింపవలయు. ఇట్లు నలువది యైన యంగప్రమాణంబు నిరూపించితి. మఱియుఁ బంచమం బైన జాతిప్రమాణలక్షణం బెట్టి దనినఁ, బూర్వోక్తంబు లైన చతురశ్రత్ర్యశ్ర మిశ్ర ఖండ సంకీర్ణంబు లనియెడు పంచనామంబులు గల్గి క్రమంబున బ్రహ్మక్షత్రియ వైశ్యశూద్రసంకీర్ణంబు లనియెడు పంచజాతులు తాళంబులకు బ్రహ్మనిర్మితంబు లైనవి గల్గి యుండుఁ. అనియును భిన్నభిన్న నిజలఘు ప్రమాణంబుల చేతఁ బరస్పర పృథగ్భావంబులు గాంచి యుండు. అందులో విప్రజాతియైన

చతురశ్రజాతికిఁ బూర్వోక్తక్రమంబున ద్రుతాదిచతురంగంబులును క్షత్రియాదులైన త్ర్యశ్రాది జాతుల కనుద్రుతాది పంచాంగంబు లగు రియుండు. మఱియుఁ గ్రమంబునఁ దల్లఘు ప్రమాణంబు లెఱింగించెద. అది యెట్టిదనిన. 79

సీ॥ చతురక్షరంబుల జరగెడి కాలంబు
చతురశ్రలఘువున సంఘటిల్లు
నాల్గక్షరంబుల నమరినకాలంబు
త్ర్యశ్రకలఘువున కమరి యుండు
సప్తాక్షరాన్విత దీప్తకాలము మిశ్ర
జాతీయ లఘువున జరుగుచుండు
పంచాక్షరాంచిత భవ్యకాలము ఖండ
జాతీయ లఘువున ఖ్యాతి గాంచు

మఱి నవాక్షరకాలంబుమై. దనర్చు
రీతి గాంచెను సంకీర్ణజాతి లఘువు
వెలయు నీరీతి లఘుభేదకలితతాళ
పంచజాతులు, రామభూపాలచంద్ర! 80

వ॥ మఱియు నక్షరం బనంగ నేమి యన్న నదియును ద్రుతఁబనం బరఁగు. అవి రెండు. ద్రుత మనం జనునట్టి ద్రుతానుద్రుతంబులు రెండును సర్వజాతిసాధారణప్రమాణంబు లై యుండు. తక్కిన లఘుగురు ప్లుతంబు తత్తజ్జాతీయాక్షరకాలానుగుణంబుగా భిన్నభిన్నప్రకారంబు లై యుండు. అదియునుంగాక కొందఱు భరతజ్ఞులు క్షత్రియజాతి లఘువు షడక్షరకాలాన్వితంబు గా దని పరిహరించి యక్షరత్రయకాలంబు నిర్వహించి సంఖ్యాప్రస్తారయంత్రాదులయందు నంత్యోపాంత్యతృతీయ షష్ఠనవమస్థానంబులు గూర్చి వ్యవహరించి తౌర్యత్రిక వ్యవహారంబులయందుఁ ద్వ్యక్షరప్రమాణంబు గా లోకలక్ష్యం బనుసరించి తాళంబు ప్రయోగింతురు. ఎట్లన్నను ద్వ్యశ్రజాతికి షడక్షరకాలప్రమాణంబు దేవలోకసిద్ధం బై ప్రామాణికం బై యుండు. అందుఁ బ్రమాణం బేమి యన్నఁ సూళాదిసప్తతాళంబులలో మొదటి ద్రుతంబునందు లఘుగురుద్రుతంబులు మూఁడంగంబులు. కావున నందున్న లఘువు దేవలఘు వనియును, దేశ్యలఘు వనియును, మనుష్యలఘు వనియును గ్రమంబున షడక్షర పంచాక్షర చతురక్షర ప్రమాణంబు

మై యుండు. కావున నా షడక్షరాన్విత లఘువు క్షత్త్రియజాతీయం బై దేవలఘు వని పేరు గాంచి దేవలోకసిద్ధం బై మార్గసూళాది ధ్రువంబు నందుఁ గలిగియుండు. పంచాక్షరలఘువు ఖండజాతీయం బై పూర్వకాల దేశవ్యవహారయోగ్యం బయ్యె. చతురక్షరలఘువు చతురశ్రజాతీయం బై పూర్వకాలదేశవ్యవహారయోగ్యం బగు. చతురక్షరలఘువు చతురశ్ర జాతీయం బై యిప్పటి కలికాలమనుష్య వ్యవహారయోగ్యం బయ్యె. కావున నప్పటిలక్ష్యంబు ననుసరించి యిట్లు ప్రమాణం బైన షడక్షర ప్రమాణంబు త్ర్యశ్రజాతియందుఁ బరిహరింప శక్యంబు గా దని గుణగ్రాహు లైన భరతజ్ఞులు తెలిసి వ్యవహరింపవలయు. ఇట్లు కాలాదిమహాప్రాణపంచకంబు నిరూపించి యింక నుపప్రాణంబు లైనగ్రహకలాలయ యతిప్రస్తారంబులకుఁ గ్రమంబున లక్షణంబు లెఱింగించెద. అందు మొదటిగ్రహం బన్నది యతీ తానాగత సమవిషమభేదంబులచేతఁ జతుర్విధం బై యుండు. దానికిఁ గ్రమంబున సల్లక్షణంబులు వివరించెద. అది యెట్టి దనిన, 81

గీ॥ గీతమునకు వెనుకఁ గీర్తించి తాళంబు
నవియు రెండు నొక్కయవసరమునఁ
దీర్ప నేర్వ నది యతీతక్రమ మనిరి
భరతవిదులు, రామపార్థివేంద్ర! 82

గీ॥ తాళమునకు వెనుకఁ దగ గీత మొనరించి
యవియు రెండు నొక్కహారువు గాఁగఁ
దీర్ప నేర్చి రేని తెలియ ననాగత
మదియ, రామభూవరాగ్రగణ్య! 83

గీ॥ గీతతాళములను గీర్తించి యొకసారి
గాను నదియు రెండు గణఁగి యొక్క
సరిగఁ దీర్చి రేని చను సమగ్రహ మని
యెంచ, రామభూవరేంద్ర! వినుము! 84

గీ॥ తుది మొదళ్లయందు దొరయు సామ్యము లేక
గీతతాళయుగము గిలుకొనఁగ
విషమగతుల నదియు విషమగ్రహం బంద్రు
తాళగతులు రామధారుణీంద్ర! 85

వ॥ ఇట్టు ప్రతిపాదితంబు లైన యీ చతుర్విధగ్రహంబులలోన నతీత గ్రహం బిప్పటివారికిఁ దాళవ్యవహారగోచరంబు గా దంద్రు. లక్ష్యాను గుణంబుగా నది యెఱింగి వ్యవహరింపవలయు. ఇంకఁ గళాప్రాణం బెట్టి దనిన, నదియును నేకకళయు, ద్వికళయు, చతుష్కళయు ననఁ ద్రివిధం బై యుండు. తల్లక్షణంబు క్రమంబునఁ దెల్పెద. అవధరింపుము. 86

గీ॥ ఏకకళ యథాక్షర మగు నెంచ నగుయు
మించఁ గ్రియతోడ రెండు రెట్టించి రేని
మఱి ద్వికళ యగు నని తాళమానవిదులు
తెలియఁజేతురు, రామధాత్రీతలేంద్ర! 87

గీ॥ ద్విగుణితంబు గఁ గ్రియతోడ ద్వికళ రెండ్చి
నడిచెనేనియు నది నూచి నాట్యవిదులు
తెలుపుదురు చతుష్కళ యని తెల్లము గ-
రామభూపాల! మహనీయగమ్యశీల! 88

వ॥ మఱియు లయాఖ్యప్రాణలక్షణం బెఱింగించెద. అది యెట్టి దనిన, లయ యనంగా నృత్తగీతవాద్యత్రయంబునందు నించుమించులు లేక యొక్కసమంబు గాఁ దాళంబు నడుచు; తాళంబు నడుచుట లయ యనం బరఁగు. అదియు విళంబమధ్యద్రుతనామంబులను త్రివిధం బై యుండు. క్రమంబునఁ దల్లక్షణంబులు దెల్పెద. అది యెట్టి దనిన. 89

గీ॥ తన యథాక్షరకాలంబు తాలిమి గను
క్రియను వాడను మెల్లన గీలుకొల్పి
యమరఁ గడపిన నది విలంబాఖ్యలయ య
టంచుఁ దెల్పిరి, రామనృపాగ్రగణ్య! 90

సీ॥ నిజయథాక్షరకాల నియతియుఁ దత్క్రియల్
దఱుఁగ కెప్పటిరీతిఁ దనరి నడువ
దానిని రెట్టించి తగ్గిన మధ్యమ
లయ యంద్రు తాళకాలజ్ఞు లెల్ల
మఱి యథాక్షరకాల మరయంగఁ గ్రియలతోఁ
దొడరి యెప్పటియట్ల నడుచునపుడు

మధ్యమలయతగ్గి మఱియు రెట్టించిన
ద్రుతలయ యని పల్కుదురు మహాత్మ

లిట్లు ద్రుతమధ్య మవిళంబ ప్రాద్యలయల
జాడ లెఱుగుచుఁ దాళము ల్వాడవలయు
నతులతౌర్యత్రిక వ్యవహారములకు
రామభూపాల! మహనీయరమ్యశీల! 91

వ|| ఇట్లు లయప్రాణంబు నిరూపించి యింక యతిప్రాణలక్షణం బెఱింగించెద, వినుము. తాళంబులయం దంగవిన్యాసవిశేషంబు యతి యనం బరంగు. అదియును నవ్విధం బై యుండు. తన్నామంబులు క్రమంబున నెఱింగించెద. అది యెట్టి దనిన. 92

కం|| సమయతి స్రోతోవహాయతి
యమరిన గోపుచ్ఛయతియు నతులమృదంగో
పమయతియు వేదిమధ్యవి
షమయతు లివి యాఱు, రామజనపాలమణీ! 93

వ|| క్రమంబునఁ దల్లక్షణం బెట్టి దనిన. 94

గొప్ప యంగంబేని కుఱుచయంగంబేని
తాళంబులో నెల్ల తావులందు
వరుసగా నొకరీతి వర్తిల్లె నేనియు
సమయతి యనవచ్చుఁ జక్క మొదట
కుఱుచ యంగంబులు కొన్నిటి ఘటియించి
గొప్పయంగంబులు కొనకుఁ గూర్చి
తాళంబు నడిపింపఁ దగునది స్రోతోవ-
హాభిఖ్యయతి యని యార్యు లందు

మొదట గొప్పయంగములను సంధిలఁ జేసి
కొంచెమైనయంగకులము నెల్ల
కొనలఁ జేర్చిన యెడ గోపుచ్ఛయతి యండ్రు
భరతప్రియులు, రామపార్థివేంద్ర! 95

సీ॥ అల్పాంగముల నిల్పి యాద్యంతములయందు
నడుమను నధికాంగ మడరఁజేసి
తాళంబు నడుప మృదంగనామకయతి
యనఁదగు మఱియు నాద్యంతములను
గొప్పయంగంబులు గూర్చి యు నడుపఁగఁ
గుఱుచయంగంబును గూర్చినట్టు
తాళంబు వాడినఁ దగ వేదికామధ్య
యని తాళవిదు లంద్రు ఘనత మీఱ

రగణంబు లఘువును రల మంచు వినుచును
తగణంబు గురువును తగ మనఁ దగు
తగణంబు లఘువును దల మనఁ దగు నంద్రు
రగణంబు గురువును రగ మనఁ దగు॥ 96

గీ॥ నగణవగణద్వయముఁ గూడి నవ మనఁ దగు
నగణహగణద్వయముకూర్పు నహ మనఁ దగు
భగణలఘువులు గూర్చిన భల మనఁ దగు
రామభూపాల! శాశ్వ[illegible]మ్య[illegible]! 97

గీ॥ భగణగురువులు చేరిన భగురు వయ్యె
సగణలలములఁ జేర్చిన సలల మయ్యె
నగణలలములఁ గూర్చిన నలల మయ్యెఁ
నగణగగములు గూడిన నగగ మయ్యెఁ
బంచగీత మిదియ, రామపార్థివేంద్ర! 98

గీ॥ సగణమగణంబు లొనరిన సమ మనఁ దగు
సగణహగణంబు లొనఁగూడి సహ మనఁ దగు
మగజగసగాదిగణములు మఱియుఁ గొన్ని
తెలియఁ దగు నిందు, రామధాత్రీతలేంద్ర! 99

వ॥ ఇవ్విధంబున హగణవగణ లల గగ నల మల రల రగ తల తగ నమనహ భల భగ సలల నలల నగగ వగంబు లనియెడు నేకోనవింశతి నామంబులు గలిగిన యుపగణంబులకు లక్షణంబు నిరూపితం బయ్యె. [illegible] ధం

దశాస్త్రగోచరం బైన వృత్త ప్రస్తారంబునందు గురులఘు విన్యాసాత్మక మగణాద్యష్ట గణోపగణ వ్యవహారంబునుం బోలె, నాట్యశాస్త్ర గోచరం బైన తాళప్రస్తారంబునందు గురులఘు రూపాంగ సద్భావంబునం జేసి తావృశలఘు గురువిన్యాస విశేషరూపం బైన మగణాద్యష్ట గణోపగణ వ్యవహారంబు గల దని భరతజ్ఞులు వ్యవహరింతురు. కావునఁ బ్రసంగ వశంబునం జేసి యిచ్చట గణలక్షం బెఱింగించితి. ఇది యతిప్రాసలక్షణ వివరంబు. ఇంకఁ బ్రస్తారప్రాణలక్షణం బెట్టి దనిన, భారతిశరీరంబునకు నుపప్రాణపంచమం బైన ధనంజయంబును బోలె తాళశరీరంబునకుఁ బంచమప్రాణం బైన ప్రస్తారంబు నిత్యానుస్యూతం బై యుండుఁగావునఁ, దల్లక్షణంబు సవిస్తరంబుగా నెఱింగించెద. ప్రస్తారం బన నేమి యన్నను నక్షరకాల ప్రమాణంబున నొక్క తాళంబునందు బహుతాళంబులు గలుగ విస్తారంబు సేయుట ప్రస్తారం బని చెప్పుచుందురు. అట్టి ప్రస్తారలక్షణజ్ఞానోపయోగంబు గఁ దాళపంచజాత్యనుసారు లైన యంగశ్రేణిసంఖ్య లక్షణంబులు మొదట నిరూపించెద, ఆకర్ణింపుము- 100

సీ॥ బ్రాహ్మణజాతికిఁ బరగ నంగశ్రేణి
మొదటింట ద్రుత మిడి ముందఱిండ్ల
కదియ యేకోత్తర మగునట్లు హెచ్చించి
యది మహత్తోనరించి యందు వ్రాసి
యధికాంగ మల్పాంగ మగుచుఁ గుడియెడ
మల నిల్పి కాలక్రమంబువలన
పలసినయంతయు వ్రాయ నంగశ్రేణి
చను నిట్లు క్షత్రియాదిజాతులందు

నంగకశ్రేణి కాలక్రమానుగతుల
నూలుకొనఁ జేసి మొదట నద్రుతంబు
నదియు నేకోత్తరస్థితి నమర వ్రాయఁ
దగును నాళ మంతయు, రామధారుణీంద్ర! 101

వ॥ మఱియు సంఖ్యాలక్షణంబుఁ దెలిపెద. సంఖ్య యన నే మన్నను నిట్లు లిఖించిన యంగశ్రేణియందలి మహత్తులఁ గనుంగొని యీ మహత్తు
వెట్టు ప్రస్తారించి దీనక్రింద నెన్ని తాళంబులు పుట్టును గన యడిగినచో నేను

హత్తు ప్రస్తారంబున నెన్ని తాళంబులు పుట్టె నని చెప్పుటకు సాధనం బైన
లెక్క సంఖ్య యనం బరఁగు. తల్లక్షణ బు జాతిభేదంబులవలనఁ బంచవిధం
బై యుండు. అది యెఱింగించెద, అవధరింపుము- 102

సీ॥ తొలుత నంత్యోపాంత్య తుర్యషష్ఠంబులు
సంఖ్యఁ గూర్చిన బ్రహ్మజాతిసంఖ్య
చక్క నంత్యోపాంత్యషష్ఠ చతుర్థముల్
సంఖ్యఁ గూర్చిన క్షత్త్రజాతి సంఖ్య
మొనయ నంత్యోపాంత్యమున మను మూర్ఛనల్
సంఖ్య గూర్పగఁ వైశ్యజాతి సంఖ్య
పరఁగ నంత్యోపాంత్య ప్రణవావతార ప
క్షములు గూర్పఁగ శూద్రజాతిసంఖ్య

రహిని నంత్య ముపాంత్యంబు బ్రహ్మపర్వ
తారకావ్యాయసంఖ్యలు దారసిలఁగ
సంఖ్యఁ గూర్చిన సంకీర్ణజాతిసంఖ్య
లనుచుఁ దెల్పిరి, రామనృపాగ్రగణ్య! 103

వ॥ ఇట్లు తత్తజ్జాత్యక్షర కాలక్రమంబున నంకశ్రేణి లిఖించి దాని క్రింద సంఖ్య వ్రాయునప్పుడు, మొదట మొదట నాశాంత్య మొక్కట లిఖించి పమ్మట నంత్యం బొక్కటియును, నాశోపాంత్యంబు మఱియొక్కటియుఁ గూర్చి యవ్వల లిఖించి తజ్జాతిసంఖ్యాప్రకారంబులు గైకొని, లఘు గురు వృత్తంబులక్రింద నాశలు గూర్చుచు నిట్లు పంచజాతులకుఁ బంచ సంఖ్యాభేదంబులు వ్రాసి యీ మహత్తుక్రిందఁ బ్రస్తరించినఁ దాలంబు లెన్ని కల్గె నని తెలియందగు. ఇదియునుంగాక, మఱికొందఱు భరతజ్ఞులు క్షత్త్రియజాతికి దేవలోకప్రసిద్ధం బైన షడక్షరకాల ప్రమాణంబుల లిఖించి తత్క్రమంబునఁ బ్రస్తారయంత్ర నష్టదిష్టాదులు సాధించి వ్యవహరింతురు. తత్ప్రమాణకంబు లౌ పూర్వశాస్త్రంబులు * పోలం బగుటం జేసి క్వచిత్ప్రచురం బైన తాదృశోచ్ఛిన్న శాస్త్రమార్గంబు నెఱుంగనేరక యందఱు పరాన్వయంబున భ్రాంతి వ్యవహారగమ్యం బైన లక్ష్యంబు గనుంగొని తదనుగుణంబు గా లక్షణాంతరంబులు స్వకపోలకల్పితంబులు గావించుటం

* పోలంబు [illegible] పడినవి.

జేసి యది సత్యం బని పెద్ద లంగీకరించి రట్లయినను నృత్తంబును గీతంబును బోలె నసమర్థభ్రాంత లక్ష్యానుగుణం బై పూర్వశాస్త్రమార్గ భ్రష్టం బయ్యును గలికాలజనానురంజనంబు సేయుచుఁ బ్రసిద్ధం బయ్యె. ఇదియు నుంగాక భరతశాస్త్రంబులు బహువిధంబులు గావున నిప్పటి లోకలక్ష్యాను గుణకల్పిత శాస్త్రంబులు గాక సదాశివబ్రహ్మభరతకశ్యపాది పూర్వ భరతంబులలో వర్ణనీయం బైన యీ లోకలక్ష్యానుగుణంబుగా ద్వ్యక్షజాతికిఁ ద్ర్యక్షర ప్రమాణ లఘువు కల దది సిద్ధంబు గాఁ గల దని యుండె నేని యనేక దేశమతం బని సత్యంబుగా విశ్వసించి తల్లక్షణంబును సంగ్రహించి తాళవ్యవహారంబు బుద్ధిమంతు లైన భరతజ్ఞులు గావించుట యోగ్యం బై యుండును. ఇంత మాత్రంబె కాని యాదిమ మహేశ్వరప్రోక్తం బైన షడక్షరకాలకలిత లఘు ప్రమాణంబు క్షత్రియజాతికే యని లోకలక్ష్యభావనం జేసి పరిహరింప శక్యంబు గాదు. ఇది వీరినిశ్చయంబు. ఇట్లు నిజసంఖ్యాలక్షణం బెఱింగించితి. ఇంక నిజసంఖ్యక్రిందఁ బాతాళసంఖ్య లిఖించు క్రమంబుఁ దెలిపెద. అది యెట్టి దనిన. 104

గీ॥ అంత్యతారోర్ధ్వనిలయ ముపాంత్యగృహాంక
క్రమము గా జాతిసంఖ్యాప్రకారములకు
సంఖ్య మార్చినఁ బాతాళసంఖ్య కాదె
వసుగుణాఖ్యాన, రామనృపాగ్రగణ్య! 105

వ॥ ఇట్లు పాతాళసంఖ్య లిఖియించిన దాని యిష్టపాతాళసంఖ్య నెంచఁదగు. అది యెట్టి దనిన. 106

గీ॥ ఆశతో నంత్య మొక్కటి యండ నిడియు
రెండియును నంత్య మొక్కటి వేసి యవల
మఱియుఁ దజ్జాతిసంఖ్యాక్రమాన గూర్ప
నిష్టపాతాళ మది, రామనృపతిచంద్ర! 107

వ॥ ఇవ్విధంబునఁ దెలిపిన సంఖ్యలయందు మొదటి నిజసంఖ్యకు మున్నె ఫలంబు దెల్పితి. ఇంకఁ బాతాళేష్ట పాతాళ సంఖ్యాఫల లక్షణం బెఱింగించెద. అది యెట్టి దనిన. 108

సీ॥ ప్రస్తారములయందు బ్రహ్మవశం బైన
లఘుగురులకు మూల... గనియె
నిన్నిన్ని యని తెల్పి యితర జాతులయందు
నిన్ని యనుద్రుత లిన్ని ద్రుతలు
లఘుగురుప్లుత లిన్ని లలి నుండు ననిజాతి
సంఖ్యాక్రమంబునఁ జక్కఁ దెలిపి
యిన్నియు లాంపము లిన్ని లఘుగురు ప్లు
తాంత తాళము లని యగ్రజాతి

కనుద్రుతాంతాది తాళచయంబు వలనఁ
గలుగు పాతాళసంఖ్య లొక్కటిగఁ జేసి
జాలఁ దెల్పిరి పాతాళసంఖ్య ఫలము
లభినయజ్ఞులు, రామనృపాగ్రగణ్య! 109

వ॥ ఇట్లు సంఖ్యాలక్షణంబు నిజపాతాళేష్ట పాతాళభేదంబుచేతఁ జతుర్విధంబుగాఁ బ్రతిపాదితం బయ్యె. ఇంకఁ బ్రస్తారలక్షణం బెఱింగించెద, ప్రస్తారంబు బహువిధంబు లై యుండు. అట నంగశ్రేణియందలి మహత్తు లెన్ని గల వన్నిటిక్రిందను బ్రస్తారంబు పుట్టుగావున మహత్తు లెన్నియ్యెనో యన్నిప్రస్తారంబులు గలిగి యుండునట్లు బహువిధంబైన ప్రస్తారంబు మొదట జాతిభేదంబునఁ జేసి పంచవిధం బై యొప్పు. అందు మొదటఁ జతురశ్ర ప్రస్తారంబునందు బ్రహ్మంగ సంభవం బైన ద్రుతాంగ చతురంగంబులే కాని యన్యాంగంబు సంఘటింప నేరదు. పంచమం బైన యనుద్రుతంబు ద్రుతాను సారి యై......ని క్రిందఁ బ్రస్తారయోగ్యం బైన యనంత్యజన్యంబు గావున శుద్ధజాతి ప్రస్తారంబునందు సంకలితంబు గా దని సదాశివ బ్రహ్మాది భేద తారతమ్యంబులు వివరించె. ఇట్లు ప్రస్తారయోగ్యం బైన విరామంబు పరిహరించి నిర్ణయించుట కేమి కారణం బనిన, వినుము. లోక పితామహుం డనఁ దనరు చతుర్ముఖుండును జరాచర ప్రపంచంబుఁ గల్పించి భూతమయ ప్రాణి శరీరంబు లన్నియు నొక్కవిధంబైనను నందులోని హరితాది వర్ణంబులును గోచారుగుణస్వభావంబులును నుత్తమాధమభావతారతమ్యంబులును భిన్నభిన్న ప్రకారంబులు గా నీ ప్రాణి శరీరకంబులకు నెట్లు గల్పించె నవ్విధంబు నొక్కవిధం బై యుండ దని బహువిధంపు లోకప్రపంచంబుఁ గల్పించి యిట్లు తౌర్యత్రిక ప్రపంచంబునందుఁ గాలనాదస్వరూపంబు లైన తాళ .శక్తి

రంబులు వినోదార్థంబు గా జాతిలక్షణ క్రియాభేదంబులచేత భిన్నభిన్న ప్రకారంబులఁజేసి గల్పించె. ఇట్లు సర్వస్వతంత్రం బైన బ్రహ్మాది లోకేశ్వరుల సిద్ధ సంకల్పంబులు త్రోయ శక్యంబులు గావు. కావునఁ జతుర ప్రకార ప్రస్తారంబులు ద్రుతాది శుద్ధ చతురంగ ప్రధానంబు లై యుండు. ఇట్టి జాతి ప్రస్తారంబులు నాల్గును నసుద్రుతయుక్తంబు లగుటంజేసి పంచాంగ ప్రధానంబు లై యుండు. మఱియునట్టి చతురశ్ర ప్రస్తారంబునందు భేద్యాంగంబులు నాల్గయినను బంచాంగ వ్యాపారంబునంజేసి పంచాంగ ప్రస్తార నామంబు గలుగు. కావున నాది ప్రస్తారంబునందు ద్రుతంబుకంటె నల్పాంగంబును, ప్లుతంబుకంటె నధికాంగంబును నని యెఱింగి సర్వద్రుతాంతంబు గా నక్షరకాలక్రమంబునఁ బ్రస్తరింపవలయు. ఇతరజాతి ప్రస్తారంబులయందు విరామంబుకంటె నల్పాంగంబును, ప్లుతంబుకంటె నధికాంగంబును లే దని తెలిసి యక్షర కాలక్రమంబున సర్వానుద్రుతాంతంబు గా భరతజ్ఞులు ప్రస్తరింపవలయు. ఇది ప్రస్తారవర్గంబు. ఇంక నిట్టి ప్రస్తారంబునకు ఫలంబేమి యన్న నంగశ్రేణిసంఖ్యాక్రమంబున నిట్టి మహత్తుక్రింద నిన్ని తాళంబులు పుట్టె నని తెలియ నెట్లగునని యితరు లడిగిన నందుకుఁ బ్రస్తారంబొనర్చి చూచినఁ గాక తాళసంఖ్య నిశ్చయింపరాదు. కావున నందుకుఁ బ్రస్తారంబావశ్యకం బై యుండుటంజేసి తల్లేఖనోపాయంబు తెలిపెద. అది యెట్టి దనిన. 110

సీ॥ జాతులలో నెట్టి జాతియం దైనను
బ్రస్తారయోగ్యమహత్తు చిక్క-
నందు భేద్యం బైన యంగంబు క్రింద న
ల్పాంగంబు నుంధించి యచ్చట శేష
మక్షర కాలక్రమానురోధంబు గా
దగ మహత్తును జేయఁ దగిన జేసి
కర్తవ్యమున నిల్పి గణన-కెక్కుడునట్లు
మహతు సేయంగను మఱఁగినట్టి

కుడి నడుము నిడియును జిక్కి-కొనిన యట్టి
యధిక మల్పంబు నిడుచు యథాంగమును య
థాంగము గ వ్రాయఁ బ్రస్తార మమరు నిట్లు
జాతులై దింటికిని, రామజనవరేణ్య! 111

వ॥ ఇట్లీలంగునఁ జతురశ్రంబునందు సర్వద్రుతతాళాంతబును నితర జాతులయందు సర్వానుద్రుత తాళాంతంబును గల్గఁ బ్రస్తరించిన ప్రస్తారంబులు మహాభేదంబులవలన భిన్న భిన్న సంఖ్యాన్వితంబు లై బహువిధంబులై యుండు. కావునఁ దాళంబు లనంతంబు లనుచుఁ దెలియం దగు. ఇది ప్రస్తారలక్షణం బగు. ఇట్లు ప్రస్తారితంబు లైన తాళంబులకు నష్టోద్దిష్టభావంబులు దెల్పెద. తద్విధంబెట్టి దన్న నిన్ని మాత్రల మహత్తుకిం గఁ బ్రస్తరించినతాళంబులయందు నిన్నవ తాళంబు కనుపట్టు దది యెట్టి దని యడిగిన తాళంబు నష్టాఖ్యం బగు. ఇట్టి యంగంబులు గలిగిన తాళంబు ప్రస్తారంబునందు నెన్నవ దని యుద్దేశించి యడిగినతాళం బుద్దిష్టాఖ్యం బగు. ఇట్టి నష్టోద్దిష్టంబులు రెండును పంచజాతి క్రమంబున దశవిధంబు లయ్యె. క్రమంబున దానికినెల్ల సంగశ్రేణిసంఖ్యలయందుఁ దత్తజ్జాతి సంఖ్యానుసారంబుగఁ దల్లక్షణంబు లెట్టి వనిన:— 112

సీ॥ అడిగిన లెక్క మహత్తులెక్కలలోనఁ
బుచ్చి యంత్యోపాంత్యములు మహత్త్వ
మును గూర్చి భుక్తిఁ బ్లుతము రెండింట
వెంటనే త్రోసి యావెక్క గురువ
కలరుచు నంత్య ముపాంత్యముఁ గూర్చి రెం
డింట్లభుక్తిఁ ద్రోసి యరయ లఘువు
నకు నొక్కయిలు గూర్చి యొకయిల్లె భుక్తిఁ
గడపుచుఁ దనచేతఁ గలుగుసంఖ్య

కిట్టి సంఖ్యలఁ దగినవి యిడి ద్రుతములు
తొడరి మాత్రల కొదవకు ద్రుతము నిడుచుఁ
దెల్పఁ దగునిట్లు విప్రజాతీయనష్ట
తాళ మిది, రామభూపాలచంద్రవర్య! 113

వ॥ ఇవ్విధంబున సంగశ్రేణి సంఖ్యాక్రమంబుఁ జూచుకొని జాతిసంఖ్యామార్గంబున నష్టతాళంబు దెలుపవలయు. ఇంక నిట్టి నష్టతాళోద్ధార క్రమంబున నుద్దిష్టతాళంబు దెలుపఁదగు. అది యెట్టిదనిన 114

సీ॥ ద్విజజాతితాళసంధితచారులఘుగురు
ప్లుతములఁ గని తొంటిగతిని నింద్లు
సంగతి గావించి సరిలెక్కలకు వచ్చి
నవి యని భక్తము లవలఁ గడపి
యీక్షించి ద్రుతముల నివి సరిపోఁగ లె
క్కలకు వచ్చిన వంచుఁ దెలిసి మాత్ర
కొదవకు నీద్రుత మొదవె నం చెఱిఁగించి
సమసంఖ్య లన్నియుఁ జక్కఁ గూర్చి

యొకటిగఁ జేర్చి యా *యొట్టులెక్క మొదటి
సంఖ్యలోఁ ద్రోసి లెక్కకు సంఖ్యఁ జూపి
పల్కఁ దగు నిట్టితాళ మీపట్టు దయినఁ
బోఁగ నుద్దిష్ట మని రామభూపవరేంద్ర! 115

వ॥ ఇట్లు చతురశ్రనష్టోద్దిష్టంబులు నిరూపితంబు లయ్యె. ఇకఁ ద్య్రశ్ర
నష్టోద్దిష్టంబు లెట్టి వనిన 116

సీ॥ అడిగిన లెక్క మహత్తులెక్కను ద్రోసి
యంత్య ముపాంత్యపష్ఠాంకములను
నొనఁగూర్చి ప్లుతమున కొనరంగ భుక్తికే
నారింప జెప్పుచు నపల గురున
కంత్య ముపాంత్య పడర్కము లూర్చుచు
నింపుతో భుక్తి యాఁటెంటఁ జొనిప
లఘువు నంత్యోపాంత్యలలితంబుగం జేసి
నాల్గింప భుక్తికి నడిపి ద్రుతకు

నొక్కయి ల్లార్చి భుక్తికి నొక్క టిచ్చి
చేతి సంఖ్యకు గృహసంఖ్య చేరకున్న
మాత్ర కొదవైన నిది విరామమునఁ ద్ర్యశ్ర
నష్ట మని యండ్రు, రామభూనాయకేంద్ర! 117

* ఒట్టు లెక్క = ఉంచిన లెక్క.

వ॥ మఱియుఁ దదనుసారియా నుద్దిష్టలక్షణం బెట్టి దనిన 118

సీ॥ క్షేత్రితాళమునందుఁ గని ద్రుతలఘుగురు
ప్లుతముల కారీతిఁబూన్చి యిట్లు
సంధి లేనివి యెల్ల సరియైన లెక్కలఁ
గనిపించి భుక్తులు గట్టు నొసగి
మఱి విరామంబులు సరిగాని లెక్కల
కమరిన పని దెల్పి యయిన మాత్ర
కొదవలకు విరామ మొదవుట యెఱిఁగించి
సమసంఖ్య లన్నియుఁ జక్కఁ గూర్చి

యంతుగాఁ జేసి యాలెక్క యామహత్తు
లెక్కలోఁ ద్రోసి మిగిలిన లెక్కఁ గాంచి
తెలుపఁ దగు నిట్టితాళ మీదిక్కు దనుచు
క్షేత్రియోద్దిష్ట మది, రామజనవరేణ్య! 119

వ॥ మఱియు మిశ్రనష్టోద్దిష్ట మెట్టి దనిన. 120

సీ॥ అడిగిన సంఖ్య మహత్తుసంఖ్యను ద్రోసి
ప్లుతము సంతోశ్యపాంత్యమును సురేంద్ర
సంగతంబుగఁ గూడి సవరించి భుక్తికి
నేడింట్లు గురువుకు నిం పెసంగఁ
జక్క సంతోశ్యపాంత్య సప్తముంబులు గూర్చి
నేడింట్లు భుక్తికి నెఱిఁగి త్రోసి
లఘువు సంతోశ్యపాంత్యలలితమ్ము గాఁ గూర్చి
భుక్తికి రెండింట్లుఁ బుచ్చి ద్రుతకు

నొక్కయిలు గూర్చి భుక్తికి నొక్కయిల్లె
చేతిలో లెక్క సరిపోమిచే విరామ
మిడుచుఁ గొదవకు నడచుట నెసఁగు మిశ్ర
నష్టతాళంబు, రామభూనాయకేంద్ర! 121

వ॥ మఱియు మిశ్రకోద్దిష్టతాళం బెట్టి దనిన 122

సీ॥ మిశ్రతాళమునఁ బమ్మిన ద్రుతలఘుగురు
ప్లుతములఁ గని పట్టి పోల్కి నిట్లు
సవరించి సరి యైనసంఖ్యల కిద్వి వచ్చె
నని భుక్తి యెప్పటియట్లు వ్రాసి
యట విరామముఁ జూచి యిది సరిపోను లె
క్కకు వచ్చె నని తెల్పి కణఁగి మాత్ర
కొదవకును ద్రుత మొదవుటఁ దెలియించి
సరిసంఖ్య లన్నియుఁ జక్క నొక్క

నియతిగాఁ గూడి యాసంఖ్య నిజమహత్తు
సంఖ్య నూడ్చియుఁ జిక్కిన సంఖ్యఁ జూచి
యిట్టితాళంబు నిచ్చోట నెసఁగె ననిన
మిశ్రకోద్దిష్ట మిది, రామమేదినీంద్ర! 123

వ॥ మఱియును ఖండజాతి నష్టోద్దిష్టంబు లెట్టి వనిన

సీ॥ అడిగిన లెక్కను మహత్తు లెక్కను వ్రాసి
యంత్య ముపాంత్యబాణాంతతా
ములఁ గూర్చి యైదింట్లు ప్లుతభుక్తికి నొసంగి
గురున కంత్యోపాంత్యశరయుతము గ
నమరించి భుక్తికి నయి దింట్లు వర్జించి
యంత్య ముపాంత్యగృహంబుఁ గూర్చి
లఘువుకు మూఁ డింట్లు లవి భుక్తిఁ ద్రోయుచు
ద్రుత కొక్కయిలు గూర్చి యొనర భుక్తి

యొక్కయి ల్లెచ్చి చేతిలో లెక్కయింట
లెక్కలకుఁ దగ్గమాత్రల లెక్క కొదవ
కెనయఁ గూర్తు రను ద్రుత మిట్లు ఖండ
నష్టతాళంబు, రామభూనాయకేంద్ర! 125

వ॥ మఱియు నుద్దిష్టక్రమం బెట్టి దనిన 126

సీ॥ ఖండతాళమునందుఁ గల ద్రుతలఘుగురు
ప్లుతమున కని తొంటిగతిని గ్రహము
లోనఁగూర్చి సరిసంఖ్య లోనరిన నిది వచ్చె
నని భుక్తులారీతి నమరఁ ద్రోసి
సరి పోనిలెక్కల కరయ ననుద్రుతుల్
మాత్రల కొదలకు మఱి విరామ
మున్నది యని తెల్పి యిన్నగా సరిలెక్క
లన్నియు నొకటిగా నమరఁ గూర్చి

యట్టి సంఖ్యను ద్రోసి యా మహాతు సంఖ్య
లోన మిగిలిన సంఖ్య సనాము గాను
నిట్టి తాళంబు లీపట్ల నెసఁగు నని
యనరు నుద్దిష్ట మిది, రామమనుజనాథ! 127

వ॥ మఱియు సంకీర్ణ జాతి నష్టోద్దిష్టంబు లేర్పఱచెద. తత్క్రమం బెట్టి
దనిన. 128

సీ॥ ఆడిగిన సంఖ్య మహాత్తు సంఖ్యను ద్రోసి
యంత్య ముపాంత్యంబు లబ్జగర్భ
పర్వంబు లోనఁగూర్చి భవ్యప్లుతంబున
కిండ్లు తొమ్మిది భుక్తి కిటు గురునకుఁ
బరఁగ నంత్యోపాంత్య పద్మాసనులఁ గూర్చి
యిండ్లు తొమ్మిది భుక్తికి నెనయఁ ద్రోసి
యంత్య ముపాంత్యంబు నమరించి లఘువుకు
భుక్తి నే డిండ్లు పోఁగ విడిచి

యొకటి గూర్చుచు ద్రుతభుక్తి కేనొక టిడి
చేతిలో లెక్క సరి పోమిచేత మాత్ర
కొదవచేత ననుద్రుతు ల్గూర్ప సంక
రాఖ్య నష్టంబు, రామనృపాగ్రగణ్య! 129

వ॥ మఱియు సంకీర్ణోద్దిష్ట తాళంబు లెట్టి వనిన. 130

సీ॥ సంకీర్ణతాళ మెసంగఁ బ్లుతంబున
గురుద్రుతలఘువులు గూర్చి యిట్లు
జత గూర్చి సరి గైన సంఖ్యల కివి గల్గె
నని భుక్తి మునుపటియట్లు ద్రోసి
మఱియును ద్రుత లున్న వరుసలు గని యవి
సరి పోని లెక్కలజాడ లనుచు
మాత్రల కొదవకు మలయ విరామంబు
లని యుంచి సరిలెక్క లన్ని యొక్క

హరువుగాఁ గూర్చి యా లెక్క దౌ మహత్తు
లెక్కలోఁ ద్రోసి మిగిలిన లెక్కఁ జూపి
యిట్టి తాళంబు లిచ్చోట నెసఁగు ననఁగఁ
బరఁగు నుద్దిష్ట మిది. రామపార్థివేంద్ర! 131

వ॥ ఇట్లు ప్రస్తారజన్యతాళంబుల కత్యావశ్యకంబు లైన దశవిధ నష్టోద్దిష్ట తాళోద్ధారక్రమంబు లెఱింగించితి. అదియునుంగాక యవి పత్పంచ జాతియ ప్రస్తారభయంబున వివరింప లే దయ్యె. ఇట్టిది ప్రస్తారంబు. ఇట్లు కాలాదిజాత్యంబు లైన మహాప్రాణంబు లైదును గ్రహాది ప్రస్తారాంతంబు లైన యుపప్రాణంబు లైదును గూడ దశప్రాణంబులు నిరూపితంబు లయ్యె. ఇట్టి తాళ శ్రీప్రాణంబులందుఁ బూర్వోద్దేశక్రమంబు. 'గ్రహంబు పెమ్మట జాతి కాక, జాతి పెమ్మట గ్రహంబు లేదు. కావునఁ బ్రసిద్ధి పూర్వోద్దేశంబులకు వ్యత్యాసం బెట్లు సేయం దగు నన్నచో, వినుము. తత్పూర్వోద్దేశంబు పరిగణనామాత్రక ప్రయోజనం బగుఁ గాని తారతమ్యాపాదకంబు గాదు. కావునఁ దారతమ్యంబుగల్గుటం జేసి వ్యత్యాసకరణంబు దోషాపాదకంబు గానేరదు. అట్టి తారతమ్యం బెట్టిదనిన వినుము, తాళప్రాణికిఁ గాలప్రాణంబు చైతన్యస్వరూపంబు. మార్గం బాకారవిశేషరూపంబు. క్రియాప్రాణంబు సహజ చర్యా ప్రతిపాదకంబు అంగప్రాణంబు కరచరణాది రూపంబు జాతి జన్మ స్థానంబు. కావున నీ యైదును నత్యావశ్యకంబు లైన మహాప్రాణంబు లనం బరఁగు. మఱియు గ్రహం బన్నది గ్రాహ్యాగ్రాహకత్వనిరూపకంబు. కళాప్రాణంబు తేజోబలప్రతిపానంబు. లయప్రాణంబులకుఁ దారతమ్యంబు వివరించుట వలన జాతిగ్రహ వ్యత్యాసంబు సేయుటం జేసి

పూర్వోద్దిష్టమార్గంబునకు శ్రేయస్కరం బగుఁగాని, భంగంబు గాదనియును నది కల్పనాచమత్కారం బనియును గుణగ్రాహకు లైన భరతజ్ఞశేఖరు లంగీకరింపవలయు. ఇట్లు దశప్రాణయుక్తం బై తౌర్యత్రిక ప్రపంచనిర్వాహకం బై సకలభరత శాస్త్రప్రతిపాదితం బై శివశక్త్యాత్మకం బైన నాట్యవేదంబునకు మహాప్రాణంబునుబోలె నాంది మూలం బైనాదాత్మక సదాశివస్వరూపం బై లోకప్రసిద్ధం బైన యీమహాతాళంబు పంచజాతీయ ప్రస్తారయుక్తంబు పార్వతీ పరమేశ్వరుల యీశానాది పంచ ముఖంబులనుండి చంచత్పుట చాచపుట షణ్మతా పుత్రిక సంపద్వేష్టోద్ఘట నామకంబు లైదు పంచమహా తాళంబులు క్రమంబున సంభవించె. తాదృశపంచతాళ జననాంతరంబున నాదిభరతాచార్యుఁ డైన యమ్మహేశ్వరుండు తదనుగుణంబు గా మఱియును సూళాది సప్తతాళంబులు గల్పించి మార్గంబునఁ దౌర్యత్రికవ్యవహారంబు గావింపుచు నుండఁ దద్ద్వితీయ భరతాచార్యుం డైన చతుర్ముఖుండు తాదృశతాళభేదమ్ముల మ్మహానటేశ్వరునివలన సంగ్రహించి తత్తాళానుగుణంబు గాఁ దత్పంచతాళంబులతోఁ గూడ నూటయిరువదినాల్గు తాళంబులు వేఱెకల్పించి లోకప్రసిద్ధంబు గావించె. కావున నిట్టి యాది మహేశ్వరేరితంబు లై తౌర్యత్రికవ్యవహార దక్షకంబు లౌ సూళాదిసప్త తాళంబులు ముందఱ నెఱింగించి పిమ్మట బ్రహ్మనిర్మితాదితాళభేదంబులు క్రమంబున నిరూపించెద. ఈలయాలాదితాళంబు లన్నవి మార్గదేశిభేదంబులచేత రెండు తెఱంగు లై యుండు. అందు మార్గసూళాదులు శుద్ధలక్షణంబు లై దేవలోకప్రసిద్ధంబు లై యుండు. దేశ్యసూళాదులు భూలోకప్రసిద్ధంబు లై యుండు. అట్టి సూళాదిసప్తతాళంబులకుఁ గ్రమంబున నామంబులుఁ దల్లక్షణంబులును నెఱింగించెద. అది యెట్టి దనిన. 132

సీ॥ ధ్రువము మఠ్యంబును రూపకాఖ్యంబును
జంపెయుఁ ద్రిపుటాఖ్యచారుతాళ
మటతాళ మేకతాళాఖ్యంబ నఁగ నిట్లు
సప్తతాళంబులు జరుగు నిందు
ధ్రువ మయ్యె లఘుద్రుతలఘులఘు మఠ్యతా
తాళము లఘుద్రుతలఘుక్రమముఁ గాంచె
ద్రుతలఘుస్ఫురితంబు రూపకం బగు జంపె
లఘు విరామద్రుతములతో నొప్పు

త్రిపుటతాళ మెసఁగు ద్రుతి త్రికవిరామ
మగుచు నాద్యంతలఘుమధ్య మైన రెండు
ద్రుతము లటతాళ మగు నొక్క ద్రుతము నేక
తాళ మగునయ్య, రామభూపాలవర్య! 133

వ॥ ఇట్లు నిరూపితంబు లైనసప్తతాళంబులలోన విరామయుక్తంబు లైన జంపె త్రిపుటతాళంబులు రెండునుం గాక తక్కినద్రుతాదిపంచతాళంబులు విరామవ్యవహారరహితమైన చతురశ్రభేదియందు మఱియు విరామయుక్తంబులైనత్ర్యశ్రాదిచతుర్జాతులయందు ఝంపాత్రిపుటాదిసప్తతాళంబులు గలిగియుండు. అట్టితాళభేదం బక్షరకాలభేదంబువలనం దత్తజ్జాతీయంబుగాం దెలిసి బుద్ధిమంతులు తౌర్యత్రికంబునందుఁ బ్రయోగింపవలయు. అట్టి సప్తతాళంబులు సకల మతసాధారణంబు లైనను నొక్కొక్కటి ప్రకృతంబునఁ బ్రత్యేకమునిజనాభిమతంబు లై ప్రయుక్తంబు లయ్యె. అట్టి మునిజనంబుల నెఱింగించెద. అది యెట్టిదనిన. 134

కం॥ కుంభభవుండు నభస్వ
త్సంభవుఁ డాయాజ్ఞవల్క్య సంగీతాదుల్
గుంభితరూపకతాళా
రంభకు లై నడిపి రపుడు రహిం, రామనృపా! 135

కం॥ అర్జునమతంగకోహళు
లార్జవమున మారుతాఖ్య మగుతాళంబున్
వర్జింపక సమ్మత మని
యార్జించిరి, రామభూవరామూల్యమణీ! 136

కం॥ భరతచ్యవనకనందీ
శ్వరముఖ్యులు నృత్తగీతవాద్యత్రములన్
దొరయంగ జంపతాళము
పర మని వాడుదురు, రామపార్థివచంద్రా! 137

కం॥ జలజభవశంఖపాలక
బలభద్రశవలలముఖ్యభరతాచార్యుల్
లలిత మని త్రిపుటతాళము
పొలుపుగఁ జేకొనిరి, రామభూపాలమణీ! 138

కం॥ గుహదేవేంద్ర బలీంద్రులు
మహితంబు గ నృత్తగీతమార్గాదులకున్
విహితం బని యటతాళము
ప్రహితముగాఁ గొనిరి, రామపార్థివతిలకా! 139

కం॥ సకలసురసమ్మతం బై
సకలబ్రహ్మాంబురీతి సన్నుత మగుచున్
సుకరము గ నేకతాళము
ప్రకటస్థితిఁ గాంచె, రామపార్థివతిలకా! 140

వ॥ ఇవ్విధంబునఁ సూళాదిసప్తతాళలక్షణం బెఱింగించి, వెండియు బ్రహ్మనిర్మితం బైన నూటయిరువదినాల్గుతాళంబులకు లక్షణం బెఱింగించెద. అవియును బ్రహ్మాంగసంభవంబు లై విప్రాదిచతుర్జాతీయంబు లైన ద్రుతాదిశుద్ధచతురంగంబు లాఱులయందుఁ గలుగుటఁజేసి క్రమంబున నట్టి తాళంబులు నాల్గు తెఱంగు లయ్యె. అందులో ద్రుతాదివిప్రతాళంబులు ......నాల్గును, లఘ్వాదిక్షత్రియతాళంబు లేఁబదియాఱును, గుర్వాది వైశ్యతాళంబు లిర్వదియాఱును, ప్లుతాదిశూద్రతాళంబు లెనిమిదియును గూడ నూటఇరువదినాల్గు శుద్ధతాళంబులకు ద్రుతాదిక్రమంబున నామంబులుద్దేశించెద. మొదట నేకతాళంబు నుత్తశేఖరంబును దర్పణంబును, జర్చరియును, గందర్పంబును, రంగతాళంబును, బరిక్రమంబును, వర్ణభిన్నంబును, రాజచూడామణియును, నవమాలియును, మిశ్రవర్ణంబును, తురంగలీలయు, ద్వితీయకతాళంబును, మకరందంబును, గుడుకతాళంబును, క్రీడాతాళంబును, నంతరక్రీడయును, దీపకంబును, విషమంబును, బూర్ణకంకాళంబును, ఝంపత్రితీయంబును, లలితయును, గరుణాతాళంబును, పట్టాళంబును, వర్ధనంబును, నాదితాళంబును, నాఖుశరీరంబును, సింహతలయును, శ్రీరంగ

తాళంబును, దాళలీలయు, రాగజలీలయుఁ, ద్రిభిన్నంబును, వీరవిక్రమంబును, హంసలీలయు, సింహవిక్రీడితంబును, ద్రిశ్రవర్ణంబును; వర్ణతాళంబును, హంసనాదంబును, సింహనాదంబును, మల్లికామోదంబును, శరభలీలయు, విజయానందంబును, బ్రతితాళంబును, గీర్తితాళంబును, బ్రకాశమధ్యంబును, రాజవిద్యాధరంబును, సకారమఠ్యంబును, నిస్సారకంబును, ద్రిభంగియును, సమతాళంబును, నందనంబును, నుద్వీక్షణంబును, మధ్యకతాళంబును, నభినందనంబును, మల్లికతాళంబును, ననంగతాళంబును, నందితాళంబును, గుందారతాళంబును, ముకుందతాళంబును, విషమకంకాళంబును, ఝుంఝుటతాళంబును, నభంగతాళంబును, జతుర్ముఖంబును, బ్రతిమఠ్యంబును, వసంతంబును, రతితాళంబును, వర్ణయతియును, జయ్యముఖంబును, విలోకితాళంబును, లలితప్రియంబును, బద్ధాభరణంబును, ఖేతాళంబును, నుత్సవతాళంబును, మర్మకతాళంబును, నిస్సారణజయతాళంబును, గంతుకతాళంబును, భద్రబాణంబును, ఘనమఠ్యంబును నిట్టిట...దులైన యేబదియాఱు తాళంబులు క్షత్త్రియతాళంబు లయ్యె. వెండియుఁ జంచత్పుటంబును, జాచపుటంబును, నుద్ఘటంబును, సింహవిక్రమంబును, బ్రత్యంగంబును, రంగద్యోతంబును, రాజతాళంబును, జతుర్దశవర్ణంబును, రంగప్రదీపికంబును, రంగాభరణంబును, సింహనందనంబును, జయశ్రీభకారమఠ్యంబును, భేతాళంబును, గాకలప్రియంబును, బ్రకీర్తితాళంబును, బిందుమాలితాళంబును, మధ్యకతాళంబును, ఢంకికతాళంబును, సమకంకాళంబును, జతుస్తాళంబును, రాజబంగారంబును, జగజంపెయును, శ్రీనందనంబును, దిగ్విజయంబును, ఝల్లికాతాళంబువను నిట్టి యిరువదియాఱు తాళంబులు గుర్వాదు లైన వైశ్యతాళంబు లయ్యె. షట్పితాపుత్రకంబును, సంపద్వేష్టాకంబును, ఖండవర్గంబును, విజయతాళంబును, భిన్నచతుర్ముఖంబును, బ్రతాపశేఖరంబును, ద్రిమాత్రయును, నవాభరణంబును, నిట్టియెనిమిది ప్లుతాదు లైన శూద్రతాళంబు లయ్యె. ద్రుతాదు లైనముప్పదినాల్గుతాళంబులకుఁ గ్రమంబున లక్షణంబు లెఱింగించెద. అది యెట్టి దనిన. 141

సీ॥ ఇక ద్రుతాన్విత మైన యేకతాళం బొప్పు
నర్ధమాత్రస్ఫూర్తి నధిగమించి,
ద్రుతవిరామాఢ్యమై ద్రుతశేఖరం బొప్పు
ముక్కాలుమాత్రచే ముద్దు గుల్కి

ద్రుతయుగ మొకగురుస్థితి మూఁడు మాత్రలు
గల్గి దర్పణతాళజ్ఞాన మమరు
నష్టవార మనుద్రుతాంత్య ద్రుతద్వయ
మేకలఘుస్థితి నెసఁగుకతనఁ

బదియు నెన్మిదిమాత్రలఁ బరిఢవిల్లి
బ్రహ్మజాతీయరూపవిభ్రమము లేక
చర్చరీనామతాళంబు సంఘటిల్లు
నమితకృతపుణ్య! రామనృపాగ్రగణ్య! 142

కం॥ బిందుద్వయయగణోన్నతి
నందంబుగ నాలుమాత్ర లమరఁగ వెలయం
గందర్పనామతాళము
పొందుగ విను, గోసలూరిబుధజనపాలా! 143

కం॥ నాలుగు ధ్రువములు గురువులు
నాలుగు మాత్రలు చెలంగ, నలువొప్పంగా
మే లయ్యె రంగతాళము
పోలంగాఁ, గోసలూరిబుధజనపాలా! 144

కం॥ వలయద్వయ పగణంబులు
వలగొన్నను బంచమాత్ర విల్లభ మగుచున్
వెలయుఁ బరిక్రమతాళము
పోలు పమరఁగఁ, గోసలూరిబుధజనపాలా! 145

కం॥ ద్రుతయుగ్మము లగసంగతి
నతుకఁ జతుర్మాత్ర మగుచు నతులిత మగు నీ
గతి వర్ణభిన్నతాళము
హిత మెనయఁగఁ, గోసలూరిబుధజనపాలా! 146

కం॥ గణనకు బిందుద్వితయన
గణములు ద్రుతయుగము లగము క్రమమున నిలువం
బ్రణుత మగు రాజచూడా
మణి మాత్రాష్టకముఁ గళయు మను, రామనృపా! 147

సీ॥ వలయచతుష్కంబు వరలఘుద్వితయంబు
నవ్వల ద్రుతయుగ్మ మవల గురువు
క్రమ మొప్ప నీరీతి ఘటియింప సప్తమా
త్రలు గల్గి నవమాలితాళ మొప్పు
ద్వాదశద్రుతముల వరుసలో నాలవ
దవుద్రుత కవల నాలవవలయము
న కొక్కొక్క వెన్కను నర్ధచంద్రము నిల్పు
............నందు కతన

నాదు ముక్కాలుమాత్రయై పాదుకొనఁగఁ
దనరుఁ దా మిశ్రవర్ణాఖ్యతాళ మరయ
నిదియు జాతిని జొరరానివిధము గాంచు
రామభూపాల! జగదేకరమ్యశీల! 148

కం॥ ద్రుతయుగళము లఘు వొక్కటి
జతగూర్పఁ ద్రిమాత్ర మగుచు సన్నుత మగు స
మ్మత మై తురంగ లీలా
ప్లుతతాళము, కోసలూరిబుధజనపాలా! 149

కం॥ మలయద్వితయము లలమును
దలకొన్న ద్విమాత్ర మగుచుఁ దనరుచు నుందుం
జెలఁగి ద్వితీయకతాళము
పొలు పొందఁగఁ, గోసలూరిబుధజనపాలా! 150

కం॥ బిందుద్వయ మొకగురువును
బొందుగ నగణంబుతోడఁ బొలుపొందఁగ ష
ట్సుందరమాత్రలు గల మక
రందాహతతాళ మొప్పు రహిఁ, రామనృపా! 151

గీ॥ రెండుద్రుతములు లఘువులు రెండు గూడి
మూఁడుమాత్రలతోడను ముద్దు గుల్కి
దనరు చుండెడును గుడుకతాళ మరయ
రామభూపాల! జగదేకరమ్యశీల! 152

కం॥ అకలంక ద్రుతయుగ్మము
నొక యనునాసికము మఱి గు నొకటియుఁ గాలా
త్మక మయి క్రీడా నా
మక తాళం బొప్పు, రామ! మానవనాథా! 153

గీ॥ ద్రుతము లొకమూఁ డనుద్రుత మొకండు
మలసి యొక్కటి ముక్కాలుమాత్ర చెలఁగ
నుత్తరక్రీడ యనుతాళ మొదవి మించు
రామభూపాల! జగదేకరమ్యశీల! 154

గీ॥ అర్ధమాత్రద్వయంబును నవలలఘువు
యగణమును గూడ సప్తమాత్రాఖ్య మగుచు
దీపకాహ్వాయతాళంబు దీప్తిఁ గాంచె
రామభూపాల! జగదేకరమ్యశీల! 155

గీ॥ ద్రుతచతుష్టయమును ద్రుతమును బిందు చ
తుష్టయంబును నసుద్రుతముఁగలసి
నాల్గు నర్ధమాత్ర నలువొంది విషమాఖ్య
తాళమది ద్విజాతిమాలి వెలయు. 156

గీ॥ అర్ధమాత్రచయము హగణములోఁ గూడి
పంచమాత్రలు గలపరఁగఁ బూర్ణ
కంకోళియయి యుండు ఘనబిందుయుగ్మంబు
గాఁగ నొప్పుమాత్ర గలుగ, రామ! 157

గీ॥ ఉండి కంకోళ మిరవంది రెండుద్రుతలు
నొకవిరామము నొకలఘు వొదవెనేని
మలసి ఝుంపెన రెండుగాల్మాత్ర గలిగి
వెలయుచుండును, రామభూవిభులలామ! 158

కం॥ ద్రుతయుగళ మర్ధచంద్రము
ద్రుతము విరామమును గూడఁ దోడ్తో మాత్రల్
కృతిఁ గూడి రెండు వెలయఁగఁ
దృతీయతాళ మది యగును, ధీరవరేణ్యా! 159

సీ॥ బిందుయుగ్మంబును బెంపొందు గలమును
గూడి మాత్రలు నాల్గు కొమరు మీఱ
లలితతాళం బొప్పె వలయచతుష్కంబు
నిండింప మాత్రలు రెండు గల్గి
కరుణతాళం బొప్పె ఘనబిందుషట్కంబు
మురు వొప్ప మాత్రలు మూఁడు గల్గి
షట్తాళ మిరవందె షడ్ద్రుతద్వయమును
లఘువును బ్లుతమును లలితగురువు

నొకటి ఘటియింప సప్తమాత్రకము లమర
వర్ధనాహ్వయతాళంబు వరలు ననుచు
భరతశాస్త్రజ్ఞులైనట్టిభవ్యజనులు
తెలియఁజేసిరి, రామధాత్రీతలేంద్ర! 160

గీ॥ వలయయుగళంబు జగణ మవ్వలను గురువు
నొకటిఁ గూర్చిన మాత్ర లాఱొకటి గాఁగ
రాజనారాయణాహ్వయరమ్యతాళ
మింపు మీఱెను, రామభూమీంద్ర తిలక! 161

కం॥ ద్రుతయుగ్మము నొకగురువును
నతులితగతి మూఁడు మాత్రలై చెల్వొందన్
మతి నెంచ మదనతాళము
వితతస్థితి గాంచె, రామ! నుతవిస్థేమా! 162

సీ|| అర్ధమాత్రయుగంబు హ్రస్వయుగ్మంబును
భావబిందుద్వయభనభములను
మలయింపఁ బడియేనుమాత్రలఁ బార్వతి
లోచనతాళంబు లోకువయ్యె
ద్రుతచతుష్కముమీఁదఁ దొడరి విరామంబు
రెండుపాతికమాత్ర నిండ గరుడ
తాళంబు చెలువందెఁ దగుద్రుత మొక్కటి
లఘుగురుయుగ్మంబు లలిని గూడ

మూఁడు నరమాత్ర లయ్యె తాళమునకు వెలయు
ద్రుతయుగవిరామలలములతోడి ప్లుతము
గలయ లక్ష్మీశతాళంబు వెలయ నాలు
పాతికయ మాత్ర యన, రామపార్థివేంద్ర! 163

గీ|| అందు యుగమును ద్రుతబిందు లమరలఘులు
రెండుముప్పాతికోమాత్ర నిండఁగలిగి
రంగవర్ధనతాళము రహిని నొప్పు
రామభూపాల! మహనీయరమ్యశీల! 164

వ|| ఇవ్విధంబున ద్రుతాదు లైనవిప్రతాళంబులు ముప్పదినాల్గును, వివరించి యింక లఘ్వాదు లైనక్షత్త్రియతాళంబు లేఁబదియాఱింటికిఁ గ్రమంబున లక్షణంబులు ప్రతిపాదించెద. ఆకర్ణింపుము. 165

కం|| ఏకలఘుస్ఫురితం బై
యేకోజ్జ్వలమాత్ర మగుచు నింపు దనర్చెన్
శ్రీకలిత మాదితాళము
ప్రాకటశుభసాంద్ర! రామపార్థివచంద్రా! 166

కం|| ఒకలఘు వనుద్రుతంబులు
నొకటి నుఁ గాలాత్మ గాఁగ నొఱపై వెలయన్
సుకరము లఘుభేదకనా
మక తాళము వెలయు, రామమనుజాధీశా! 167

కం॥ నరకద్వయమధ్యంబును
బరఁగఁగ బిందుత్రయంబు భాసిలు మూయన్
నవమాత్ర సింహలీలా
వరతాళమునందు, రామవసుధాధీశా! 168

కం॥ సగణంబు లఘువు ప్లుతమును
నగణితమాత్రాష్టకమ్ము నగుచు నెసంగన్
సొగసుగ శృంగారాహ్వయ
మగుతాళము, రామభూతలాధీశమణీ! 169

కం॥ రతిలీలాతాళంబున
కతులితలఘుయుగము రెండు యమతము లమరన్
మతి నెంచ నాలు మాత్రలు
సత మై విలసిల్లు, రామజనపాలమణీ! 170

సీ॥ లఘుచతుష్కము మీఁద లలితవిరామంబు
గలిగి యున్నను లేక తొలఁగియున్నఁ
గ్రమ మొప్ప నాల్గుగాల్మాత్రయు నైనన
నాలుగుమాత్రల మేలి మైనఁ
దనరంగ గజలీలతాళంబు విలసిల్లె
లఘుగురుప్లుతములు లలిని గూడి
యాఱుమాత్రలు గాఁగ నమరుఁ ద్రిభిన్నాఖ్య
తాళంబు లఘుయుగ్మ...యమళ

ములు ఘటించిన పంచమాత్రలు వెలుంగ
వీరవిక్రమతాళంబు వెలయు ననుచు
భరతశాస్త్రజ్ఞు లెల్లరు పలికి రిట్లు
రామభూపాల! వితరణరమ్యశీల! 171

కం॥ వరలఘుయుగ్మమునన్ ద్రుత
భారస్థితిఁ గాంచి రెండు పాతికమాత్రన్
గిఱికొన్న హంసలీలా
స్థిరతాళము వెలయు, రామ! ధీరవరేణ్యా! 172

సీ॥ మాత్రయుగ్మంబును మిఱియొక్క ప్లుతమును
రలమును బ్లుతయుగ్మకలిత మగుచు
నొనఁగూడ బఁదియు నాఱొక్క మాత్రగ నయి
సింహవిక్రీడాఖ్యఁ జెలఁగి మించు
సరళంబు ద్రుతయుగ్మ సగణంబు లలవడి
షణ్మాత్రకలిత మై జరిగె నేని
త్ర్యశ్రవర్ణాభిఖ్య మగుమేళ మిరవందు
నాద్యంతలఘుమధ్య మార్ధచంద్ర

నవకసంగీతదశలఘుప్రవణమర్మ
వర్ణతాళంబు ద్వాదశభరితమాత్ర
వర్ణితస్థితిత్రియవర్ణముఖ్య
వర్ణ మయ్యెను, రామభూవరలలామ! 173

గీ॥ హ్రస్వ మొక్కటి ప్లుతయుగ్మ మర్ధమాత్ర
యుగళ మెన్మిదిమాత్రల నొఱపు మీఱి
.........దగ హంసనాదాఖ్యతాళ
మరయ నొప్పును, రామభూవరలలామ! 174

కం॥ యగణమగణంబు జోడై
నిగిడినమాత్రాష్టకంబు నెగడ వగణ్యం
బుగ సింహనాదతాళము
జగములలో నెపుడు, రామజనపాలమణీ! 175

సీ॥ సరళయుగళమ్ము ద్రుతచతుష్టయము గల్గి
నాలుమాత్రలు తదిశాణ......మమరె
మల్లికామోదతాళంబు మహిమఁ గాంచి
తెలియఁ దగునయ్య, రామధాత్రీతలేంద్ర! 176

గీ॥ మాత్రయుగ్మంబు చతురర్ధమాత్రములను
హ్రస్వయుగళంబుఁ గూడంగ నాలు మాత్ర
లమరి విలసిల్లు శరభలీలాఖ్యతాళ
మద్భుతం బయ్యె, రామనృపాగ్రగణ్య! 177

కం॥ లలమును మగణముఁ గూర్చిన
నలునడిమాత్రాష్టకంబు నలు వై మీఱన్
విలసిల్లు విజయానందన
బలవాతాళంబు, రామపార్థివచంద్ర! 178

కం॥ వెలయఁగ మాత్రేద్వయమును
వలయద్వయ మింపు మీఱు వరమాత్రల చే
వెలయుచుఁ బ్రతితాళంబులు
పొలుపొందెను, గోసలూరిబుధజనపాలా! 179

కం॥ సరగల నాతతగణప్లుత
పాదస్థితి గాంచి ద్వాదశస్థిరమాత్రల్
కర మొప్ప సేతుతాళముఁ
బురణించును, గోసలూరిబుధజనపాలా! 180

సీ॥ లగము ప్లుతమును ద్రుతయుగళంబుఁ గూడి
సప్తమాత్రప్రచారంపు సంఖ్య లలర
రాజవిద్యాధరాహ్వాయరమ్యతాళ
మతిశయిల్లెను, రామభూపాగ్రగణ్య! 181

కం॥ ఓలిగ నగణము భగణము
కేలిక నొగి సప్తమాత్రికీర్తిత మగుచుం
గ్రాలంగా సంకాశమ
తాళము లిరవందు, రామధరణీనాథా! 182

కం॥ సగణము బిందుచతుష్కము
పొగియఁగ షణ్మాత్రమహిమ పొంపులు గుల్కం
దగఁగా సకారమత్యక
మగణితముగ, రామభూప రామూల్యమణీ! 183

గీ॥ లల మనుద్రుతయుక్తమై మెలఁగనేని
రెండుపాతికమాత్రచే నిండ వెలయుఁ
జారు నిస్సారుకాభిఖ్య సరసతాళ
మఖిలగుణధన్య! రామ! గుణాగ్రగణ్య! 134

గీ॥ భగణమగణప్రకారంబు భాసిలంగ
సప్తమాత్రలఁ గైకొని సకలనటులు
చాలఁ గొనియాడఁగఁ ద్రిభంగితాళ మొప్పు
భవ్యగుణసాంద్ర! రామభూపాలచంద్ర! 185

గీ॥ మాత్రయుగళంబు వలయయుగ్మంబుఁ గూడి
యర్ధచంద్రంబుఁ గలసిన నగ్రజాతి
కష్ట మనఁగాక సమతాళ మమర మూఁడు
నరయ మాత్రలు, రామభూపాగ్రగణ్య! 186

గీ॥ లఘువు లొకరెండు ద్రుతయుగళంబు ప్లుతము
వరుసఁ గూడిన షణ్మాత్రమై భవంబు
దనర నందనతాళంబు తజ్జ్ఞు లెంచ
వెలయుచుండును, రామభూవిభులలామ! 187

కం॥ ఉద్వీక్షణతాళంబును
సుద్వీక్షణ మయ్యె సగణయోగము మాత్రల్
విద్వన్నుత నా ల్గంచును
విద్వజ్జను లండ్రు, రామ! విబుధస్తోమా! 188

కం॥ సరళద్వయవలయద్వయ
సరళంబులు బిందుయుగము సంధిలి మాత్రా
ధరమా దువర్ణమత్యక
వరతాళమునందు, రామ వసుధారమణా! 189

గీ॥ హ్రస్వవలయంబునకు మీఁద హ్రస్వవలయ
యమళములు గూర్పఁ బంచమాత్రాఢ్య మగుచు
హరువు మీఱెను నభినందనాఖ్యతాళ
మాద్యగుణధన్య! రామభూపాగ్రగణ్య! 190

కం॥ వలమును వలయద్వయమును
గల మనునాసికము లైదు గాల్మాత్రము గా
వెలసెను మల్లికతాళము
పొలుపొందఁగఁ, గోసలూరిబుధజనపాలా! 191

సీ॥ సరలఘుతాన్విత సగణాప్లుతంబులు
మలయ నేకాదశమాత్ర లమరఁ
దగు సనంగాహ్వయతాళంబు మఱియును
లఘుయుగద్రుతయుగ్మ లలగగములుఁ
గలిగి తొమ్మిదిమాత్ర లలవడ నందితా
ళము వెన్క సగణంబు లగముఁ గూడ
పైకొన్న షణ్మాత్రఁ జారుతాళం బొప్పు
లఘువును ద్రుతయుగ్మలగము లమరఁ

బంచమాత్రాన్వితము కుందభవ్యతాళ
మమరు యగణాఢ్య మైనచో నైదు మాత్ర
లోలి మెఱయంగ విషమకంకాళతాళ
మమరె యొప్పొందె, రామనృపాగ్రగణ్య! 192

కం॥ నగణానుద్రుతకలితం
బగుచును బాదాన్వితాంతమాత్రాంచిత మై
నెగడినయుప్పటితాళము
పొగడఁగఁ దగుఁ, గోనలూరి బుధజనపాలా! 193

గీ॥ ఒక్కలఘువుతోడ నొకదీప్త మొనఁగూడ
నాల్గుమాత్ర లమరి నలువు మీఱి
వెలయు మఱి యభంగవిశ్రుతతాళంబు
బుధవిరామ! భూప! పురుషరూప! 194

కం॥ ఒకజగణం బొకదీప్తము
సుకరంబుగఁ గూర్ప సప్తశుభమాత్రలచేఁ
బ్రకటచతుర్ముఖతాళము
సకలోన్నత మయ్యె, రామజనపాలమణీ! 195

కం॥ కృతు లెంచ సగణభగణము
లతికిన నది యష్టమాత్రలమరఁగఁ దనరం
బ్రతిమఠ్యతాళ మిది య
ద్భుతము గ విను, కోసలూరిబుధజనపాలా! 196

సీ॥ నగణంబు మగణంబు నవమాత్ర లై నిల్వ
లలిని వసంతతాళంబు వెలయు
వగణాన్వితంబు గా వరలెడు రతితాళ
మరయంగ శబ్దత్రయాఢ్య మయ్యె
లద్వ్యయబద్వ్యయలాలితం బగువర్ణ
యతితాళ మష్టమాత్రాంక మయ్యె
సలవలయద్వ్యయసరళ మై జయముఖ
తాళంబు షణ్మాత్రధన్య మయ్యె

లఘువు గురువును ద్రుతయుగళంబు ప్లుతముఁ
గూడి యాఱొక్కమాత్రగా గుఱుతు మీఱఁ
దగు విలోకితతాళంబు తజ్జ్ఞు లెంచ
రామభూపాల! శాశ్వతరమ్యశీల! 197

కం॥ లలితగణంబులు గూడిన
విలసిత మై సప్తమాత్రవిశ్రుత మగుచున్
లలితప్రియతాళం బగుఁ
బొలు పొందఁగ, గోసలూరిబుధజనపాలా! 198

గీ॥ నగణమునకు వెనుక యగణద్వయముఁ గూడి
పదియు మూఁడు మాత్ర లొదవ నేని
సంగతాళ మమరసంగత మై యొప్పుఁ
బుణ్యసాంద్ర! రామభూతలేంద్ర! 199

గీ॥ సరళదీప్తసరళసంయుక్త మై పంచ
మాత్రరూప మగుచు మహిని వెలయు
భరతవిదులు మెచ్చు బంధాభరణతాళ
మరయ, రామభూప! యవనినాథ! 200

కం॥ లగలలములు వలయద్వయ
మగణిత షణ్మాత్ర లమర నలిజయతాళం
బగు నండ్రు భరతవేత్తలు
పొగడం దగుఁ, గోసలూరిబుధజనపాలా! 201

కం॥ వలపా రొక్కమహోత్సవ
విపులం బగు సత్సవాఖ్యవిశ్రుతతాళం
బుపమింపఁ జతుర్మాత్రా
లపితము మకతాళ మగును, రామనృపాలా! 202

కం॥ నగగమున లలము గూడినఁ
దగు నిస్సారణయాఖ్య తాళము మాత్రల్
నెగడఁగ ద్వాదశసంఖ్యను
బొగడం దగుఁ, గోసలూరిబుధజనపాలా! 203

కం॥ లలనలములు ప్లుతయుగ్మముఁ
గలసిన పదుమూఁడుమాత్రికంబులు వెలయం
జెలువగుఁ గంతుకతాళము
పొలుపందఁగఁ, గోసలూరిబుధజనపాలా! 204

కం॥ నలరలతలవగణంబులు
గలయఁగఁ బర్వంగ మల్లికాతాళము చె
ల్వలరఁగ వింశతిమాత్రలఁ
బొలుపొందును, గోసలూరిబుధజనపాలా! 205

గీ॥ నగణభగణసగణరగణంబులును గూడి
పదియు నాలుమాత్ర లొందవునపుడు
భద్రబాణనామభవ్యతాళం బొప్పు
భువిని, గోసలూరిబుధవరేణ్య! 206

కం॥ సలనగణము లొనఁగూడిన
విలసితమాత్రాష్టకంబు విశ్రుత మగుచున్
వెలయును ఘనమత్యాహ్వయ
సలలితతాళంబు, రామజనపాలమణీ! 207

వ॥ ఇట్లు, లఘ్వాదు లైన యేఁబదియాఱు క్షత్రియతాళంబులు నిరూపించి, యింక గుర్వాదు లైన వైశ్యతాళంబు లిరువదియాఱింటికిఁ గ్రమంబున లక్షణంబు లేర్పఱిచెద. ఆకర్ణింపుము. 208

కం॥ గురుయుగ్మము లఘుదీప్తము
లరుదు గ సంధిల్ల మాత్రికాష్ట మనంగన్
సురుచిర మై చంచత్పుట
వరతాళము వెలయు, రామజనసుధాంశూ! 209

కం॥ గలమును లగమును జతగా
వలగొనఁ జాచత్పుటాఖ్యతాళము వెలయున్
సలలితషణ్మాత్రికములు
పొలుపొందును, గోసలూరిబుధజనపాలా! 210

కం॥ మగణసమన్వితలీలను
బొగడఁగఁదగి యాఱుమాత్రములఁ జెల్వందన్
నెగడును సుద్ఘటనామక
మగుతాళము, రామభూవరానర్ఘ్యమణీ! 211

సీ॥ మలపలగపయోగమహిత మై షోడశ
ఘనమాత్రసింహాదిక్రమము వెలయు
మగణంబు లలమును మలసిన యష్టమా
త్రలు గల్గి ప్రత్యంగతాళ మొప్పు
గాత్రయలఘుదీప్తకలిత మై దశమాత్ర
లమరంగ ద్యోతన మరయ వెలుఁగు
గురుప్లుతద్రుతయుగ్మగలప మై ద్వాదశ
ధన్యమాత్రల రాజతాళ మెసఁగు

భగణమర్ధమాత్రయుగ మేకగురువును
నవరి సప్తమాత్ర లగుచు వెలయు
జగములోన మఱియుఁ జతురశ్రవర్ణక
తాళ మరయ, రామధరణినాథ! 212

కం॥ తగణగురుప్లుతయుక్తం
బగు నిది రంగప్రదీపితాహ్వయతాళం
బగణితగతి దశమాత్రల
నెగడెను భువిలోన, రామ!నృపసుత్రామా! 213

కం॥ తలమును దీ ప్తముఁగూడిన
విలసన్నవమాత్ర మగుచు విశ్రుతలీలన్
వెలయును రంగాభరణో
జ్జ్వలతాళము భువిని, రామజనపాలమణీ! 214

సీ॥ తగణప్లుతంబులు లగవలయద్వయ
తగణము ల్వలపముల్ భగణ మొకటి
నిశ్శబ్దనలముతో నెతలు గాఁ గూడిన
ద్వాత్రింశమాత్రవిస్తార మగుచు
సింహానందనతాళ శేఖరం బిం పొందె
రగణంబు తగణంబు రహి వహించి
మాత్రాష్టకంబు గా మలయుచు భువిలోనఁ
దగు జయశ్రీనామతాళ మెపుడు

భగణహగణప్లుతంబులు పరఁగఁ గూడి
పదియుమాత్రల రీతిని బరిఢవిల్ల
లలితకారకమత్స్యతాళంబు వెలయు
రామభూపాల! జగ దేకరమ్యశీల! 215

కం॥ రలవలయద్వయదీ ప్తము
లొలయఁగ జయతాళ మొప్పు నూర్జితలీలన్
విలసితదశమాత్రలచేఁ
బొలుపొందఁగఁ, గోసలూరి బుధజనపాలా! 216

సీ॥ గురులతాప్లుతయు క్తకోకిలప్రియతాళ
మాఱు మాత్రలచేత నమరియుండు
దగణంబు సరళంబు దనర షణ్మాత్రమై
శ్రీకీర్తితాళంబు చెలువు గాంచు

సాద్యంతగురుమధ్య మాద్రుతము చతుష్ట
యము మాత్రిషట్కమై యమరెనేని
బిందుమాలిసమాఖ్యఁ బెంపొంది గురువల
యప్లుతంబులుమాత్రలైదు నరయఁ

గాకమధ్యైకతాళంబు ఘనతఁ గాంచె
రగణ మనుపేర నైదు మాత్రలు చెలంగి
రేంగికాతాళ మింపొందె ఠీవితోడ
భవ్యగుణసాంద్ర! రామభూపాలచంద్ర! 217

సీ॥ తగణ మెప్పుటఁగూర్పఁ దగు సమకంకాళ
తాళంబు పంచమాత్రలకు నమరు
గురువలయత్రయభరితచతుస్తాళ
మున మూఁడు నరమాత్రఁ దనరుచుండు
రగవలయద్వయరంజితరాజబం
గాళంబు మాత్రాష్టకమున వెలయు
గద్రుతయుగమును గలిగి ద్రుతంబులు
భువిలోన జగజంపె పొలయుచుండుఁ

బాదకలితత్రిమాత్రసంభరిత మగుచు
మఱియు భగణప్లుతంబులు మలసెనేని
యాఱునొకమాత్ర శ్రీనందనాఖ్యతాళ
మిం పెసంగును, రామభూమీంద్రచంద్ర! 218

గీ॥ మగణవగణంబు లొక్కటఁగూడి నెగడెనేని
వెలయఁ దొమ్మిదిమాత్రల విశద మగుచు
దిగ్విజయనామతాళము దీప్తిఁ గాంచు
రామభూపాల! శాశ్వతరమ్యశీల! 219

కం॥ గురువును లఘుయుగ్మంబును
వరుసను ఘటియింప నాల్గు వరమాత్రల చేఁ
బరఁగుచు ఝల్లిక తాళముఁ
బురణించును, గోసలూరి బుధజనపాలా! 220

వ॥ ఇట్లైలంగున గుర్వాదు లైన యిరువదియాఱు వైకృతతాళంబు
లును నిరూపించి, యింకఁ బ్లుతాదు లైన శుద్ధతాళంబు లెనిమిదింటికిఁ గ్రమం
బున లక్షణంబు లెఱింగించెద. అవధరింపుము. 221

సీ॥ పగలముల్ గలపముల్ పరఁగినషష్టికా
పుత్రంబు ద్వాదశమాత్ర మగును
ప్లుతమగణప్లుతయుతము సంపద్వేష్ట
మునకు ద్వాదశమాత్రములు దనర్చు
ప్లుతగురుద్రుతయుగ్మములు తగ యుక్త మై
యమరిన ఉద్ఘట్టాఖ్యతాళ
మున కెంచఁబడుమూఁడు ముఖ్యమాత్రలు నిల్చి
ప్లుతగురుప్లుతగురుస్ఫూర్తిఁ దనరి

విజయతాళము దశమాత్రవిశద మయ్యెఁ
బ్లుతలఘుస్ఫూర్తి మాత్రలఁ బొసఁగునాల్గు
తోన విలసిల్లు భిన్నచతుర్ముఖాఖ్య
తాళ మీలోన, రామభూపాలచంద్ర! 222

కం॥ ప్లుతయుగళం బనునాసిక
యుత మగుచుఁ బ్రతాపశేఖరోజ్జ్వలతాళ
స్థితి పాదాన్వితషణ్మా
త్రితలన్ విలసిల్లు, రామధరణీనాథా! 223

గీ॥ ప్లుతనలప్లుతయుక్తమై పొసఁగెనేని
తనరఁ ద్రిమాత్రికృష్ణామతాళమునకు
మాత్రదశకంబు నిజముగా మలయు ననుచు
భరతవిదు లండ్రు, రామభూపాలచంద్ర! 224

కం॥ మఱి దీప్తత్రికలలములుఁ
బరగినబింభరణనామ భాసురతాళం
బరయఁ బదియేనుమాత్రలఁ
బురణించును, గోసలూరిబుధజనపాలా! 225

వ॥ ఇత్తెఱంగునఁ దొలుత నొకవచనంబుచేతఁ దాళంబు లన్నియు వరుసగా నుద్దేశించి, వెండియు నలువదియొక్కపద్యంబుచేత ద్రుతాదిబహాది తాళంబులు ముప్పదినాల్గును, నలువదినాల్గు పద్యంబులచేత లఘ్వాది త్రియతాళంబు లేబదియాఱును, బండ్రెండు పద్యంబులచేత గుర్వాది వైశ్యతాళంబు లిరువదియాఱును, నాల్గు పద్యంబులచేతఁ బ్లుతాది శూద్ర దాళంబు లెనిమిదియును గా నంతు తాళసంఖ్య ౧౨౮. ఈతాళంబులకు లక్షణంబులు క్రమంబున నేర్పఱచితి. మఱియు నిందులో విశేషంబు ద్రుతశేఖరంబును, జర్చ్చరియు, నంతరక్రీడాతాళంబును, నాయంత క్రీడా తాళంబును, ఝంపయంత్రితమకతాళంబును, గరుడతాళంబును, మిశ్రవర్ణంబును, రంగవర్ధనంబును ననునిట్టి ద్రుతాదితాళంబులు పదియును లఘుశేఖరంబును, గజలీలయు, హంసలీలయు, వర్ణతాళంబును నిస్సారకంబును, సమ తాళంబును, మల్లతాళంబును, ఝంపటంబును, ననునిట్టి లఘ్వాదితాళంబు లెనిమిదియును, గుర్వాదియాజంపాతాళం బొక్కటియును, బ్లుతాదిగైన ప్రతాపశేఖరతాళం బొక్కటియునుం గూడ నిర్వదితాళంబులును దక్కఁ దక్కిన నూటనాల్గు తాళంబులును జతురశ్రాదిపంచజాతులయందు భిన్న భిన్నప్రకారంబులై మహాద్భేదంబులవలన జనియించి తజ్జాతియలఘ్వక్షరంబుల ప్రమాణంబునం జేసి ద్రుతసారయోగ్యంబులై యుండు. మఱియు నట్టి ద్రుతశేఖరచచ్చత్పుటాదితాళంబు లిరువదియును విరామయుక్తంబులు

కావున విరామసహితం బైన చతురశ్రజాతియందు సంభవింప నేరక విరామ రహితంబు లైన త్ర్యశ్రాదిచతుర్జాతులయందును సంభవించి లఘ్వక్షర ప్రమాణభేదంబులవలన వ్యవహారయోగ్యంబు లై యుండు. అట్లైనను నిట్టి విరామయుక్తాదితాళంబులకు మాత్రానిర్ణయం బెట్లు సేయందగు ననినచో వినుము. అదియును దత్తత్తాళనియతాంగభ్రంశంబు లేక యుండు సామాన్య లఘుప్రమాణంబు చేకొని, చతురశ్రజాత్యనుగుణంబుగా మార్గప్రదర్శనార్థం బై తాళమాత్రానిశ్చయంబు గావించితి. అందువలన భ్రాంతిఁ జెందక బుద్ధిమంతులు తత్తజ్జాత్యక్షరకాలంబు లెఱింగి మాత్రానిశ్చయం బొనర్చి తాళ వ్యవహారంబు గావింపవలయు. అదియునుంగాక యన్యతాళంబులు కొన్నిటి నెఱింగించెద. అది యెట్టి దనిన. 226

కం॥ మగణము గల దీర్ఘంబులు
గగలపములు గూడి మాత్రికము లిరువది గా
నెగడె వినాయకతాళము
పొగడొందఁగ, గోసలూరి బుధజనపాలా! 227

కం॥ నాలుగుద్రుతములు లఘువును
మాలిక గాఁ బంచఘాతమత్యాహ్వయమున
త్తాళమున మూఁడు మాత్రలు
కలిత మగు, రామభూప! కీర్తికలాపా! 228

వ॥ ఇట్లు, తాళంబులు భిన్నభిన్నప్రమాణోదంచిత పంచజాతీయ మహాచ్ఛేదవిస్తారప్రస్తారాతిశయంబువలన నపారాకారంబుల రీతిని నసంఖ్యాతంబు లై యుండు. అదియునుంగాక తొల్లి సర్వవిద్యానాథుం డైన ద్వైమాతురుస్వరమండలంబునకుఁ దాళప్రస్తారసాగరంబుల పారంబు లై సువిస్తరంబు లయ్యె నని భరతజ్ఞు లైనమహాత్ములు దెలుపుదురు. అట్టితాళభేదంబులును, దల్లక్షణంబులును యథోక్తంబుగా నెఱింగి తౌర్యత్రికవ్యవహారంబునందుఁ బ్రవర్తించునతండు నటశిఖామణియగు నని మహేశ్వరుండు నిజభక్తతంబు వివరించె. ఇది తాళభేదనిరూపణంబు. అని యుపసంహరంపుడు. 229

— గద్యము —

ఇది శ్రీరామభద్ర భద్రాంచితకరుణాకటాక్షవీక్షణ సులబ్ధ సార్వ
స్వత విచిత్ర పోలూరి రోబయామాత్యపుత్ర సకలసజ్జనవిధేయ
గోవిందనామధేయప్రణీతం బైన 'రాగతాళచింతామణి'
యను సంగీతశాస్త్రీయ మహాప్రబంధంబున నానావిధ
నాట్యలక్షణంబును, నటనటీమర్దళికాది లక్షణం
బును, జతుర్విధాభినయనిరూపణంబును, దాళ
ముచు వర్ణంబును, తాళదశప్రాణనిర్ణయం
బును, జూంళాది సప్తతాళలక్షణంబును,
జతుర్వింశత్యంతర శతాది శుద్ధ
తాళ నిరూపణంబు దైన పంచ
మాశ్వాసము సంపూర్ణము

ఓం తత్సత్

ఇది పంచమాశ్వాసము

Printed at Swatantra Printers, 2, Brodies Road, Mylapore, Madras-14.

## BULLETIN OF THE GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY, MADRAS.

### AN APPEAL.

The Government Oriental Manuscripts Library, Madras, is unique in point of variety and vastness of collections covering a very wide field of Indian Literature in Sanskrit, Tamil, Telugu, Kannada, Malayalam, Mahratti, Arabic, Persian and Urdu. The dates of several of the manuscripts go back to many hundreds of years. From an academic point of view, these collections contain some very interesting specimens of Literary, Scientific, Historical and Artistic importance A large number of them have not yet been printed and some of them are available only in this Library. With a view to placing these manuscripts in the hands of the public in a printed form, the Government of Madras were pleased to sanction the starting of a BULLETIN under the auspices of the Government Oriental Manuscripts Library For the present only two numbers are issued in a year. They contain critical editions of original works in Sanskrit, Tamil, Telugu, Kannada, Malayalam, Mahratti, Persian and Urdu The annual subscription is only Rs. 4 inland and 8 shillings foreign. Scholars, Patrons of Culture, Universities, Public Libraries and Educational Institutions are requested to enrol themselves as susbscribers for this Bulletin and thus encourage the cause of Oriental Studies and Culture

A few copies of back numbers are available for sale, post free, at the following prices which should be sent in advance

| | |
|---|---|
| Vol I, No. 2, July to December, 1948 | Rs 2 |
| Vol. II, 1949 | Rs 4 |
| Vol. III, 1950 | Rs 4 |
| Vol. IV, 1951 | Rs 4 |

T. CHANDRASEKHARAN,
*Curator,*
*Government Oriental Manuscripts Library*

TRIPLICANE,
MADRAS-5.

# LIST OF CATALOGUES PUBLISHED BY THE GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY, MADRAS.

## SANSKRIT.

### DESCRIPTIVE CATALOGUES

| | Numbers | Price. RS | A | P |
|---|---|---|---|---|
| * Vol I—Part I, Vedic Literature .. | 1 to 46 | 0 | 12 | 0 |
| * Vol I—Part II. Vedic Literature .. | 47 to 245 | 0 | 12 | 0 |
| * Vol I—Part III. Vedic Literature .. | 246 to 852 | 2 | 0 | 0 |
| * Vol II—Vedic Literature . | 853 to 1245 | 1 | 12 | |
| * Vol. III—Grammar Lexicography aod Prosody .. | 1246 to 1805 | 1 | 8 | 0 |
| * Vol. IV—Part I Ithihāsa and Purāṇa .. | 1806 to 2337 | 1 | 8 | 0 |
| * Vol IV—Part II Upapurānas and Sthalamāhātmyas | 2338 to 2610 | 1 | 4 | 0 |
| * Vol V—Dharmaśāstra | 2611 to 3045 | 1 | 8 | 0 |
| * Vol. VI.—Dharmaśāstra | 3046 to 3427 | 1 | 4 | 0 |
| * Vol. VII—Dharmaśāstra | 3428 to 3872 | 1 | 4 | 0 |
| * Vol VIII—Arthaśāstra, Kāmaśāstra and Systems of Indian Philosophy—Nyāya .. | 3873 to 4334 | 1 | 4 | 0 |
| * Vol. IX.—Systems of Indian Philosophy—Vaiśeṣika, Yoga, Mīmāmsā and Vedānta-Advaita Philosophy .. | 4335 to 4780 | 1 | 12 | 0 |
| * Vol X.—Systems of Indian Philosophy—Dvaita, Viśiṣṭādvaita and Śaiva Vedāntas .. | 4781 to 5122 | 1 | 12 | 0 |
| * Vol XI.—Systems of Indian Philosophy .. | 5123 to 5558 | 1 | 12 | 0 |
| Vol. XII—Religion . | 5559 to 6266 | 1 | 12 | 0 |
| Vol. XIII—Religion .. | 6267 to 7006 | 1 | 12 | 0 |
| * Vol. XIV.—Religion | 7007 to 7729 | 1 | 12 | 0 |
| * Vol. XV.—Religion | 7730 to 8165 | 1 | 12 | 0 |
| * Vol. XVI—Religion, Vrata and Pūjā .. | 8166 to 8780 | 1 | 12 | 0 |
| Vol. XVII—Stotras | 8781 to 9357 | 1 | 12 | 0 |
| Vol. XVIII.—Stotras—Praśaṃsā Stotras . | 9358 to 10540 | 1 | 12 | 0 |
| Vol. XIX.—Stotras—Praśamsā Stotras . | 10541 to 11450 | 1 | 12 | 0 |
| Vol XX.—Kāvyas | 11451 to 12143 | 2 | 12 | 0 |
| Vol. XXI.—Kāvyas | 12144 to 12783 | 3 | 0 | 0 |
| Vol. XXII.—Rhetoric, Poetics, Music, Dancing and Śilpa śāstra | 12784 to 13068 | | 4 | 0 |
| Vol XXIII—Medicine | .13069 to 13381 | 1 | 8 | 0 |
| Vol. XXIV.—Jyotiṣa | 13382 to 14076 | 3 | 2 | 0 |
| * Vol. XXV—Supplemental | ..14077 to 14560 | 2 | 4 | 0 |
| Vol. XXVI—Supplemental | 14561 to 15000 | 2 | 12 | 0 |
| Vol. XXVII—Supplemental | 15001 to 15692 | 5 | 14 | 0 |
| Vol. XXVIII.—Supplemental | 15693 to 16200 | 3 | 12 | 0 |
| Vol. XXIX—Supplemental | 16201 to 16700 | 3 | 2 | 0 |
| Vol. XXX—Supplemental | 16701 to 17200 | 7 | 10 | 0 |
| Vol. XXXI.—Supplemental | 17201 to 17700 | 11 | 12 | 0 |

### TRIENNIAL CATALOGUES.

| | Numbers | RS | A | P |
|---|---|---|---|---|
| * Vol I-A (1911—13) . | 1 to 342 | 2 | 0 | 0 |
| * Vol. I-B (1911—13) .. | 343 to 573 | 1 | 6 | 0 |
| * Vol. I-C (1911—13) | 574 to 801 | 1 | 6 | 0 |
| Vol. II-A (1914—16) | 802 to 1329 } | 18 | 2 | 0 |
| Vol. II-B (1914—16) | 1330 to 1456 } | | | |
| Vol. II-C (1914—16) .. | 1457 to 1942 } | | | |
| * Vol III-A (1917—19) . | 1943 to 2348 | 6 | 0 | 0 |
| * Vol. III-B (1917—19) . | 2349 to 2679 | 6 | 0 | 0 |
| * Vol. III-C (1917—19) .. | 2680 to 2894 | 4 | 4 | 0 |
| Vol IV-A (1920—22) .. | 2895 to 3203 | 9 | 0 | 0 |
| Vol IV-B (1920—22) . | 3204 to 3634 | 8 | 0 | 0 |
| Vol. IV-C (1920—22) | 3635 to 4155 | 10 | 0 | 0 |
| * Vol, V-A (1923—25) . | 4156 to 4300 | 4 | 0 | 0 |
| * Vol. V-B (1923—25) .. | 4301 to 4415 | 2 | 8 | 0 |

## SANSKRIT—*contd.*

### Triennial Catalogues—(*cont.*)

| | *Numbers* | *Price.* RS | A. | P. |
|---|---|---|---|---|
| Vol. V-C (1923—25) | 4416 to 5041 | 5 | 12 | 0 |
| Vol. VI (1926—28) | 5042 to 5380 | 10 | 0 | 0 |
| Vol. VII (1929—31) | 5381 to 5532 | 2 | 14 | 0 |
| Vol. VIII (1931-32—1933-34) | 5533 to 5700 | 1 | 4 | 0 |
| Vol. IX (1934—37) | 5701 to 5996 | 6 | 0 | 0 |
| Vol. X-A (1937-38 to 1939-40) | 5997 to 6496 | 14 | 10 | 0 |
| Vol. X-B and X-C (1937-38 to 1939-40) | 6497 to 7496 | *In the press.* | | |

### GENERAL

| | | RS | A. | P. |
|---|---|---|---|---|
| Alphabetical Index of Sanskrit Manuscripts, Part I. | | 13 | 12 | 0 |
| Alphabetical Index of Sanskrit Manuscripts, Part II | | 10 | 0 | 0 |
| Alphabetical Index of Sanskrit Manuscripts, Part III | | 3 | 6 | 0 |
| Author Index of Sanskrit Manuscripts | | 1 | 8 | 0 |

## TAMIL.

### Descriptive Catalogues

| | Numbers | RS | A. | P. |
|---|---|---|---|---|
| Vol I—Alphabet, Primer. Lexicography, Grammar and Literature | 1 to 511 | 1 | 14 | 0 |
| Vol. II—Itihāsa, Purāna, Religion and Philosophy (Vaiṣṇavism) | 512 to 1122 | 2 | 2 | 0 |
| Vol. III—Religion and Philosophy (Śaivism) | 1123 to 1620 | 6 | 0 | 0 |
| Vol IV.—Religion and Philosophy (Śaivism) | 1621 to 1867 | 3 | 10 | 0 |
| Vol V—Alchemy, Medicine, Magic, Witchcraft and Supplement | 1868 to 2173 | 6 | 0 | 0 |
| Vol. VI—Miscellaneous | 2174 to 2725 | 19 | 12 | 0 |
| Vol. VII—Local Records | 2726 to 2949 | 13 | 4 | 0 |
| Vol. VIII.—Local Records | 2950 to 3169 | *In the press* | | |

### Triennial Catalogues

| | Numbers | RS | A. | P. |
|---|---|---|---|---|
| Vol. I.—Miscellaneous (1910-13) | 1 to 114 | 1 | 6 | 0 |
| Vol. II—Miscellaneous (1914-16) | 115 to 310 | 4 | 14 | 0 |
| Vol III.—Miscellaneous (1917-19) | 311 to 409 | 5 | 0 | 0 |
| Vol. IV—Miscellaneous (1920-22) | 410 to 535 | 5 | 0 | 0 |
| Vol. V.—Miscellaneous (1923-25) | 536 to 859 | 6 | 8 | 0 |
| Vol VI—Miscellaneous (1926-28) | 860 to 952 | 4 | 10 | 0 |
| Vol. VII—Miscellaneous (1929-34) | 953 to 1055 | 2 | 6 | 0 |
| Vol. VIII—Miscellaneous (1935-43) | 1056 to 1473 | 34 | 14 | 0 |
| Vol. IX.—Miscellaneous (1944-49) | 1474 to 1605 | 13 | 8 | 0 |

### GENERAL.

| | | RS | A. | P. |
|---|---|---|---|---|
| Alphabetical Index of Tamil Manuscripts. Vol I | | 5 | 4 | 0 |
| Alphabetical Index of Tamil Manuscripts, Vol II | | 12 | 6 | 0 |
| Alphabetical Index of Tamil Manuscripts, Vol III Local Records | | 8 | 6 | 0 |
| Author Index of Tamil Manuscripts | | 3 | 10 | 0 |

## TELUGU.

### Descriptive Catalogues

| | Numbers | RS | A. | P. |
|---|---|---|---|---|
| Vol. I—Ithihāsa, Purāṇa and Māhātmya | 1 to 369 | 2 | 12 | 0 |
| Vol. II (1)—Śṛngāra Prabandhas | 370 to 616 | 1 | 0 | 0 |
| Vol. II (2).—Śṛngāra Prabandhas | 617 to 806 | 4 | 0 | 0 |
| Vol. III—Śṛngāra Prabandhas | 807 to 941 | 3 | 14 | 0 |
| Vol. IV.—Prabandhas—Dvipadakāvya | 942 to 1221 | 5 | 12 | 0 |
| Vol. V—Grammar, Prosody and Lexicography | 1222 to 1395 | 3 | 6 | 0 |
| Vol. VI.—Vacana Kāvyas | 1396 to 1466 | 1 | 4 | 0 |
| Vol. VII.—Śatakas | 1467 to 1833 | 5 | 6 | 0 |
| Vol. VIII.—Yakṣagānams and Daṇḍakams | 1834 to 2040 | 4 | 10 | 0 |
| Vol IX.—Vedānta | 2041 to 2273 | 21 | 12 | 0 |
| Vol. X.—Gaṇita and Jyotiṣa | 2274 to 2399 | 13 | 0 | 0 |
| Vol, XI.—Medicine | 2400 to 2481 | 6 | 8 | 0 |
| Vol. XII—Music (Sangīta) | 2482 to 2592 | 7 | 6 | 0 |
| Vol. XIII.—History | 2593 to 2657 | 4 | 14 | 0 |
| Vol. XIV—Local tracts (Mackenzie Collections) | 1 to 150 | *In the press.* | | |

### Triennial Catalogues.

| | Numbers | RS | A. | P. |
|---|---|---|---|---|
| Vol. I.—Miscellaneons (1910-13) | 1 to 137 | 1 | 6 | 0 |
| Vol. II.—Miscellaneous (1913-16) | 138 to 292 | 2 | 6 | 0 |
| Vol. III—Miscellaneous (1916-19) | 293 to 539 | 6 | 0 | 0 |
| Vol. IV.—Miscellaneous 1919-22) | 560 to 715 | 7 | 14 | 0 |
| Vol. V,—Miscellaneous (1922-28) | 716 to 812 | 3 | 0 | 0 |
| Vol. VI.—Miscellaneous (1928-41) | 813 to 1069 | 25 | 12 | 0 |

## TELUGU—*contd*

| | *Numbers.* | *Price* RS A. P. |
|---|---|---|
| **GENERAL.** | | |
| **Alphabetical Index of Telugu Manuscripts** .. | | 3 12 0 |

## KANNADA.

### Descriptive Catalogues.

| | *Numbers.* | *Price* RS A. P. |
|---|---|---|
| Vol. I —Grammar, Lexicography, Prosody, Itihāsa and Purāṇa | 1 to 138 | 6 0 0 |
| Vol. II —Itihāsa and Purāṇa .. | 139 to 317 | 4 12 0 |
| Vol. III —Religion—Āgama | 318 to 476 | 6 12 0 |
| Vol. IV.—Religion—Āgama, Vīraśaiva and Christianity | 477 to 825 | 21 12 0 |
| Vol. V.—Religion and Kāvyas | 826 to 1038 | 35 2 0 |
| Vol. VI.—Kāvyas | | *In the press.* |

### GENERAL.

| | | |
|---|---|---|
| Alphabetical Index of Kannada Manuscripts | | 2 4 0 |

## MALAYALAM

### Descriptive Catalogues.

| | | |
|---|---|---|
| Vol. I Miscellaneous | 1 to 351 | 8 2 0 |
| Vol II Do | 352 to 368 | 2 8 0 |

### GENERAL.

| | | |
|---|---|---|
| Alphabetical Index of Malayalam Manuscripts | | 0 2 0 |

## ISLAMIC LANGUAGES.

| | |
|---|---|
| Descriptive Catalogue of Islamic Manuscripts, Vol. I | 13 14 0 |
| Descriptive Catalogue of Islamic Manuscripts, Vol. II | 16 12 0 |
| Alphabetical Index of Urdu Manuscripts | 0 2 0 |
| Alphabetical Index of Persian Manuscripts | 1 2 0 |
| Alphabetical Index of Arabic Manuscripts | 0 8 0 |

## MARATHI

| | | |
|---|---|---|
| Alphabetical Index of Marāṭhī Manuscripts<br>Subject Index of Marāṭhī Manuscripts | In one volume | 9 14 0 |
| Descriptive Catalogue of Marāṭhī Manuscripts—Kaifiyats | | *In the press.* |

*N. B.*—* The books marked with an asterisk are out of stock.

# LIST OF BOOKS PUBLISHED BY THE GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY, MADRAS, UNDER THE MADRAS GOVERNMENT ORIENTAL MANUSCRIPTS SERIES.

| Serial Number | Name of the work. | Name of the Editor. | Language | Price. Rs. A. P. |
|---|---|---|---|---|
| 1. | *Sarva-siddhānta-sangraha | M. Rangacarya, M. A. Rao Bahadur. | SANSKRIT. | 0 12 0 |
| 2 | *Gaṇita-sārasangraha | Do. | Do. | 2 4 0 |
| 3 | Padya-cūḍāmaṇi with commentary | Do | Do | 2 8 0 |
| 4. | Brahma-siddhi with commentary | Mahāmahopādhyāya S Kuppuswami Sastri. | Do | 7 12 0 |
| 5 | Ratneśvara-prasādana-nāṭakam | P P. S. Sastri | Do. | 1 2 0 |
| 6 | Rāmānuja-campū with commentary | Do. | Do | 3 0 0 |
| 7 | Mahābhāṣya with the commentary of Kaiyaṭa and super-commentary - Pradīpoddyotana of Annambhaṭṭa, Vol I Āhnikas 1 to 4 | P P S Sastri & Dr. A Sankaran. | Do. | 20 12 0 |
| 8. | Śāstradīpikā with the commentary Mayūkhāvaḷi | P P S. Sastri | Do. | *In the press.* |
| 9 | Bāla bhārata with commentary | Do | Do. | 2 0 0 |
| 10. | Nayā mañjarī | Do. | Do. | 2 0 0 |
| 11 | Ḍamarukam with commentary | Do | Do | 0 8 0 |
| 12 | Śṛngāra prakāśa, Part I. | Do. | Do. | 1 8 0 |
| 13 | Mahābhāṣya with the commentary of Kaiyaṭa and the super commentary Pradīpoddyotana of Annambhaṭṭa. Vol II Āhnikas 5 to 9 | T. Chandrasekharan, M. A. L. T. | Do. | *In the press,* |
| 14. | Naṇṇūṟ Kāṇḍikaiyurai. | Do. | TAMIL | *In the press.* |
| 15. | Māṇikka-vācakar Ammāṇai | Do. | Do. | Do. |
| 16. | Ādi parvattādi-parvam | Do. | Do. | Do. |
| 17. | Vasu-caritiram. | Do. | Do. | Do. |
| 18. | Sakala-nīti-kathā-nidhānamu. | Do. | TELUGU. | Do. |
| 19. | Pañca-tantramu. | Do | Do. | Do. |
| 20 | Sundara-kāṇḍam (Rāmāyaṇam) by Venkamatya. | Do | KANNADA. | Do. |
| 21. | Bhāgavatam Bhāṣā | Do | MALAYALAM | Do. |
| 22. | Raṅgābhyāsam. | Do. | Do. | Do. |

*N. B*—No. 5 is available at the Balamanorama Press, Mylapore, Madras.
Nos 8 to 12 are available at the Sri Vani Vilas Press, Srirangam.
*The books marked with an asterisk are out of stock.

# LIST OF BOOKS PUBLISHED BY THE GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY, MADRAS, UNDER THE MADRAS GOVERNMENT ORIENTAL SERIES.

| Serial Number. | Name of the work. | Name of the Editor. | Language | Price. Rs | A. | P |
|---|---|---|---|---|---|---|
| I. | Kappal Śāttiram | T. P. Palaniappa Pillai, B. O. L. | *Tamil* | 1 | 10 | 0 |
| II. | Anubhava Vaiddiya Murai. Volumes I & II. | Dr. C Dorairajan & Dr C S. Uttamarayan, H P. I. M. | Do. | | | |
| | Vol. I | | | 3 | 14 | 0 |
| | Vol. II | | | 4 | 8 | 0 |
| III. | Attāṇa Kōlāhalam | Tirumalai Sri Saila Sarma | Do. | 5 | 0 | 0 |
| IV. | Upadēsa-kāṇḍam Volumes I, II & III. | V. S Chengalvaraya Pillai, M. A. | Do. | | | |
| | Vol. I | | | 4 | 10 | 0 |
| | Vol II | | | 5 | 0 | 0 |
| | Vol. III | | | 5 | 8 | 0 |
| V. | Cōlaṉ Pūrva Paṭṭayam | C M Ramachandra Chettiar, B.A , B L. | Do | 5 | 0 | 0 |
| VI. | Kongadeśa Rājākkaḷ | Do. | Do | 1 | 8 | 0 |
| VII. | Sivajñāṇa-dīpam | T. P Palaniappa Pillai, B O L. | Do. | 1 | 6 | 0 |
| VIII. | Daṭca-nāyaṉār Vaiddiya Aṭṭavaṇai | Dr K. Tyagarajan, L I M | Do. | 1 | 8 | 0 |
| IX. | Abhinaya-darpaṇamu | T V. Subba Rao, B.A , B L | *Telugu* | 1 | 12 | 0 |
| X. | Auṣadha yōgamulu | Dr. Veturi Sankara Sastri | Do. | 3 | 12 | 0 |
| XI. | Vaidya Nighaṇṭuvu | Do. | | 2 | 12 | 0 |
| XII. | Dhanur-vidyā Vilāsamu | Veturi Prabhakara Sastri | Do. | 4 | 14 | 0 |
| XIII. | Yōga-darśana-viṣayamu | Vedam Lakshmi Narayana Sastri, B.O L. | Do. | 1 | 2 | 0 |
| XIV. | Khaḍgalakṣaṇa Sirōmaṇi | N. Venkata Rao, M.A. | Do. | 1 | 12 | 0 |
| XV. | Tantra-sāra-sangraha (Viṣanārāyaṇīya) | Vaidyaratna. Dr. M. Doraiswami Ayyangar | *Sanskrit* | 15 | 4 | 0 |
| XVI. | Bhārgava-nāḍikā | Dr. C. Kunhan Raja, M A., D. Phil | Do. | 6 | 0 | 0 |
| XVII. | Hariharacaturangam | S K. Ramanatha Sastri | Do. | 6 | 8 | 0 |
| XVIII. | Brahma - sūtravṛtti-Mitākṣarā of Annambaṭṭa | P S. Rama Sastri | Do. | 7 | 0 | 0 |
| XIX. | Nyāyasiddhānta-tattvāmṛtam of Srinivasa | S Subrahmanya Sastri, B O L | Do. | 2 | 8 | 0 |
| XX. | Garbha cikitsā | Dr. N. Madhava Menon, A M.A C., | *Malayālam* | 3 | 8 | 0 |
| XXI. | Vāstulakṣaṇam and Śilpaviṣayam | S. K Ramanatha Sastri | Do. | 2 | 0 | 0 |
| XXII. | Kaṇakku - sāram - Bālaprabōdham | Dr C. Achuta Menon, B A., Ph D. | Do. | 2 | 0 | 0 |
| XXIII. | Kaṇakku-sāram | Do. | Do. | 2 | 12 | 0 |
| XXIV. | Kriyākramam | P. Narayanan Kutty Menon, M.A. | Do. | 2 | 4 | 0 |
| XXV. | Lōkōpakāra of Cāmuṇḍarāya | H. Sesha Ayyangar | *Kannada* | 8 | 0 | 0 |
| XXVI. | Raṭṭa atam | Do. | Do. | 4 | 4 | 0 |
| XXVII. | Vaidya-sāra-saṅgraha | Vaidyaratna Dr. G. Srinivasamurti, B.A., B.L., M.B. & C.M | Vol. I | *In the press* | | |

| Serial Number. | Name of the work | Name of the Editor | Language | Price. |
|---|---|---|---|---|
| XXVIII. | Aśva-śāstram of Abhinavacandra | Dr. P. Srinivasa Rao & H Sesha Ayyangar | *Kannada* | 4 2 0 |
| XXIX. | Auṣadhagalu-Vaidya Viṣaya | Vaidyaratna Dr. G Srinivasamurthi, B.A, B.L, MB & CM | Do | 6 14 0 |
| XXX | Saṅgīta-ratnākara | M. Mariappa Bhat, M.A., L.T | Do. | 1 8 0 |
| XXXI. | Sūpa Śāstra | U Sitaramacarya | Do. | 2 0 0 |
| XXXII | Jami-al-Ashya | Afzal-ul-Ulama Hakim Abdul Qadir Ahmed Sahib | *Persian* | 13 8 0 |
| XXXIII. | Tibb-e-Faridi | Do | Do. | 8 4 0 |
| XXXIV. | Tahqiq-al-Buhran | Do | Do | 1 8 0 |
| XXXV | Safinat-al-Najat | Janab Rahim Ahmed Farooqui, M A | Do | 1 10 0 |

Serial Nos. XXXVI to LXX were published under the auspices of the TANJORE MAHARAJA SERFOJI'S SARASWATHI MAHAL LIBRARY. TANJORE.

| Serial Number. | Name of the work | Name of the Editor | Language | Price. |
|---|---|---|---|---|
| LXXI. | Vaiddiyak Kaḷañciyam | Dr C. N. Kuppuswami, H P I.M, & Dr. V. S. Parvati, L I M. | *Tamil* | 2 8 0 |
| LXXII. | Anubhava-vaiddiya-murai, Vol III. | Do | Do. | 5 0 0 |
| LXXIII. | Anubhava Vaidyamu | Dr. Mulugu Visvesvara Sastri, H P.I M | *Telugu* | 6 0 0 |
| LXXIV | Saivācāra-sangrahamu | Vidvan G J. Somayaji, M A., L T. | Do. | 2 0 0 |
| LXXV. | Arogya-cintāmaṇi | Dr. N Visvanatha Sarma | *Sanskrit* | 9 0 0 |
| LXXVI. | Tattvasāra with Ratnasāriṇī | Karappankad V. S Venkatacaryaswami, | Do. | 6 0 0 |
| LXXVII. | Sūtrārthāmṛtalaharī | Dr R Nāgaraja Sarma M A, Ph D, L T. | Do. | 3 4 0 |
| LXXVIII. | Ratna-dīpikā and Ratna-śāstram | Sri P S Rama Sastri | Do. | 2 4 0 |
| LXXIX. | Aśva-cikitsā | Dr C. K. Velayudhan Nair, B V. Sc. | *Malayālam* | 1 8 0 |
| LXXX. | Phalasāra-samuccaya | Dr. C Achutha Menon, B A. Ph D | Do. | 8 0 0 |
| LXXXI. | Mahā-sāram | Dr M K Vaidyar, A M A C. | Do | 11 0 0 |
| LXXXII. | Saptariṣi-nāḍi | Professer K. Natesan | *Tamil* | 20 0 0 |
| LXXXIII | Karnāṭaka Rājākkaḷ Savistāra Carittiram | V. R. Ramachandra Dikshitar, M.A | Do. | *In the press.* |
| LXXXIV. | Bharata-siddhāntam | P. Sambamurti, B.A., B L | Do. | Do. |
| LXXXV. | Piḷḷaippiṇi-Vākaṭam | Vaidyaratna Dr. M. Duraiswami Ayyangar | Do. | Do. |
| LXXXVI. | Anubhava Vaiddiyam Vol IV | Dr. C N. Kuppuswami, H. P. I. M | Do. | Do. |
| LXXXVII | Māṭṭu-Vākaṭam | Dr I M. Azizuddin, B.A., G M V.C., B.V. Sc, Ph. D. (Edin.) | Do. | Do. |
| LXXXVIII. | Brahma Vidyā Sudhārṇavamu | V. V. Kriṣna Rao, B A. | *Telugu* | Do. |
| LXXXIX. | Rāgatāḷa Cintāmani | T. V Subba Rao, B.A., B.L. | Do. | Do. |
| XC. | Vaidya-cintāmani | Dr. Mulugu Visvesvara Sastri, H.P.I.M. | Do | Do. |
| XCI | Kumāra Rāmuni Kathā | Dr. N. Venkataramanayya, M.A., Ph.D. | Do. | Do. |
| XCII | Kāṭamarāju Caritra | Sri V. Prabhakara Sastri | Do. | Do. |
| XCIII. | Deva-keraḷam (Candra-kalā-nāḍī) | Sri T. S. Ranganatha Josyar | *Sanskrit* | Do |

| Serial Number. | Name of the work. | Name of the Editor. | Language | Price. |
|---|---|---|---|---|
| XCIV | Pâtañjala - Yogasût r a-bhâṣya-vivaraṇam | P. S Rama Sastri and S. R. Krishanamurti Sastri | *Sanskrit* | *In the Press* |
| XCV. | Kiḷi-vaṇḍu-samvâdam | V. H. Subrahamanya Sastri | *Malayâlam* | Do. |
| XCVI | Advaita-vedāntam | S. K. Ramanatha Sastri | Do. | Do |
| XCVII. | Bārhaspatya-sūtra with Commentary | Dr. C. Achyuta Menon, B.A., Ph. D | Do. | Do |
| XCVIII. | Karaṇa-paddhati | Do | Do. | Do. |
| XCIX. | Yōga-sāram | Dr. M. K. Vaidyar A.M A C. | Do. | Do. |
| C. | Vaidya-sāra-saṅgraha Volume II | Vaidyaratna Dr. G Srinivasamurti, B.A , B.L., M.B. & C M | *Kannaḍa* | Do |
| CI. | Sadguru-rahasya | Sri M. Mariappa Bhat, M A , L.T | Do. | 2 6 0 |
| CII. | Shawakil-al-Hur | Dr. M Abdul Haq, M.A. D. Phil | *Arabic* | *In the press* |

*Terms of Sales*

Packing, Postage and Sales Tax extra.

25 per cent. discount will be allowed to all *bona fide* book-sellers.

Books will not be sent by V. P. P.

The cost of the books together with the sales tax, packing and postal charges, should be sent in advance to:

THE CURATOR,
GOVERNMENT ORIENTAL MANUSCRIPTS
LIBRARY, UNIVERSITY BUILDINGS
TRIPLICANE, MADRAS 5.
INDIA.

M. L. J. PRESS, MADRAS–4.